THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT.

Twenty-fourth day of the Second Session of the Andhra Pradesh Legislative Assembly

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

Thursday, the 7th March, 1963.

The House met at Half-past Eight of the Clock.

(Mr. Speaker in the Chair)

ORAL ANSWERS TO QUESTIONS

COLLECTIONS OF DAR-KHAS IN WARANGAL MUNICIPALITY

1103—

*489 Q—*Sri N. Mohan Rao (Dendulur):*—Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether the Government are aware of the fact, that Dar-khas (the land revenue being levied on housing properties in towns) is being collected in the wards like Kasibugga and Kothawada forming part of Warangal Municipality, in addition to property tax and water tax, etc ;

(b) the basis on which the Dar-khas is being collected ; and

(c) whether immediate steps will be taken for the exemption of this area from the collection of Dar-khas ?

The Minister for Revenue (Sri N. Ramachandra Reddy) :-

(a) The answer is in the affirmative.

(b) Under rule 71 of the Hyderabad Land Revenue Rules Dhara-khas is levied as follows:—

Dry Agriculture Lands

In Municipalities with a population of 15,000 or more.			Rs. 15/per acre
In Taluk Headquarters.	...	..	Rs. 2/ -do-
In District Headquarters.	...	....	Rs. 12/ -do-
In other places.	....	....	Rs. 5/ -do-

Wet Lands

In Taluk or District Headauarters.	1 1/2 times the wet assessment.
In villages other than the Taluk or District Headquarters.	1 8/4 times the wet assessment.

(c) No such proposal is under consideration.

BIFURCATION OF KURNOOL DISTRICT.

1104—

*1839 Q—*Sri P.O. Satyanarayana Raju (Kosigi)* :—Will the hon. Minister for Revenue be pleased to state :

(a) whether it is a fact that there is a proposal to bifurca Kurnool district;

(b) if so, which will be the headquarters of the proposed bifurcated area; and

(c) what would be the approximate additional expenditure that would be incurred for the bifurcation ?

Sri N. Ramachandra Reddy:—(a), (b) and (c) In view of the National Emergency, the question of bifurcation of any District will not be considered by the Government.

Sri P. O. Satyanarayana Raju : Will it be considered even after the emergency, Sir ?

Sri N. Ramachandra Reddy : There are so many proposals besides bifurcation of Kurnool district. We have to consider all these proposals together.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) : ఏమి ప్రపోజల్స్ వున్నాయి?

Sri N. Ramachandra Reddy : The hon. Member has raised the question only with regard to bifurcation of Kurnool district, and I have given the answer only to that proposal. The question relates to the bifurcation of Kurnool district, for another district with Guntakal as headquarters.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మిగతావి ఏవి వున్నాయో చెబుతారా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : మిగతా వాటిగురించి సమాచారం లేదు.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు (విజయవాడ సౌత్): జిల్లాల పునర్విభజన వున్నదా? వాటి హెడ్‌క్వార్టర్సుకూడ మార్పుచేసే ఆలోచన ప్రభుత్వానికి వున్నదా ?

శ్రీ ఎన్ రామచంద్రారెడ్డి : ఉన్న జిల్లా హెడ్‌క్వార్టర్సును తీసేసి యింకొక చోట పెట్టాలంటే బిల్డింగ్స్ అవన్నీ కావాలి. ఇవన్నీ ఆలోచించిన మీదటనే మార్పు అవసరం వుంటుంది.

JAMABANDI OF NANDYAL TALUK.

1105—

*2194 Q—*Sri M. Subba Reddy (Nandyal) :* Will the hon. Minister for Revenue be pleased to state:

(a) whether jamabandi of Nandyal taluk, Kurnool district is over ;

(b) when it was started; and

(c) if not, the reasons therefor ?

Sri N. Ramachandra Reddy :—(a) The answer is in the affirmative.

(b) On 16-7-1962.

(c) Does not arise.

AMENDMENT TO THE ADDITIONAL ASSESSMENT ACT OF 1962.

1106—

*2344 Q—*Sarvasri S. Vemayya (Buchhireddypalem)* and *S. Jagannadham (Narasannapeta):*—Will the hon. Minister for Revenue be pleased to state:

whether there are any proposals now with the Government to amend the Additional Assessment Act of 1962?

Sri N. Ramachandra Reddy :—The hon. Member is aware that a necessary Amendment Bill was already introduced in the last sitting of the Assembly and the House has also passed the Bill into law.

శ్రీ తెన్నేటి విశ్వనాధం (మాడుగుల) : అధ్యక్షా, ఇది చాల బాగా పాత విషయం. వీటిని యీవేళ ప్రశ్నల పత్రంలో వేయడంవల్ల మాకు రెండు ప్రశ్నలకు అవకాశం పోయింది. ఇటువంటి ప్రశ్నలు యిక్కడకు తీసుకురానక్కర లేదను కుంటాను.

Mr. Speaker : I do not know when the question was sent.

శ్రీ వి. సత్యనారాయణ : Amendment Bill వచ్చిన తరువాత 1–5 తర ములవరకు maximum 24 రూపాయలకంటె పెరగడానికి వీలులేదని నిర్ణయించు కున్నాము. ఈ మధ్య నోటిఫికేషను ప్రకారం అదే తరం భూమికి 26 రూపాయలవరకు వుండే ప్రమాదం వుంది. దానిని సవరిస్తారా?

Sri N. Ramachandra Reddy : That anomaly is there. Sri Vavilala Gopalakrisnnayya also raised this point. Government are considering it and necessary action will be taken.

శ్రీ టి. కె. ఆర్. శర్మ (కర్నూలు) : అడిషనల్ అసెస్మెంటు అమెండు మెంటు బిల్లులోవున్న లోపాలు ప్రభుత్వ దృష్టికి వస్తున్నాయి. కనుక దానిని furtherగా amend చేయడానికి proposal వున్నదా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఇప్పుడు సవరించనక్కరలేదు. మనం బాగా పరిశీలన చేసుకోవచ్చు. Anomalies వున్నట్లయితే సరిదిద్దడానికి ప్రభుత్వం చర్య తీసుకుంటోంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు (మైలవరం) : Anomalies వున్నట్లు ప్రభుత్వ దృష్టికి వచ్చిందన్నారు. అమెండుమెంటు ఎప్పటిలోగా తేవాలనుకుంటున్నారు?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అమెండుమెంటు అక్కరలేదు. ఎక్జిక్యూటివ్ ఆర్డరుతోలేకుండా చేయవచ్చు. నిన్న సాయంత్రం కరీంనగర్ జిల్లా శాసనసభ్యుల సమావేశం ఏర్పాటుచేసి, వారితో చర్చించిన తరువాత వారు తృప్తిపడ్డారు. అట్లాగే శాసన సభ్యులతో చర్చించి వీలయినంతవరకు సరిచేయడం జరుగుతోంది.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : కృష్ణా జిల్లాలలోకూడ కొన్ని చెరువుల విషయంలో anomalies వున్నాయి. అది ప్రభుత్వ దృష్టికి వచ్చిందా?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : లేదు, తాము తెచ్చినట్లయితే తప్పకుండా వాటిని తొలగించడానికి ప్రయత్నం చేస్తాము.

శ్రీ డి. సీతారామయ్య (మదనపల్లె) : Anomalies వున్నచోట కలెక్టరులతో, శాసన సభ్యులతో సమావేశాలు జరిపిస్తున్నాము అన్నారు. చిత్తూరు జిల్లాలోని విషయం మంత్రిగారు ఆలోచిస్తారా ? అక్కడ చాల anomalies వున్నాయి.

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : Anomalies ఏమిటో వ్రాసిపంపిస్తే ఆలోచిస్తాము. వాస్తవంగా anomalies యేనా అనేదికూడ చూడవలసి వుంటుంది. వారు వ్రాసి పంపిస్తే చూస్తాము.

శ్రీ ఎన్. మోహన్‌రావు : వరంగల్ జిల్లా గురించి నేను వ్రాసి పంపించాను. మీటింగు ఏర్పాటు చేయడానికి పూనుకుంటారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : 3 రోజులక్రితం వ్రాసి పంపించారు. తప్పకుండా ఆలోచిస్తాము.

శ్రీ కె. ఎల్. నరసింహారావు (ఎల్లందు) : ఒక విషయానికి సంబంధించిన అనామలీవుందని ఒక జిల్లానుంచి represent చేయబడి, అవి రాష్ట్రమంతా వున్నట్లు గుర్తించినప్పుడు దానిమీద ఫైనల్‌గా ఒక నిర్ణయం తీసుకొనేవరకూ వసూళ్ళలో ఒత్తిడి చేయవద్దని ఆర్డర్లు పంపిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : తప్పకుండా. If the same anomaly persists, order will be applied to all the districts.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : కరీంనగర్ జిల్లాలో కనిపెట్టబడ్డ అనామలీ ఎటువంటిది ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : పర్రెకాల్వలు, నద్దీనాలాలు నిర్వహించడంలో వారు manual labour put up చేస్తారు కనుక సేద్యార్‌లో నద్దీనాలాలు వున్నందువల్ల హెచ్చుగా assess చేయడం జరిగింది. వాటిని పర్రె కాల్వలుగా treat చేస్తే బాగుంటుందని ఆవిధంగా చేయడం జరిగింది.

శ్రీ పి. పర్వతరెడ్డి (పెద్దపూర) : వర్గీకరణ చేసేటప్పుడు 55-50 వేలవరకు 67 వేల ఆయకట్టు వున్నవాటిని మూడవతరంలో చేర్చాము. 6–7 వేల ఎకరాలు సాగవుతుందని వేసినా 3–4 వేల; కంటే ఎక్కువ సాగుకానివి వున్నాయి. ఇప్పుడు ఆయకట్టుమీద నిర్ణయిస్తారా లేక సేద్యం అయినదానినిబట్టి నిర్ణయిస్తారా ?

Sri N. Ramachandra Reddy : I will get it examined, Sir.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : తెలంగాణా ప్రాంతంలో కొన్ని ప్రయివేటు చెరువులున్నాయి. Private tank owners ప్రభుత్వానికి dry rate కట్టుతున్నారు. Additional Assessment Act వచ్చాక, తమకు అధికారంవుంది. అంటూ వారినుంచి ఎక్కువ వసూలు చేయడానికి ప్రయత్నిస్తున్నారు. దీనివరి కట్టడానికి ప్రభుత్వం కలెక్టరులకు, తహశీల్దారులకు directives యిస్తుందా ?

Sri. N. Ramachandra Reddy: It will be examined, Sir. The hon. Member has brought this to my notice previously.

శ్రీ టి. కె. ఆర్. శర్మ : అడిషనల్ అసిస్టెంటు బిల్లును అమెండ్ చేయడం వల్ల వచ్చిన relief క్రొత్త ప్రాజెక్టులక్రింద భూములకు అందడంలేదు. క్రొత్తగా వచ్చిన ప్రాజెక్టులక్రింద ఆయకట్టు పొలాలను settle చేసి క్రొత్తగా rate fix చేయించడానికి ఆలోచిస్తారా ?

శ్రీ కె. గోవిందరావు : విశాఖపట్టణం జిల్లాలో anomalies వున్నాయని చాల కాలం క్రితమే ప్రభుత్వం గుర్తించింది. వాటిని సర్దుబాటు చేయడానికి ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : తప్పకుండా—

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ) : ఉభయ గోదావరి జిల్లాలలో 3 వేల ఎకరాలకుపైగా ఈనాం మెరకభూమి వున్నది. అక్కడ వసూలు చేయుమని క్రిందకు ఆర్డర్లుకూడ వచ్చాయి. ఉభయ గోదావరిజిల్లా rules ను పిలిచి, త్వరగా ఆ సమస్య పరిష్కారం చేయడానికి date నిర్ణయిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : అన్నిజిల్లాలవారు వ్రాసి పంపిస్తున్నారు. సాధ్యమైనంతవరకు అనామలీస్ తీసేయడానికి ప్రయత్నం జరుగుతోంది. ఒక్కొక్కటే పరిష్కారం చేస్తున్నాం.

EXEMPTION OF LAND REVENUE

1107—

*2449 Q·—*Sri. N. Venkataswamy*:—Will the hon. Minister for Revenue be pleased to state:

whether the Government propose to exempt 3 1/2 acres unit from the additional land revenue as has been done in Uttar Pradesh ?

Sri. N. Ramachandra Reddy:—No. Sir.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇతర రాష్ట్రాలు ఆవిధంగా అవలంబిస్తున్నపుడు equity, న్యాయం, సోషలిజం వాటికి దగ్గరగా ఉండేటట్లు ఆలోచిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఇదేమీ క్రొత్తవిషయం కాదు. ఈబిల్లు చర్చ జరిగినపుడు ఎన్నో అమెండుమెంట్లు వచ్చాయి; దీర్ఘంగా చర్చ జరిగింది. ఎక్కడెక్కడ ఏవిధంగా మార్పులు తేవాలో ఆవిధంగా తేవడం జరిగింది. ప్రత్యేకంగా ఈప్రశ్న ఉద్భవించదు.

శ్రీ వి. శ్రీకృష్ణ (మంగళగిరి) : అంత పెద్దపని చేయకపోయినా ఈసంవత్సరం పంటలు పోయినాయి కాబట్టి ఈ సంవత్సరమైనా additional assessment 3 1/2 ఎకరాల లోపు వారికి ఆపుతారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : సాధ్యంకాదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : సర్‌చార్జి ప్రవేశ పెట్టినపుడు కూడా తక్కువ భూమి ఉన్నవారిని మినహాయించాలనే principle ను ప్రభుత్వం అంగీకరించింది. అందువల్ల ప్రభుత్వంవారు తిరిగి ఆలోచించి ఆ principle ను అమలుచేసి తగ్గించడానికి పూనుకుంటారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : Act ను తయారు చేసినపుడే ఆ principle ను త్రోసిపుచ్చి చేసుకున్నాము. అందుచేత దానిని ఇప్పుడు అంగీకరించడమనే ప్రశ్న ఉద్భవించదు. సర్‌ఛార్జి యాక్టును కూడా repeal చేయడం జరిగింది.

శ్రీ వి. సత్యనారాయణ : 3 1/2 ఎకరాలే కాదు; ఒక్క ఎకరంకూడా మినహాయించడానికి ఒప్పుకోలేదు. మనరాష్ట్రంలో పంచాయతీ రాజ్యంముందు ప్రవేశ పెడితే ఇతర రాష్ట్రాలవారు దానిని స్వీకరించారు. అలాగే యు. పి. మొదలైన రాష్ట్రాలలో ఈ విషయమై జరిగిన మంచి దృష్టిలోనికి తీసుకుని ప్రభుత్వం పునరాలోచిస్తారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : మంచి అనేమాటకు నిర్వచనం ఏమిటో నాకు అర్థం కావడంలేదు. హెచ్చుగా డబ్బు కావాలని ways and means improve చేసుకోడానికే కదా అట్లా చేశాము. ఆ విషయమై చర్చలుకూడా చాలా దీర్ఘంగా జరిగాయి. మంచి అనేమాటకు నిర్వచనం చేయడం చాలా కష్టం.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఆ principle ను మనం అంగీకరించలేదు అంటున్నారు. కరాచీలో minimum land కు exemption ఇవ్వాలనే fundamental ను మరచిపోయారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : ఒకసారి అనుకున్నది శాశ్వతంగా ఉండాలను కుంటే అమెండుమెంట్సు అనే మాటను తీసివేస్తే బాగుంటుంది. సవరణలు అనేవి

ఎప్పటికప్పుడు నూతనమైన పరిస్థితులకు అనుగుణంగా వస్తుంటాయి. Amendments Acts, repeals అనేవి అట్లాగే వస్తుంటాయి.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు (ఏలూరు) : మంచి అనేది ఏదో తెలియదని సెల విస్తున్నారు. మొదటి యాక్టును రెండవ యాక్టును వుండే వ్యత్యాసమే మంచి. ఆ దృష్టితో సమాధానం చెబుతారా ?

శ్రీ ఎన్. రామచంద్రారెడ్డి : Undue hardship వుంటే తగ్గించడానికి ప్రయత్నం చేస్తాము. ఆవిధంగా చూస్తే మంచే, అసలు land revenue తీసివేస్తే చాలా బాగుంటుంది! అది ఇంకా మంచి! ఆవిధంగా నిర్వచనం ఇచ్చినపుడు ప్రభుత్వ యంత్రాంగం జరిగే అవకాశం ఉండదు.

SALARIES TO THE TEACHERS IN MARKAPUR PANCHAYAT SAMITHI

1108—

* 1106 (91) Q—*Sri P. Rajagopala Naidu [Put by Sri C. D. Naidu (Chittoor)]:* Will the hon. Minister for Planning be pleased to state :

(a) whether it is a fact that the teachers in Markapur Panchayat Samithi in Kurnool district were not paid their salaries from January to March 1961 ;

(b) whether it is a fact that the allotment of funds by the Government to the Panchayat Samithi has been delayed ; and

(c) if so, the reasons therefor ?

The Minister for Planning (Dr. M. Chenna Reddy): (a) No, Sir.

(b) and (c) Do not arise.

(ఎ) లేదు.

(బి), (సి) ఉద్భవించవు.

GULHATI COMMISSION REPORT

1109—

* 79 (2762) Q—*Sarvasri S. Vemayya, Vavilala Gopalakrishnayya, P. Rajagopala Naidu, N. Venkataswamy and G. C. Kondiah:* Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether the Gulhati Commission has admitted the report.

(b) if so, the recommendations of the Commission thereon ; and

(c) whether a copy of the same will be placed on the Table of the House ?

The Minister for Irrigation and Power (Sri A. C. Subba Reddy) : (a) Yes, Sir.

(b) and (c) The Government of India have desired that the report should be treated as secret for the present. Hence the Government regret their inability to place either the recommendations of the Commission or the report on the Table of the House.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ప్రభుత్వం రిపోర్టును రహస్యంగా ఉంచాలని అంటున్నారు. అయితే నిజలింగప్పగారు 1000 T. M. C. feet గోదావరినీరు కృష్ణలోనికి రావడానికి ఒప్పుకున్నారు అన్నారు. వారు అలా చెబుతున్నప్పుడు మనం మాత్రం ఎందుకు తెలియచేయకూడదు ? అది యథార్థమేనా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : నిజలింగప్పగారు ఏమిచెప్పారోకాని అది అవును, కాదు అని నేను చెప్పినా రిపోర్టును బైటపెట్టినట్లే అవుతుంది. వారు చెప్పి ఉంటే కేంద్రప్రభుత్వంచేసిన ఉత్తరువును వారు ఉల్లంఘించినట్లు అవుతుంది. కేంద్రప్రభుత్వం చర్యతీసుకుంటే తీసుకోవచ్చు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : రిపోర్టును బైటపెట్టకూడదని అన్నారు. దాని తాలూకు భావం ఏమిటో చెబితే బాగుంటుందికదా ! రిపోర్టు సీక్రెట్ అన్నారుగాని substance secret అనలేదు.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : Legal opinion కు పంపి కనుక్కొని చెబు తాను.

శ్రీ వి. శ్రీకృష్ణ : గుల్హాతీ కమిషన్ రిపోర్టుమీద మన రాష్ట్రమంత్రులే కొంత మంది పత్రికావిలేఖరులతో చెప్పిన విషయాలున్నాయి. ఇంత బహిరంగంగా పత్రిక లకు యిచ్చిన సారాంశాన్ని సభముందు చెబితే బాగుంటుందేమో !

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : సభముందు పెట్టకూడదని మాకేమీలేదు. తప్ప కుండా పెట్టాలి. ఫైనల్ గా రికమెండేషన్సు study చేసి కేంద్రప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకునేముందు బహుశా శాసనసభముందు రిపోర్టు పెట్టి వారి opinion తీసుకునే చేయాలనికాని ఏదో మభ్యపెట్టి చేయాలని ప్రభుత్వఉద్దేశంకాదు.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు (నందిగామ) : ఆ రిపోర్టు సీక్రెట్ అన్నారు. ఎంతకాలంవరకు ? అన్నిరాష్ట్రాలకు అట్లాగే చెప్పారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : అన్నిరాష్ట్రాలకు చెప్పారు.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : ఎంతకాలంవరకు ?

Sri A. C. Subba Reddy : Till it is finally decided by the Centre.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : పత్రికలలో రోజూ ఒక వార్త వస్తోంది. నిజలింగప్ప గారు ఏదో చెబుతున్నారు. ఇందులో ఏది యథార్థమో తెలియకుండా వుంది. ఈ సందేహనివృత్తి చేయడానికైనా రిపోర్టులో ఉందో లేదో సభకు చెప్పగలుగుతారా ?

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి : పత్రికలలో వచ్చేవాటినన్నింటిని నిజమో అబద్ధమో చెబుతూ ఉండాలి అంటే కష్టం.

శ్రీ జి. సి. వెంకన్న : ఫైనల్ స్టేజి వచ్చినపుడు చెబుతామన్నారు. ఇపుడే సభలో చర్చించే అవకాశం కలుగజేస్తే న్యాయంజరగడానికి ఎక్కువ అవకాశం ఉంటుం దేమో ప్రయత్నం చేస్తారా ?

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి : రిపోర్టు సభముందుపెట్టి చర్చచేస్తే బాగుంటుంది కాని ఇప్పుడే సభ ఏమి చర్చించాలో నాకు అర్థంకావడంలేదు. సభ్యులు ఏమి అను కున్నా.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : కేంద్రమంత్రిగారు ఒకరు దానిపై నిర్ణయం తీసు కుంటున్నామని స్టేటుమెంటు యిచ్చారు. పత్రికలలో పడింది. నిర్ణయం తీసుకునే ముందు రిపోర్టు పబ్లిష్ కావాలని కేంద్రానికి మన ప్రభుత్వంవారు గట్టిగా వ్రాస్తారా ?

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి : తప్పకుండా వ్రాసేఉన్నాము.

శ్రీ బి. శ్రీరామమూర్తి (విజయనగరం) : ఎమర్జెన్సీఉన్న కాలంలో దానిపై నిర్ణయం తీసుకోకూడదని కేంద్రానికి తెలియచేసినట్లు చెబుతున్నారు. అటువంటి ఆలోచన ప్రస్తుతంలేదా ? కేంద్రం అంగీకరించలేదా ?

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి : మనం చెబుతూవచ్చాము ఆ విధంగా, అంతేకాని ఎమర్జెన్సీకాబట్టి ఇప్పుడు తీసుకోము అని కేంద్రప్రభుత్వం చెప్పలేదు.

Sri Vavilala Gopalakrishnayya : I am reading a newspaper report, Sir. "The Chief Minister of Mysore Sri S. Nijalingappa, said in the State Legislative Assembly here, today, that it was imperative that the Government of India recognised facts and once for all set aside any assessment based on the 1951 'so-called' agreement governing the allocation of the waters of the Krishna and Godavari". He further stated, 'We have received a copy of the report of the Gulhati Commission......" శాసనసభలో నిజలింగప్పగారు స్టేటుమెంటు యిచ్చారు. దానిపై ఆధారపడకుండా పత్రికలను నమ్మము అన్నారు. శాసనసభలో యిచ్చిన స్టేటుమెంటు హిందూలోపడితే నమ్మకుండా ఉండడానికి లేదుకదా ! ప్రజలకు రిపోర్టు తెలియచేయకుండా నిర్ణయం చేస్తామని కేంద్రం అంటోంది. మమ్మల్ని, ప్రజలను అంధకారంలో ఉంచి decide చేస్తే అన్యాయం అవుతుంది. ప్రజలకు చెప్పకుండా నిర్ణయం తీసుకోకూడదని కేంద్ర ప్రభుత్వానికి చెబుతారా ? నిజలింగప్పగారి స్టేటుమెంటు తప్పు అని చెప్పగలరా ? The Chief Minister of Mysore said, "This will bring about 1000 TMC Ft. of additional surplus in the Krishna"

Mr. Speaker : Has the Chief Minister of Mysore referred to the Gulhati Commission Report ? Did he divulge anything ?

Sri Vavilala Gopalakrishnayya : Yes, Sir. With your permission, I will read another sentence from the speech of the Chief Minister of Mysore, as reported in the Press. He said, "Mr. Nijalingappa said that it was evident after such lengthy technical studies by the Gulhati Commission that the so-called 1951 agreement could not possibly

survive because it was done 'in haste and without proper data and study'.

"The Chief Minister, who was making a comprehensive statement to the House on the Government's attitude to the vital question of the waters of the Krishna and Godavari following the submission of the Gulhati Commission's report thereon, said that one very outstanding fact which emerged very clearly from the report was the vindication of our stand in respect of the so-called 1951-allocation which the Mysore Government had consistently stated was not acceptable to them as it was unfair distribution".

"Mr. Nijalingappa said that the fact that certain States had the advantage of history and that they commenced their irrigation projects earlier than others should not permanently damage the interests of peace and prosperity of the thousands of people living in the backward famine-striken areas mostly in Mysore".

Sri N. Sanjeeva Reddy: It is not proper that we should bring in the name of the Chief Minister of Mysore.

Mr. Speaker : The hon. Members are only bringing to the notice of this House about some remarks made by the Chief Minister of Mysore in the Mysore State Assembly.

Sri N. Sanjeeva Reddy : I may tell the House, Mr. Speaker, that not even one point or word is divulged from the report of the Gulhati Commission Report.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : నిజలింగప్పగారు ఏదో తప్పుచేసి ఉంటే నేను తప్పు చేయదలచుకోలేదు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి : నిజలింగప్పగారిని గురించి యిక్కడ చర్చించడం న్యాయంకాదని నా ఉద్దేశం.

Mr. Speaker : As a matter of fact, the question is, whether he has made that statement based on the Gulhati Commission Report. Any how, I would request the hon. Minister for Irrigation and Power to go through the statement in detail and then if necessary to correspond with the Central Government. Since in some of the States, portions of the Gulhati Commission Report are being divulged, whether this Government also can reveal it to the Public—Let them know that from the Central Government.

Sri N. Sanjeeva Reddy: That can be done, Sir.

Vavilala Gopalakrishnayya: Whether he is revealing anything—

Mr. Speaker : I asked the hon. Minister to go through the entire statement.

Sri Vavilala Gopalakrishnayya: I will read just one sentence from that statement, Sir. "In respect of augmenting the supplies, the Commission has recommended two possible link canals between the Godavari and the Krishna. We feel that a major solution will be large scale canal from Inchampalli reservoir on the Godavari to the lower reaches of the Krishna. I believe this will bring about 1000 TMC Ft. of additional surplus to the Krishna".

Mr. Speaker : That will do.

డాక్టర్ టి. వి. యస్. చలపతిరావు : శ్రీ నిజలింగప్పగారు పత్రికా విలేఖరులతో మాట్లాడుతూ చెప్పారనుకుంటా. అదికాక మైసూరు శాసనసభలో ప్రకటన చేశారు. అదృష్టవశాత్తు ముఖ్యమంత్రిగారు సామరస్యంగా పరిష్కారం చేయడానికి ప్రయత్నం చేస్తున్నారు. అదేదృష్టితో నిజలింగప్పగారు ముఖ్యమంత్రిగారికి ఆ ధోరణిలో ఏమయినా ఉత్తరం వ్రాసారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : శ్రీ నిజలింగప్పగారు మన ముఖ్యమంత్రిగారికి వ్రాసినట్టుగా నాకు తెలియదు.

SPECIAL OFFER FOR IMPLEMENTATION OF THE RECOMMENDATIONS OF THE GULHATHI COMMISSION

1110—

2855 Q.—*Sri Tenneti Viswanatham :* Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether the Government are aware that a Special Officer was appointed by the Central Government to implement the recommendations of the Gulhati Commission;

(b) whether the Government has been consulted by the Central Government beforehand in this matter;

(c) whether the Government's attention has been drawn for a news item dated November 15th, published in *Indian Express*, dated 16th November 1962 referring to this appointment; and

(d) whether the Government have taken any steps to step this work pending the emergency?

Sri A. C. Subba Reddy: (a) What the Govt. are aware of is that Sri C. L. Heda, a member of the Central Water and Power Commission in collaboration with Shri M. D. Jaini, is conducting an examination of the report of the Krishna Godavari Commission. The Government have no information that Sri Heda has been appointed as Special officer or that he has been appointed to implement the recommendations of the Gulhati Commission.

(b) Does not arise.

(c) The Govt. are aware of the news item.

(d) No communication of any kind has been received from the Government of India in this regard. Hence

the question of taking any steps to stop this does not arise.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : ఇందాక చెప్పిందే మనవి చేస్తున్నాను. ఇది నిజంగా క్రిందటి డిసెంబరు సెషనులోనే ఆన్సరు చేయవలసిన ప్రశ్న. వేరే ఫోగట్టా అక్కరలేదు. సెక్రటేరియట్‌లో ఉన్న ఇన్ఫర్మేషనే. ఇంత అయిపోయిన తరువాత జవాబు యిచ్చారు. ఇప్పుడు ఆయన స్పెషల్ ఆఫీసరు అన్నటువంటి కమ్యూనికేషన్ మాకు ఉందో లేదో తెలియదంటున్నారు. చాల ఆశ్చర్యంగా ఉంది. ఏ హోదాలో యిక్కడికి వస్తే మన ఆఫీసర్లు కాగితాలు చూపించారు. స్పెషల్ ఆఫీసరని తెలియకపోతే, కమ్యూనికేషన్ లేకపోతే వారంతట వారు వస్తే మనవారు కాగితాలు చూపిస్తున్నారా!

Sri A. C. Subba Reddy : Sri Heda is a member of the Central Water and Power Commission. మన కాగితాలు వారు ఏమి చూడలేదు. రాజీ కావడానికి ప్రయత్నం చేయడానికి ఆంధ్రప్రదేశ్ గవర్నమెంటు యొక్క views ఏమిటో కనుక్కొనడానికి వచ్చారు. కాని ఆయన ఏదో స్పెషల్ ఆఫీసరని, ఏదో ఇవ్వాలని అనేది ఏమీ లేదు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : ఆ news item తప్పా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : నాకు సంబంధించినంత వరకు తప్పే.

శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య : ఇక్కడికి వారు స్పెషల్ ఆఫీసరుగా enquiry కోసం వచ్చారు. మహారాష్ట్ర వెళ్ళారు, మైసూరు వెళ్ళారు, మళ్ళా ఇక్కడికి వచ్చారనే ప్రెస్ న్యూస్‌ని contradict చేయకపోగా discuss చేశారు. ఇక్కడికి వారు వచ్చి పోయిన సంగతి తెలుసునా ? ఏమి details అడిగారో చెప్పగలరా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : వచ్చింది తెలుసును. స్పెషల్ ఆఫీసరుగా రాలేదు. సెంట్రల్ వాటర్ అండ్ పవరు కమిషను మెంబరుగా వచ్చారు. అన్ని రాష్ట్రాలలోను పర్యటించారు. ఏవయినా రాష్ట్రాల మధ్య రాజీ చేయడానికి వీలుంటుందేమో చూడడానికి వచ్చారు గాని స్పెషల్ ఆఫీసరుగా డిక్టేటు చేయడానికి రాలేదు. దానికి జవాబు కావాలంటే ఒక పేరా చదివి వినిపిస్తాను.

"This Government feel that it is not desirable to hold up projects pending decision on the Krishna - Godavari Commission report and waste water into the sea when the country is suffering for shortage of food. It is also

the view of this Government that so long as clearance of projects in the State are confined to the provisions of 1951 agreement, there need be no objection on our part. It is requested that the Government of India may consider clearance of projects such as Pochampadu, Srisailam, Tungabhadra High Level Canal II Stage, Nagarjunasagar II Stage etc . in the Andhra Pradesh very expeditiously."

శ్రీ బి. శ్రీరామమూర్తి : గుల్హాటీ కమీషను రిపోర్టుమీద కేంద్రం నిర్ణయం తీసుకునే లోగా మన ప్రాజెక్టులను ఆపుచేయడం ప్రశ్న లేదు. అమలు చేస్తామని మంత్రిగారు శలవిచ్చారు. ఆ అభిప్రాయంతో స్థిరంగా ఉన్నారా? ఆ రకంగా చేయడానికి నిర్ణయం తీసుకున్నారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఆ మాదిరిగా ప్రశ్న వేస్తే నిజలింగప్పగారు వారు కట్టుకుంటే నేను కడతానని జవాబు యిచ్చినారు.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు : మనం చేసిన సూచనకి శ్రీ హాడాగారు ఏమి చెప్పినారు?

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి : ఉత్తరం వ్రాశాము. జవాబు లేదు.

శ్రీ పిల్లలమఱ్ఱి వెంకటేశ్వర్లు: ఎన్నాళ్ళయినది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : 13 వ నవంబరున.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : 13 వ నవంబరున ఉత్తరం వ్రాసిన తరువాత కేంద్ర మంత్రిగారు వచ్చారు కదా, దానిని గురించి ఏమయినా చర్చ జరిగిందా ? వారు ఏమన్నారు ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి :తప్పకుండా వ్రాశాము కాబట్టే యీ మాదిరిగా వారు కూడా ఏదయినా మార్గం ఉన్నదేమో చూడడానికి వచ్చారుగాని వారి will ను మన మీద రుద్దడానికి రాలేదు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : డిసెంబరు సెషనులో ఇదే సమస్య వచ్చినప్పుడు శ్రీ హాడా సెంట్రల్ వాటర్ అండ్ పవరు కమిషను మెంబరుగా వచ్చారని చెప్పారు. అన్ని రాష్ట్రాలు తిరిగారు, data collect చేశారని మంత్రిగారు చెబుతున్నారు. రాజీ చేయడానికి ప్రయత్నించినట్లుగా మంత్రిగారు చెప్పిన దానిని బట్టి అర్థమవుతోంది.

వారు చేసిన ప్రతిపాదనలు ఏమిటి? వారు గుల్హాటీ కమీషనుకంటె అదనంగా తీసుకున్న data ఏమిటి?

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి : Data ఏమీ లేదు. గుల్హాటీ కమీషను మన ఇంజనీర్లు స్టడీ చేసిన దానినిబట్టి ఆంధ్రఫ్యాక్ట్స్ ఏమయినా తెలుస్తవేమోనని ప్రయత్నం చేశారు. అప్పుడు మన ఇంజనీర్లు, మన ప్రభుత్వం సాధారణంగా యితర రాష్ట్రాలవారు ఏమి చెప్పారో అది తెలియనిదే మా opinion చెప్పడానికి కష్టంగా ఉందని చెప్పి పంపించారు.

శ్రీ వి. సత్యనారాయణ : అధ్యక్షా, గత నవంబరులో వ్రాసిన letter లోని కొంత భాగాన్ని చదివి వినిపించారు. ఆ letter సభ్యులకు అందజేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఇవ్వవలసినప్పుడు తప్పక ఇస్తాము.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : ఒక భాగము చదివిన తరువాత మిగతా భాగాన్ని కూడ rules ప్రకారము table మీద పెట్టవలసినది. అది సరే. సెంట్రల్ మినిష్టరు గారు ఇక్కడకు వచ్చినప్పుడు మేము కొంతమంది శాసన సభ్యులము interview చేశాము. నాగార్జునసాగర్ రెండవ ఫేజ్‌తో సహా మన స్కీములన్నీ sanction చేస్తామని మాతో చెప్పారు. అటువంటిమాట మంత్రిమండలిని కలుసుకొన్నపుడు చెప్పారా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : చెప్పినట్లుగా నాకు జ్ఞప్తి లేదు.

Sri Vavilala Gopalakrishnayya : "The Mysore Government has made it clear to the Central Government that if the Andhra Pradesh Government proceeded further with the Nagarjunasagar and Srisailam Projects utilising as now contemplated by it the Krishna waters, Mysore will have no other alternative but to proceed with its projects in the upper reaches of the river." అని మైసూరు ముఖ్యమంత్రి నిజలింగప్పగారు బెంగుళూరులో మార్చి 2 న చెప్పారు. అది హోడాగారికి ఇచ్చిన జవాబా? లేక ఇంకొక జవాబు వున్నదా?

Srri A. C. Subba Reddy : I cannot recognise his paper cutting.

Sri Vavilala Gopalakrishnayya : It is not a paper cutting. It is a statement made by another Chief Minister. Its

propriety, you may question; but you cannot question the statement. It is an official statement given in the Assembly, and it is published in newspapers and it is never contradicted by that Government. As such, I would like to know what reply we have received from the Mysore Government. Our Government wrote in November, and this statement is dated 2nd March. What steps have been taken in the intervening period and what is the resultant position ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : తెలుగులో చెప్పమనండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : దానిమీద తప్పకుండా protest చేయాలని వారి మనవి.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : గుల్జారీలాల్ నందా గారు మద్రాసు వచ్చి, కృష్ణా, గోదావరి బోర్డులో మద్రాసుకు చోటు ఇచ్చే విషయం ఆలోచిస్తున్నాము అని చెప్పారు. ఈ బోర్డును వేయడానికి మన ప్రభుత్వము ఒప్పుకొన్నట్లేనా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఈ బోర్డుకు ఒప్పుకోలేదు. అసలు బోర్డు అక్కరలేదని వ్రాశాము. ఈ మాదిరివి papers లో వస్తే దానిని పట్టుకొని questions time ని waste చేయడము అంత మంచిది కాదు.

ACCIDENT IN N. S. PROJECT AREA.

1111—

*673 (2532) Q.—*Si B. Dharma Bhiksham (Nalgonda)* : Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether the Government will place on the Table of the House the number of recorded accidents in Nagarjuna Sagar Project area so far from the date of commencement of the construction of the Project; and the number of accidents therein pertaining to which cases have been filed; and

(b) the number of people who died and the number of injured persons ?

(a) and (b) Yes, Sir. A statement showing the number of records fatal and non-fatal accidents which occured in the Nagarjunasagar Project, from the commencement of the Project to end of 1962, is placed on the Table of the House. The Department have not filed any cases in regard to accidents coming under the purview of Workmen's Compensation Act, 1923.

A Statement showing the number of traffic (road) accidents which occured, the number of persons who died and who were injured in these accidents in which cases have been filed is also placed on the table of the House.

Statements laid on the Table of the Housa

I. Statement showing the number of accident cases (Fatal & Non-fatal) that occured in Nagarjunasagar Project, from commencement of the Project to end of September 1962 :

Nature of accidents	Dam:	Right- Canals	Left- Canals	Total:
Fatal Accidents: (deaths)	65	32	23	120
Non-fatal Accidents: (Injuries)	2834	497	495	3826
Total.	2899	529	518	3946

II. Statement showing the number of traffic accidents which occured and the number of charged (i. e.) in which cases have been field, from the commencement of the Project, to end of September 1962 :

Total Members of trafic accidents	Number of persons died or injured in these accidents.	Number of cases charged (i.e.) in which cases have been filed,
95	56 (Died)	43
	115 (Injured)	
	Total171	

శ్రీ బి. ధర్మభిక్షం : Fatal accidents, non-fatal accidents సుమారు 3946 అయినవని, Workmen Compensation Act క్రింద అవి record కాలేదని అంటున్నారు. దీనివల్ల payment కూడ చేయలేదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : Payment చాలవరకు జరిగినది. Dispose of అయిన fatal accidents 77 అని non-fatal accudents 3161 అని మనవిచేశాను.

శ్రీ వి: పోతరాజు (విజయవాడ-నార్తు) : ఈ accidents కి గురి అయిన వారిలో డిపార్టుమెంటుకు సంబంధించినవారు ఎంతమంది వున్నారు ? contract labour కి సంబంధించిన వారెంతమంది వున్నారు ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఇవి రెండూ కలిసివున్న అంకెలు Separate figures లేవు.

శ్రీ టి. వి. ఎస్. చలపతిరావు : ఈ చనిపోయినవారందరు insurance scheme వల్ల cover చేయబడినారా ?

Sri A. C. Subba Reddy: There is no information.

శ్రీ ఎ. సర్వేశ్వరరావు : రబిన్ క్వారస్‌నుంచి dam site కి వస్తువులు తీసుకొని పోయేటప్పుడు workers లారీలలో తీసుకొని వెడుతున్నట్లు తెలుస్తున్నది. అలా తీసుకొని వెడుతూవుండగా జరిగిన ప్రమాదాలు దీనిలో వున్నవా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : Contractor క్రింద వున్న labour అయినా గవర్నమెంటు డిపార్టుమెంటు క్రిందవున్న workers అయినా సరే accident ఏది జరిగినా Workmen Compensation Act క్రింద compensation ఇవ్వబడుతుంది.

శ్రీ బి. దర్మభిక్షం : రెండురకాల కేసులు వున్నవి. payment జరిగిన కేసులు ఎన్ని ? pending లో వున్న కేసులు ఎన్ని ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : Payment 77 fatal accidents కి జరిగింది. 3161 non-fatal accidents కి జరిగినదని చెప్పాను.

శ్రీ బి. దర్మభిక్షం : Traffic Control సరిగా లేనందువల్ల కొన్ని accidents జరిగినవి. అక్కడ మునిసిపాలిటీవంటి సంస్థను ఏర్పాటుచేస్తే traffic control అయ్యే పరిస్థితులు వుంటాయి. ఈ విషయం గురించి ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : Traffic rules ను apply చేస్తున్నాము Traffic ను Control చేసే staff వుంది. Speed ను control చేస్తున్నారు. అందువల్ల 43 కేసులు పెట్టబడినవి. అందులో 27 conviction అయినవి 11 కేసులు acquit అయినవి.

TAKING OVER OF NAGARJUNA SAGAR PROJECT

1112—

*944 Q.—*Sarvasri G. C. Kondaiah and P. Rajagopal Naidu (Put by Sri Vavilala Gopalakrishnaiah):*—Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether there is any proposal to request the Central Government to take over the Nagarjunasagar Project; and

(b) if so, the benefit that the State Government is going to get out of it ?

Sri A. C. Subba Reddy:—The State Government have made the following proposals to the Planning Commission for consideration :

(i) The Project may be treated as a National Project and financed by the Government of India fully, the State Government accepting complete responsibility for execution and maintenance of the project. The Andhra Pradesh Government may be relieved of the liability to repay the loan already advanced by Governmet of India. The receipts from the Project will be made over to the Government of India and the cost of maintenance will be debited to them :

(ii) Alternatively, the project may be treated as a State project of National importance and kept outside the Third and Fourth Plans, the

Government of India meeting the full cost as a loan to the State Government. The loan assistance for this project should be given in addition to the Central assistance promised to the State Government.

(b) If the Nagarjunasagar Project is kept outside the State Plan and is financed by the Centre, it would enable the diversion of the existing III Plan provision of Rs. 45 Crores to other medium and minor irrigation schemes, and also to schemes under other heads of development such as power, medical and communication facilities etc.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : ఎన్నాళ్ళక్రింద వ్రాశారు ? ఇది వ్రాయక పూర్వం ఏదైనా వ్రాశారా ?

శ్రీ ఎ. సి.సుబ్బారెడ్డి : మన ముఖ్యమంత్రిగారు లీడర్ అయిన తరువాత వ్రాశారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : అంతకు పూర్వం వ్రాయలేదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : వ్రాసినట్లు ఇక్కడ ఇన్ఫర్మేషన్ లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : దీనికి సమాధానం ఏమి వచ్చింది.

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ముఖ్యమంత్రిగారు వ్రాసింది 7-9-1962 దానికి reply.

"It will not be possible to make an exemption in the case of Nagarjunasagar and treat it as a National Project outside the State Plan because there are several large projects in the other States like Bakra Nangal, Chambal, Ramaganga, Kosgi, Hirakud, etc. which will also claim similar treatment. You will agree with me that it would not be possible for the Centre to accept..."

శ్రీ వి. విశ్వేశ్వరరావు : భక్రానంగల్ కేంద్ర ప్రాజెక్టుక్రింద కట్టారు. దాని మీద వడ్డీ వసూలుచేయాలని అక్కడవున్న ప్రభుత్వానికి వ్రాయటం జరిగిందని అప్పట్లో

పత్రికలలో వచ్చింది. కనీసం మొట్టమొదట కోరినట్లుగా ఈ ప్రాజెక్టుమీద వడ్డీలేకుండా భాక్రానంగల్ ప్రాజెక్టు మాదిరిగా ట్రీట్ చేయాలని కేంద్రప్రభుత్వానికి రిప్రజెంట్ చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : చాలా దఫాలు represent చేయటం జరిగింది. ఓరల్ గా కూడా అడిగాను. ఆఖరుకు మూడు alternatives ఇచ్చి వ్రాశాము. ఏదో పేపర్లో వచ్చిందని సభ్యులు చెబుతున్నారు. Large projects in other States like Bakra Nangal అని అన్నారు. అందువల్ల వాటికంతా claim చేస్తారు. ఇవ్వవలసి వస్తుంది, అందువల్ల ఇవ్వటానికి వీలులేదని వారి లెటర్ లో వుంది.

శ్రీ బి. శ్రీరామమూర్తి : Loan మీద వడ్డీ వసూలు చేయకూడదనేదే కాకుండా వసూలుచేసేది అయినా ప్రాజెక్టు మీద రిటర్న్స్ వచ్చిన తరువాత వసూలు చేయాలని, అంతవరకు వద్దని request చేయబడిందా ? వడ్డీరేటు తగ్గించాలని కూడా కోరబడిందా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : అదంతా చేయబడింది. ప్రాజెక్టు ప్రొడక్షన్ లోకి వచ్చేవరకూ చేయటానికి వీలులేదు, అది ప్రావిన్షియల్ గవర్నమెంటుకు ఆర్థిక ఇబ్బంది అని చెప్పటం జరిగింది. కాని వారు ఒప్పుకోలేదు. ఇంటరెస్ట్ లోన్ గా ఇచ్చి ఆ interest కు interest calculate చేయవద్దని latest గా అడిగాము.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : మాలాంటివారికి పూర్వాపర సంబంధాలు బాగా తెలుస్తాయి. కాబట్టి ఆ ఉత్తరాలు టేబిల్ మీద పెట్టిస్తే బాగుంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : మీరుగాని, కేంద్రంగాని ఒప్పుకొంటే నాగార్జునసాగర్ ప్రాజెక్టును మేమే కడతాం అని ఇతర దేశాలవారు మనకు వ్రాశారా ? వ్రాస్తే ఏమి సమాధానం ఇచ్చారు ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఇతర దేశాలవారు direct గా correspond చేయరు, కేంద్రానికి వ్రాశారేమో నాకు తెలియదు. ఏదో ambassadors వచ్చినప్పుడు oral గా అది తీసుకొంటాం, ఇది తీసుకొంటాం అని చెబుతూవుంటారు.

ADDITIONAL CENTRAL FINANCIAL HELP FOR NAGARJUNASAGAR PROJECT

1113—

* 2210 Q.—*Sri V. Visweswara Rao:* Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether the Government received any extra financial help for Nagarjunasagar Project form the Centre; and

(b) if so, how much for the Third Plan period ?

Sri A. C. Subba Reddy : (a) No, Sir.

(b) Does not arise.

శ్రీ పి. శ్రీకృష్ణ : ముఖ్యమంత్రిగారు, ఆర్థికమంత్రిగారు మూడవ పంచవర్ష ప్రణాళికలో 20 కోట్లు అదనంగా సహాయం చేయమని అడిగినట్లుగా పత్రికలలో ప్రకటించారు. అలాచేస్తే సమాధానం ఏమి వచ్చింది ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : Correspondence చేశారు. పూర్తిగా State ceiling లో వేయవలసివుంది కాని ఇప్పుడు ఎమర్జన్సీలో extra గా over and above వాటికి డబ్బు ఇవ్వటానికి వీలులేకుండావుందని వ్రాశారు.

శ్రీ పి. బాపయ్య (తిరువూరు) : నందిగామా తాలూకా వరకు కాలువను తీసుకు వస్తే వారు కట్టవలసిన బెటర్ మెంట్ టాక్స్‌ను ముందుగానే కట్టగలమని అక్కడి రైతులు కె. ఎల్. రావు కాన్ఫరెన్స్ జరిపినప్పుడు తెలియచేయగా ఆవిధంగా ప్రయత్నం చేస్తామన్నారు కనుక అంతవరకు కాలువ త్రవ్వటానికి అయ్యే నాలుగుకోట్ల రూపాయలను అదనంగా సేకరించటానికి అవకాశం వున్నదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : కె. ఎల్. రావుగారు ప్రయత్నం చేసినమాట నిజమే. కాని ఇది over and above the ceiling. కె. ఎల్. రావుగారు యం. పి. గా కేంద్రప్రభుత్వం నుండి తీసుకువస్తే తప్పకుండా చేయబడుతుంది.

(Sri V. Visweswara Rao got up in his seat)

Mr. Speaker : Usually when a Member has put the question, I allow the supplementaries to others first and then ultimately I call upon the Member who has put the question to put supplementaries.

Sri V. Visveswara Rao : That is not the practice, Sir. My request is : ప్రశ్న అడిగిన మెంబర్‌కు ముందుగా సప్లిమెంటరీస్ అడిగే అవకాశం యిస్తే...

Mr. Speaker : When other Members get up, perhaps even before you, I call them. I will be noting all the Members. That way one after another I call them and particularly I give the last opportunity to put supplementaries to the Member who has put the main question.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : మెంబర్ ముందు ప్రశ్న ఇచ్చినప్పుడు కొంత ఇన్ఫర్మేషన్ వుంచుకొని అడుగుతారు. అటువంటప్పుడు ముందుగా ఆ మెంబర్ కే అవకాశం ఇచ్చి తరువాత ఇతర సభ్యుల కిచ్చి మళ్ళా చివరకు ప్రశ్న అడిగిన మెంబర్ కు ఇస్తే బాగుంటుంది.

Mr. Speaker: I give an opportunity to the other Members first and lastly, ofcourse, I call the Member who has put the main question. Not that I should not give an opportunity to the Member who has put the main question. I am not of that view.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : ఇదివరకు మనకు వున్న ఆచారం ప్రకారం మొదట ప్రశ్న అడిగిన మెంబర్ ఒకటి రెండు ప్రశ్న లడిగిన తరువాత మిగతా మెంబర్స్ అడగటం, తరువాత చివరకు మళ్ళా ఒకసారి అవకాశం ఇస్తే కంక్లూడ్ చేస్తారు.

మిస్టర్ స్పీకర్ : అందుకే చివరికి అవకాశం ఇస్తున్నాను. I want to give an opportunity. I will call one after another.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : కె. ఎల్. రావుగారు ఎం. పి. గా ప్రయత్నం చేస్తూవుండటం బాగానే వుంది. నందిగామ రైతాంగం ఆవిధంగా సిద్ధంగా ముందుకు వస్తున్నప్పుడు. కె. ఎల్. రావుగారు, కేంద్రప్రభుత్వము ప్రయత్నం చేస్తున్నప్పుడు కాలువ అక్కడివరకు రావటానికి అదనంగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చే విషయం మీద ఉత్తర ప్రత్యుత్తరాలు నడుపుతున్నారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : మాకు ఈ విషయం కె. ఎల్. రావుగారు చెప్పారు. దీనితో స్టేట్ గవర్నమెంటుకు సంబంధం లేదు. అంతా కేంద్రప్రభుత్వమే చూస్తుందనే ఉద్దేశంతో కాబోలు నందిగామ రైతాంగం కేంద్రమంత్రిగారి వద్దకు వెళ్ళి మెమొరాండం ఇచ్చారు. అది మాకు తిరిగి వస్తుంది. అప్పుడు తీసుకొంటాము.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : నం . ప్రజలకు ఇక్కడ ప్రభుత్వం వుందని, దానిలో సుబ్బారెడ్డిగారు మంత్రిగా వున్నారని తెలుసు. ఇక్కడకు వారు వచ్చారు.

మంత్రిగారు ఆ సమయానికి లేకపోతే చీఫ్ ఇంజనీరును కలుసుకొని వారికి రిప్రజెంట్ చేయటం జరిగింది. వారికే మెమొరాండం ఇవ్వటం జరిగింది. మాకు చెప్పలేదు కాబట్టి మేము ఊరుకొంటామంటే రాష్ట్రమే చిక్కులలో పడే ప్రమాదం వుంది. కనుక చీఫ్ ఇంజనీర్‌తో చెబితే మీతో చెప్పినట్లేనని భావించి దీనిని వెంటనే టేకప్ చేస్తారా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : మెమొరాండం నా వద్దకు రాలేదు. నేను కూడా మొన్న కేంద్రమంత్రిగారు వచ్చినప్పుడు ఇది చాలా బాగా వుంటుంది, food production కు ఉపయోగపడుతుందని చెబితే వారు ఇది food production కు సంబంధించింది కనుక వ్యవసాయశాఖ ద్వారా ప్రయత్నించండి అని చెప్పారు. అది జరుగుతుంది.

శ్రీ సి. డి. నాయుడు : నాగార్జునసాగర్ వద్ద 800 మంది స్ట్రయిక్ చేయటం జరుగుతున్నది. దానికి కారణం ఏమిటి ? ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకోబోతున్నది ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ప్రత్యేక ప్రశ్న వేయండి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : మంత్రిగారు రాష్ట్ర ప్రభుత్వాన్ని గుర్తించకుండా కేంద్రప్రభుత్వమునకు మెమొరాండం ఇచ్చారు ; అందువల్ల అక్కడినుండి వచ్చిన తరువాత చెబుతామని అన్నారు. రాష్ట్రప్రభుత్వాన్ని 20 కోట్లు అడగటం, వారు ఇవ్వము అని చెప్పిన తరువాతనే నందిగామా తాలూకా రైతాంగం అంతా కలిసి మా తాలూకాకు కావలసిన కాలువను త్రవ్వితే మేము ఇవ్వవలసిన బెటర్‌మెంట్ టాక్స్ ముందే ఇస్తామని తెల్పారు. ఈ విషయాన్నే కె. ఎల్. రావుగారు రాష్ట్రప్రభుత్వంతో సంప్రదించిన తరువాతనే చేశారని మేము అనుకొంటున్నాము. ఆయన రాష్ట్రప్రభుత్వం నియమించిన కమిటీలో సభ్యుడు కూడ. ఆయన రాష్ట్రప్రభుత్వంతో సంప్రదింపులు జరపలేదా ? లేక అది మంత్రిగారికి తెలియదా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : మంత్రిగారికి కె. ఎల్. రావుగారు చెప్పటంవల్లనే తెలుసు కాని ఇంకోవిధంగా నాకు తెలియదు.

(Sri Pillalamarri Venkateswarlu rose in his seat to put a supplementary question)

Mr. Speaker: I have noted you, Mr. Venkateswarlu. I will call your name and then you can put the question. Otherwise, if you get up and put the question and the hon. Minister answers it, there is no point in my calling one hon. member after another.

I now call hon. Sri Ramana Reddy to put his question.

శ్రీ డి. వెంకటరమణారెడ్డి (దర్శి) : నాగార్జునసాగర్ మొదటి దశలో నెల్లూరి జిల్లాలో ఏ తాలూకాలైనా చేరి ఉన్నవా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : దర్శితాలూకా చేరి ఉన్నది.

శ్రీ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు : First phase ఎప్పుడు పూర్తి అవుతుంది ? పొలాలకు నీరు ఎప్పుడు ఇవ్వగలరో చెప్పగలరా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : First phase క్రింద 130 కోట్లు ఖర్చుపెట్టవలసి వుంది. ఇప్పటికి 70 కోట్లు ఖర్చుపెట్టాము. ప్రతిసంవత్సరం పదికోట్లు ఖర్చుపెట్టగలం. అందువల్ల ఆ లెక్కప్రకారం ఏడు సంవత్సరాలు పడుతుంది.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : ముఖ్యమంత్రికిగాని, ఇతర మంత్రులకుగాని ఇంత వరకు నాగార్జునసాగర్ స్కీములో, 1st phase, 2nd phase అని రెండు ఫేజులు లేవు. అంతా ఒకటే ఫేజు. కాబట్టి అంతా పూర్తి కావలసిందే. అందుకు అవసరమైతే ఫార్మల్ గా టెక్నికల్ శాంక్షన్ తీసుకుంటామని అన్నారు. కాని ఇప్పుడు first phase, second phase ఉన్నాయని చెప్పడం ప్రారంభించారు. ఇదివరకు మనం అవలంబించిన వైఖరిని ఇప్పుడు వదలుకున్నట్లా ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి ; అది ఏమీ లేదండి. కేవలం ఫైనాన్సు దృష్ట్యా first phase, second phase అని మొదలుపెట్టాము. Finance లేదు కాబట్టి ఇంతవరకు first phase మొదలుపెట్టినాము. Finance తీసుకవస్తే సంవత్సరానికి పదికోట్లు కాదు ; 15 కోట్లు ఐనా ఖర్చుపెట్టడానికి సిద్ధమే.

ALLOTMENT OF FUNDS TO SRISAILAM PROJECT

1114—

* 2417 Q.—*Sri P. Rajagopal Naidu [Put by Sri Ramachandra Rao Deshpande (Narayankhed)] :* Will the hon. Minister for Irrigation and Power be pleased to state :

(a) whether funds were allotted recently for the speedy execution of Srisailam Project ; and

(b) if so, the amount allotted towards this year's expenditure?

Sri A. C. Subba Reddy : (a) Yes, Sir.

(b) Rs. 65 lakhs, inlcuding the Budget provision of Rs. 10 lakhs.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : ఇప్పుడు ఎంతవరకు ఖర్చు ఐనది ?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి : ఇంచుమించు provision అంతా ఖర్చు ఐపోయింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : Provision తక్కువై పని ఆగిపోయిందా?

శ్రీ ఎ. సి. సుబ్బారెడ్డి: పని ఆగిపోలేదు. Provision తక్కువైనా ఏప్రిల్ నెలలో చేసుకోవచ్చు.

JAGIR BUILDINGS AT DUDI VENKATAPURAM

1115—

* 1959 (1823/M) Q.—*Sri A. Ramachandra Reddy (Buvanagiri)*: Will the hon. Minister for Buildings and Communications be pleased to state.

(a) whether it is a fact that the Jagir buildings at Dudi-Venkatapuram, Bhuvanagiri taluk, Nalgonda district, have been taken over by the Public Works Department, during 1952;

(b) the years in which the Public Works Department had done repairs and maintenance to the said buildings after taking over the same;

(c) whether it is also a fact that Sri Guda Gopala Reddy, Village Officer, had occupied those buildings and kept his seridars there after the year 1961;

(d) when the Executive Engineer, Public Works Department (Roads and Building), Nalgonda district, has

issued a notice to the said Sri Gopala Reddy, to vacate the building and hand-over the same to the Public Works Department and whether it is also a fact that even after the notice, the said Village Officer did not vacate the said buildings ;

(e) whether it is also a fact that the District Collector, Nalgonda, issued orders thereon, calling upon him to vacate the said buildings on the request of Executive Engineer, Public Works Department (Roads and Buildings), Nalgonda ;

(f) in whose possession the said building is at present;

(g) the reasons for the continuance of the Seridars of the said Gopala Reddy even after the said orders ; and

(h) what action the Government is taking to take the Public Works Department buildings from the illegal possession of Sri Gopala Reddy, and when ?

The Minister for Buildings and Highways (*Sri Mir Ahmed Ali Khan*) *:* (a) Yes, Sir.

(b) 1953 to 1960.

(c) The building was locked-up by Sri Guda Gopala Reddy and has been in his custody.

(d) The Executive Engineer, Public Works Department, Nalgonda District issued a Registered Notice to Sri Guda Gopala Reddy on 26-6-1961, to vacate the building, but he has not vacated it.

(e) Yes, Sir.

(f) Sri Guda Gopala Reddy, Village Officer.

(g) & (h) The building is now under lock and kept under the custody of Sri Reddy and no body is staying there.

The Collector, Nalgonda issued instructions to take over the building from the possession of Sri Guda Gopala Reddy. Mean while Sri Gopala Reddy filed a writ petition before the High Court and as per orders of the High Court further proceedings have been stayed. The case is subjudice, and further action cannot be pursued by Government until the writ petion is disposed of by the High Court.

SHORTAGE OF CATTLE FODDER

1116—

* 923 Q.— *Sri J. Malla Reddy (Sultanabad)* : Will the hon. Minister for Agriculture be pldased to state :

(a) whether the Government are aware of the fact that there is shortage of cattle fodder during the months of May and June 1962 in our State especially in Telangana and Rayalaseema regions ;

(b) if so, the action being taken by the Government thereon ; and

(c) whether the Government propose to establish one or two fodder banks durings the Third Five-Year Plan in consultation with the Central Government ?

The Minister for Agriculture (Sri A. Balarami Reddy) : (a) The answer is in the affirnative.

(b) During periods of fodder scarcity, the Forest Department collects and transports hay from the Forest areas to drought stricken areas.

(c) The answer is in the negative.

శ్రీ జె. మల్లారెడ్డి : ఈ కొరత ఎల్లప్పుడు ఉంటున్నది. ప్లానింగు కమిషన్ వారి రిపోర్టు ప్రకారం దేశమంతటా ఫాడర్ బ్యాంకులు స్థాపించాలని ఉన్నది. తెలంగాణ, రాయలసీమ ప్రాంతాలలో అలాంటి బ్యాంకులు నెలకొల్పు ఆలోచన గలదా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అలాంటి ఆలోచన లేదు. ఎక్కడైనా scarcity ఏర్పడినప్పుడు పశువులను అడవులలో ఉచితంగా మేపుకొనుటకు అవకాశం కల్పిస్తున్నాం. అక్కడ hay collect చేసి ఇతరప్రాంతాలకు పంపు ఏర్పాటు చేస్తున్నాం.

శ్రీ జి. సి. వెంకన్న (ఉరవకొండ) : పశుగ్రాసం కొరత ఏర్పడుచున్నదనే విషయం ప్రభుత్వానికి బాగా తెలుసు. కాని ఫాడర్ బ్యాంకుల నిర్మాణ ఆలోచన లేదని అంటున్నారు. కాబట్టి ఇకమీదనైనా వాటి నిర్మాణం గురించి ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఫాడర్ బ్యాంకుల నిర్మాణం గురించి ఆలోచించ అవసరం లేదు. ఎక్కడైనా scarcity ఏర్పడినప్పుడు ప్రభుత్వం సక్రమమైన చర్య తీసుకొనుటకు సిద్ధంగా ఉన్నదని మనవిచేస్తున్నాను.

SALE OF MANURE LEAF PERMITS

1117—

* 2105 Q.—*Sri P. Rajagopal Naidu* (*Put by Sri Ramachandra Rao Deshpande*) *:* Will the Hon. Minister for Agriculture be pleased to state :

(a) the revenue derived during 1961-62 by sale of green manure leaf permits ; and

(b) whether there is any proposal before the Government to grant manure leaf permits, free of charge?

Sri A. Balarami Reddy : (a) An approximate revenue of Rs. 15,000/- was derived during 1961-62.

(b) The answer is in the negative.

GOAT BROWSING

1118—

* 2106 Q.—*Sri P. Rajagopal Naidu (Put by Sri Ramachandra Rao Deshpande)*: Will the hon. Minister for Agriculture be pleased to state:

(a) whether separate blocks were allotted within the reserves for the browsing of goats;

(b) if not, the reasons thereof; and

(c) the reasons for not allowing goats into reserve forests on permit basis as in the case of other cattle?

Sri A. Balarami Reddy: (a) No separate blocks were allotted within the reserves for the goat browsing except in Nidgal Forest Blocks of Nalgonda Division and Amarabad Forest Blocks of Mahaboobnagar Division.

(b) Goat browsing is highly injurious to the Forests and also opposed to all fundamental principles of Silviculture and Forestry.

(c) In view of the answer to clause (b) above, this does not arise.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : మేకలను పెంచకూడదనీ, అవి అడవులకు శత్రువులనీ అందువల్ల ప్రత్యేక బ్లాకులు ఏర్పాటు చేయలేదని అంటున్నారు. కాని ప్లానింగు డిపార్టుమెంటువారు మంచిమేకలకు సబ్సిడి ఇవ్వడం; మంచి మేకలను తెచ్చి ఇవ్వడం జరుగుతున్నది. ఈ రెండింటికి ఎలా సామ్యం కుదురుతుంది?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : మంచి మేకలను అడవులలోకి పంపకుండ మేపుకోవాలండి.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : అడవులలోకి పంపకుండ ఎలా మేపుకోవాలండి? మేకలు మేయవలసి ఉంటుంది కదా!

శ్రీ ఎ. బలరామిరెడ్డి : గొర్రెలకు ఆ అవకాశమిస్తున్నారు.

శ్రీ ఎస్. ఆర్. డాట్ల (అత్తిలి) : ముదర అడవులలో మేకలను అనుమతించిన నష్టంలేదని experts చెప్పుతున్నారు. అలాంటి పర్మిషన్ ఇచ్చుటకు ఆలోచిస్తారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అటువంటి అడవులలో నూరుగొర్రెలకు లోపు ఉంటే రెండు మేకలను. నూటికి పైగా ఉంటే నాలుగు మేకలను మేపుకొనుటకు అనుమతి ఇస్తున్నారు.

శ్రీ వి. విశ్వేశ్వరరావు : నూటికి ఐదుమేకలకు ఇవ్వాలని పూర్వం ఒక G.O. ఉండేది. ఇప్పుడు దానిని మార్చారా ? ఎప్పుడు మార్చారు ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఎప్పుడు మార్చింది చెప్పుటకు నా దగ్గర వివరాలు లేవు. అందుకు ప్రత్యేక ప్రశ్న వేయాలి. ఇప్పుడున్న పరిస్థితిని గురించి మాత్రమే మనవి చేస్తున్నాను.

శ్రీ కె. గోవిందరావు : నూరు గొర్రెలకు రెండు మేకలను అనుమతిస్తున్నా మన్నారు. మన రాష్ట్రంలో గొర్రెల, మేకల నిష్పత్తి అదేనా అండి ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అది నిష్పత్తి కాదండి. అడవులు చెడిపోతున్నవి గాన క్రమంగా మేకలను మేపుటను discourage చేయాలనే ఉద్దేశంతో అలాచేస్తున్నారు.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : అడవులలో ప్రత్యేకంగా కొన్ని బ్లాకులను ఏర్పాటుచేసి, ఆ బ్లాకులలో మేకలను మేపుటకు అవకాశ మివ్వాలనే ఆలోచన ఉన్నట్లు స్వర్గీయ పళ్ళంరాజుగారు మంత్రిగా ఉన్నప్పుడు చెప్పడం జరిగింది. ఇప్పుడది ఆలోచనలో ఉన్నదా ? Finalisation లో ఉన్నదా ? లేక ఆ ఆలోచననే వదలుకున్నారా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఆవిధంగా ఆలోచించినట్లు నాకు తెలియదు. బాగా పెరిగిన అడవులలో కొద్దిమేకలను పంపుటకు ఆలోచిస్తామని ప్రశ్నోత్తరాల సందర్భంలో వారు చెప్పినట్లు నాకు జ్ఞాపకమున్నది. దానిమీద ఇంకా నిర్ణయం తీసుకోలేదు.

SUPPLY OF FUEL TO TOWNS FROM FORESTS

1119—

* 2307 Q—*Sri P. Rajagopala Naidu (Put by Sri Ramachandra Rao Deshpande):* Will the hon. Minister for Agriculture be pleased to state :

whether there is any special scheme with the Government to supply fuel to towns from forests ?

Sri A. Balarami Reddy : The answer is in the negative.

COLLECTION OF GRASSES FOR OIL IN CHITTOOR AND CUDDAPAH DISTRICTS

1120—

* 2314 Q—*Sri P. Rajagopala Naidu (Put by Sri Ramachandra Rao Deshpande)*: Will the hon. Minister for Agriculture be pleased to state :

(a) whether any lease was granted for the collection of rusa, lemon, kasi and boda grasses in Chittoor and Cuddapah districts for the extraction of oils ;

(b) when the lease was given ; and

(c) the quantity of grass collected and the oil extracted by the leasee during 1961-62 ?

Sri A. Balarami Reddy : (a) Such lease was granted to M/s Rayalaseema Minerals and Industries, Tirupathi for a period of three years from 1960-61.

(b) The lease was granted in July, 1960.

(c) The leases did not extract any grass during 1961-62.

REMOVAL OF PULLARI IN FORESTS IN KURNOOL DISTRICT

1121—

* 2496 Q—*Sri P. Subbiah (Put by Sri S. R. Datla)* : Will the hon. Minister for Agriculture be pleased to state:

owing to the drought conditions prevailing in Giddalur and Markapur taluks of Kurnool district, whether the

Government propose to remove pullari for the cattle to graze in the forests ?

Sri A. Balarami Reddy : The answer is in the negative.

CHITTOOR DISTRICT MOTOR TRANSPORT CO-OPERATIVE SOCIETY AT PUTTUR

1122—

* 2372 Q—*Sri C. D. Naidu* : Will the hon. Minister for Labour and Transport be pleased to state :

(a) whether there is a society called the Chittoor District Motor Transport Co-operative Society at Puttur, Chittoor district.

(b) when it was registered and how many buses it owns :

(c) whether the Regional Transport Authority at Chittoor or the State Transport Authority, Andhra Pradesh granted a permit to the said Society ;

(d) if not, why ;

(e) whether there is any proposal to open short distance routes with small capacity buses, to link various villages for short distance passengers in Chittoor taluk ; and

(f) if not, whether the Government consider to introduce the facilities to the villagers in near future ?

The Minister for Planning (Dr. M. Chenna Reddy) : (a) There is a Society called the Chittoor District Motor Transport Co-operative Society at Puttur, Chittoor District.

(b) This was registered on 7—9—1960.

(c) The Regional Transport Authority, Chittoor granted a Stage Carriage permit on the route Tirupathi—Kalahasthi on 6—7—1962, to the said Society.

(d) Does not arise.

(e) There are proposals for opening of short routes.

(f) Does not arise.

శ్రీ సి. డి. నాయుడు : అధ్యక్షా, Temporary permit యిచ్చారా ? లేక Permanent permit యిచ్చారా ?

డాక్టర్ ఎం. చెన్నారెడ్డి : Temporary permit యిచ్చారు. రూల్సు కోసం details work out చేస్తున్నారు కాబట్టి temporary గా యిచ్చాము.

శ్రీ సి. డి. నాయుడు : Temporary permit అనేది R. T. C. గాని State Transport authority గాని ఏదైనా break down అయినప్పుడే యిస్తుంది. అక్కడి workers సహకార సంఘంవారు 90 వేల రూపాయలు పెట్టి రెండు బస్సులు కొన్నారు. వారికి temporary Licence యివ్వడం సమంజసం కాదు. దాదాపు యిప్పటికే 2 సంవత్సరాలు అయింది. అది workers సంఘం కాబట్టి దానికి ప్రాముఖ్యత యిచ్చి Permanent permit యివ్వడానికి ఎందుకు పూనుకోరాదు ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి : Rules finalise చేసినప్పుడు ప్రభుత్వం యీ విషయాన్ని దృష్టి యందు వుంచుకుంటుంది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, మనం Cooperative Common wealth life కావాలని కోరుతున్నాము. Workers ఒక సొసయిటీ పెట్టుకొని లైసన్సు కోసం ధరఖాస్తు పెట్టుకుంటె వాళ్ళకు preference యివ్వకపోవడము న్యాయముగా లేదు, Road Transport Corporation వారు నడిపితే నష్టమే వస్తోంది. కాబట్టి యీ workers సంఘానికి preferencee యివ్వాలని R. T. Oకు ప్రభుత్వం ఆదేశిస్తుందా ?

డా. ఎమ్. చెన్నారెడ్డి : అది General policy కు సంబంధించినటువంటిది, గనుక తప్పకుండా ఆలోచన చేస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా. policies policies లాగనే వున్నాయి. ఇక అమలులోకి ఎప్పుడు వస్తుంది ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి ; ఆలోచనచేసి ఎప్పుడు వీలువుంటే, ఎప్పుడు ఉపయోగపడుతుందనే నమ్మకం కలుగుతుందో అప్పుడే అమలులో పెట్టడానికి ప్రయత్నము చేస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, ఇది ఒక specific case, ఆ సంఘం వారు చందాలు తీసుకొని బస్సులు కొన్నారు. అవి దండగగా పడివున్నాయి. ఎప్పుడు వీలు వుంటే అప్పుడు మేము policy చేస్తాం అంటే ప్రయోజనం లేదు. అందుచేత immediate గా వారికి ఏదైనా సౌకర్యం కలుగచేస్తారా ? లేకపోతే తిరుపతి దేవుడికి దండం పెట్టు కోమంటారా ?

డాక్టర్ యం. చెన్నారెడ్డి ; అధ్యక్షా, ప్రస్తుతానికి temporary permit యిచ్చే వున్నారు. అది Cooperative Workers Unionది అయినా లేక యింకెవరిదైనా సరే వాటికి general rules చేయవలసి వుంటుంది. అవి preparation లో వున్నాయి. అవి పూర్తి అయిన తరువాత దానిలో ఏ విధంగా ఉంటే ఆ విధంగా చేస్తాము. అంతేగాని co-operation పద్ధతిలో నడుపబడుతవి కాబట్టి ఏ rules లేకుండానే యిచ్చెయ్యాలంటే అది ప్రభుత్వం యొక్క policy కాదు.

PRESENTATION OF SUPPLEMENTARY ESTIMATES OF EXPENDITURE for 1962--63.

The Minister for Planning (Dr. M. Chenna Reddy) : Mr. Speaker, Sir, on behalf of the Finance Minister, I beg to present the statement showing the Supplementary Estimates of Expenditure for 1962—63.

Mr. Speaker : Supplementary Estimates of Expenditure for 1962—63 presented.

I have to announce to the House that the latest hour for the receipt of cut motions on the Supplementary Estimates of Expenditure is 3 p. m. on 8—3—1963. Such motions as are recieved afterwards will not be admitted.

శ్రీ కె. ఎల్. నరసింహారావు : అధ్యక్షా, యీ cut motions రేపు సాయంత్రం లోగా యిమ్మన్నారు. వ్యవధి తక్కువగా వుంది కాబట్టి సోమవారం సాయంత్రం లోగా యిమ్మంటే బాగుంటుంది.

మిస్టర్ స్పీకర్ : రేపు సాయంత్రం లోగా finalise చేయాల్సి వుంటుంది. రూల్సు ప్రకారమే time fix చేశాము.

శ్రీ కె. యల్. నరసింహారావు : Statement చేసిన ఒక రోజులోగానే యిచ్చెయ్యాలా ?

మిస్టర్ స్పీకర్ : లేదు. next day లోగా యివ్వాలని వుంది.

శ్రీ కె. యల్. నరసింహారావు : అధ్యక్షా, Time చాలా తక్కువ కాబట్టి rules మారుస్తారా ?

Mr. Speaker : It is a difficult matter.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : అధ్యక్షా, Rules మార్చనక్కరలేదు. General Discussion కు 'second day' నాడు యివ్వవచ్చు. ఇప్పుడు general discussion యింకా ప్రారంభమే కాలేదు.

Mr. Speaker : Cut motions should be sent before 3 p. m. next day.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : బడ్జెటు present చేసేటప్పుడు next day అని అనుకొంటున్నామా ?

Mr. Speaker : I will get it examined.

శ్రీ కె. యల్. నరసింహారావు : Rules ను relax చేసే అధికారం మీకు వుంది. మీ ఆఫీసుకు యిబ్బంది లేకుండా చేయవచ్చును.

మిస్టర్ స్పీకర్ : అట్లా extend చేయడానికి వీలువుంటే తప్పకుండా చూస్తాను.

ANNUAL FINANCIAL STATEMENT (BUDGET) FOR THE YEAR, 1963-64.

Voting of Demands for Grants

Demand No. XX	*Agriculture*	—	*Rs. 3,91,11,000*
Demand No. XXI	*Fisheries*	—	*Rs. 52,52,000*
Demand No. XXII	*Animal Hnsbandry*	—	*Rs. 2,10,74,400*
Demand No. XXXVIII	*Forest Department*	—	*Rs. 1,55,02,300*
Demand No. XLIV	*Capital Outlay on Schemes of Agricultural Improvement and Research*		*Rs. 16,74,000*
Demand No. LI	*Capital Outlay on Forests*	—	*Rs. 9,03,000*

*వ్యవసాయ, మత్స్య పారిశ్రమ, పశుపోషణ శాఖల మంత్రి (శ్రీ ఎ. బలరామిరెడ్డి): అధ్యక్షా, నిన్న యీ డిమాండు పైన చర్చ జరిగింది. దానిలో 13 గురు అగ్రశ్రేణికి చెందిన గౌరవ సభ్యులు పాల్గొన్నారు. అనేక ముఖ్య విషయాలను గురించి సూచనలు చేయడం జరిగింది. మొట్టమొదటగా శ్రీ కె. రామచంద్రా రెడ్డిగారు మాట్లాడుతూ state farms, Bulldozers యింకా యితర విషయాలను గురించి చెప్పారు. State Farms కు seeds supply గురించి నేను చెప్పదలచుకున్నాను. మన రాష్ట్రంలో Agricultural Department వారు చేసిన research ఫలితంగా rice లో 80 క్రొత్త రకాలను (varieties) evolve చేయబడినాయి. వాటి పేర్లు చెప్పడం అనవసరమనుకుంటాను. ఈ research work ముఖ్యంగా మార్టేరు, సామర్లకోట కేంద్రాలలో జరిగింది. ఆ varieties యిప్పుడు విరివిగా వాడకంలో ఉన్నాయి. M. T. అక్కుళ్లు వగయిరా అక్కడనే ఉత్పత్తి చేశారు. అదేవిధంగా కొన్ని hybrid varieties ఉత్పత్తి చేయడము జరిగింది. వంకసన్నాలు. క్రిష్ణ కాటుకులు మొదలగు చాలా మేలురకపు విత్తనాలను ఉత్పత్తి చేయడము జరిగింది. ఈ researches వల్ల మన ఉత్పత్తి పెరుగుతుందేమో లెఖ్ఖలవల్ల బాగా తెలుస్తుంది. అదే విధంగా short terms hybrid (289) అనేటటువంటి variety ను ఉత్పత్తి చేశారు. అవి M. T. (3) మరియు S. L. O. (13) ను యీ రెండింటిని సంక్రమింపచేసి తద్వారా ఉత్పత్తి చేశారు. ఆ varieties కూడా బాగా వాడకంలో వున్నాయి. జొన్నలలో కూడా కొన్ని మేలురకపు విత్తనాలను ఉత్పత్తి చేయడం జరిగింది. మొక్కజొన్నలలో dense hybrid మొక్కలనుకూడ evolve చేశారు. ఈ research ఫలితంగా సుమారు ఒక ఎకరానికి 500 పౌన్లు వండే మొక్కజొన్నలు

యీ క్రొత్త విత్తనములు వలన ఎకరానికి 4 వేల పౌన్లు వరకు ఉత్పత్తి జరిగే అవకాశం వున్నందుకు Agricultural Department ను అభినందించవలసిన అవసరము వుంది. Sugar cane కూడా క్రొత్త varieties ను ఉత్పత్తి చేసారు. 997,995, 405 యివన్నీ ఆ విధంగా ఉత్పత్తి చేయబడినవే. వీటన్నింటివల్ల మన ఉత్పత్తి పెరిగిందని చెప్పడానికి ఏమాత్రం సందేహించను. Research stationsలోను develop చేశారు. గవర్నమెంటు Agricultural Farm లో వాటినిఉత్పత్తి చేశారు. ఈ seeds ను ఉత్పత్తి చేసేదానికి కొన్ని సూచనలు కూడా చేశారు, ఆ సూచనల ప్రకారము ప్రతి బ్లాకులో సుమారు 15 ఎకరముల భూమిని కేటాయించితే అక్కడ యీ seeds ను తీసుకొచ్చి foundation seeds ఉత్పత్తి చేయవచ్చుని సూచనలు చేయడము జరిగింది. మన రాష్ట్రంలో వున్న 449 బ్లాకుల్లోనూ యీ foundation seeds develop చేసేదానికి కార్యక్రమం ప్రారంభం అయింది. అద్దెకు భూమిని కూడా సేకరించడం జరిగింది. గవర్నమెంటు స్వంతంగా పశువులను పెట్టి దానికి కావలసినటువంటి labour ను కూడా యిచ్చి యీ farms ను ప్రారంభించడం జరిగింది. Technical personnel కానందువల్ల fieldman నే promote చేసి Manager గా వేయడం జరిగినందువల్ల నష్టం వచ్చిన మాట వాస్తవమే. ఈ విషయాన్ని ప్రభుత్వం గమనించి ఆ farms ను మూసి వేయించింది. వాటిస్థానంలో పెద్ద farms ను తయారు చేయడానికి అన్ని విధాల చర్యలు తీసుకొనబడుతున్నాయి. Government of India వారు సూచించిన మేరకు 404 బ్లాకులో 6,675 ఎకరముల భూమిని యీ seed farms గా మార్చడానికి కృషి జరుగుతోంది. యిప్పటికి 5 వేల ఎకరాల భూమి సేకరించడం జరిగింది. 6675 ఎకరాలు target పూర్తి చేయడానికి యింకా కొంత భూమిని మనం సేకరించ వలసి యున్నది.

(Mr. Deputy Speaker in the Chair)

ప్రస్తుతానికి 3150 ఎకరాల భూమి సాగులోనికి తేబడింది. 35 పెద్ద farms ఏర్పాటుచేయబడినాయి. వాటికి Agricultural Graduatesను (Technically qualified) వారిని managersగా వేయడం జరిగింది. Permanent కావాలనే దృష్టితోనే యీ కృషి అంతా జరుగుతోంది. మనం అనుకున్న ప్రకారం 6675 ఎకరాలు సేకరించి seed farms క్రింద మార్చి full గా develop చేస్తే ప్రభుత్వానికి కొన్ని లక్షల రూపాయలు ఆదాయం వచ్చే అవకాశము వుంది. యీ seeds ను store చేయడానికి seed stores చాలా అవసరం. ఒక phased programme ద్వారా వీటినికూడా నిర్మాణం చేయడం జరుగుతోంది. యీ సంవత్సరానికి బ్లాకుకు

ఒకటి చొప్పున ఒక seed store ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ seeds farms యొక్క development కోసం కొన్ని లక్షల రూపాయలు ప్రతిసంవత్సరం కేటాయించి, ఆ విధంగా ఉత్పత్తి అయిన seeds ను యితర ప్రాంతాలకు పంపించే ఏర్పాట్లు కూడా జరుగుతున్నది.

కావలసిన improved seeds ను అందరకు supply చేయడానికి వీలులేకుండా పోతున్నది. అందుకుగాను ఎగ్రికల్చరల్ డిపార్టుమెంటు ద్వారా దానికొక రివాల్వింగు ఫండును ఏర్పాటు చేస్తే, ఈ రివాల్వింగు ఫండు ద్వారా కావలసిన విత్తనాలను తీసుకొని కావలసినప్పుడు వినియోగించుకొనే వీలు ఉంటుంది. దీనివల్ల financial commitment అంత ఎక్కువగా ఉండదని Finance Minister గారి దృష్టికి తేబడింది. దీన్ని వారు అంగీకరించి, సహకరిస్తారని, ఒప్పుకుంటారని అందువల్ల ప్రతి సంవత్సరం విత్తనాలు లభించే వీలువుంటుందని నేను మనవి చేస్తున్నాను.

అదే ప్రకారంగా మనకు credit facilities లేవని అనేక మంది సభ్యులు సూచనలు చేశారు. మనకు కావలసినంత credit facilities లేనిమాట వాస్తవమే. దాని magnitude of the problem ఎంత credit కావాలనే విషయం మనం పరిశీలిస్తే, మన ఆంధ్రప్రదేశ్ 78 లక్షల ఎకరాల wet land ఉంది. Wet land లో పంట పండించడానికి సుమారు ఒకదానికి 170 రూ.లు కావాలి. ఆ ప్రకారం చూస్తే ఈ 78 లక్షల ఎకరాలకు 72 కోట్ల రూపాయలు రైతులకు అప్పులు కావాలి. ఈ ద్రవ్య సహాయం చాలా అవసరం. అదే ప్రకారంగా 2 కోట్ల ఎకరాలు మెట్టభూమి ఉంది. ఎకరానికి 50 రూ. లు ఖర్చు అవుతుంది. లెక్కవేసి చూస్తే సుమారు 100 కోట్ల రూ. లు దీనికి కావలసి వస్తుంది. ఈ రెండు మొత్తాలు చూచుకుంటే 217 కోట్ల రూపాయలు రైతులందరూకూడా ధనసహాయం కోరలేదు. మూడవ వంతు మాత్రమే ద్రవ్య సహాయము కోరుతున్నారని అంచనాలు వేయబడినవి. దానిప్రకారంగా చూసుకుంటే 72 కోట్ల రూపాయలు రైతులకు అప్పు యివ్వనిదే పంటలను సకాలంలో పండించుటకు వీలులేదని తెలుతోంది. అదే ప్రకారంగా long term credit కూడా కావాలి. అంటే పశువులు కొనుక్కునేందుకు వగైరాలకు 14.4 కోట్ల రూపాయలు కావాలని లెక్కల ద్వారా తెలుతోంది. దీనిబట్టి మొత్తం 86.4 కోట్ల రూపాయలకు మూడు వంతుల రైతులకు యివ్వనిదే వారు సక్రమంగా సకాలంలో ఎరువులు వేయనిదే పశురక్షణ చేయనిదే పంటలు పండించుటకు వీలు ఉండదు. దీనికి co-operative credit ద్వారా Reserve Bank వారు యిచ్చే అప్పుతో మనం కృషి చేద్దాము. 1962-63 అంతానికి సుమారు 20 కోట్ల వరకు పెరిగేందుకు అవకాశం ఉంది. ఈనాడు 'యిన్‌టెన్‌సివ్ మెన్యూర్ స్కీమ్' క్రింద 50 లక్షల రూపాయలు రైతులకు

ప్రభుత్వం అప్పు యిస్తున్నది. అదేప్రకారంగా seasonal campaign ద్వారా 30 లక్షల రూపాయలు రైతులకు అప్పుగా యిస్తున్నది. అదేవిధంగా తక్కావి ఋణాల ద్వారా యింకో 20 లక్షల రూపాయలు రైతులకు అప్పుగా ప్రతి సంవత్సరం యివ్వడం జరుగుతున్నది. ఈ అన్ని కార్యక్రమాల వల్ల సుమారు ఒక కోటి రూపాయలు రైతులకు అప్పుగా యిస్తోంది. Co-operative credit కూడా చేర్చుకుంటే మొత్తం రు. 21 కోట్లు అవుతుంది. కాని వాళ్ళకు కావలసింది 86.4 కోట్ల రూపాయలని యిదివరకే మనవి చేశాను. తృతీయ పంచవర్ష ప్రణాళిక ఆఖరికి సుమారు 60 కోట్ల వరకు co-operative credit కొరకు ప్రయత్నాలు జరుగుచున్నవి. అవి ఎంతవరకు వీలు అవుతుందో ఇప్పుడు చెప్పడం కష్టం సభ్యులు చెప్పినట్లుగా రైతులకు కావలసిన అప్పు యివ్వనిదే, సంతృప్తికరంగా వారు పంటలు పండించలేరనే విషయంలో ఏమాత్రం సందేహం లేదు. దానికిగాను ప్రభుత్వం వారు యితర విధాల కొంత కృషి చేసి సహాయం చేయడానికి ఆలోచిస్తాము. మనకు సుమారు 18,19 చక్కెర ఫాక్టరీలు ఉన్నాయి. ఒక్కొక్క ఫాక్టరీ క్రింద సుమారు 5,6 వేల ఎకరాల చెరుకును ఉత్పత్తి చేయడం జరుగుతుంది. ఇక్కడ ఉత్పత్తి చేసే చెరుకు మీద ఈ ఫాక్టరీలు ఆధారపడి ఉంటాయి. వాటి లాభాలు వాటి ఉత్పత్తిపై ఆధారపడి ఉంటాయి. కాబట్టి ఈ ఫాక్టరీలద్వారా రైతులకు కావలసిన credit యిప్పించాలంటే ఆ ఫాక్టరీలకు ఆర్థిక స్థోమత ఉందా అనేది వేరేవిషయం. దీనికిగాను ఫ్యాక్టరీలకు ఆర్థిక స్థోమతలేని చోట Government హామీ యిచ్చి తద్వారా రైతులకు కావలసిన credit ఇప్పించ వచ్చును. తద్వారా పరిశ్రమాభివృద్ధికి వీలు అవుతుందని ఆశిస్తున్నాను. అదే ప్రకారంగా కాటన్ మిల్సు ఉన్నాయి. అక్కడకూడా యిట్టి ప్రయత్నం చేయడానికి వీలుఉంది. కాని అది ఆలోచనలో మాత్రం ఉంది. అది ఎంతవరకు సాధ్యం అవుతుందో చెప్పలేను. ఏది ఏమైనా సభ్యులు చెప్పినట్లుగా రైతుకు కావలసిన అప్పును సకాలంలో ఇస్తే వారు ఎరువులను కొనుక్కొని పంటను ఎక్కువ పండించడానికి దోహం అవుతుంది అన్న విషయంలో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. దీనికిగాను నేనుగూడా శక్తివంచన లేకుండా కృషి చేస్తానని హామి యిస్తున్నాను. మనకు కావలసిన ఫర్టిలైజర్సు రావటంలేదని కొంతమంది సభ్యులు సూచనలు చేశారు. అది న్యాయమైన సూచన కాదని మనవిచేస్తున్నాను.

1962-63 వ సంవత్సరంలో రైతులకు ఎరువులు supply చేయాలని ఒక 'పేజుడు' ప్రోగ్రాము వేసుకున్నారు. Government of India వారి దృష్టికి తీసుకరావడంవల్ల వారు 4 లక్షల 79 వేల 206 టన్నుల ఎరువులను మనకు allot చేయడం జరిగింది. ఈ allot చేసిన quantity లో 3,88,206 టన్నులు అప్పుడే despatch అయినట్లు కూడా లెక్కలవల్ల తేలుతోంది. దీన్నిబట్టి చూస్తే మనం

అనుకొంటున్నదానికంటే గవర్నమెంటు ఆఫ్ ఇండియావారు 20% ఎక్కువగా allot చేశారని అప్పుడే 96% of the fertilizers అప్పుడే కోస్తా ఫాక్టరీలనుంచి మనకు despatch చేశారని లెక్కలవల్ల తెలుస్తోంది. ప్రస్తుతం మన రాష్ట్రంలోని అన్ని జిల్లాలలో ఒక లక్షా 50 వేల టన్నుల స్టాక్ ఉన్నట్లు తేలింది. దీనితోపాటు 91 వేల టన్నులు రావలసివస్తే ఏ మాత్రం యిబ్బంది ఉండదు. రైతులకు కావలసిన ఎరువుల సప్లై చేయగల స్థితిలో ఉంటామని చెప్పవచ్చు. ఇదేప్రకారంగా రాబోయే సంవత్సరంలో మనం 4 లక్షల 75 వేల టన్నులు రైతులకు supply చేయడానికిగాను ఒక 'ఫేజ్డు ప్రోగ్రాం' వేసుకున్నాము. అదేప్రకారంగా ప్రతి సంవత్సరము ఈ 'ఫర్టిలైజర్సు' దొరకుతాయని నేను ఆశిస్తున్నాను. యిప్పుడు 'సూపర్ ఫాస్ఫేటు'కు కంట్రోలులేదు. ఆంధ్రప్రదేశ్‌లో ఫాక్టరీలు ఉన్నాయి. పొరుగు రాష్ట్రాలలో ఉన్నాయి. వాటి ద్వారా కావలసిన ఎరువులు ఏవిధమైన యిబ్బంది లేకుండా రైతుకు అందుతాయి. దీనితోపాటు మనం విశాఖపట్టణంలో 'అమోనియం ఫాస్ఫేటు'ను తయారు చేసే ఫాక్టరీని ఏర్పాటు చేస్తున్నాము. అది రెండు మూడు సంవత్సరాలలో ఉత్పత్తిలోకి రావచ్చునని ఆశిస్తున్నాను.

ఈ ammonium sulphate ఉత్పత్తి అయినప్పుడు ఈ ఎరువుకు కావాలసిన marketను create చేసేదానికి Government of India వారు గత సంవత్సరంనుంచి మనకు ఈ ammonium so sulphateను యితర దేశాలనుంచి దిగుమతి చేసుకునే అనుమతి యిచ్చారు. దాని ప్రకారం మనకు పోయిన సంవత్సరం 20 వేల టన్నుల amonium sulphate లభించింది. ఈ సంవత్సరం దానిని 50 వేల టన్నులకు పెంచాలని ప్రయత్నం చేస్తున్నాం. Government of India వారుకూడా recommend చేయడం జరిగింది. అదికూడా ఫలించకలదని నేను ఆశిస్తున్నాను. అయితే fertilisers వస్తున్నాయి కాని వాటి distributionలో కొన్ని లోపాలు జరుగుతున్నవని అనేక మంది గౌరవ సభ్యులు సూచనలు చేశారు. దీని విషయంలో ప్రభుత్వం ఎప్పటికప్పుడు తగిన చర్యలు తీసుకుంటోంది. వాటి అన్నింటినికూడా జిల్లా పరిషత్తులు, పంచాయితీ సమితులకు అప్పగించడం జరిగింది. అక్కడకూడా యే విధమైన ఆలస్యం లేకుండా ఈ fertilisers ను distribution చేసేదానికి జిల్లా పరిషత్తులో Standing Committee No. 2 చర్చించ వచ్చును అని ముందు అనుకున్నాం. అక్కడ కూడా ఆలస్యం అవుతోందని చెప్పేసి ఈ fertilisers జిల్లాకు రాగానే దానిని District Agricultural Officer, Collector, Dy. Registrar of Cooperative Societies, జిల్లా పరిషత్తు Chairman కలసి దానిని ఎక్కడఅవసరంవుంటే అక్కడ సత్వరము పంపేదానికి ఏర్పాటుచేయడంకూడా జరిగింది. అనేక District Cooperative Societies [illegible] లేనందువల్ల Central Bank నుంచి borrow చేసుకునేటటువంటి

అవసరం యేర్పడింది. దానికి వారు Central Bankకు $7\frac{1}{2}\%$ వడ్డీ చెల్లిస్తున్నారు. Fertilisers distribution వల్ల కూడా Cooperative Marketing Societiesకు నష్టంవస్తున్నది అని ఆ సంస్థలు ప్రభుత్వం దృష్టికి తెచ్చాయి. Kurnool District Marketing Society వారు మాకు ఈ పరిస్థితుల్లో ఈ fertilisers అనవసరం యితర societies ద్వారా distribute చేసుకో అని చెప్పారు. అప్పుడు మేము దీనిని తిరిగి పరిశీలించి Cooperative Departmentతో సంప్రతించి ఒక bold step తీసుకోవడం జరిగింది. తద్వారా ఈ వచ్చిన fertilisersను ముందు డబ్బు చెల్లించాలనే షరుతులేకుండా ఈ District Marketing Society కి అప్పగించడం జరిగింది. ఇదివరకు మాదిరి $7\frac{1}{2}\%$ వడ్డీ కాకుండా $3\frac{1}{2}\%$ వడ్డీ చెల్లించేట్లు కూడా యేర్పాటు చేశారు. దానికి 6 నెలలు గడువుకూడా వారికి యిచ్చాం. కాని ఈ fertilisersను విక్రయించిన తరువాత 3,4 రోజులలో ఈ డబ్బు చెల్లించాలనే యేర్పాటు చేయడం జరిగింది. ఇప్పుడు అన్ని జిల్లాలకుకూడా ఈ పద్ధతి మూలంగా ఏమీ చిక్కు వుండదని నేను మనవి చేస్తున్నాను. అంతేకాకుండా ఈ District Marketing Societies తెలంగాణాలో 5 జిల్లాలలో లేవని తెలిసింది. ఆ జిల్లాల్లో ఈ societies యేర్పాటుచేసి వాటిద్వారా fertilisers distribute చేసే కృషి కూడా జరుగుతున్నది. అయితే District Marketing Society కి credit-cum-consignment basis యిచ్చినంత మాత్రాన యిది గ్రామాలకు పోతుందా అని గౌరవ సభ్యులు ప్రశ్నించవచ్చు ఇందులో West Godavary District Marketing Society వారిని మేము అభినందించాలి. మేము ఏ విధముగా అయితే District Marketing Societyకి ఈ fertilisersను యిచ్చినామో అదే పద్ధతిని వారు primary societiesకు ఈ fertilisers పంపించి, అమ్మిన తరువాత ఆ డబ్బును వసూలు చేసుకోవడం జరుగుతున్నది. ఏ విధంగా ఈ fertilisers ఈ District Marketing Society యిస్తున్నదో అదే పద్ధతిని అన్ని District Marketing Societies అనుసరించాలని నేను ఆశిస్తున్నాను. కాని దానికి పూచీ District Marketing Societies వుండాలని. దానికి Government పూచీ తీసుకునే వీలులేదని మాత్రం నేను మనవిచేస్తున్నాను. District Marketing Society కంటె primary societies చాలా మంచి పరిస్థితులలో వున్నాయి. అక్కడ వుండేటటువంటి వాటిది limited liability కాదు joint liability అందుచేత దానిని ఎవరుదుర్వినియోగపరచినా అక్కడ వుండేటటువంటి shareholders పైన ఈ బాధపడుతుంది కాబట్టి అక్కడ ఏమీ దుర్వినియోగం జరుగదు. అంతేకాకుండా ఈ District Marketing Society వారు సత్వరమే కాని క్రమేణాగాని ఈ పద్ధతిని గ్రామాలలోకి ఈ fertilisersను పంపే యేర్పాటుచేస్తే అందువల్ల black marketing పోయే దానికి వీలు అవుతూంది

అని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఏమి జరుగుతున్నదంటే primary society వారికి ఆర్థిక స్తోమత లేనందువల్ల ఎవరినో ఒకరిని District Head-quartersకు పోయి fertilisers తెచ్చుకోమంటే ఏ మహానుభావుడో పోయి ఆ fertilisers ను అక్కడే అమ్మివేయడం జరుగుతున్నది. అట్లా కాకుండా ఈ credit fertilisers యిచ్చినందువల్ల ఈ fertilisers ఎప్పుడు వచ్చినాగాని అది గ్రామాల్లోకి చేరిన తరువాత black marketing లోకి పోవడం అంత సులభంకాదు. అందువల్ల అది హెచ్చుగా తగ్గుతుంది అని చెప్పేసి ముఖ్యంగా ఆశిస్తున్నాను. అట్లాజరిగితే ఈ distribution లో ఏ మాత్రం కొరతవుండదు. కావలసినంత సరుకు వస్తుంది. దానిని గురించి యింకా అవసరం అయిన చర్యలు ప్రభుత్వం తీసుకోవలసివుంటే దానికి కూడా ప్రయత్నిస్తాం అని చెబుతున్నాను. Mix గాని, Calcium ammonium nitrate గాని అమ్ముడు పోవడంలేదని ఒక్క ammonium sulphate మాత్రం అమ్ముడు పోతున్నదని అనేక District Marketing Societies నుంచి representations వచ్చినాయి. ఒక్క అమోనియం సల్ఫేటుకు తప్ప మిగతా వాటికి card system లేకుండా యే రైతుకు ఎంత కావాలంటే అంత యివ్వమనే టటువంటి యేర్పాటు చేయడం జరిగింది, దాని ద్వారా రైతుకు కావలసిన fertilisers సకాలంలో లభించే అవకాశంకూడా వున్నదని నేను మనవిచేస్తున్నాను. అంతేకాకుండా ammonium sulphateను మిగతా fertilisers అన్నిటితో link చేస్తే balanced fertilisersగా రైతు తీసుకుపోయే వీలువుంటుందని కొన్ని సూచనలు ఈ మధ్యకూడా చేయబడ్డాయి. అదికూడా పరిశీలనలో వుంది. అది పూర్తి అయితే ఏది అవసరం అనితోస్తే అటువంటి చర్య తీసుకొనడానికి ప్రయత్నం చేస్తాం అని ముఖ్యంగా మనవిచేస్తున్నాను.

అధిక ఆహారోత్పత్తికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు సరిపోవడంలేదని కొంతమంది గౌరవ సభ్యులు కొన్ని సూచనలు చేయడం జరిగింది. దానికిగాను ప్రభుత్వం ఎప్పటి కప్పుడు ఎంతమట్టుకు ఆర్థిక పరిస్థితులు వీలు అయితే అంతమట్టుకు సహాయం చేస్తున్నదని మనవిచేస్తున్నాను. పైగా 1963-64 సంవత్సరంనుంచి మణుగు ఒక్కంటికి 2 రూ. ధాన్యానికి, green manure seedsకి ఒక్క రూపాయి subsidyగా యివ్వాలని యేర్పాటు చేసుకున్నాం. కాని ఈ plan protection measures సరిగాలేదని రైతులకు సకాలములో సస్యరక్షణ కార్యక్రమాలు తీసుకోలేక పోతున్నారు అని దానిని గుర్తించి ఈ sprayers and dustersకు 50% subsidy యివ్వడంకూడా జరుగుతున్నది. అంతేకాకుండా improved agricultural implements లేవనిచెప్పి అనేకమంది సభ్యులు చెబుతున్నారు. రైతులు కొనుక్కునే దానికి యిబ్బంది పడుతున్నారనికూడా సూచనలు చేసినందువల్ల Government of India వారి వద్దనుంచి రైతులకు implements పైన 25% subsidy వచ్చే దానిని యేర్పాటు చేయడం జరిగింది. అంతేకాకుండా నేను యిదివరకు చెప్పినట్లు ప్రభుత్వం యిచ్చే

టుటువంటి తక్కువిరుణాలు, Oil engines, pumpsets యివి అన్నికూడా అధిక ఆహారోత్పత్తికి దోహదం చేస్తున్నాయి అని చెప్పి నేను వేరే చెప్పనవసరం లేదు. దానికి గాను అత్యవసర పరిస్థితులలో ఊరికనే ఉపన్యాసాలు చేస్తున్నారుగాని productionకు యే మాత్రం సహాయం చేయడంలేదని చెప్పికూడా విమర్శలుచేయడం జరిగింది. దానికి గాను యిప్పుడు ముఖ్యంగా ఈ emergency వచ్చిన తరువాత అనేకమంది సభ్యులు చెబుతున్నారు. రాష్ట్రంలో yield తగ్గిపోయింది గత సంవత్సరంలో స్టెమ్‌బోరర్ వల్ల అనేక లక్షల ఎకరాలకు మన yield తగ్గిపోయింది అని ఆ yield సుమారు 50%కు తగ్గిపోయింది అనే విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చినాయి. దానికిగాను 1-1-1963 నుంచి pesticides and insecticidesకు రైతుకు department ద్వారా కొనేటటువంటి దానికి కొంత percent subsidy యివ్వడం జరుగుతున్నది. ఇదికూడా చాలదని రాబోయే 63-64 సంవత్సరంలో Government of India వారు యిచ్చేటటువంటి 25% subsidy కాకుండా యింకా 25% subsidy యివ్వాలి అని చెప్పి యిప్పుడు ఆలోచనకు వచ్చింది ఆ ప్రకారం నిర్ణయం చేయడం జరిగింది. దానివల్ల ప్రతి రైతుకు 1-4-1963 తరువాత తాను తీసుకునేటటువంటి insecticides, pesticidesకు గాను 50% subsidy తీసుకునేటటువంటి అవకాశంవుంది అని మనవి చేస్తున్నాను. దీనితోపాటు మనం యిచ్చేటటువంటి sprayers and dusters ఉపయోగించుకుంటే ఈ కార్యక్రమాన్ని అరికట్టినవాళ్ళం అవుతాం. దానికిగాను ఈ plan production కు గాను మన State లో plan production officer వున్నాడు. ఆయన క్రింద 8 ప్రాంతాలలో plan production offices వున్నాయి. కొన్ని quick movementకు గాను lorryలో కూడా పెట్టడం జరిగింది. ఈ విధంగా రోగాలు వచ్చినప్పుడు అక్కడికి మందులు వగైరాలు dustersను తీసుకునిపోయి spray చేసేదానికిగాను వీలుగా యిటువంటి యేర్పాటుచేయడం జరిగింది అని చెప్పి నేను మనవిచేస్తున్నాను.

అంతేకాకుండా, ఇప్పుడు West Godavariలో package programme ప్రవేశ పెట్టినాము. దానిని అందరు ఒప్పుకొంటున్నాము. ఇప్పుడు మన ఉత్పత్తి పెరిగింది. సంవత్సరానికి 6,7 వందల పౌన్లవరకు ఉత్పత్తి పెరిగిందని ఒప్పుకోక తప్పదు. అయితే కొంతమంది, Agricultural Department వారు చేసేటటు వంటి లెక్కలన్ని ఇవి నిజమైనటువంటి figures అంటారా అని నిన్న ఎవరో అన్నారు. దానికి నేను చెప్పేది ఒకటే ఇది మేము చేసేటటువంటి experiment కాదు. దీనికి Statistical Department వేరే ఉన్నది. వారికి Agricultural Departmentతో ఏ మాత్రం సంబంధం లేదు. వారు అక్కడ చేసేటటువంటి crop cutting experimentsలో ఈ అభివృద్ధిని మేము సాధించుకునేటటువంటి నిర్ణయానికి వారు వచ్చారు. దానిని ఎవరుకూడా శంకించవలసిన అవసరంలేదని మనవిచేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : Average rice yield per acre ఎంతండి మన రాష్ట్రంలో స్కీములు అన్నీ వచ్చిన తరువాత ?

శ్రీఏ. బలరామిరెడ్డి : 1200 పౌన్లు అని లెక్కలవల్ల తేలిందంటే ఇంకా పది జిల్లాలలో ఎక్కడైతే wet land ఎక్కువగా ఉన్నదో అక్కడ ఈ modified package programmes ప్రవేశపెట్టడానికి ప్రయత్నం చేస్తున్నాము. అవి ఆలోచనలో ఉన్నవి. East Godavari, క్రిష్ణా, గుంటూరు, నెల్లూరు, చిత్తూరు, కర్నూలు, తెలంగాణాలో మహబూబ్‌నగర్, వరంగలు, కరీంనగర్, నిజామాబాద్, ఈ చోట్ల ఈ స్కీములు ప్రవేశ పెట్టాలనే ఆలోచన ఉన్నది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : జిల్లా మొత్తం మీద కాకుండా, తాలూకాలు తీసుకొంటే, మాకు కొంచెము facilities ఉంటాయి.

శ్రీ ఏ. బలరామి డ్డి : జిల్లా మొత్తం మీద తీసుకొని నిర్ణయం చేస్తారు. వారి జిల్లాకు ఇప్పుడు ఈ స్కీములు చేసేదానికి వీలున్నదో లేదో చెప్పలేకుండా ఉన్నాను. దీనికి మొత్తం స్కీములో 175 లక్షల రూపాయలు ఖర్చు అయ్యేటట్లుగా అంచనాలోనే ఉన్నది. దానికి 1963—64 లో 40 percent of the amount ను ఈ స్కీము క్రిందకి తీసుకరావాలని మనము ప్రయత్నం చేస్తున్నాము. 1964—65 లో 70 percent of the amount ను దీని క్రిందికి తీసుకురావా అని ప్రయత్నం చేస్తున్నాము. 1965—66 లో cent percent of the amount, in those districts ఈ స్కీము క్రిందికి తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నాము. కాని దీనికి కేంద్ర ప్రభుత్వము ద్రవ్య సహాయం చేయాలని కోరడం జరిగింది. వారి దగ్గర నుంచి ఏ విధమైన reply ఇంతవరకు రాలేదు. వచ్చినా రాకపోయినా సరే మన ఉద్యోగస్థులు, Planning Secretary గారు, Director of Agriculture గారు, ఏదో ఒక నిర్ణయం చేసుకొన్నారు. Agriculture Department వాళ్లు కేటాయించినటువంటి మొత్తంలో, 20 లక్షలు 1963—64 లో ఈ స్కీముకు గనుక ఖర్చు పెట్టేటటువంటి వీలు చూపెట్టితే, ఇతర Departments లో నుంచి ఒక 20 లక్షలు ఇస్తాము అని Planning Secretary గారు ఒక నిర్ణయం తీసుకొన్నారు. ఆ ప్రకారంగా ఏమైనా సరే, ఇతర ఇబ్బందులు ఏమి ఉన్నప్పటికీ; రాబోయే సంవత్సరంలో ఈ పది జిల్లాలలో ప్రవేశ పెట్టే దానికి ప్రయత్నం చేస్తున్నాము అని నేను మనవి చేస్తున్నాను. అంతేగాక, మన రాష్ట్రంలో ఎక్కువగా groundnut ఉన్నది. అది ఈ rice follows లో second crop క్రింద అన్ని ప్రాంతాలలోను చాలా విపరీతంగా పెరిగిపోతున్నది. ముఖ్యంగా తుంగభద్రా area క్రింద కొత్తగా కల్పించినటువంటి Irrigation facilities ను ఉపయోగించుకొని అక్కడ groundnut పెంచే

వారికి ఒక package scheme ఏర్పాటు చేశాము. అది గత డిసెంబరులోనే ప్రారంభించాము. దాని ద్వారా అక్కడి రైతులకు ప్రతి ఒక మణుగు విత్తనానికి వాళ్ళకు మూడు రూపాయలు subsidy ఇచ్చేటట్లు, అదే ప్రకారంగా ప్రతి ఎకరాకు మూడు రూపాయలు pesticides క్రింద కూడా ఇచ్చేదానికి ఏర్పాటు చేస్తున్నాము. ఒక ఎకరాకు నూరు రూపాయలు short term loans ఇచ్చే దానికి కూడా ఏర్పాటు చేసినాము. దానితో పాటు ఆ ప్రాంతములో, 20 demonstration plots పెట్టి, ఒక్కొక్క దానికి 50 రూపాయలు ఇచ్చే దానికి ఏర్పాటు చేయడం జరుగుతుంది. అదే విధంగా cotton package scheme ఏర్పాటుచేసి rice fallows లో వేసేటటువంటి cotton కు irrigation facilities create చేసినాము. అంతే కాకుండా, వాటిపైన water cess remission కూడా ఇవ్వాలని ఒక ఆలోచన ఉన్నది. దానిపైన ఇతర departments ఏమి నిర్ణయిస్తారో తెలియదు. కాని దానికి కూడా ప్రయత్నం చేస్తున్నాము. ఆ ప్రత్తి విత్తనాలు కావలసినవారికి కూడా 9 రూపాయలు చొప్పున subsidy ఇవ్వడం జరుగుతుంది. అంతే కాకుండా, ప్రతి సంవత్సరం వేస్తున్నటువంటి కొంత మంది cotton growers మాకు ginning facilities లేవని, marketing facilities లేవని కూడా ప్రభుత్వ దృష్టికి తెచ్చిన తరువాత, దానికి గాను cooperative society ఒక దానిని ఏర్పాటు చేసి, దాని ద్వారా ఈ ginning facilities వాళ్లు సృష్టించుకొని తద్వారా marketing చేసుకొని, దాంట్లో వచ్చిన లాభాన్ని వాళ్ళే అనుభవించే దానికి గాను ఒక పథకాన్ని ఏర్పాటు చేయాలని దానికి కూడా మేము ప్రయత్నం చేస్తున్నాము.

Agriculture Department ద్వారా మనకు ప్రస్తుతం, power sprayers, dusters 150 ఉన్నాయి. Land sprayers, 5,428 ఉన్నాయి Land dusters 3,692 ఉన్నాయి. ఇవన్నీ కూడా ఎక్కడ అవసరమైతే అక్కడకు పంపించే దానికి ఏర్పాట్లు ఉన్నాయి. అంతే కాకుండా రైతులకు subsidy ద్వారా instruments కొనే దానికి ఏర్పాటు ఉన్నది. తద్వారా మనకు కావలసినటువంటి plant protection measures సత్వరంగా తీసుకోడానికి వీలవుతుందని నేను మనవి చేస్తున్నాను. అంతే కాకుండా, విమానాల ద్వారా మందులు spray చేయించినాము, అట్లనే cotton కు కూడా ఉచితంగా spray చేయడం జరిగింది. తద్వారా plant protection measures తీసుకోవడంలో ప్రభుత్వము ఏ మాత్రము నిర్లక్ష్యం చేయడం లేదు అని ముఖ్యంగా మనవి చేస్తున్నాను. అదే విధంగా ఈ bull dozers కావలసినవి లేవు, సక్రమంగా పని చేయడం లేదని విమర్శలు కూడా ఉన్నాయి. కాని మనకు గత సంవత్సరం కొంత foreign exchange కేంద్ర ప్రభుత్వము కేటాయించినది. తద్వారా కొత్త bull dozers కొనే దానికి

అవకాశం ఏర్పడింది. పాత bull dozers కూడా repair చేసుకొనే దానికి వీలయింది. తద్వారా మనకు ఈ నాడు ఉండేటటువంటి 165 bull dozers లో 116 ఎప్పుడూ నిలిచిపోకుండా పని చేస్తున్నాయని నేను ఆశిస్తున్నాను. గత సంవత్సరం అవి 77,621 గంటలు ఈ bull dozers పని చేసినాయని లెక్కల వల్ల తేలింది ఈ సంవత్సరం డిసెంబరు ఆఖరు వరకు 88,893 గంటలు పని చేయడం జరిగింది. ఈ మూడు మాసాలలో ఒక్కొక్క నెలకు సుమారు మూడు వేల గంటల కంటె ఎక్కువగా పని చేస్తున్నాయి. తద్వారా గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం దీనిలో కూడా కొంత అభివృద్ధి ఉన్నదని ఆశిస్తున్నాను ఈ సందర్భంలో కర్నూలు జిల్లాలో ఉండేటటువంటి 21, 22 bull dozers అన్ని కూడా repairs లేకుండా పని చేస్తున్నాయి అనే దానికి నాకు సంతోషముగా ఉన్నది. అక్కడ ఉండేటటువంటి అధికారులను కూడా నేను అభినందిస్తున్నాను. అదే విధంగా మిగతా divisions లో ఉండే వాటిని త్వరగా repairs చేసి వాటిని వాడుకలోకి తీసుకు వస్తారని నేను ఆశిస్తున్నాను. ఇప్పుడు వాటికి కావలసిన spare parts కూడా work shop లో తయారు చేసుకోడానికి కూడా మనము ఏర్పాటు చేసుకొన్నాము. తద్వారా ఇవి చురుకుగా పని చేస్తాయని చెప్పడానికి ఏ మాత్రం సందేహం లేదు. అయితే విశాఖపట్నంలో ఈ మధ్య వరదల వల్ల కొన్ని వేల ఎకరాలు ఇసుక మేటలు వేశాయి. ఆ భూములన్నీ బాగుచేయడానికి కొన్ని bull dozers కావాలని గౌరవనీయ సభ్యులు సూచించారు. ఇంతకు ముందు 1959 సంవత్సరంలో వరదల వల్ల ఇసుక మేటలు వేసినప్పుడు ఈ bull dozers అక్కడకు పంపి పని చేయడం జరిగింది. అయితే మంచి bull dozers కూడా 100, 200 గంటలు పని చేసేటప్పటికి వాటికి ఉండేటటువంటి chains చెడిపోయి అవి పనికి రాకుండా పోవడం జరిగింది. అందువల్ల ఈ సంవత్సరం మళ్లీ విశాఖపట్టణానికి ఇచ్చే దానికి వీలున్నదో లేదో కొంచెం ఆలోచన చేయడం జరుగుతుంది. ఏమైనా సరే అక్కడ ఎక్కువ రైతులు నష్టపడినారు. కాబట్టి ఒక bull dozer ఆ ప్రాంతానికి పంపించాలని ఆలోచన చేస్తున్నాము. అది ఏర్పాటు చేస్తామని మనవి చేస్తున్నాను. అవతల కొంత మంది సభ్యులు మాట్లాడుతూ, West Godavari జిల్లాలో package programme పెట్టినారు, రైతులకు అప్పులు, ఎరువులు ఇతర సౌకర్యాలు అన్ని కలుగ చేస్తున్నారు గాని మురుగు ఎక్కువగా ఉన్నందువల్ల పంటలు అన్ని చెడిపోవడం జరుగుతుంది, తద్వారా రైతులకు ఏ విధమైన లాభము లేకుండా పోతున్నది. ఇతర సౌకర్యాలు కలుగ జేసినప్పటికి అవి అన్నారు. ఈ మురుగు పథకాలు ఏమీ జరగడం లేదని వారు చెప్పినారు. కాని అది న్యాయమైనటువంటి విమర్శ కాదని నేను మనవి చేస్తున్నాను. ఈ మురుగును తగ్గించేందుకు గాను మురుగు కాల్వలు widen చేయ డానికి నూరు లక్షల రూపాయలు sanction చేయడం జరిగింది. 1960—61 లో 7,51,347 రూపాయలు ఇవ్వడం జరిగింది. అట్లాగే 1961—62 లో

7,89,177 రూపాయలు దానిపైన ఖర్చు పెట్టడం జరిగింది. 1962—63 లో 32,89,700 రూపాయలు కేటాయించడం జరిగింది.

1960-61 సంవత్సరములో రు 7,51,347 యివ్వటం జరిగింది. 1961-62 సంవత్సరములో రు 7,89,177 దినిపైన ఖర్చుపెట్టటం జరిగింది 1962-63 వ సంవత్సరంలో దీనికిగాను రు 32,85,700 కేటాయించడం జరిగింది ఈ విధంగా మురుగుసమస్యను క్రమేణా పరిష్కరించడానికి ప్రభుత్వము కృషిచేస్తూనే ఉంది. కొన్ని మెషిన్స్‌ద్వారా యీ కార్యక్రమం యింకా స్పీడప్ చేయటానికి ప్రయత్నిస్తు న్నాము. డ్రెడ్జెస్ అనే మెషిన్స్ కొనేదానికి 20 లక్షల రూపాయలు ఫారెన్ ఎక్స్‌చేంజ్ కావాలని కేంద్రప్రభుత్వాన్ని కోరాము. ఇప్పుడిది వారి పరిశీలనలో ఉంది. వారు ఫారన్ ఎక్స్‌చేంజ్ ఇచ్చినపుడు ఆ మెషినరీ కొని అక్కడకు పంపించటానికి ఏర్పాటు చేస్తామని మనవిచేస్తున్నాను. క్రాప్ ఇన్సూరెన్స్ యాక్టు చేయటానికి ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఇదివరకు చెప్పటం జరిగింది. కాని, అందుకు ఇంతవరకు ప్రయత్నం జరగలేదని కొందరు సభ్యులు విమర్శించారు. అది కొంతవరకు నిజమే. ఇంతకు ముందు మన ప్రభుత్వమువారు నటరాజన్ అనే ప్రముఖ ఆర్థికవేత్తచే ఒక రిపోర్టు తయారుచేయించారు దానిని పురస్కరించుకొని ఒక స్కీము సిద్ధముచేయటానికి నిపుణులతో ఒక కమిటీ ఏర్పాటుచేయటం జరిగింది. ఆ కమిటీ పరిశీలన చేసేదానికి ముందే కేంద్రప్రభుత్వమువారు 47 ఎంట్రీప్రకారం ఆ సబ్జక్టు యూనియన్‌లిస్టులో ఉన్నదని, అందుచేత మన రాష్ట్రప్రభుత్వంవారు అందుకు చట్టంచేయటానికి వీలుండదని, అటువంటి చట్టం ఒకటి చేసే ఆలోచన కేంద్రప్రభుత్వ దృష్టిలోఉన్నదని, కనుక మనం చట్టం చేయకుండాఉంటే మంచిదని సలహాయివ్వటం జరిగింది. అందుకు కావలసిన ఇతర వివరాలు సేకరించమని వారు మనకు సలహాయిచ్చారు. డైరెక్టర్ ఆఫ్ ఎగ్రికల్చర్‌ను యీ కమిటీద్వారా కావలసిన వివరాలు సేకరించమని కోరాము. ఈ వివరాలు సేకరించిన తర్వాత, కేంద్రప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొన్నతర్వాత యీ చట్టం రావటానికి సాధ్యమవుతుందని మనవిచేస్తున్నాను. వ్యవసాయ విశ్వవిద్యాలయం రాదేమోనని మంత్రిగారే స్టేట్‌మెంట్ యిచ్చారని, దాని విషయం ఏమిటని కొందరు గౌరవసభ్యులు అడిగారు. వ్యవసాయ విశ్వవిద్యాలయాన్ని ఎంత త్వరగా వీలయితే అంత త్వరగా ఏర్పాటుచేయటానికి ప్రభుత్వం కృషిచేస్తున్నది. అందుకు సంబంధించిన బిల్లు ఇప్పుడు సెలెక్ట్‌కమిటీవారి పరిశీలనలో ఉన్నది. అది చట్టంచేసి, యీ సంవత్సరం కాకపోయినా, పై సంవత్సరమైనా ఆ యూనివర్శిటీ ప్రారంభించటానికి సర్వవిధాలా కృషిచేస్తున్నాము. ఒకప్పుడు కేంద్రప్రభుత్వంనుండి దీనికి ఏ మాత్రంసహాయం లభించదనే భయం కలిగింది. కాని, మేము ఢిల్లీవెళ్ళి అక్కడున్న మినిష్టరుగారిని కలుసుకుంటే వారు "మాకేమీ సంబంధంలేదు, ప్లానింగ్‌కమీషన్‌వారు చేసిన నిర్ణయం ప్రకారం మేము చేయవలసిందేగాని మేము చేయగలిగింది లేదని" చెప్పటంవలన మేము

ప్లానింగ్ కమీషన్ సభ్యులను కలుసుకోవటం జరిగింది. నిన్ననే కేంద్రప్రభుత్వం దగ్గర నుండి ఒక ఉత్తరం వచ్చింది. "మేము దీనికి ఒకవేళ సహాయం చేయదలచుకొంటే— దీనికిగాను 25 లక్షల రూపాయలు సెంటర్ సెక్టార్ లోనుండి third plan లో మేము సహాయము చేస్తాము ; మీకు మూడవ ప్రణాళికలో ప్రొవిజన్ ఉన్నదా ? మీ ప్రొవిజన్‌తో నిర్వహించగలరా ?" అని ఉత్తరం వ్రాశారు. దానికి సరైన సమాధానం పంపించటం జరిగింది. కేంద్రప్రభుత్వంనుండి సహాయంపొంది, యీ యూనివర్శిటీని పై సంవత్సరమైనా ప్రారంభించటానికి శక్తివంచనలేకుండా కృషిచేస్తామని మనవిచేస్తున్నాను. రైతులకు ధాన్యానికి న్యాయమైన ధర ప్రభుత్వం ఇవ్వటం లేదని, ధాన్యం ధర నిర్ణయించేటప్పుడు కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ లెక్కవేయకపోవటం వలన రైతులు నష్టపడవలసి వస్తున్నదని గౌరవసభ్యులు అన్నారు. కాస్ట్ ఆఫ్ ప్రొడక్షన్ లెక్కవేశాం. మన రాష్ట్రంనుండి 2 లక్షల 50 వేల టన్నుల ధాన్యం సేకరించి ఇవ్వాలని కేంద్రప్రభుత్వం మనలను కోరినపుడు, 1959 ధరలు చాలా తక్కువని, cost of production, cost of fertilizers, cost of labour బాగా పెరిగినందువల్ల 1959 ధరలు ఇస్తే చాలదని, 1959 వ సంవత్సరంలో ఉన్న ధరలపైన 12 న్నర పర్సెంట్ అధికంగా రైతుకు న్యాయంచేసిన వారమవుతామని ప్రభుత్వం భావించి, ఆ విధంగా కేంద్రప్రభుత్వానికి చెప్పినాము. "మీరు కోరిన 2 లక్షల 50 వేల టన్నుల ధాన్యమేగాక ఇంకా ఎక్కువ ప్రొక్యూర్ చేయటానికికూడ సిద్ధంగా ఉన్నాముగాని, రైతుకు 1959 ధరలకన్నా హెచ్చు ఇవ్వాలని, లేకపోతే రైతు నష్టపడతాడని చెప్పాము. అయితే వారు ఇప్పుడున్న అత్యవసర పరిస్థితులదృష్ట్యా మనం అడిగిన 12న్నర పర్సెంట్ 1959 ధరలకన్నా అధికంగా ఇవ్వటానికి ఒప్పుకోలేదు గాని, 1959 ధరలకన్నా 4 పర్సెంట్ అధికంగా ఇవ్వటానికి ఒప్పుకొన్నారు. ఆ రెండు పర్సెంట్ మిల్లర్స్‌కు బోనసుగా ఇస్తామన్నారు. ఆ నాలుగు పర్సెంట్ మిల్లర్స్‌కు చేరాలని కాదు. తాము ఇతర రాష్ట్రాలలో ప్రొక్యూర్ చేస్తున్న ధాన్యానికి 1959 ధరలు ఇస్తున్నామని, ఇక్కడ ఎక్కువ ఇస్తే ఇతరరాష్ట్రాలలో చిక్కువస్తుందని అందుచేత "మీరు చేసేది వాలంటరీ ప్రొక్యూర్‌మెంటు కాబట్టి" ప్రొక్యూర్ చేసిన మిల్లర్స్‌కు క్వింటల్ కు 2 రూపాయలు యిస్తామన్నారు. ఆ రెండు రూపాయలు రైతుకుయిస్తే ఎవరికీ ఆక్షేపణలేదని అన్నారు. మన రాష్ట్రంలో ధాన్యం ధరలు ఎక్కడా 1959 ధరలకంటె తగ్గటంలేదు. గత పదిరోజులుగా యీ ప్రొక్యూర్‌మెంటు ప్రారంభమయింది. ఇప్పటికి పదెనిమిదివేల టన్నుల ధాన్యం రవాణా చేయటం జరిగింది. 30, 40 వేల టన్నులకు మిల్లర్స్‌దగ్గర ఎగ్రిమెంటు తీసుకోవటం జరిగింది. కాని, వాగన్స్ సప్లయి చురుకుగా లేనందువల్ల కొంత ఆలస్యం జరుగుతున్నది. 1959 ధరలకంటే ఎక్కడైనా ధాన్యంధరలు తగ్గితే గవర్నమెంటే మార్కెట్‌లో ప్రవేశించి 1959 ధరలకు ధాన్యం ఖరీదుచేయటానికి సిద్ధంగాఉన్నదని మనవిచేస్తున్నాను. అయితే గవర్నమెంట్ ఇప్పుడేపోయి ఎందుకు ఖరీదుచేయదని

కొందరు గౌరవసభ్యులు అడుగుతున్నారు. అందుకు మాకు అభ్యంతరం లేదు. కాని మేముపోయి ప్రొక్యూర్ మెంట్ ప్రారంభిస్తె 1959 రేటే వారికి ఇవ్వాలిగాని ఈ రెండు రూపాయల ఇన్ సెంటివ్ బోనసు ఇవ్వటానికి వీలుండదు ; అనే ఉద్దేశ్యంతో అందుకు కొంత సందేహిస్తున్నాము. ఈ 2 రూపాయల ఇన్ సెంటివ్ బోనసు రైతుకు ఇవ్వనపుడు ప్రతిఒక టన్నుకు 50 రూపాయలు నష్టంవస్తుంది. 2 లక్షల 50 వేల టన్నులకు దాదాపు రెండున్నరకోట్ల రూపాయలు నష్టంవస్తుందని గుర్తించి ప్రభుత్వమే మార్కెట్ లో ప్రవేశించి కొనేదానికి సందేహిస్తున్నాము. నేను హామీ యిస్తున్నాను. ఎక్కడైనా prices పడిపోయినపుడు గవర్నమెంటు వెంటనే అక్కడ ధాన్యం ఖరీదు చేయటానికి ఏమాత్రం వెనుదీయదని గౌరవసభ్యులకు హామీయిస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : ఏ పాయింట్ వరకు ధాన్యం ధరలు పడిపోతే ప్రభుత్వం మార్కెట్ లో ప్రవేశిస్తుంది ?

శ్రీ ఏ. బలరామిరెడ్డి : 1959 సంవత్సరం ధరలకంటె తగ్గినపుడు. 1959 సంవత్సరపు ధరలు చాలా తక్కువ ఉన్నవని అనుకోకండి. ఆ ధరలకు యిప్పుడు ప్రొక్యూర్ మెంట్ ప్రయిసెస్ కు క్వింటల్ కు రెండు రూపాయలుమాత్రమే తేడా ఉన్నదని మనవిచేస్తున్నాను. ఒకటిన్నర మణుగుల బస్తాకు రూపాయిన్నరమాత్రమే తేడా ఉంటుందని మనవిచేస్తున్నాను.

శ్రీ వి. సత్యనారాయణ (పెనుగొండ) : ఇన్ సెంటివ్ బోనసు మిల్లర్స్ కు ఇస్తామంటున్నారు. ధరలుతగ్గితే నష్టంవస్తున్నది రైతులకు కాబట్టి, ఆ బోనసు రైతులకు ఇవ్వవచ్చునుకదా ?

శ్రీ ఏ. బలరామిరెడ్డి : ఇది రహస్యంగా మిల్లర్స్ కు ఇవ్వాలనేది ప్రభుత్వ ఉద్దేశ్యంకాదు. అందుచేతనే యిది బహిరంగంగా ప్రకటించాము. ఇన్ సెంటివ్ బోనసుతోసహా మేము మిల్లర్స్ కు ఇచ్చే ధర ఇదని బహిరంగంగా ప్రకటించాము. అది రైతులకు తెలిసిఉంటే వాళ్ళు మిల్లర్స్ కు ధాన్యం యిచ్చేటప్పుడు ఇదంతా లెక్క వేసుకొని ఆ ధరకు వాళ్ళకు ఇవ్వటానికి వీలుంటుందని మేము ఆవిధంగా బహిరంగంగా ప్రకటన చేస్తున్నాము. కొన్ని యిబ్బందులవల్ల రైతులకు నేరుగాఇవ్వటానికి వీలులేదని నేను ఇదివరకే మనవిచేశాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్ : ఆ millers కు యిచ్చేది indirect గా calculate అవుతుంది.

శ్రీ ఏ. బలరామిరెడ్డి : Competition ఉన్నప్పుడు యివన్నీ లెక్కవేసుకొనే ధాన్యం రైతుదగ్గర కొంటాడు. దానివల్ల మనకు యిబ్బందేమీ ఉండదని మనవి

చేస్తున్నాను. Forest department ను గురించి ఎక్కువమంది శాసనసభ్యులు ప్రస్తావించకపోయినా, Forest department దగ్గర సాగుకు లాయకీ అయిన భూమి కొన్ని వేల ఎకరాలు ఉన్నది. అదంతా సాగుకు యివ్వాలి లేదా పేదలకు ఆ భూమిని పంచిపెట్టాలి. దీనిని Forest department నుంచి వదలిపెట్టమని cut motion యిచ్చారు. Cut motions ఎక్కువగా దీనికే వచ్చినాయి. దానికి నామనవి ఒక్కటే. సిద్ధాంతరీత్యా విస్తీర్ణంలో 33⅓% forest land క్రింద ఉండాలి అలా ఉండినప్పుడే రాష్ట్రంలో సకాలంలో వర్షాలుపడతాయి. రైతుకు అన్నివిధాల సహాయం ఉంటుందని నిపుణులంతా సలహాయిచ్చారు. లెక్కచూసుకుంటే 24% land మాత్రమే మన ఆంధ్రప్రదేశ్‌లో అడవులక్రింద ఉన్నది. దానినంతా రైతులకు సాగుకు యివ్వాలని సూచనలు చేసినారు. మనకు అడవులక్రింద ఉన్నదే 24%. ప్రస్తుతం మన ఆర్థికపరిస్థితులవల్ల రాష్ట్రంలో క్రొత్త అడవులు పెంచేదానికి డబ్బులేకుండా పోవచ్చుగాని డబ్బు యిబ్బంది తొలగినప్పుడు ఈ భూములలో అడవులు పెంచనిదే రైతులకు కావలసిన పచ్చిఆకు గాని, పచ్చికబయళ్ళు గాని, యింకా ఇతర మైన సౌకర్యాలుఅన్నీ కలగడానికి వీలు ఉండదని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న : అనంతపురంజిల్లాలో గడచిన famine లో forest లో భూమిలేని బీదవారికి cultivation చేసుకోడానికి permission యిచ్చారు. 5, 6 సంవత్సరాలు చేశారు. అటు తరువాత eviction చేశారు. ఆ భూమి సాగుకు లాయకీగా ఉన్నది. Forest పెంచడంలేదు కాబట్టి ఈ పరిస్థితులలో సాగు చేసుకోడానికి ప్రభుత్వం permission యిస్తుందా ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : నేను వారితో పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఈనాడు మన ఆర్థిక పరిస్థితి అంత మెరుగ్గాలేదు. అక్కడ forest మేము పెంచలేకుండా పోతున్నాము. Forest ను పెంచగలిగినటువంటి ఆర్థిక స్థోమత ప్రభుత్వానికి కలిగిననాడు. ఆ భూమి Forest department వద్ద లేకుండాపోతే అక్కడ అడవులు పెంచేదానికి వీలుఉండదు. అడవులు పెంచడానికి వీలులేనప్పుడు వర్షాలు లేకుండాపోవడమే కాకుండా మన reservoirs, tanks, ఎక్కువగా slit up అయిపోయే ప్రమాదం ఉన్నది: రైతులకు grazing facilities కలిగేదానికి వీలుఉండదు. Green manure కూడ ఎక్కువగా దొరికేదానికి వీలుఉండదని మనవిచేస్తున్నాను. సిద్ధాంతరీత్యా అడవులు ఉన్నప్పుడే మంచి temparature కలుగజేసుకొనేదానికి వీలు ఉంటుందని మనవిచేస్తున్నాను. Soil conservation land moisture ను retain చేసుకొనేదానికి కూడ ఎక్కువ ఉపయోగ పడుతుందని సిద్ధాంతరీత్యా ఒప్పుకోబడింది. Forest ఎక్కువగా ఉన్నప్పుడు ఊరికనే పారే నీళ్ళను చెట్లు పీల్చుకొని conserve చేసినదానివల్ల water table కూడ

ఎక్కువ అయ్యేటటువంటి అవకాశం ఉన్నది. తద్వారా అనేకవిధాలైన అనుకూలాలు రైతులకు కలుగుతాయని మనవిచేస్తున్నాను.

శ్రీ జి. సి. వెంకన్న : నా point కు answer రాలేదు.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : వారి point కు answer చెప్పాను. మనకు భూమి తక్కువ ఉన్నది. 33% అడవుల క్రింద ఉండాలంటే 24% మాత్రమే ఉన్నది. ఈ రోజు forest growth లేకుండా పోవచ్చును. దానిలో afforestation చేసేదానికి కావలసిన ద్రవ్యం ప్రభుత్వందగ్గర ఉన్నప్పుడు అడవులు పెంచేదానికి ప్రయత్నించేయాలి. 33% లేకపోయినా 25% అయినా అడవులక్రింద భూమిని తీసుకునిరావాలి. ఇతర దేశాలతో పోల్చిచూచుకుంటే మనం చాల వెనకబడిఉన్నాము. వారు షుమారు 40, 45% వరకు వాళ్ళకు ఉండే భూములలో అడవులు పెంచుకొనే కార్యక్రమం అంతా చేసుకున్నారు. అదంతా అనుభవంవల్ల చేసుకున్నారు. అట్లా చేసుకున్నందువల్ల ఎక్కువగా వర్షాలు పడడం రైతులకు కావలసిన పచ్చికబయళ్ళు, పచ్చిఆకు దొరకడం మొదలైన సౌకర్యాలన్నీ కలుగుతాయనే ఉద్దేశ్యంతో యిదంతా చేస్తున్నామని మనవిచేస్తున్నాను. అందుచేత ఊరికే ఉన్నంతమాత్రాన పట్టాలు యివ్వడం న్యాయమైన విషయంకాదని మనవిచేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : 33% లో కొంత forest garden schemes వేస్తున్నామని Central Government వారు చెప్పారు. మన గవర్నమెంటుకూడ వాటిని ఆలోచిస్తున్నారు అన్నారు. ఆ forest gardens విషయంకూడ చెప్పండి.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : దానికి సంబంధించిన వివరాలు ప్రస్తుతం నాదగ్గర లేవు. గౌరవసభ్యులకు తరువాత అందజేస్తానని హామీ యిస్తున్నాను. మనదేశంలో per capita 1963 wood మాత్రమే industrial purposes కు ఉపయోగించుకుంటున్నాము. ఇతర దేశాలలో per capita 17 cubic feet industrial purpose కు ఉపయోగించుకుంటున్నట్లు లెక్కలవల్ల తేలింది. 1 : 29 ratio లో ఉన్నది. ఇతర దేశాలలో 29 వంతులు ఎక్కువ అడవులలో ఉత్పత్తి అయ్యే కఱ్ఱను industrial purpose కు ఉపయోగించుకునే విధానం ఉన్నది. ఆ ప్రకారంగా రావాలంటే ఈ భూములలో అంతా అడవులు పెంచాలి. ఒకవేళ ఆర్థికపరిస్థితులవల్ల యిప్పుడు పెంచలేకపోయినా పెంచాలి అనుకున్నప్పుడు భూమి కావాలి కాబట్టి దానిని పట్టాలకు యివ్వడం న్యాయంకాదని మనవిచేస్తున్నాను. Agriculture department వారు ఎక్కువగా కాయగూరలు, పండ్లు పండించాలని కృషిచేస్తున్నారు. ప్రతిఒక్క మనిషికి 10 ఔన్సుల కాయగూరలు, పండ్లు

దినానికి ఉండాలని లెక్కలవల్ల తేలింది. ఇప్పుడు average న 1 : 5 ఔన్సులు మాత్రమే ప్రతిఒక్కరికి దొరుకుతోంది. అందుచేత దీనిని అభివృద్ధిచేయాలి. దీనిని అభివృద్ధిచేసి 1963–64 సంవత్సరంలో 10 ఔన్సుల target reach అవుతామని చెప్పలేనుగాని దానికొరకు ప్రయత్నం చేస్తున్నాము. ఇందుకొరకు 2,500 పౌనుల seeds ను రైతులకు యివ్వడానికి షుమారు 15 లక్షల seedlings ను ఇవ్వడానికి ఏర్పాటు చేయడం జరుగుతోంది. అంతేకాకుండా హైదరాబాదునగరంలో 5,000 మంది families కు kitchen garden పెంచుకొనేదానికి వాళ్ళకు కావలసిన technical knowledge, వాళ్ళకు కావలసిన seedlings, free fertiliser యివ్వాలని ఆలోచన చేస్తున్నాము. దానివల్ల మనయొక్క vegetable production ఎక్కువ అవుతుందని ఆశిస్తున్నాను. Fisheries Departmentకు సంబంధించి రామస్వామిరెడ్డిగారు, వెంకటరావుగారు కొన్ని సూచనలు చేశారు. మన దేశంలోఉండే revers ను, reservoirs ను exploit చేయడంలేదు, exploit చేయాలని చెప్పినారు. మన ఆంధ్రప్రదేశ్‌లో ఉండే reservoirs నన్నింటిని exploit చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. తెలంగాణాలో 18 reservoirs ఉన్నాయి. ఆంధ్రలో మూడు reservoirs ఉన్నాయి. వీటన్నిటని survey చేసినాము. అక్కడ చేపలు ఎక్కువగా అభివృద్ధిచేసేదానికిగాను నర్సరీస్‌ద్వారా అప్పటికప్పుడు పిల్లలను తీసుకొనిపోయి అక్కడ వదలిపెట్టేప్రయత్నం జరుగుతున్నది. 1960–61 సంవత్సరంలో 345 లక్షలు చేపపిల్లలను reservoir, యితరచెరువులలో పెంచడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. దానివల్ల ప్రభుత్వానికి కూడ 38,120 రూపాయల ఆదాయం రావడంకూడ జరిగింది. 1961–62 సంవత్సరంలో 467 లక్షల చేపపిల్లలను supply చేయడం జరిగింది. రు 72,089లు ఆదాయం రావడం జరిగింది. 63 సంవత్సరంలో 610 లక్షల చేపపిల్లల (seedlings) ను ఉత్పత్తిచేయడం కార్యక్రమంగా పెట్టుకున్నాము. డిశంబరు ఆఖరు వరకు ఆ కార్యక్రమం జరిగింది. తద్వారా 93,751 రూపాయలు ఆదాయం రావడం జరిగింది. అంతేకాదు. Reservoirs లో ఈ మాదిరి ఉత్పత్తిచేయడంద్వారా deep water fishing ను ప్రవేశపెట్టినాము. అక్కడఉండే బెస్తలకు కూడ Co-operative Societies ఏర్పాటు చేయబడ్డాయి. వాళ్ళంతట వాళ్ళే చేపలుపట్టడం జరిగింది. వారికి కావలసిన boats వగైరా సహాయంచేస్తున్నది. తద్వారా 60–61 సంవత్సరంలో 21,769 కి. గ్రా. fish మాత్రమే ఈ reservoirs మనకు ఇవ్వగలిగినాయి. కాని 1961–62 సంవత్సరంలో 88 వేలకు పెరిగింది.

(Mr. Speaker in the Chair)

దీనివలన రు. 63,841 లు, ఫిషర్‌మెన్‌కు ఆదాయం వచ్చింది. అదే ప్రకారంగా 1962–63 వ సంవత్సరంలో ఒకలక్షా, ఒకవెయ్యి కిలోగ్రాముల చేపను ఫిషర్

మెన్‌నుండి సేకరించడం జరిగింది. తద్వారా వారికి రు. 95,228 లు ఆదాయం వచ్చింది. వారు పట్టిన చేపలను సత్వరమే మార్కెట్టుకు తీసుకు రావడానికిగాను రిఫ్రిజిరేటరి దాక నొకదానిని ఏర్పాటు చేశాము. అది ప్రస్తుతం రాజమండ్రిలో పని చేస్తున్నది. దీనికొరకు 78 వేలు ఖర్చు అయినది. దీనివలన వారు ఎక్కువ వుప యోగము పొందుతున్నారని చెప్పడంలో సందేహమేమీ లేదు. అంతే గాకుండా యీ fish చెడిపోకుండా వుండడానికొరకు రెఫ్రిజిరేటరి ప్లాంట్సును నాగార్జునసాగర్, హైదరాబాదులలో ఏర్పాటు చేశాము. ఇవికూడ వారికి మీరితో సహాయకారిగా వున్నా యని మనవి చేస్తున్నాను. అదేవిధంగా Deep Sea Fishing Corporation ఒకదానిని ఏర్పాటు చేయవలయునని రామస్వామి రెడ్డిగారు చెప్పారు. ఈ స్కీము మూడులక్షల రూపాయల అంచనాతో ప్రస్తుతం ప్రభుత్వంవద్ద పెండింగుగా వున్నది. విశాఖపట్నంలో దీనిని ఏర్పాటు చేయవలయునని ఉద్దేశం అక్కడ నుండే 600 మైళ్ళ కోస్తా ప్రాంతానికి దీనిని extend చేయడానికి వీలవుతుంది. అది పని ప్రారంభించిన తరువాత 300 టన్నుల quality fish యితర దేశాలకు ఎగుమతి చేయవచ్చు, తద్వారా 15 లక్షల రూపాయలవరకు foreign exchange సంపాదించగలమని అంచనా. అంతేగాక, 38 లక్షల రూపాయలు ప్రతి సంవత్సరం దీనిలోనుండి లాభం వస్తుందని లెక్కలవల్ల తేలింది. అయితే దీనికిని ఒక foreign firm యొక్క collaboration తో ఏర్పాటుచేస్తే బాగుంటుందని, తద్వారా కావలసిన equipments, boats, diesel engines మొదలైనవి లభించగలవనే వుద్దేశంతో wan camp of U. S. A. వారితో సంప్రదింపులు జరిపాము. అక్కడినుండి ఒకటీమ్ మార్చి 17 వ తేదీన మన రాష్ట్రంలోకి fish potential ని హెచ్చు చేయడానికి వస్తుంది. వారి collaboration లభించగానే దీనిని ప్రారం భించడానికి వీలవుతుందని మనవి చేస్తున్నాను అది ప్రారంభించగానే ఒక్క fish మాత్రమే గాక, frog legs కూడా మనం export చేయడానికి వీలవుతుంది. దీని కొరకు అప్పుడే ఒక cold storage ఏర్పాటు చేయడం జరిగింది, Deep veaching unit ఒకటి కెలకొల్పుతున్నాం. ఇది తయారయ్యేటప్పటికి, fish రవాణా సౌకర్యం నిమిత్తం మద్రాసునుండి కలకత్తాకు ఒక రిఫ్రిజిరేటరీవాన్ run చేయ వలసిందిగా railway authorities తో సంప్రదింపులు జరుపుతున్నాము. మన riversను exploit చేయడంలేదు. అని ఒక విమర్శ వచ్చింది, కృష్ణానదిని సర్వే చేయడం జరిగిందని మనవి చేస్తున్నాను. నాగార్జునసాగర్ డామ్‌నుండి క్రిందికి 30 మైళ్ళ సర్వే పూర్తి అయింది. దీనిలో రొయ్యలు, చేపలు ఎక్కువగా ఉత్పత్తి చేయ డానికి ఒకపథకం వుంది. ఆ పథకాన్ని అమలు జరపడానికి ప్రయత్నం చేస్తున్నామని మనవి చేస్తున్నాను. అదేవిధంగా గోదావరినదిని సర్వే చేయడానికిగాను కేంద్ర ప్రభుత్వపు యూనిట్‌తో జరపడానికి కృషి జరుగుతున్నదని మనవి చేస్తున్నాను. కోన

సీమ ఫిషర్ మెన్ కో-ఆపరేటివ్ సొసైటీని అభివృద్ధి చేయాలని, దానికి కావలసిన షేర్ కాపిటల్‌కు సంబంధించి మన ప్రభుత్వం ముందు యివ్వాలని, అప్పుడే కేంద్ర ప్రభుత్వం కూడ ద్రవ్యసహాయం చేయడానికి వీలవుతుందని మన వెంకట్రావుగారు చెప్పారు. కోనసీమకు సంబంధించి ఒక మాస్టర్ ప్లాన్ తయారయిందని వారికి మీ ద్వారా మనవి చేస్తున్నాను. రాష్ట్ర ప్రభుత్వం దానికి కావలసిన కాపిటల్ యివ్వడానికి ఒప్పుకున్నది. కేంద్రప్రభుత్వం కూడ దీనికి ఆర్థిక సహాయం చేస్తానని హామీ యిచ్చినది. ఆ సహాయం తప్పకుండా వస్తుందని ఆశిస్తున్నాం. దీనివలన బెస్తవారికి ఎక్కువగా లాభం కలుగుతుందని ఆశిస్తున్నాను. రోడ్సు గూర్చి చెప్పారు. దీనికొరకు మూడవ ప్రణాళికలో 14.47 లక్షల ప్రొవిజన్ వుంది, అందులోనుండి మొదటి రెండు సంవత్సరాలలో అప్పుడే 8 లక్షల రూపాయలు ఖర్చు పెట్టడంకూడ జరిగింది. అంతేగాక deep sea fishing కు వుపయోగపడే నిమిత్తం కాకినాడలో ఒక boat-yardను ఏర్పాటు చేయడం జరిగింది. దీనిద్వారా 50 అడుగుల పొడవుగల పడవలను నిర్మించు కుంటున్నాము. దానికి కావలసిన మెరైన్ డీజెల్ యాంకురెట్స్ మొదలైనవి వచ్చేందుకు ఏర్పాటు చేసుకున్నాం. మూడులక్షల రూపాయల నైలాన్ నెట్ దిగుమతి చేసుకొనడానికి foreign exchange దొరికింది. ఈ యింజన్స్ తయారవంగానే ఫిషర్ మెన్‌కు చాలా సహాయం జరుగుతుందని ఆశిస్తున్నాను, ఈ పెద్ద boats ను వుపయోగించే నిమిత్తం 40 మంది fishermen కు రెండు batches క్రింద ట్రెయినింగ్ యివ్వడానికిగాను ఒక ట్రెయినింగు స్కూలును ఏర్పాటు చేయడం కూడా జరిగింది. ఆరు నెలలపాటు 50 రూపాయల చొప్పున స్టయిఫండ్ యిస్తారు. ఇది తప్పక వారికి సహాయకారి అవుతుందని ఆశిస్తున్నాను. 1961-62 లో 30 mechanised boats యిచ్చాము. 17354 lbs నైలన్ నెట్స్‌కూడా యివ్వడం జరిగింది. 1969-63 వ సంవత్సరంలో 25085 lbs నైలన్‌నెట్స్ యివ్వడ జరిగింది. ఈ కార్యక్రమంవల్ల అన్ని ప్రాంతాలలోని బెస్తవారికి సహాయం జరుగుతుందని ఆశిస్తున్నాను. వారికి గృహావసతి లేదన్నారు. ఈ విషయమై హౌసింగ్‌బోర్డుతో సంప్రదించడం జరిగింది. హౌసింగ్ బోర్డువారు ప్రస్తుతం వారికున్న ఆర్థిక యిబ్బందుల వలన దీనిగూర్చి ఏమి చేయలేమన్నారు, అయితే యీ fishermen అంతా కో-ఆపరేటివ్ సొసైటీలుగా ఏర్పడితే కో-ఆపరేషన్ పద్ధక్రింద వారు యిళ్ళు కట్టుకొనడానికి కొంతవరకు వీలవుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ సి. డి. నాయుడుగారు మాట్లాడుతూ కోళ్ళపెంపకం మొదలైనవి luxuries schemes అన్నారు. వారు చాలా పొరబాటుగా అర్థం చేసుకున్నారని భావిస్తున్నాను. ఇవి మనకు చాలా అవసరమైన స్కీములు. ఇతర దేశాలలో ప్రతిమనిషి రోజుకు ఒక గుడ్డు తింటుంటే, మనదేశంలో సంవత్సరానికి 8 గుడ్లు కూడా దొరకడం లేదు. పుష్టికరమైన ఆహారాన్ని మనదేశంలో విరివిగా వుత్పత్తి చేసుకొనవలసిన అవసరం చాల వుంది. కొన్ని స్కీములు తయారుచేసి యీ ప్రౌల్ట్రి డెవలప్‌మెంటు

కొరకు ప్రయత్నిస్తామని హామి యిస్తున్నాను. మొన్న ఎగ్జిబిషన్‌లో ఏర్పాటుచేసిన పౌల్ట్రీషోను గౌరవసభ్యులు తిలకించే వుంటారని అనుకుంటున్నాను, వారు గనుక దానిని చూసివుంటే యీ విధమైన విమర్శలు చేసివుండేవారు కాదని అనుకుంటున్నాను. అక్కడ కొన్నివేల కోళ్ళను పైవేటు బీడర్సు తీసుకువచ్చి ప్రదర్శించడం జరిగింది. వాటిని చూస్తున్నప్పుడు ఎంతో వుత్సాహకరంగా యీ పరిశ్రమ అభివృద్ధి అవుతున్నట్లు అనిపించింది. మరొక విషయంకూడా సభ్యులు గుర్తించ వలయునని మనవి జేస్తున్నాను. ప్రభుత్వం కొంత డబ్బును దేనిమీదనైనా invest చేసినప్పుడు దానినుండి డబ్బురూపంలో లాభం వచ్చిందా, లేదా అనేదే ప్రధానమైన విషయం కాదు. దానివలన ప్రజలకు ఎంత మేలు కలుగింది; ఎంత సౌకర్యం కలిగింది అనేది ముఖ్యంగా ఆలోచించాలని మనవి జేస్తున్నాను. ఒక్కొక్కసారి ప్రతి స్కీములోను డబ్బురూపంలో లాభం కనబడకపోవచ్చు. అదే దృష్టిలో ఆలోచించవడం న్యాయం కాదని చెబుతున్నాను. సి. డి. నాయుడుగారు యింకొక విషయం కూడా చెప్పారు. వేలకొలది కోడిపిల్లలు బొంబాయిలో చచ్చిపోయాయి. లక్ష రూపాయలవరకు నష్టం వచ్చింది అన్నారు. అది చాలా పొరబాటు. దానికి మనకు ఏమి సంబంధంలేదు. T. E. M. వారు విదేశాలనుండి white legarmes supply కి ఏర్పాట్లు చేసుకున్నారు. ఇది చాలా మంచికోడి. చాలా రుచిగా వుంటుంది. 12 వారాలకు 34 పౌన్ల బరువు పెరుగుతుంది. చాలా త్వరగా పెరుగుతుంది 2500 one day old chicks మొదటి consignment గా యిజ్రాయేల్ నుండి రెండవ consignment ఇటలీనుండి రావడానికి ఏర్పాట్లు చేశారు. వారితరఫున డాక్టర్ మూర్ అనే ఆయన T.C.M. expert, యిక్కడ వున్నారు. ఆయన పేరుతో విదేశాలనుండి యీ కోడి పిల్లలు పంపించడం జరిగింది. మొదటిరోజున వచ్చినవి బాగానే చేరినవి. క్రమంగానే తీసుకురావడం జరిగింది.

రెండవ కన్‌సైన్‌మెంట్ డిస్పాచ్ చేసే సందర్భంలో ఇన్‌స్ట్రిక్షన్‌లో పొరబాటు జరిగింది. అందువల్ల సకాలంలో వెళ్ళి తీసుకోవడం కుదరలేదు. ఒక వారం రోజులు ఆలస్యమయింది. బొంబాయివెళ్ళి తెచ్చేసరికి 2500 లో 500 మాత్రమే బ్రతికాయి. మూడవ కన్‌సైన్‌మెంటు బాగానే చేరాయి. ఫారమ్స్ అభివృద్ధి అవుతున్నాయి. బ్రీడ్‌కు చేసే ఖర్చులో ఐ. సి. ఎ. ఆర్. సబ్సిడీ క్రింద యిస్తుంది. అందువల్ల చచ్చిపోయిన చేపలవల్ల మనకు పెద్దనష్టం ఏమీ లేదు. కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇతర రాష్ట్రాలకు అమ్మినప్పుడు వచ్చేడబ్బు జమ కట్టుకోడానికి వీలుంటుంది. విమర్శ చేయడంలో కొంచెం స్టడీచేసి, చేసినట్లయితే బాగుంటుందని నాయుడుగారికి వినయపూర్వకంగా మనవి చేస్తున్నాను. కాటిల్ ఇన్సూరెన్సు మనదేశంలో ప్రవేశ పెట్టలేదని ఒక విమర్శ చేశారు. కాటిల్ ఇన్‌షూరెన్స్ చేయవలసిందే. మూడవ పంచవర్ష ప్రణాళికలో ప్లాను ప్రొవిజనుకూడ పెట్టుకున్నాము.

అయితే, చాల కొద్దిమొత్తం. స్టడీ చేయడానికని ఏర్పాటు చేశాము. పరిశీలన చేస్తుంటే చాల యిబ్బందులు వుంటున్నాయి. ఇన్సూర్ చేయబడిన కాటిల్ విలువ ఎవరు కట్టాలి. దానికి యార్డ్‌స్టిక్ ఏమిటి అనేవన్ని చూడాలి. గుంటూరు జిల్లాకు వెడితే ఒంగోలు బ్రీడ్ వస్తుంది. చిత్తూరుజిల్లాకు పోతే పుంగనూరు బ్రీడ్ వస్తుంది. ఇట్లా రకరకాలైన జాతి పశువులున్నాయి. వీటన్నిటికి ధర కట్టడానికి యార్డ్‌స్టిక్ ఏమీ లేదు. పంజాబు గవర్నమెంటువారు యీ విషయంలో కొంతవరకు ముందుకు పోయారు. అక్కడ ముర్రా బఫెలోవుంది. దానిధర అది యిచ్చే పాలనుబట్టి నిర్ణయించవచ్చు. కాబట్టి వారు కొంచెం ముందుకు పోయారు వారికికూడ కొంత యిబ్బందులున్నట్లు తెలియడంవల్ల ఇక్కడ అంత సత్వరంగా ప్రవేశపెట్టడానికి వీలుంటుందో లేదో అనుకుంటున్నాము. విజయవాడలో మూడున్నర కోట్ల రూపాయల ఖర్చుతో ఇంటిగ్రేటెడ్ మిల్క్ స్కీమ్ అమలు చేయడానికి ఏర్పాటు చేసుకుంటున్నాము. ప్లాను ప్రకారం సరిపోతుంది. ఈ సంవత్సరం అక్టోబరు నెలనాటికి ప్రొడక్షన్‌లోకి వస్తాయి. అక్కడ మిల్క్ పౌడరుకూడ తయారు చేయబడుతుంది. అక్కడి పాలను వానులో హైదరాబాదుకు కూడ తీసుకురావాలనుకుంటున్నాము. అక్కడ వుండే బఫెలోస్‌లో ముర్రా బ్రీడ్ వుంటుంది కాబట్టి అక్కడ యీస్కీము ప్రవేశపెట్టవచ్చునని నేను ఆశిస్తున్నాను. పరిశీలన పూర్తిగా జరిగిన తరువాత సాధ్యమైతే చేస్తామని మనవి చేస్తున్నాను. వెంకటరావుగారు ఒక ముఖ్యవిషయం చెప్పారు. ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ సెంటర్స్ పెట్టినట్లయితే ఆబోతులను పెంచవలసిన అవసరం లేదని చెప్పారు, కొద్దిఖర్చుతో ఫలితం అన్ని ప్రాంతాలకు అందించవచ్చు. కాబట్టి దీనిని విస్తృత పరచాలన్నారు. 1961 లో మనం రెండు సెంటర్స్ స్థాపించుకున్నాము, 62-63 లో యింకో రెండు పెట్టుకుంటున్నాము. 63-64 లో యింకా సెమెన్ బాంక్స్‌కు ఏర్పాటు చేసుకున్నాము. నాలుగవ పంచవర్ష ప్రణాళికలోగాని ఎక్కువగా ఏర్పాటు చేసుకోడానికి వీలుంటుందో లేదో యిప్పుడు చెప్పలేను. ఇవి చాల అవసరం, ఇప్పుడు ఇప్పుడు 31 కి విలేజి సెంటర్స్‌లో పని చేస్తున్నాయి. 230 సబ్‌సెంబర్సులో పనిచేస్తున్నాయి. ఆర్టిఫిషియల్ ఇన్‌సెమినేషన్ పద్ధతులప్రకారం బ్లాక్స్‌లో పని జరుగుతోంది. ఈ కార్యక్రమం చురుకుగానే సాగుతోంది. సెమెన్‌బాంక్స్ కూడ ఎక్కువగా పెట్టినప్పుడు యీ సహాయం యింకా ఎక్కువగా జరుగుతుందని ఆశిస్తున్నాను. వారు కోరినట్లు ప్రతిజిల్లాకు ఒకటి కావాలంటే నాలుగవ పంచవర్షప్రణాళికలో సాధ్యమవుతుందేమోనని మనవి చేస్తున్నాము. ఘాట్టం శ్రీరామమూర్తిగారు అగ్రికల్చర్ ప్రొడక్షన్ తగ్గుతోందన్నారు. వారు కొన్ని ఫిగర్స్ యిచ్చారు, అవి కొంతవరకు కరెక్ట్ కాదేమోనని నేను భయపడుతున్నాను. మొదటి ప్లాన్ అఛీవ్‌మెంటు 54.21 లక్షల టన్నులు. సెకండ్ ప్లాను అయ్యేసరికి 70.64 లక్షల టన్నులకు అభివృద్ధి చేయాలని ఆశించాము. క్రియేట్ చేసిన పొటెన్షియల్ మాత్రం 69.06. పొటెన్షియల్ అంటే మేజర్ అండ్ మైనర్ ఇరిగేషనుకు ఎంత, మీడియం ఇరిగేషనుకు ఎంత, ఎంత

భూమి అదనంగా సాగులోకి వస్తుంది. ఎరువులకు విత్తనాలకు ఎంత, సస్యరక్షణ కార్యక్రమాలకు ఎంత అనే పొటెన్షియల్ లెక్కలు వేస్తారు. అగ్రికల్చర్ డిపార్టుమెంటు దగ్గర ఎంత క్రియేట్ చేసింది ఫిగర్సు వుంటాయి. రెండవ పంచవర్ష ప్రణాళిక అంతానికి 69.06 లక్షల టన్నుల పొటెన్షియల్ క్రియేట్ చేయాలని పెట్టుకున్నాం. అది జరిగింది. ఏక్చ్యువల్ టోటల్ ప్రొవిజన్ ఎకనమిక్సు అండ్ స్టాటిస్టిక్స్ బ్యూరో వారు తయారు చేస్తారు. ఇవి 60–61 వ సంవత్సరం ఫిగర్స్. అప్పుడు ఎక్కువగా మెన్యూర్స్ యివ్వలేకపోయారు. దట్ వజ్ ఎ వెరి బాడ్ యియర్. ఫామిన్ వచ్చింది. వర్షాలు లేవు. అయినప్పటికీ 60·34 లక్షల టన్నులు ప్రొడ్యూస్ చేశామని ఎకనమిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ బ్యూరో వారు నిర్ణయం చేశారు. మొదటి ప్లాను అంతానికి 54·21 లక్షల టన్నుల ప్రొడక్షనువుంటే రెండవ ప్లాను అంతానికి 60·34 లక్షల టన్నులు ప్రొడ్యూస్ చేశామని తేలింది. దీనినిబట్టి సుమారు 6 లక్షల టన్నులు ఎక్కువ ఉత్పత్తి చేశాము. 1961–62—మూడవ ప్రణాళిక మొదటి సంవత్సరం—4 లక్షల టన్నులకు టార్గెట్ పెట్టుకున్నాము. 3·55 లక్షలకు పొటెన్షియల్ క్రియేట్ చేయగలిగాం. ఈ సంవత్సరాంతానికి 62·92 లక్షల టన్నులు ఉత్పత్తి చేసుకోగలిగాం. 62 కి అంతకుముందు సంవత్సరానికి లెక్క చూచుకుంటే సుమారు 2·6 లక్షల టన్నులు ఎక్కువగా ఉత్పత్తి చేసుకోవడం జరిగిందని మనవి చేస్తున్నాను. ప్రొడక్షను తగ్గలేదు. కాని ఆశించినంత మాత్రం లేదని నేనుకూడ ఒప్పుకుంటున్నాను. ప్రభుత్వం, అగ్రికల్చర్ డిపార్టుమెంటు ఉత్పత్తి నెక్కువగా సాధించడానికి ఎక్కువగా ప్రయత్నం చేస్తున్నది. సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటులో చాలా లోపాలున్నాయి, అకౌంట్స్ సెటిల్ చేయలేదని చెప్పారు. ఈ లెక్కలు 52 వ సంవత్సరంనుంచీ వస్తున్నవి. అప్పుడు కంట్రోల్స్ వున్నాయి. 54 వ సంవత్సరం జూలై ఆఖరుకు ఆ కంట్రోల్స్ తీసేశారు. అప్పుడు ఏజెంట్సును, మిల్లర్సును అపాయింటు చేయడం జరిగింది. దానివల్ల మన ప్రభుత్వానికి గొప్ప నష్టం కూడ వచ్చిందని మనవి చేస్తున్నాను. 394 లక్షల రూపాయల నష్టం వచ్చింది. 1–3–1952 నుంచి 1954 వ సంవత్సరం అక్టోబరు ఆఖరివరకు 394 లక్షల రూపాయల నష్టం వచ్చింది. స్టోరేజ్ లాసెస్ 146 లక్షలు, ఇండైరెక్టు ఛార్జెస్—ఆడిట్ ఖర్చులు అవీ 94 లక్షల రూపాయలు అన్నారు, 153 లక్షలు ఇన్సిడెంటల్ ఛార్జెస్, శాలరీ ఛార్జెస్, రైల్వే ఫ్రైట్ యిటువంటివాటిల్లో నష్టం వచ్చింది. కాని, ఇతర రాష్ట్రాలతో అదే పీరియడ్‌తో పోల్చి చూచుకుంటే నష్టం విషయంలో మనం ఫేవరబుల్‌గానే వున్నామని లెక్కలవల్ల తేలింది.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : నష్టం వచ్చిందన్నారు. పెట్టుబడి ఎంత పెట్టారు ?

శ్రీ ఎ. బలరామిరెడ్డి : ఇప్పుడు చెప్పలేను. గౌరవసభ్యులకు తరువాత కావాలంటే ఇస్తాను. నష్టం వచ్చినమాట వాస్తవమే. అనేకమంది accounts pending గా

వున్నాయి అందులో 719 కేసులు accounts finalize చేయడం జరిగింది. 293 cases ready for recovery, 446 on the stay and other verifications, వారివి ఫైనలు అయిపోయి డబ్బు realize అయినతరువాత రు 63,18,148-97 న. పై. వస్తుంది. ఇందులో హెచ్చుభాగం రావచ్చుననే నేను ఆశిస్తున్నాను. వచ్చినప్పుడు నష్టంలోనుంచి కొంత తగ్గడానికి అవకాశం ఉంటుంది. 280 cases ఇంకా pending లో ఉన్నాయి. Accounts finalize అయిన తరువాత 15 లక్షలవరకు ఉంటుందని అంచనా వేశారు. వీటిద్వారా నష్టం తగ్గడానికి వీలుంటుందనే మనవి చేస్తున్నాను. నేను మనవి చేసినట్లు, ఇది పాత ప్రభుత్వానికి సంబంధించినది. వాళ్ళ accounts finalize చేయవలసి వచ్చింది. సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటువారు ప్రత్యేకమైన సిబ్బంది కావాలని అడిగారు. ప్రత్యేకమైన సిబ్బందిని గ్రాంటు చేయడానికి ఆలోచిస్తున్నాము. ఆ విధంగా గ్రాంటుచేసి accounts settle చేయడానికి అంతా up-to-date చేయడానికి ప్రయత్నం చేస్తామని నేను హామీ ఇస్తున్నాను.

శ్రీరామమూర్తిగారు విశాఖపట్టణం డైరీఫారము గురించి చెప్పినారు నిజమే, అక్కడ ప్రొడక్షన్ తగ్గినమాట వాస్తవమే. అందుకు కొన్ని కారణాలున్నాయి కేవలం miss-management అనే చెప్పడానికి లేదు. Cowpox అనే disease వచ్చింది. దానివల్ల పాల production తగ్గింది. Green fodder production లో కూడా కొన్ని అవకతవకలు జరిగాయని ఒప్పుకొంటున్నాను. ఆ సంవత్సరంలో ఒక 20 ఎకరాలలో క్రొత్తగా గడ్డి నాటడంవల్ల production తగ్గింది. ఇది అంత తృప్తికరంగా లేదని ఏకీభవిస్తున్నాను. ఈ సంవత్సరం బడ్జెటు సెషను అయినతరువాత నేను, డైరక్టరుగారు స్వయంగా వెళ్ళి చూచి సక్రమమైన పద్ధతిలో పెట్టడానికి చూస్తున్నాము. Research కార్యక్రమం అవలంబించడంవల్ల ఎక్కువగా నష్టం వస్తోంది. అందుకే research కు గాను ఎంత expenditure అవుతుంది, డైరీకి ఎంత అవుతున్నది separateగా చూపిస్తూ Dairy ఒక self-sufficiant commercial unitగా పనిచేయాలని డైరక్టరుగారి దృష్టికి తెచ్చాము. వారు పరిశీలన చేస్తున్నారు, దానిపై ఒక నిర్ణయం తీసుకుంటామని ఆశిస్తున్నాము. Dairies పని కేవలం milk తయారు చేయడమే కాదు. Milk అనేది bye-product. Research అనేదికూడా ముఖ్యమైనది. అందువల్లనే నష్టం వస్తున్నది. అందువల్లనే Dairy, research aspects రెండింటిని separate చేసి పరిస్థితి బాగుచేయడానికి ప్రయత్నం చేస్తామని మనవి చేస్తున్నాను. సబ్సిడీ బావులను గురించి చెప్పారు. దీనికై 1962-63 లో 107 లక్షలు ఖర్చుచేశాము. పై సంవత్సరం బడ్జెటు ప్రొవిజన్ కోటిరూపాయలని అంచనా వేసుకున్నాము. దీనిని ఇంకా కేంద్రప్రభుత్వ సహాయంతో పెంచడానికి వీలు అవుతుందని ఆశిస్తున్నాను. 750 రూపాయిలనుండి రు 2000 లకు అప్పు పెంచుతున్నాము.

బావి పూర్తి అయినతరువాత రు 750 లను సబ్సిడీగా మార్చి మిగిలిన డబ్బును అప్పుగా మార్చి దీర్ఘకాలిక వాయిదాలమీద వసూలు చేసే ఏర్పాటు చేశాము. పేదవానికి దొరకడంలేదనే విమర్శలు చేస్తున్నారు, అది న్యాయంకాదు. Instructions definite గా issue చేశారు. ఒక బావి ఉన్నవారికి మరొకదానికి ఇవ్వకూడదని అన్నాము. ఏ రెండెకరాలు హామీగా చూపినా వారికికూడా ఇవ్వవచ్చు నన్నాము. లిస్టు తయారుచేసి బీదవారికి ప్రయారిటీ ఇచ్చి వారికి ఇచ్చినతరువాతనే మిగతావారికి ఇవ్వాలని కూడా instructions ఇచ్చాము. ఇది lapse కూడా కాదు. చాలామంది తహసిల్దారులు లెక్కలు తయారుచేసి చేయలేకుండా ఉన్నాము, ఈ నిబంధనలకు లోబడిన వ్యక్తులు దొరకడం లేదు అని రిపోర్టు చేస్తున్నట్లు తెలిసింది. ఇది lapse కాదు; జిల్లా పరిషత్తుకు transfer చేసిన తరువాత సంవత్సరం వాయిదా ఉంటుంది. సంవత్సరం లోపల తహసిల్దారులకు instructions యిచ్చి బావులు అందేటట్లు ప్రయత్నం చేస్తామని నేను హామీ ఇస్తున్నాను. దీనివల్ల working season తగ్గిపోతుందనే ప్రశ్న వచ్చింది. ఇచ్చిన తేదీనుంచి రెండుమూడు working seasons లో పూర్తిచేసి సర్టు బాట్లు చేసుకోవచ్చును, ప్రభుత్వం చేసేపని, దీనివల్ల ఏమాత్రం నష్టం ఉండదని మనవి చేస్తున్నాను. ఈ ఫారమ్స్‌లో కొంతమందిని అనవసరంగా transfer చేయడం, leave salaries రావడంలేదని కొంతమంది సభ్యులు చెప్పారు. వారికి leave ఇచ్చినా ఇవ్వకపోయినా ఒక నెల జీతం ప్రతిసంవత్సరం leave కు గాను ప్రత్యేకంగా ఇచ్చే యేర్పాటు మన ఫారమ్సులో జరిగిందని మనవి చేస్తున్నాను. Agricultural implements లేవని industrial estates లో ఒక ఫాక్టరీ పెట్టి agricultural implements ను produce చేయాలని విజయరంగారావుగారు చెప్పారు. మాకు ఏమి ఆక్షేపణ లేదు. ఇతర రాష్ట్రాలలో acquisition ఎక్కువగా చేస్తున్నారు. చిన్నచిన్న ట్రాక్టర్లు produce చేయడానికి కొంతమందికి లైసెన్సు లిచ్చాము. వారు ముందుకు రావడంలేదు. చిన్న agricultural implements industrial estates లో తయారు చేయడానికి ఎవరైనా ముందుకు వస్తే ప్రభుత్వం తప్పక సహాయం చేస్తుందని మనవిచేస్తున్నాను.

ఫారెస్టులకు సంబంధించిన చిన్న విషయాలున్నాయి, Head loads పోనివ్వడం లేదని చెబుతున్నారు, కంట్రాక్టర్లకు కూడా instruction ఇచ్చాము. ఎవరైనా head loads తీసుకువెళ్ళడానికి పర్మిషన్ ఇవ్వాలని చెప్పాము, దానివల్ల ఇబ్బంది తొలగిపోతుందని మనవి చేస్తున్నాను. మార్కెటింగ్ కమిటీలలో agricultural representativesను నామినేట్ చేసే పద్ధతి గురించి ఒక సభ్యుడు చెప్పారు. వ్యాపారస్తుల పలుకుబడి ప్రభుత్వంపై ఎక్కువగా ఉండడంవల్ల వారికి అనుకూలురైన వారినే నామినేట్ చేస్తున్నారనే విమర్శ చెప్పారు. ఇది న్యాయంకాదు, ఆ పరిస్థితికి ఇంకారాలేదు. వ్యాపారస్తులు చెప్పినట్లు మేము నామినేట్ చేసే పద్ధతి లేదని నేను

వినయ పూర్వకంగా మనవిచేస్తున్నాను. సీతాయ్యగుప్తగారు మార్కెటింగ్ అసిస్టెంటుల జీతంగురించి చెప్పారు, దానిని పరిశీలన చేయిస్తానని వారికి హామి ఇస్తున్నాను. ఇతర జిల్లాలలో grape gardens విషయమై సహాయం చేయాలని సూచనలు చేశారు, వారికి తెలుసునో లేదో కాని కర్నూలు జిల్లాలో 200 ఎకరాలలో క్రొత్తగా అనాబ్ షాహి గ్రేప్స్ కల్టివేషన్ క్రిందకు వచ్చింది, ద్రోణాచలం దగ్గర తిప్పారెడ్డి అనే రైతు రెండవ సంవత్సరం పంటక్రింద 15 వేల రూపాయలు వచ్చింది, నేను స్వయంగా చూశాను, హైదరాబాదులోని తోటలతో పోల్చిచూస్తే తక్కువే. అడవి ప్రాంతాలలో తోటపెట్టినందువల్ల 15 వేలు మాత్రమే వచ్చింది. హైదరాబాదులోనే అయితే 20వేల వరకు వచ్చేది, దానిని చూచే రైతులు రెండువందల ఎకరాలలో తోటలు పెట్టారు. సంతోషించవలసిన విషయం. ఇటువంటి అభివృద్ధి అయితే రవాణా సౌకర్యాలు మొదలైన వాటిలో ప్రభుత్వ సహాయం ఉంటుందని హామి ఇస్తున్నాను. కోటేశ్వరరావుగారు అనేక విషయాలు చెపారు. చాలా వాటికి జనరల్‌గా సమాధానం చెప్పడం జరిగింది, మన దేశంలోవుంటే agricultural implements ఇక్ష్వాక ప్రభువుల నాటివి అని చెప్పారు. అది న్యాయమైన విషయంకాదు. వారు ఒకసారి మన రైతులు వాడుతూండే agricultural implements చూస్తే ఆ విమర్శచేసి ఉండరు. పచ్చికబైళ్ళు లేవన్నారు. ఒకప్రక్క అడవిలోని ప్రాంతాలు పట్టాలకు ఇచ్చివేయాలంటారు. మరొకప్రక్క పచ్చికబయళ్ళు లేవంటారు. ఈ రెంటికి ఎట్లా సంబంధం కుదురుతుందో వారే ఆలోచించాలి.

ఎనుపులను పంచాయతీలకు ఇమ్మని వారు సూచన చేశారు. కో-ఆపరేటివ్ సొసైటీ అనే బోర్డుతీసి పంచాయతీ అనే బోర్డు తగిలించినందువల్ల పరిస్థితి మెరుగు కాదు, చిక్కులు ఆ విధముగానే ఉంటాయి. పరిస్థితి మారదు. ఇతర విధాల చర్యలు తీసుకుంటాము. వారికి credit facilities కలుగజేయవలసిన అవసరం ఉంది. Integrated Marketing Bill అప్పుడే తయారు చేయబడినది దానిని Law Commissionకు పంపించడం జరిగింది. దానిని పరిశీలించడం జరిగి బహుశాః టైముంటే ఈ సమావేశంలోనే ప్రవేశపెట్టడానికి ఆక్షేపణ లేదు. ఒకవేళ ఇప్పుడు వీలులేకపోతే పై సమావేశంలో ప్రవేశపెట్టడానికి ఏర్పాటు చేస్తానని హామీ యిస్తున్నాను. అంతేకాకుండా అడవులలో దొంగతనాలు ఎక్కువగా జరిగిపోతున్నాయి. Sandalwood ఎక్కువగా పోతున్నది. చిన్నవారి మీద చర్య తీసుకుంటారుగాని లక్షలు కోట్లు సంబంధించిన అటవీసంపద పోయినప్పుడు ఏమి చేయడంలేదని శ్రీ సి. డి. నాయుడుగారు చెప్పారు, వారికి నేను చేసేమనవి ఒకటే. చట్టంలో సవరణలు చేయనిదే ఎక్కువగా కట్టుదిట్టాలు చేయడానికి వీలులేదు. కొన్ని సవరణలు అప్పుడే Chief Conservator of Forests తయారుచేయడం జరిగింది. 'లా' డిపార్టుమెంటు వారు ఎగ్జామిన్ చేస్తున్నారు. రెండు మూడు రోజులలో అన్ని డిపార్టు

మెంటులు చేరి ఒక నిర్ణయం తీసుకుని వీలుంటే ఈ సెషనులోనే ప్రవేశపెట్టడానికి టైముంటే ప్రయత్నం చేస్తాను. కోర్టులలో fines తక్కువగా ఉండడంవల్ల smuggling జరుగుతున్నదని సూచన చేశారు. అదికూడా ప్రభుత్వ దృష్టికి వచ్చింది. Fine ఎక్కువచేయాలంటే ఆక్టును సవరించవలసి ఉంటుంది దానిని కూడా సాధ్యమైనంత త్వరలో సవరించడానికి ఏర్పాటు చేస్తున్నామని హామి యిస్తున్నాను Raise చేసిన పాయింట్లు అన్నింటికి సమాధానం ఇచ్చాను. ఇంకా ఏవయినా పాయింట్లుంటే ఎప్పుడైనా కావాలంటే సమాధానం యిస్తాను. ఈ పద్దుపైన కోత తీర్మానాలను ఉపసంహరించుకుని ఏకగ్రీవంగా డిమాండ్లను పాసుచేయ వలసినదిగా మనవి చేస్తున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం : అధ్యక్షా, మూడు విషయాలు అడుగుతున్నాను. అగ్రికల్చరు యూనివర్సిటీ విషయమై మాట్లాడుతూ ఈ సంవత్సరం ఏదో కొంత చేస్తాం అని చెప్పారు. ఈ మంత్రివర్గం రాకపూర్వం విశాఖపట్నం జిల్లాలో 200 ఎకరాలు ఒకరు యిచ్చారు, ఒక Rural Higher Institute పెట్టడానికి సెంట్రల్ గవర్నమెంటు ఎడ్యుకేషను డిపార్టుమెంటు 65 లక్షల స్కీము తప్పకుండా యిస్తాము మీ గవర్నమెంటు 5 లక్షలు చొప్పున మూడు సంవత్సరాలు 15 లక్షలు యిస్తానని వారు వ్రాసిన ఉత్తరం గవర్నమెంటుకి యిచ్చారు. ఇప్పుడు రాజేంద్రనగరం యూనివర్సిటీకి 15 లక్షల ప్రొవిజను ఉంది. దీనికికూడా ఇస్తే రెండూ వస్తాయి. చెన్నపట్నంలో, తమిళ రాష్ట్రంలో రెండూ ఉన్నాయి. కేంద్రంనుంచి వచ్చిన సహాయంతో దీనికి కూడా యత్నం చేయవలసినదని ప్రార్థన, నూతులకు రెండువేల రూపాయలు యిస్తామంటున్నారు. 750 రూపాయలు పుచ్చుకుని టైములో చేయనటువంటి వారి దగ్గర రాబట్టుకునే యత్నం అపుదలచేసి మిగిలిన 1250 రూపాయలు యిస్తే బాగుంటుందని ఒక సూచన, మూడవది, poultry చాల లాభంగా ఉందన్నారు. గ్రుడ్లు విషయమై ఆట్టే తెలియదు. కాని రిపోర్టులో ఇలా ఉంది. "Under the scheme for poultry development in rural areas, poultry hatching centres were opened. The net loss in 54 blocks amounted to 80 thousands of rupees."

ఆ విధంగా ఇందులో ఉండడంవల్ల బాగులేదనే అభిప్రాయం వచ్చింది. కాని లేకపోతే బాగానే ఉంటాయనుకుంటాను. రూరల్ యూనివర్సిటీ హాయ్యర్ ఇన్స్టిట్యూటు విషయం, నూతి forfeiture clause తీసివేయడం ఈ రెండు విషయాలలో ఆలోచించవలసిందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. బలరామిరెడ్డి : అట్లానే ఆలోచిస్తాము.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య : విలేజి సెంటర్సులో చాల మందిని తయారు చేశాము. వారు employment లేకుండా 200 మంది ఉన్నారు. వారికి రూరల్ సెంటర్సు పెట్టే ఏర్పాటు చేస్తారా? హనుమంతపాకలో నష్టం వచ్చిందన్నారు. దానికి బాధ్యులైన అధికార్లను ప్రొమోటు చేస్తారా లేక డిప్రమోటు చేస్తారా ?

Sri N. Sanjeeva Reddy : That is not a doubt. It is a sareasticlit at the Government. It cannot be a doubt.

శ్రీ పి. సత్యనారాయణ : అధ్యక్షా, చెరకు ఫ్యాక్టరీ ఉన్న ప్రాంతాలలో రైతుకి విత్తనం టన్నుకి 44 రూపాయలకు సప్లయి చేయవలసి ఉండగా తణుకులో టన్నుకి 60 రూపాయలకు యిస్తున్నారు. చెత్త ఒలవకుండా యిస్తున్నారు. రూల్సు ప్రకారం 10% తగ్గించవలసి వుంది. Cartage రైతులు భరించి మొత్తం టన్నుకి 60 రూపాయలకు యిస్తున్నారు. దానివల్ల రైతులకు incentive పోతుందని ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. Farm workers గురించి మంత్రిగారు శలవిస్తూ మొత్తం 12 నెలలకు ఒకనెల శలవు యిస్తున్నారన్నారు. ఆదివారాలు పండుగ శలవులు వారికి ఉన్నాయని G. O. ఉంది. కాని clarification లేకపోవడం వల్ల చాలచోట్ల సంవత్సరం పొడుగునా పనిచేయవలసి వస్తోందని తమ దృష్టికి తెచ్చాము. మజ్దూరులను ఒక జిల్లానుంచి మరొక జిల్లాకు ట్రాన్సుఫరు చేయడం యిబ్బందిగా ఉంది, దానిని ఆపుచేయాలని కోరుతున్నాను.

శ్రీ టి. వి. రాఘవులు : వ్యవసాయ సంస్కరణలకు సంబంధించిన శాసనాలను ఎన్నో చేసుకున్నాము. తద్వారా రెండు లక్ష్యాలు ఆశించాము. ఒకటి అధికోత్పత్తి; రెండవది సాంఘిక న్యాయం. ఈ రెండు లక్ష్యాలు సిద్ధించడంలో ఎంతవరకు ప్రోగ్రెస్ సాధించాము; వ్యవసాయ కార్మికుల పరిస్థితులు ఎంతవరకు మెరుగుబడ్డవి అనే విషయం మంత్రిగారు చెబుతారని ఆశించాను, అది శలవివ్వాలి. Fisheries విషయంలో ప్రభుత్వం చాలా చేశారని చెప్పారు. చాలా సంతోషం. వారికి నారపేను కోవడంవంటి allied industries ఉన్నాయి. వాటి గురించి ఇంకా కొంచెం నప్ల మెంటరీ ఇన్కం రావడానికి కృషిచేస్తారు. Fishering విషయంలో ఏమయినా శ్రద్ధ తీసుకున్నారా? Tinned foodగా యితర దేశాలకు fishను పంపడంలో ప్రభుత్వం ఏమయినా కృషి చేసినదా?

శ్రీ కె. రామచంద్రారెడ్డి : మంత్రిగారు శలవిస్తూ సబ్సిడీ బావుల విషయంలో రెండెకరాలున్నా అయిదెకరాలున్నా తప్పకుండా పీదవారికి చెందాలన్నారు. ఇప్పు

దున్న పరిస్థితిలో జరుగుతున్న దేమంటే 750 రూపాయలు దానిని యిచ్చేటప్పుడు దాదాపు 1500 రూపాయలకు భూమిని valuation చేస్తే వెందుతుంది. ఇప్పుడు రెండు వేలు చేస్తున్నా. నాలుగు వేల రూపాయలు విలువ గల భూమి ఉంటేనే ఇవ్వ బడుతుంది. పెర్సంటేజీ కట్టడం వల్ల పేదవారికి భూమి రావడం లేదు. కాబట్టి రూల్సును సడలించి అయిదు పది ఎకరాలు భూమిని గ్యారంటీగా తీసుకొని ఇస్తే బాగుం టుంది ఆలోచిస్తారా ?

శ్రీ వి. శ్రీరామమూర్తి : Iron and Steel కోటా మనకు చాల తగ్గినట్లు పత్రికలలో వార్త వచ్చినది. మనకు 5% కూడ ఇచ్చినట్లు లేదు. ఎంత వరకు తగ్గినదో తెలియ చేస్తారా ? అదే విధముగా fertilisers గురించి 12,000 టన్నులు allot చేస్తే 8,000 టన్నులు వచ్చింది. 1/3rd ఇవ్వడము జరుగుతున్నది. అసలు ఈ సంవత్సరము పరిస్థితి తెలియ చేస్తారా ?

శ్రీ దామోదర రెడ్డి : Pesticides విషయములో 25% subsidy కేంద్ర ప్రభుత్వము చిన్నకారు రైతులకు రాష్ట్ర ప్రభుత్వము 25% అదనముగా ఇస్తుం దని బడ్జెటు ప్రసంగములో చెప్పబడి వున్నది. కాని వాస్తవములో Blocks, no loss, no profit basis పైన supply చేస్తున్నవి. అదనముగా 25% ఇవ్వ డము లేదు. దీనిని గురించి శలవిస్తారా ?

శ్రీ ఎ. బలరామి రెడ్డి : కేంద్ర ప్రభుత్వము ఇచ్చే 25% subsidy 1—1—63 నుంచి అమలులోకి వచ్చినది. బహుశా ఇవ్వబడుతుంది. మనము ఇచ్చే subsidy ఏప్రిల్ నుంచి ప్రారంభమవుతుంది. ఉత్తర్వులు జారీ అయి వుంటా యని ఆశిస్తున్నాను. Subsidy wells విషయము చెప్పారు. పేదవారికి ఇవ్వా లనే రూల్సులో పెట్టాము. 2 ఎకరాలు భూమి వుంటే కూడా బావి ఇవ్వవలసినదని చెప్పాము. ఆ భూమి పైన హామీ పెట్టుకొని బావి ఇవ్వాలని మా ఉద్దేశము. ఇతర చిక్కులు ఏమీ వుండ కూడదు అని మనవి చేస్తున్నాను.

Allied Industry విషయం రాఘవ రావు గారు చెప్పారు. ఆ ఉద్దేశ్యము తోనే Fishing Corporation వైజాగ్‌లో పెట్టాలని అనుకొంటున్నాము. Fishes preserve చేసి ఇతర దేశాలకు పంపిస్తే ఎక్కువ foreign exchange రావడమే కాకుండా ఎక్కువ లాభము వస్తుందనే ఉద్దేశముతో వాటిని అక్కడ ప్రారంభించడము జరిగినది అని మనవి చేస్తున్నాము.

Sri T. K. R. Sarma : One submission, Sir.

Mr. Speaker : There must be a limit to these things. I cannot convert it to a question hour. You must also realise your responsibility. Let us observe some order. After all I am allowing all the hon. members. Most of them have got some genuine doubts and expressed them. If most of you 16 to 20 get up and express your doubts, how do you expect the hon. Minister to reply. He has tried to answer all the points raised during the course of the discussion. This is going to become a precedent in future also. After the voting, if you want any information you can certainly raise—not immediately when I am putting the cut motions to vote.

I am putting the cut-motions to vote :

DEMAND No. XX—AGRICULTURE Rs. 3,91,11,000.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

వ్యవసాయాభివృద్ధికి సామాన్య రైతులకు, ఆయిలు ఇంజనులు, పంపుసెట్లు, ట్రాక్టర్లు, బోరింగుసెట్లు, బుల్ డోజర్లు అందజేయని ప్రభుత్వ వైఖరిని విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

బ్లాకుమార్కెట్టులో ఎరువులు అమ్మబడుతున్నను, దానిని అదుపులో పెట్టి, సక్రమంగా ఎరువులు రైతాంగమునకు సకాలంలో అందజేయని ప్రభుత్వ అలసత్వ విధానాన్ని విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

'పాడి పంటలు' అను ప్రభుత్వ మాసపత్రికకు చందాలు వసూలుచేసి, ఆ చందాదారులకు పుస్తకములను అందజేయని ప్రభుత్వ వైఖరిని విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

For the failure of the Government to set up co-ordination between the Agriculture Department and Revenue Department regarding sanctioning of the loans and recovery of the loans.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

To express disagreement for the failure of the Government to set up a co-ordination between the Electricity, Revenue and Agricultural Departments in day to day administration in the State now.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

To urge on the Government to curb the practice of sanctioning of the Agricultural Binami Loans, to big land lords in the State.

To rednce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

For the failure of the Government to supply the Agricultural implements to the ryots at cheaper rates in the State.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

For the duty of the Government to fix the pay scales of the Agriculture Farm Managing in the State since a very long time.

The cut motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

To request the delay in opening the Agricultural University at Rajendranagar.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

For not supplying G. C. and B. P. sheets for the tobacco farms in Guntur District.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

For not implementing the Crops insurance Scheme.

The cut motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

దేవరకొండ తాలూకాలో దిండి ఎగ్రికల్చరల్ ఫారంలో పనివారికి రివైజుడు స్కేల్సు అమలు పర్చనందుకుగాను ఆ విషయమును చర్చించుటకు.

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

పశ్చిమగోదావరిజిల్లా పోలవరం తాలూకాలో వరిపైరుకు, ఇతర పైరులకు వచ్చిన తెగుళ్ళను నివారించలేకపోయినందుకు.

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

రాష్ట్రం మొత్తంపై ఎరువులు రైతులకు సప్లయిచేయనందున రైతులు తమ కవసరమైన ఎరువులను బ్లాక్ మార్కెట్టులో కొనవలసిన పరిస్థితి ఎదుర్కొనందున.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

తణుకు సుగర్ ఫ్యాక్టరీ ఏరియాలోనున్న చెరకు లైజన్ ఫారంలో టన్ను ఒకటికి రు 60-00 ల చొ.న చెరకు అమ్మిన పరిస్థితిపై రైతులు ప్రభుత్వానికి అభ్యర్థనలు పంపినప్పటికి నేటికీ చర్యలు గైకొననందున.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

తణుకు తాలూకాలో పండుచున్న అరటి బెల్లం, పసుపు పంటల ఎగుమతులకు సకాలంలో ఎగుమతి సౌకర్యములు కలిగించలేనందులకు.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

తణుకుతాలూకా మార్టేరు అగ్రికల్చరల్ ఫారం వర్కర్సు తమకు జి. ఓ. ప్రకారం రావలసిన క్యాజువల్ సెలవలు, సిక్ లీవులు రావలసియున్నన్ని దఫాలు మెమోరాండములు యిచ్చినప్పటికి నేటికీ ప్రభుత్వం చర్యలు గైకొననందులకు.

The cut motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

(౧) ధాన్యంధరలు పడిపోవటం కారణంగా రైతులకు ఏర్పడిన పరిస్థితులను గురించి చర్చించుటకుగాను.

(బి) ధాన్యంధరలు పడిపోకుండా కాపాడుటలో ప్రభుత్వం విఫలత జెందినందు లకు చర్చించుటకుగాను.

The cut motion was negatived.

Mr Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

రైతులకు అధిక ఆహారోత్పత్తి పెంచుటకుగాను, ఎరువులు సకాలములో అందిం చుటలో విఫలమైనందుకు చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

రైతులకు పైరుల రోగనివారణగురించి మందులు సకాలములో అందించక పోవడంగురించి చర్చించుటకుగాను.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

వ్యవసాయ గోదాములలోను మరియు వ్యవసాయపు విత్తనపు క్షేత్రములనుండి గాని రైతులకు మంచి విత్తనాలు సకాలములో సప్లయిచేయలేనందుకు చర్చించుటకు గాను.

The cut motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

నల్లగొండజిల్లాలో యీ సంవత్సరం పంటలు సక్రమంగా పండకపోయినా ధాన్యము ధరలు తగ్గిపోయి, జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయి రైతులు, బీదప్రజలు అనేక యిబ్బందులకు గురియగుచున్నా ప్రభుత్వము సకాలములో ధరలను అదుపులో పెట్టనందులకు.

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

పశ్చిమగోదావరిజిల్లాలోనున్న తణుకు, చాగల్లు. పాలకొల్లు పంచదారఫ్యాక్టరీలకు చెరకు రిజర్వులు ఏరియాలను నిర్ణయించడంలో వ్యవసాయ డిపార్టుమెంటు విఫలత చెందినందులకు.

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

To urge the Government to start a sheep breeding Centre at Horsely Hills, Madanapalli taluk.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

To urge the Government to start government live-stock Farm at Horsely Hills, Madanapalli taluk, to imporve Hallikar, Murra Breeds and others and to supply milk to Horsely Hills and nereby Towns.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

To urge the Government to open a Dairy Farm and Research station at Madanapalli (Chittoor District) during 1963-64 and to initiate the appropriate proceedings forthwith.

The cut motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

ప్యాకేజి స్కీముక్రిందవున్న రైతులకు అప్పులిచ్చుటలో ప్రతిష్టంభన ఏర్పడినందున.

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

For failure of the policy of the Government in maintaing the paddy and other foodgrain prices which have gone down.

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs 100/-

పంటలకు తెగుళ్ళ నివారణకు అవసర పరిశోధనలను ఇన్‌టెన్సిఫై చేయకపోవుటకు గురించి తెగుళ్ళనివారణ పరిశోధన తెగుళ్ళకు నిలబడగలిగిన విత్తనముల పరిశోధనకు పూనుకోకపోవుటకుగురించి.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

Ammonium Sulphates తగినంతగా రైతులను సకాలములో వరి పైర్లకు అందించుటకు తగిన చర్యలు తీసుకోకపోవటముగురించి.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

1. Tractors, Bull-dozers ను సకాలములో supply చేయకపోవుటను గురించి.

2. Power bore set ను ప్రతి జిల్లాకొకటి ఏర్పాటు చేయకపోవుటను గురించి.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs 100/-

కృష్ణాజిల్లా విజయవాడతాలూకా చెవుటూరుగ్రామంలో బీదలను తొలగించి బంజరు స్వాధీనం చేసుకొని వేలకొలది ధనం వృధాగా ఖర్చుచేస్తూ మెట్టపైర్లని ఈ విధంగా దండుగమారి కార్యక్రమంను గురించి.

The cut motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

ప్రభుత్వము ప్రతి సంవత్సరము లక్షలకొలది డబ్బు సబ్సిడీ బావులకు మంజూరు చేయబడుతుంది. ఈ డబ్బు బాగా డబ్బుకలిగివున్న వారికే ముట్టచెప్పబడుతుంది. పేదరైతాంగముకు ఈ స్కీమువలన తన ఆర్థికపరిస్థితిని బాగుపర్చుకొనుటకు ప్రభుత్వం అజమాయిషి చేయనందులకుగాను.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

అధికోత్పత్తి పండించడానికి ప్రభుత్వం రైతాంగానికి రసాయనిక ఎరువుల ధరలు అందుబాటులో అందివ్వడానికి తగిన ఏర్పాట్లు చేయనందున రైతాంగము ఎరువుల ధరలు అధికంగవున్న కారణంచేత కొనుగోలు చేయలేకపోతున్నందుకుగాను.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

రైతాంగానికి రాష్ట్రిమంతట సకాలములో రసాయనికి ఎరువులు అందివ్వనందుకు.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

ప్రభుత్వము సబ్సిడిబావులు మంజూరి అయిన రైతులు మొత్తం డబ్బు ఒకేసారి ముట్టచెప్పబడుతున్నప్పటికి 3 సంవత్సరాలలో బావిని పూర్తిచేయాలని నిబంధనకు బదులు ఒక సంవత్సరములో పూర్తిచేయాలని నిబంధనను సవరించుటకు.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

రసాయనిక ఎరువుల బ్లాకుమార్కెటింగ్ ఒక జిల్లానుండి మరోజిల్లాకు జరుగుతున్న యీ దొంగవ్యాపారమును నిరోధించడానికి తగినవిధంగా శాసనము లేనందున బ్లాకుమార్కెటింగ్ చేసినవారిపై శాసనరీత్యా ఏలాంటిచర్య తీసుకొనడానికి వీలులేదు కాబట్టి తగినవిధంగా శాసనము చేయనందుకు.

The cut motions were negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

Failure of Government in maintaining the Agriculture Farm of Vaivak village, Kaikalur taluk, Krishna district the loss being very heavy on the Farm during the last 6 years.

The cut motion was negatived.

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

Not improving facilities in Sultanabad taluk, by supplying manures, good seeds and short term loans to poor agriculturists.

The cut motion was negatived.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

To criticise the Government to the slow Agriculture progress.

To reduce the allotment of Rs. 3,91,11,000 for Agriculture by Rs. 100/-

To critisise to Government for the failure of creating fair price shops for all the articles in the rural area particularly in the backward areas.

The cut motions were negatived.

DEMAND No. XXI — FISHERIES—Rs. 52,52,000

Mr. Speaker : The question is :

To reduce the allotment of Rs. 52,52,000 for Fisheries by Rs. 100/-

రేపల్లి తాలూకా నిజాంపటం, మోళ్ళగుంట ఏరియాల్లో జూన్, జూలై, ఆగష్టు మాసాల్లో చేపలు పట్టకూడదనే నిషేధాన్ని పెట్టి, విలువైన చేపలను సముద్రంపాలు చేస్తున్న ప్రభుత్వ పద్ధతులను విమర్శించుటకు.

To reduce the allotment of Rs. 52,52,000 for Fisheries by Rs. 100/-

The cut motions were negatived.

Mr. Speaker : The question is.

To reduce the allotment of Rs. 52,52,000 for Fisheries by Rs. 100/-

To impress on Government to enquire and refund Rs. 1842/- to fishermen Co-operative Society, Vidavalur Village, Kovvur Taluk, Nellore District.

To reduce the allotment of Rs. 52,52,000 for Fisheries by Rs. 100/-

To impress on Government to start an Elementary School for the Fishermen of Pattapupalem h/o Iskapalli village, Kovvur Taluk, Nellore District as there is 2000 population of fishermen in this village.

To reduce the allotment of Rs. 52,52,000 for Fisheries by Rs. 100/-

For the failure of the Government to open Elementary Schools to the fishermen in the coastl areas, through there are thousands of schools-going children of the fisher-men.

To reduce the allotment of Rs. 52,52,000 for Fisheries by Rs. 100/-

To urge on Government to revise the pay scales of the Maistri, Fieldmen, and Asst. Inspectors of Fisheries in the State.

The cut motions were negatived.

Mr. Speaker : The question is

To reduce the allotment of Rs.52,52,000 for Fisheries by Rs. 100/-

మత్స్య పారిశ్రామికుల కేంద్రాల్లో ప్రభుత్వ సహకారంతో గృహ నిర్మాణం జరిపి సహాయం పడుటకై పూనుకోక పోవడం గురించి చర్చించుటకు గాను,

To reduce the allotment of Rs. 52,52,000 for Fisheries by Rs. 100/-

తెలంగాణ ప్రాంతంలో ఏర్పడిన మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు చెరువుల అప్పగించక ఆలస్యం చేయు ప్రభుత్వ విధానమును చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs. 52,52,000 for Fisheries by Rs. 100/-

మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు తక్కువ వడ్డీపై అప్పులిచ్చుటకు గాను రాష్ట్ర అపెక్సు బ్యాంకు ఏర్పాటు చేయుటలో విఫలత జెందినందులకు.

To reduce the allotment of Rs. 52,52,000 for Fisheries by Rs. 100/-

ఎ. చేపల ఉత్పత్తిని పెంచుటకు, మార్కెటు సౌకర్యముల అభివృద్ధిచేయుటకు అవసరమైన చర్యలు తీసుకొనుటలో విఫలత జెందినందులకు చర్చించుటకు గాను.

బి. చేపలు పట్టుకొనుటకు ఆధునిక పద్ధతులు ప్రవేశ పెట్టుటకు, మత్స్య పారిశ్రామికులకు ఆ వృత్తిపై శిక్షణ యిచ్చుటకు అవసరమైన ప్రయత్నాలు చేయకపోవుట గురించి చర్చించుటకు గాను.

To reduce the allotment of Rs. 52,52,000 for Fisheries by Rs. 100/-

భారీ విద్యుచ్ఛక్తి పరికరాల పరిశ్రమ హైద్రాబాదులో నెలకొల్పుటకు మరింత గట్టి ప్రయత్నాలు చేయుటకుగాను తీసుకోవల్సిన చర్యలు చర్చించుటకుగాను.

The cut motions were negatived.

Mr. Speaker : The question is

To reduce the allotment of Rs. 52,52,000 for Fisheries by Rs. 100/-

ఏలూరు నుండి చాటపర్రు మీదుగా గొల్లవాని గుంటకు పోవు ఫిషరీస్ వాన్ సంవత్సరంలో చాలా భాగం రిపేర్సు మూలంగా పని చేయకపోవడము వల్లనూ, కొల్లేటి నుండి చేపలు పట్టి అమ్మి జీవించే వారికి ప్రయోజనకారిగా లేనందువల్లనూ, గొల్లవాని గుంట సమీపంలో పూర్తిగా పాడైపోయిన ఫిషరీస్ రోడ్డును డిపార్టుమెంటు వారు బాగు చేయించనందువల్లను.

The cut motion was negatived.

Mr. Speaker : The question is

To reduce the allotment of Rs. 52,52,000 for Fisheries by Rs. 100/-

Not establishing Schools to Fishermen to give proper training in breeding fishes.

The cut motion was negatived.

Mr. Speaker : The question is

To reduce the allotment of Rs. 52,52,000 for Fisheries by Rs. 100/-

To impress upon the Government to farm a big fisheries pond in the valley of Dodleru, Rajulapalli, Sattenapalli Taluk within twenty five sq. mile area.

The cut motion was negatived.

DEMAND No. XXII - ANIMAL HUSBANDRY - Rs. 2,10,74,400,

Mr. Speaker : The question is

To reduce the allotment of Rs.2,10,74,400 for Animal Husbandry by Rs. 100/-

వ్యవసాయ పశువులకు పాడి బర్రెలకు గొర్రె మేకలకు కోళ్లు మొదలైన జంతువులకు రోగములు నివారించు మందులు సకాలములో యివ్వలేకపోయినందుకు చర్చించుటకు గాను.

The cut motion was negatived.

Mr. Speaker : The question is

To reduce the allotment of Rs.2,10,74,400 for Animal Husbandry by Rs. 100/-

To discuss about the affairs of the Krishna Central Bank, Masulipatam, and about the present attitude in

discriminating the banks, to whom to grant and whom not to grant loan with political bias.

The cut motion was negatived.

Mr. Speaker : The question is

To reduce the allotment of Rs.2,10,74,400 for Animal Husbandry by Rs. 100/-

పశువుల జబ్బులను బాగుచేయుటకు తగిన మందులను అందివ్వడములో ప్రభుత్వము అపజయము పొందుతున్నందుకు.

To reduce the allotment of Rs 2,10,74,400 for Animal Husbandry by Rs. 100/-

పశువులకు టీకాలు తీయడానికి గాను అవసరమైన పరికరాలు ప్రభుత్వం అందివ్వలేక పోతున్నందుకు.

To reduce the allotment of Rs. 2,10,74,400 fo Animal Husbandry by Rs. 100/-

వెటర్నరి డాక్టరులను కనీస అవసరాలు తీర్చడానికి తగినంత మంది డాక్టరులను సిద్ధముచేయుటలో ప్రభుత్వం నిర్లక్ష్యము చూపుతున్నందుకు.

The cut motions were negatived.

Mr. Speaker : The question is

To reduce the allotment of Rs. 2,10,74,400 for Animal Husbandry by Rs. 100/-

For not absorbing the staff maintained for the render-pest eradication scheme to follow up.

The cut motion was negatived.

DEMAND No. XXXVII - FOREST DEPARTMENT - Rs. 1,55,02,300

Mr. Speaker : The question is

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

To impress upon the Government the urgent need for reorienting the policy of Aforestation and deforestation.

The cut motion was negatived.

Mr. Speaker: The question is

To reduce the allotment of of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

రిజర్వు అరణ్య ప్రాంతాల గ్రామస్థులకు, ఆ ప్రాంతీయ అరణ్యములలో అయా గ్రామావసరాలకు, కావలసిన పశువుల మేతకున్ను, వంటచెరుకు కున్న పచ్చి ఆకు ఎరువులకున్ను, కావలసిన వసతులను, ప్రభుత్వము ఏర్పాటు చేయని ఫలితంగా ఫారెస్టు డిపార్టుమెంటు వారి అక్రమ చర్యలకు గురియగుతున్న విషయాలను ప్రభుత్వ దృష్టికి తెచ్చుటకు ఆ సౌకర్యాలు కలిగించుతూ గ్రామావసరాలకు కొంత అరణ్యాన్ని కేటాయించ వలయునని కోరుటకు.

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

To urge on Government to assign an extent of 600 acres of forest land to the land less poor of Chellayapalam village, which is available at Kothapalli Kowru village, Kovvur taluk, Nellore District for cultivation as there is no free growth on the ground.

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

To urge on Government to assign an evtent of 50-0 acres of forest land to the land less poor after deforestation at Rasanur village, Sulurpet taluk, Nellore District.

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

To urge on Government to assign an extent of 100-00 acres of forest land to the land less poor at Kothapalli village, Sulurpet taluk, Nellore District.

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

To urge on Government to deforest an extent of 600-00 acres of Talamanchi forest lands on which there is no growth and which is fit for cultivation, and to assign the same to the land less poor of the vicinity.

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

For the failure of the Forest Department to hand over an extend of 250-00 acres of Damanallore villages Sulurpet taluk, Nellore District to the Revenue Department so as to enable the Revenue Department to assign the same to the landless Harijans of the village, as it is pending for the last several years.

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

To urge on Government to grant S. No. 510 of Topugunta village, Atmakur Taluk, Nellore District to the landless poor after deforestation, to the landless poor of the village.

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

To urge on Government to withdraw forest cases against the Harijans of Chintalapalem village, Raparu Taluk, Nellore District as they are false.

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

To urge on Government to deforest and assign to the landless poor such of these forest lands on which there is no tree growth and which is fit for cultivation.

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

రేపల్లె తాలూకాలోని సముద్ర ప్రాంతానికి సమీప గ్రామాలైన లోళ్ళగుంట, అడ్మ్మలుదీవి గ్రామాల ప్రాంతాల్లో వరిపైరు పండడానికి పనికివచ్చే సారవంతమైన పొలాల్ని ఫారెస్టు భూములక్రింద నమోదుచేసి అచరణలో ఫారెస్టుకూడా పెంచకుండ అధికోత్పత్తికి అడ్డుతగులుతున్న ప్రభుత్వ విధానాలు విమర్శించుటకు.

The cut motions were negatived.

Mr. Speaker: The quistion is.

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by R. 100/-

పశ్చిమగోదావరి జిల్లాలో పోలవరం తాలూకాలోగల అడవులను ఫారెస్టు డిపార్టు మెంటువారు కాపాడుటలో విఫలమైనందున.

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లాలోని శుకెన్ఓవర్ ఎస్టేట్సులోగల అడవులలోనున్న కోయలుకొండ రెడ్లు మొదలైన వారికి పనులులేకుండా ఆ అడవులను పాటలు పెట్ట కుండా ఉన్నందున.

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

పశ్చిమ గోదావరి జిల్లా ఏజెన్సీలో నివసించు కోయిలు మొదలైన ట్రైబ్సుకు, వారియొక్క పట్టా భూములలోనున్న పంట చెరుకు అమ్ముకొనుటకు సహకరించినందున.

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

పశ్చిమగోదావరి జిల్లాలోగల జంగారెడ్డి గూడెం రిజర్వుడు ఫారెస్టు భూమికాని వ్యవసాయ దారులకు సాగుకు ఇవ్వనందున.

The cut motions were negatived.

Mr. Speaker : The question is.

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

సాగుకు లాయకైన అటవీ భూములను అడవుల పేరుతో వృధాపర్చేదానికన్నా ఎఫారెస్టేషన్ పేరుతో లక్షలకొలది ధనం వృథా పర్చేదానికన్నా పేద కూలీలను ఫలవృక్షాదులు పెంచే శరతులలో సాగుకు యిచ్చిన పంటలు పంటకు, చెట్లు పెరుగుటకు ప్రభుత్వమునకు శిస్తువచ్చును. ఆ పనికి పూనుకొననందులకు.

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

అటవి సంపద కొంత భాగంను పాట లేకుండానే దొంగతనంగా కొట్టివేయుటను అరికట్టక పోవుటనుగురించి.

The cut motions were negatived.

Mr. Speaker : The question is.

To reduce the allotment of Rs. 1,55,02,300 for Forest Department by Rs. 100/-

To impress upon the Government to grant the forest Banjar lands formerly cultivated by the poor Harijans and Scheduled Tribes people into Kampali Reserve Forest

of Sattenapalli range to Bodama Cooperative farming Society Bodama, Sattenapalli Taluk, Guntur District which was formed by the old cultivators.

To reduce the allotment of Rs. 1,55,02,300/- for Forest Department by Rs. 100/-

To impress upon the Government to allow the goats also to graze in the forest.

The cut motions were negatived.

Mr. Speaker : The question is:

" That the Government be granted a sum not exceeding Rs. 3,91,11,000 under Demand No. XX—Agriculture."

" That the Government be granted a sum not exceeding Rs. 52,52,000 under Demand No. XXI—Fisheries."

" That the Government be granted a sum not exceeding Rs. 2,10,74,400 under Demand No. XXII Animal Husbandry."

" That the Government be granted a sum not exeeding Rs. 1,55,02,300 under Demand No. XXXVIII Forest Department."

" That the Government be granted a sum not exceeding Rs. 16,74,000 under Demand No. XLIV Capital Outlay on Schemes of Agricultural Improvement and Research."

" That the Government be granted a sum not exceeding Rs. 9,03,000 under Demand No. LI Capital Outlay on Forests.

The motions were adopted and the Grants made.

శ్రీ టి. కె. ఆర్. శర్మ : అధ్యక్షా, ఇంతకుముందు గోపాలకృష్ణయ్యగారు ఏదో clarification అడిగితే ముఖ్యమంత్రిగారు తేచి చాలా సర్కాస్టిక్‌గా వున్నదని చెప్పారు. హనుమంతప్ప డైరీఫారంలో వచ్చిన నష్టానికి mismanagement కారణము అని ప్రభుత్వము ఒప్పుకొంటూ, 1,2 ఆఫీసర్లకు promotion ఇచ్చారు అని వారు చెప్పారు. దానిలో సర్కాసిజమ్ ఏమీలేదు. ముఖ్యమంత్రిగారు ful అయినది సరికాదని వారి దృష్టికి తేవడానికి అప్పుడు తేచాను. ఇప్పుడే మనవి చేస్తున్నాను.

Mr. Speaker : I do not think we can enter into discussion on it. We expect Government to have taken action against such of those who are responsible for the mismanagement. If there should be some body else we can find out that matter.

I call upon the hon. Minister for Planning to move Demands Nos. XXV and XXVII.

Demand No. XXV. Community Development Projects, National Extension Service and Local Development Works—Rs. 5,96,54,000.

Demand No. XXVII. Other Miscellaneous Social and Developmental Organisations.—Rs. 38,96,400.

The Minister for Planning and Panchayati Raj (Dr. M. Chenna Reddy) : Sir, I beg to move.

"That the Government be granted a sum not exceeding Rs. 5,96,54,000 under Demand No. XXV - Community Development Projects, National Extension Service and Local Development Works."

"That the Government be granted a sum not exceeding Rs. 38,96,400 under Demand No. XXVII - Other Miscellaneous Social and Developmental Organisations".

Mr. Speaker : Motions moved.

డాక్టర్ యం. చెన్నారెడ్డి : అధ్యక్షా, ఈ రెండు డిమాండ్లకు సంబంధించిన కొన్ని వివరాలు printed notes ద్వారా గౌరవ సభ్యులకు అందజేయబడినవి. Cut motions ని దృష్టిలో పెట్టుకొని మరికొన్ని వివరాలను ప్రారంభంలోనే వివరిస్తే గౌరవ సభ్యులకు చర్చల్లో సౌకర్యముగా వుంటుందనే ఉద్దేశముతో కొంత టైము ఇవ్వాలని అధ్యక్షుల వారికి మనవి చేసుకొన్నాను. తమరు దయతో అంగీకరించినట్లు భావిస్తూ వీలయినంత క్లుప్తముగా మరికొన్ని వివరాలు ఈ డిమాండ్లను ప్రవేశపెడుతూ మనవి చేస్తున్నాను. పంచాయితీరాజ్ యొక్క అనుభవాలు అనేకం మాదృష్టికివస్తున్నవి. అనేక సమస్యలు ప్రతిరోజు ఉత్పన్నమవుతున్నవి. వాటి పరిష్కారము చేయడానికి అధికారులు, అనధికారులు కలిసి ప్రయత్నము చేయడము, ఆ అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజల అభివృద్ధిని, క్షేమాన్ని సాధించడానికి ప్రయత్నము చేస్తున్నాము. అనేక పరిమితులు వున్నవి. ప్రత్యేకముగా డబ్బు పరిమితిని దృష్టిలో వుంటూవుంది. ఆ పరిమితులలో వీలయినంతవరకు పని చేయడానికి ప్రయత్నము చేస్తున్నాను. ఈనాడు ఇచ్చిన డిమాండ్లలో 6 కోట్ల రూపాయలకు మించని డబ్బువున్నా పంచాయితీ సమితులద్వారా అదనముగా డబ్బు ఇస్తున్న సంగతిని దృష్టిలో పెట్టుకొంటే 31 కోట్ల వరకు సమితులు, జిల్లాపరిషత్తులు ఖర్చుపెడుతున్నవి. మొత్తము డబ్బుయొక్క వివరాలు క్లుప్తముగా మనవి చేస్తాను. 1963-64లో సమితులకు,జిల్లాపరిషత్తులకు ఇచ్చిన డబ్బు non-plan items, plan items కలుపుకొంటే మొత్తము రు. 30 కోట్ల 11 లక్షల 28 వేలు అవుతుంది. దానిలో ప్రతి డిపార్టుమెంటు ఇచ్చిన వేరువేరు డబ్బు కలిపి వున్నది. కాబట్టి పంచాయితీ సమితుల, జిల్లాపరిషత్తులయొక్క కార్యక్రమాన్ని అర్థము చేసుకొనేటప్పుడు ఇంత పెద్ద మొత్తము యొక్క వ్యవహారము వుందనే సంగతిని గుర్తు పెట్టుకోవాలని మనవి చేస్తున్నాను. ప్రత్యేకించి మరొక విషయము గుర్తుపెట్టుకోవలసి వుంటుంది. పంచాయితీ సంస్థలు ఏ ధోరణిలో పనిచేస్తున్నవి, వీటిని ఎంత బలముగా చేసుకోగలుగుతున్నాము అనేదానిని గుర్తుపెట్టుకోవలసిన అవసరము వుంటుంది. ఈ సంస్థలలో అదనముగా వచ్చిన ఆదాయము పంచాయితీ సమితులకు, పరిషత్తులకు సంబంధించినదే కాక కొన్ని సంవత్సరములపాటుగా స్వయముగా పంచాయితీలు వసూలు చేస్తున్న డబ్బును దృష్టిలో పెట్టుకొంటే కొన్ని విషయాలు మనకు కనబడతాయి.

పంచాయితీ సంస్థలు ఎట్లా బలపడటానికి కృషి చేస్తున్నాయనే సంగతి గుర్తుపెట్టుకోటానికి 1956-57 లో తెలంగాణాలో వున్న వివరాలను మనవి చేస్తాను. అప్పుడు ఆదాయం 6,48,000 లో వుంటే 1961-62 కు 35,85,836 రూపాయలకు పెరిగింది. ఈ విధంగా పంచాయితీ సంస్థలు బలపడటానికి మిగతా కార్యక్రమాలు ఎన్ని చేసినా రాజకీయంగా లేక ప్రజలకు సంబంధించిన ప్రజాస్వామిక విషయాలు ఎన్ని దృష్టిలో పెట్టుకొన్నా ఆర్థికంగా వారి స్థోమత పెరగపోతే దానియొక్క విలువ అంతగా కనబడదు. ఆ విధంగా ఆంధ్రలో వుండే అంకెలు చూస్తే 1955-56 లో

1 కోటి 55 లక్షలు అన్ని పంచాయితీ కమిటీలకు వివిధ పంచాయితీ బోర్డులలో వివిధ పద్దుల క్రింద వచ్చిన ఆదాయం అయితే 1959-60 సంవత్సరానికి 2 కోట్ల 81 లక్షలకు పెరిగింది. చివరి రెండు సంవత్సరాలలో ఎంత పెరిగిందో ఆ అంకెలు నావద్గర లేవు. ఈ విధంగా పంచాయితీల ఆర్థిక స్థోమత పెంచటానికి వివిధ ప్రయత్నాలు జరుగుతున్నాయి ఇక ఈనాటి పంచాయితీలలో staff విపరీతంగా పెరిగిందనే విమర్శ వుంది ఒకరిద్దరు గౌరవ సభ్యులు army of staff without work అనే ఒక cut motion ఇచ్చి దానిపై దృష్టిని కేంద్రీకరింపచేయటానికి ప్రయత్నం చేశారు. పంచాయతీ సమితులలో staff అదనంగా వుందనే ఆందోళన చాలాచోట్ల ప్రజాభిప్రాయంగా కన్పిస్తోంది. ఆ విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వము పంచాయితీ సమితులలో staff ను కొంత తగ్గించటానికి నిర్ణయం తీసికొంది. ఆ నిర్ణయం ప్రకారం జిల్లా పరిషత్తులలో వుండే డిప్యూటీ సెక్రటరీ ఇక non-block areas లేవు కాబట్టి అవసరం లేదు. జిల్లా పరిషత్ వారే ముందుకువచ్చి చెప్పినప్పుడు వారిని తీసివేయడం జరిగింది. పంచాయితీ సమితిలో వుండే మేనేజర్లను తగ్గించాలనే నిర్ణయం ఒకటి చేయబడింది ఇప్పటికే clerks ను, peons ను కలుపుకొంటే staff 49 వరకు వుంది. ముందులో వున్న పనినిబట్టి ఒక senior officer ను డిప్యూటీ తహసిల్దారు కేడర్ లో ఒక ఉద్యోగిని నియమించాలనే ఉద్దేశంతో ఈ manager post create చేయబడింది. కాని రానురాను అనుభవం వచ్చినకొద్దీ, non-officials కూడా వివరాలను, విషయాలను బాగా తెలుసుకొన్నారు. కాబట్టి టెక్నికల్ విషయాలను కూడా అర్థం చేసుకొనే సమర్థత, అనుభవం వారికి వచ్చింది కాబట్టి, మిగిలిన officers కు కూడా కొంత నేర్చుకొనే అవకాశం దొరికింది. కాబట్టి ఇక ఈ manager ను తీసేస్తే బాగుంటుందనే నిర్ణయం తీసుకోబడింది. అంతేగాక industries కార్యక్రమం వున్నా, లేకపోయినా ఇండస్ట్రీస్ కు extension officers వుండే పద్ధతి మంచిది కాదనుకొని industries కార్యక్రమం ఎక్కువగా లేచోట్ల రెండు బ్లాకులను ఒక extension ఆఫీసరును వుంచాలనుకొని ప్రభుత్వం మిగిలినవానిని retrench చేయడం జరిగింది ఈ విధంగా 379 వున్నవారిలో 124 మందిని తగ్గించి 252 మందిని వుంచటానికి నిర్ణయం చేయడం జరిగింది. Tribal blocks లో కాని, industries కార్యక్రమం బాగా జరుగుతున్న చోట కాని– industrial development blocks మన రాష్ట్రంలో 3 వున్నాయి. అటువంటిచోట్ల ప్రతి ఒక్క block కు ఒక extension officer ను వుంచి మిగిలినవారిని తీసేయాలనే నిర్ణయం తీసుకోబడింది. అలాగే Co-operative Extension Officers కూడ. ప్రజలలో చైతన్యం కలుగచేసి సహకారోద్యమం యొక్క మంచి చెడ్డలను అర్థం చేసుకొంటారనే ధోరణిలో అంతమందిని పెట్టటం సరైనది కాదని భావించి 45 మంది Sub-Registrar post లో వున్నవారిని 35 మంది junior, senior Inspector post లో వున్నవారిని తగ్గించటానికి కూడా తీర్మానించబడింది. ఈవిధంగా తగ్గింపులు చేయడంవల్ల వచ్చే economyని

చూస్తే ప్రహాకార శాఖ చేసే తగ్గింపులవల్ల 3 లక్షల రూపాయలు, industrial లో వున్న extension officers ను తగ్గించడంవల్ల 5 లక్షల 16 వేల రూపాయలు, మేనేజర్లను తీసివేయడంవల్ల 12 లక్షల 90 వేల రూపాయలు, డిప్యూటీ సెక్రటరీస్‌ను తగ్గించడంవల్ల 1 లక్షా 5 వేల రూపాయలు economy జరుగుతుంది. ఈ విధంగానే village level workers ను కూడా జనాభాను దృష్టిలో పెట్టుకొని పునర్వ్యవస్థీకరించుకోవడం అవసరమని ప్రభుత్వము గుర్తించి ఆ వివరాలను చూస్తున్నది. దానివల్ల జరిగే 3 లక్షల 13 వేల economy లో మొత్తం అన్నివిధాలుగా చేసే economy వల్ల 25 లక్షలు 24 వేలు వస్తుందని మనవిచేయటానికి సంతోషిస్తున్నాను. ఈ రోజుల్లో– staff ను తగ్గించుకోవాలని చెప్పాలనే కాలంలో– రాష్ట్ర ప్రభుత్వంలోని ప్రతి డిపార్టుమెంటు అందుకు కృషి చేస్తున్నది.

(Srimathi Roda Mistry in the Chair)

ప్రజాభిప్రాయాన్ని దృష్టిలో పెట్టుకొని ఆచరణలో పెట్టటానికి పంచాయితీ రాజ్య వ్యవస్థలో ఈ విధమైన మార్పులు చేయాలనే సలహాలను దృష్టిలో పెట్టుకొని ఆ విధంగా చేయటానికి ప్రభుత్వం చర్యలు తీసికొంటున్నది. ఈ House లో వున్న పెద్దలు గౌరవనీయులైన పున్నయ్యగారైతేనేమి, అనుభవజ్ఞులైన విశ్వనాథంగారైతేనేమి, యింకా కొంతమంది గౌరవ సభ్యులు కూడా మేనేజర్లను తీసేస్తే ప్రమాదం వస్తుందని చెప్పారు. మేనేజర్లు వచ్చిన పిదప పనిలో సౌలభ్యం జరిగిందని చెప్పారు. B. D. O. touring officer, ఆయన తిరుగుతున్నప్పుడు ఈ office బాధ్యతను చూస్తూ వుండటానికి. ఈయన లేకపోతే ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశంతో వారు ఆ సలహా ఇచ్చారనుకొంటాను. దానిని కూడా నేను మనవి చేస్తాను.

(Mr. Deputy Speaker in the Chair)

ఆ విషయాలన్నింటిని మనం దృష్టిలో పెట్టుకోవాలి. బడ్జెట్ ప్రతిపాదనల సందర్భంలో గౌరవసభ్యులు అనేక సలహాలు ఇచ్చారు. ప్రస్తుతం మనరాష్ట్రంలో 448 బ్లాకులున్నవి. వీటిలో ఎన్ని బ్లాకులుండడం అవసరం? ఈ బ్లాకులతోపాటు తహశీల్‌దారు రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్ వేరు. మన రాష్ట్రంలో 184 రెవెన్యూ తాలూకా లున్నవనే సంగతి మీకు తెలుసు. ఇవిగాక 301 అసెంబ్లీ నియోజక వర్గా లున్నవి. వీటన్నింటిని కలపుటకు వీలున్నదేమో యోచించమని క్రితంసారి చర్చలలో గౌరవసభ్యులు తమ అభిప్రాయాన్ని ప్రకటించారు. ఈ విషయాలను ప్రభుత్వం ఆలోచిస్తున్నది. economy. efficiency, integrity కావాలి, permanent structure కావాలి. రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్ యొక్క స్తోమతులు పెంచుకుంటూ ప్రజల చైతన్యాన్ని దృష్టిలో పెట్టుకుని నిర్మాణాత్మకమైన కార్యక్రమాల

కొరకు ఒక పద్ధతిని నిర్మాణం చేసుకోవలసి అవసరం ఉన్నదని మనవి చేస్తున్నాను. ఈ మధ్యనే ముఖ్యమంత్రిగారు రెండు బ్లాకులను కలిపి ఒకటిగా చేయు ఆలోచన ఉన్నదని పత్రికల వారితో అన్నారు. అప్పుడే చాలామంది గౌరవసభ్యులు ఏమైనా నిర్ణయం చేశారా అని; ఏప్రిల్ వరకు పంచాయితీ సమితి ఎన్నికలు ఆపివేస్తున్నారా అని అడిగారు ఏమైనప్పటికి ఎన్నికలు వాయిదావేసే సమస్య లేనేలేదు. పంచాయితీ సమితి ఎన్నికల గడువుకు చాలా ముందుగానే అన్ని విషయాలను పరిశీలించి ఏదో ఒక నిర్ణయం ప్రభుత్వం తీసుకుంటుందని; ఎన్నికలు మామూలు గడువుప్రకారం జరుగుతా యని అందరి సభ్యులకు, అన్ని రాజకీయ పార్టీలకు స్పష్టి చేయదలచుకున్నాను. రెండేసి బ్లాకులను ఒకటి ప్రకార 440 బ్లాకులను 220 బ్లాకులుగా మార్చుట సాధ్యం కాదు. దీనిని మరొకవిధంగా కూడ ఆలోచించవలసి ఉంటుంది. రెండు ఆటం కాలు కలిపి ఒక బ్లాకు ఉండకూడదు, Tribal areas సాధ్యమైనంత చిన్నవిగా పెట్టుకోవాలి. జనాభాకూడ హద్దులలో ఉండాలి. ఒక్కొక్క బ్లాకులో ఒకలక్ష జనాభా ఉండాలా ? లేక తక్కువ ఉండాలా అవసరంగా ఎంత పెట్టాలనే విషయం దృష్టిలో పెట్టుకొని చూచాయగా లెక్కలువేసి చూశాం ఇంకా ఏనిర్ణయం తీసుకో లేదు. గౌరవసభ్యుల దృష్టి తీసుకురావాలని ఈ విషయాలన్నింటి మనవి చేస్తున్నాను. వీటి ద్వారా సమితులలో పనిచేసే అనధికార నాయకులందరికి తెలియాలనే ఉద్దేశంతో చెప్పుతున్నాను. Regrouping of blocks ను గురించి డిపార్టుమెంటువారు ఆలోచిస్తున్నారు. దాదాపు 289 బ్లాకుల క్రింద regroup కావడానికి అవకాశ ముంటుందేమో, ఇంకా ఇదమిద్ధంగా నిర్ణయం తీసుకోలేదు. ఈ విషయాలపైన గౌరవసభ్యులు తమ సలహాలను యిచ్చిన 3, 4 మాసాలలో ప్రభుత్వం జిల్లా కలెక్టర్ల తోను, పరిషత్తులు, పంచాయితీ సమితులతోను సమాలోచనలుచేసి ఒక సమగ్రమైన నిర్ణయం తీసుకోవాలని అభిప్రాయ పడుతున్నాం. తాలూకాలకు, బ్లాకులను, అసెంబ్లీ నియోజక వర్గాలను కలిపితే చాలా ideal గా ఉంటుందని కొందరు అభిప్రాయ పడు తున్నారు. కాని ప్రతి పదిసంవత్సరాలకు ఎలెక్షన్ కమిషన్‌వారు delimitation చేస్తుంటారు. గాన ప్రతిసారి తాలూకాలను మారుస్తుండడంవల్ల administration యొక్క stability దెబ్బ తినిపోతుంది. ఈ ఇబ్బందులను అధిగమించుటకు గౌరవసభ్యులు సలహాలు ఇచ్చిన చాలా సంతోషిస్తున్నాను. పంచాయితీ సమితులు పన్నులు బాగా వసూలు చేసుకోనుట ద్వారాను, ప్రభుత్వం యొక్క ఆర్థిక సహాయం ద్వారాను తమ సామర్థ్యాన్ని పెంచుకొంటున్నవి. ఈమధ్యనే పంచాయితీ రాజ్ సెక్రటరీయైన నరసింహంగారిని ఫైనాన్సు కమిటీలో సభ్యులుగా కేంద్ర ప్రభుత్వం నియమించింది. వారు మద్రాసు పర్యటనానంతరం ఫైనాన్సును ఎట్లా అభివృద్ధి చేసుకోవాలో కొన్ని సలహాలిచ్చారు. మద్రాసుతో పోల్చిచూస్తే మనం కొన్ని విష యాలలో అధిగమించామనుట నిజం ఐనప్పటికి entertainment tax, Surcharge ఎలా అదనంగా రాబట్టాలో; ఇంటిపన్ను 75% వసూలు చేసినప్పుడు

ప్రభుత్వం అదనంగా matching grants ఎందుకివ్వకూడదు ? ఇలాంటి విషయాల గురించి ప్రభుత్వం ఆలోచిస్తున్నది. Integrated Panchayat Bill ఇప్పుడు సెలెక్టుకమిటీ ముందున్నది. వారి రిపోర్టుకూడ తయారైనది. Regional Committee పరిశీలనానంతరం వచ్చే జూన్‌లో అసెంబ్లీలో అంగీకరింపబడుతుంది. Efficiency economy ఎలా చేస్తే పెరుగుతుందో దృష్టిలో పెట్టుకొని ఇప్పుడున్న బ్లాకులలో 189 తగ్గించినందువల్ల దాదాపు రెండుకోట్ల, 75 లక్షల రూపాయలు మిగులుబాటు ఉంటుందని గౌరవసభ్యులు గుర్తించాలి. ఈ విషయాలన్నీ దృష్టిలో పెట్టుకొని ముందుకు పోదలచాము. పంచాయితీ సమితులలో అనేకమంది ఆఫీసర్లు పనిచేస్తున్నారు. వారంతా అనధికారులు కలిసి పరస్పర సహకారంతో కార్యక్రమాలను నడిపించుట చాలా సంతోషంగా ఉన్నది. ఐతే కొన్నికొన్నిచోట్ల కొన్ని కలుగుతున్నమాట కూడ వాస్తవమే. అనధికారులకు అనుభవం లేనందువల్ల స్థానిక రాజకీయ కారణాలవల్ల కొన్ని ఇబ్బందులు కలుగుచున్నవి. అందువల్ల ఈస్కీమే బాగు లేదని చెప్పడం నా ఉద్దేశం కాదు. సంస్థలు బాగుపడాలంటే వ్యక్తిగత, పార్టీ ప్రయోజనాలను అధిగమించి మరింత disciplined గా పనిచేయవలసి ఉంటుంది. ఇది ఒక బ్రహ్మాండమైన యజ్ఞం కాన ఏ సబ్ తహసిల్ ఆఫీసులాగా పనిచేస్తే లాభం లేదు. పైగా నష్టదాయకమని కూడ మనవి చేస్తున్నాను. అవి లాభదాయకం కావాలంటే ప్రజల aspirations ను refleet చేసి వారిని జీర్ణంచేసుకొని ఒక సజీవమైన సంస్థగా పనిచేయాలి. చిన్నచిన్న indiscipline వ్యవహారాలు పోవాలి. ప్రతిది ప్రభుత్వ డిపార్టుమెంటు కాక ప్రభుత్వం ఆర్డర్సు ఇచ్చి pass చేయడంకూడ మంచిది కాదు. ఇలాంటి వెన్నో ఉన్నా కొన్నింటినిమాత్రం గౌరవసభ్యుల దృష్టికి తెచ్చాను. ఐతే లోపాలన్నీ అనధికారులే చేస్తున్నారని అధికారులు బ్రహ్మాండంగా పని చేస్తున్నారని చెప్పడం నాఉద్దేశం కాదు. అధికారులుకూడ ఈ సమస్య లన్నింటిని జీర్ణం చేసుకుని ఒక inspiration తో బాగా ముందుకు పోతున్నారు. అంతకంటె అదనంగాకూడ కృషి చేయవలసిన అవసరమున్నది. ఈ విధంగా అందరూ movement యొక్క requirement అర్థం చేసుకొని ఆవిధంగా అంతా rise కావలసిన అవసర మున్నది. నాకు యీ విషయాల గురించి లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో మాట్లాడే అవకాశంలేదు గాన ఇక్కడే మనవి చేయదలచుకున్నాను. కృష్ణాజిల్లా విస్సన్నపేట బ్లాకులో ఒక lady teacher పై ఒక educational officer అన్యాయంగా ప్రవర్తించాడనీ; కాన అతనిపై విచారణ జరిపించాలనీ కౌన్సిల్‌లో ఒక సభ్యుడు అడిగారు. నేను డిసెంబరు 17 వ తేదీన ఆ ఇనస్పెక్టరును ట్రాన్సఫర్ చేయడం జరిగిందని చెప్పాను. కాని ఆసభ్యుడు ట్రాన్స్‌ఫర్ జరుగలేదని చెప్పడమే గాక ఆవిధంగా వ్రాసియిచ్చారు. ఒకవేళ ట్రాన్స్‌ఫర్ కాకపోతే అందుకు బాధ్యులైన పై ఉద్యోగులపై—వారు ఎవరైనా సరే కఠినచర్య తీసుకుంటామని చెప్పి

ఆ విషయం గురించి విచారించగా డిసెంబరు రెండవ తేదీనే transfer చేయడం జరిగినట్లు వెల్లడైనది. ఐతే కొన్ని కొన్ని చోట్ల ప్రభుత్వం B. D. Os ను transfer చేయమని orders పంపితే కలెక్టర్సు 3, 4 మాసాల వరకు ఆపి ఉంచుతున్న ఉదంతాలున్నవి. అలాగే District Selection Committees సెలెక్టు అయిన candidates ను పంపుతుండే పంచాయితీ సమితి అధికారులు వారిని appoint చేసుకోక నిరాకరించడం; ఆలస్యం చేయడం జరుగుతున్నది. అందువల్ల అధికారులు గాని, అనధికారులుగాని ముఖ్యంగా అనధికార సంస్థలలో discipline చెక్కు చెదరకుండా చూచుకోవాలి. ఒక order ఉంటే ఇష్టమున్నా, లేకపోయినా దానిని శిరసావహించినవాడే ఒక చక్కని నాయకుడు, సైనికుడు కాగలడు. అతడే confidence ను inspire చేయగలుగుతాడు. ఈవిధంగా కొన్నిచోట్ల జరుగుటలేదు. తిరుమలపాలెంనుండి ఒక Industries Extension Officer ను ట్రాన్స్‌ఫర్ చేస్తే పంచాయితీ సమితివారు ఇంతవరకు అతనిని relieve చేయకుండా ఆపారు.

తిరుమలపాలెం Industrial Extension Officerను transfer చేస్తే అక్కడి పంచాయతీ సమితి అధ్యక్షుడు అతనిని relieve చేయడం Collectorకు ఆర్డర్సు పంపితే ఆయన ఆపుతాడు. ఒకవేళ కలెక్టరు ఒప్పుకుంటే B.D.O relieve చేయడానికి అంగీకరించడు. ఈ విధంగా ఒకరితో ఒకరు పోటీపడుతూ వుంటారు. అయితే వేరే departmentsలో యీ విధంగా జరుగుతుందా లేదా అంటే జరుగలేదని నేను చెప్పను. నేను పంచాయతీ రాజ్ మంత్రినని చెప్పబోవడము లేదు. ఈ డిపార్టుమెంటులో వచ్చిన అవస్థ ఏమిటంటే ఒక B. D. O. transfer ఎందుకు జరిగింది ఎందుకు జరుగలేదని అడిగితే 40 మంది పంచాయతీ సమితి అధ్యక్షులు వుండి కూడా చూస్తూ ఊరుకుంటారుగాని సమాధానము చెప్పరు. ఆ విషయం బాగా imagnity అవుతుంది. దాని effect, pubilc openion పై ఎలా వుంటుందో గుర్తుంచుకోమని కోరుతున్నాను. నాకు యీ మధ్యనే కడప నెల్లూరు జిల్లాలోని రెండు విషయాలు అనుభవంలోకి వచ్చాయి. ఇటువంటివి యింకా చాలా వున్నాయి. పంచాయతీ సమితి అధ్యక్షులగురించి ఒక్కమాటలో చెప్పాలంటే వారంతా యింతకొద్ది కాలంలో మంచి అనుభవం గడించారని చెప్పడానికి గర్విస్తున్నాను. ఎంతో శక్తి సామర్థ్యాలతో పని చేస్తున్నారు. అయితే అక్కడక్కడ block sheet లేదని కాదు. ఇక్కడ నేను ఒకమాట మనవిచేయాల్సి వుంది. పేరు చెప్పడంలో తప్పులేదని భావిస్తున్నాను. ఉట్నూరు పంచాయతీ సమితి అధ్యక్షుడు ఒక primary health centreకు పోయి రాత్రి 2 గంటల వేళ inspection చేస్తానని చాలా నీచముగా అసహ్యముగా ప్రవర్తిస్తుంటే ప్రభుత్వం చూస్తూ వూరుకోదు. ప్రభుత్వం ఆయనను తీసిపారేసి Prosecute చేస్తుందనికూడా మనవి చేస్తున్నాను. అతని చర్య పంచాయతీ బోర్డు అధ్యక్ష పదవికి మాత్రమే అగౌరవపరచడం కాదు. మొత్తం పంచాయతీ

సమితికి, పంచాయతీ రాజ్ కే అగౌరవ పరిచినట్లు అవుతుంది. నేను మరొక ఉదాహరణ మనవిచేస్తున్నాను. ఈ విషయం విచారణలోకూడా వుంది కర్నూలు జిల్లాలో ఒక వొడ్డు వేయడానికి jungle clearance కు పంచాయతీ సమితి 3 వందల రూపాయలు వేస్తే అది final stageకు వచ్చేటప్పటికి 10 వేల రూపాయలకు పెరిగింది. 10 వేల రూపాయలు పెట్టి jungle clearance చేస్తే ఆ కట్టెలు అమ్మినందువల్ల ఒక్క దమ్మిడికూడా కలెక్టరుకు రాలేదు. మరి 10 వేల రూపాయలు ఖర్చుపెట్టాలే ఏమయింది యీ డబ్బంతా ? ఎవరు భాద్యులు యీ విధమైన దుర్వినియోగానికి దీనికి పంచాయతీ వారు బాధ్యులా లేక ఆఫీసర్లు బాధ్యులా అన్న విషయం ప్రజలు జాగ్రత్తతో గమనిస్తూ వుండాలి.

ఎవరు తప్పుచేస్తున్నారో జాగ్రత్తగా కనిపెట్టుతూ వుండాలి. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు యీ పని అంతా చేయలేదు. పంచాయతీ సమితులు జిల్లా పరిషత్తులు ఆఫీసర్లు సరిగ్గా పనిచేస్తున్నారో లేదో కనిపెట్టుతూ వారి అజమాయిషి సక్రమంగా పనులు నెరవేరుస్తూ వుంటే అప్పుడు ఆ సమితులపై జనసామాన్యానికి సంపూర్ణం అయిన విశ్వాసం వుంటుంది. ఈనాడు మన ప్రధాన మంత్రి శ్రీ జవహర్‌లాల్ నెహూౄగారి పైన లేక మన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవరెడ్డిగారిపై విశ్వాసం ఉన్నదా లేదా అని కాదు. జనసామాన్యానికి వారిపై విశ్వాసము వున్నది. అధ్యక్షా, యింకా చాలా విషయాలు ఉన్నాయి సమయం చాలా తక్కువగా వున్నందువల్ల నేను disciplineకు సంబంధించిన విషయాలు చెప్పడం మానుకుంటున్నాను. పంచాయతీల తమ కార్యక్రమాలలో ఎంతసేపు పంచాయతీ భవనాలు కట్టించడమో లేక రోడ్లు వేయించడమో బావులు త్రవ్వించడమో చేస్తే అది సంతృప్తి కరంగాలేదని మనవి చేస్తున్నాను. Spectacular గా ఏదైన building programme వుంటే అది తప్పకుండా నిర్వహించవచ్చును. గాని అవి ఎక్కువ కాలము sustain కాజాలదు. Sustain కావాలంటే నిజంగా మనము econmic programmesను గురించి ఆలోచనచేసుకోవాలి. నేను ఒక ఉదాహరణ చెప్పదలచుకున్నాను. నేను యీ మధ్యనే తూర్పుగోదావరి జిల్లా పెద్దాపురం బ్లాకుకు సంబంధించిన రాయభూపాలపురం గ్రామానికి వెళ్ళడం తటస్థించింది. అక్కడ జరుగుతున్న కార్యక్రమాలను నేను చూచాను. పంచాయతీవారు అక్కడవున్న రంగమ్మ చెరువును తీసుకుని Fisheriesను అభివృద్ధిచేసి ఒక సంవత్సరం 20 వేల రూపాయలు ఆదాయం సంపాదించుకున్నారు. పంచాయతీ బోర్డు President, boats కొని గ్రామ ప్రజలకు యిచ్చి యీ fisheries developmentను న్యాయంగా కష్టపడి పూనుకుని ఆ వచ్చిన ఆదాయంలోనుండి 10 వేల రూపాయలు school buildingకు donationగా యిచ్చి ఒక స్కూలును కట్టుకున్నారు. నిజంగా మనకు యీనాడు కావలసింది యిటువంటి constructive and creation economic programmes అని మనం

గుర్తించుకోవాలి. ఇలాగే మరొక ఉదాహరణ మనవిచేసుకుంటున్నాను. అదిలాబాద్ జిల్లా చాలా వెనుకబడిన జిల్లా. నిజానికి అది ఎంత వెనుకబడి వున్నదంటే ఏ అభివృద్ధి కార్యక్రమాలు అమలు జరుపాలన్న అనేక యిబ్బందులు ఎదురు అవుతూ వుంటాయి. రోడు సౌకర్యాలు తక్కువ, గ్రామాలు దూరదూరాన వుండి చాలా బాధకలిగిస్తూ వుంటుంది. Contractors దొరకరు. అంతా అడవిప్రాంతం. నేను యీమధ్యనే ఆ జిల్లా సందర్శించి దీనికి ఏమిటి మోక్షం అని ఆలోచించాను. నాకు అక్కడ నేరానికి తగిన సమాధానము దొరికింది. అదిలాబాద్‌కు 5 మైళ్ళ దూరాన పొన్నాల అనే ఒక గ్రామంవుంది. చాలా చక్కని పేరు. ఆ గ్రామంయొక్క జనాభా 1500. వాళ్ళు organisedగా 17 వేల రూపాయలు వసూలు చేసుకుని చక్కటి water supply scheme ఒకటి తీసుకుని tanks కట్టించుకొన్నారు. ఇది విన్నప్పుడు యింతకంటే సంతోషకరమైన విషయము మరొకటి లేదనిపిస్తుంది. పంచాయతీ వారి అధ్వర్యాన ఊరంతకలిసి సుమారు 800 పౌన్ల పాలను ఉత్పత్తిచేసి అందులోనుండి సుమారు 400 పౌన్ల పాలను ప్రక్కనే ఉన్న అదిలాబాద్ పట్టణానికి సరఫరా చేస్తున్నారు. ఆ schemeను ప్రారంభం చేసేటప్పుడు దాని economics ను దృష్టిలో పెట్టుకొని శేరు ఒక్కంటికి 0-2-0 లాభం తీసుకోవాలని నిర్ణయం చేసుకున్నారు పాలు విక్రయంపై రోజుకు 25 రూపాయలు లాభం వస్తోంది అంటే నెలకు 750 రూపాయలు వస్తోందన్నమాట. ఆ డబ్బునుంచి పాలను విక్రయించడానికి మనుష్యులకు యింకా యితర ఖర్చులను 200-250 రూపాయలు నెల ఒక్కంటికి తీసివేసినా యింకా 500 రూపాయలు రాగలగడానికి అవకాశాలు వున్నాయి. గ్రామంలోకూడా ప్రతి ఒక్కరు పాలుతాగే అవకాశంవుంది. మనం 3 కోట్ల 60 లక్షల రూపాయలు ఖర్చుపెట్టి హైదరాబాద్ విజయవాడ పట్టణాలలో పెట్టినటువంటి Integrated milk supply కేంద్రాలను ప్రతి జిల్లాకు ప్రతి గ్రామానికి పెట్టాలంటే సాధ్యమయ్యే పనికాదు. అందుచేత పంచాయతీ వారే initiative తీసుకొని ప్రజలను inspire చేసి constructiveగా economic programmes చేసుకొని కృషిచేస్తే యీ milk supply సమస్య దానంతట అదే పరిష్కారం అవుతుంది. నేను ఉదాహరణను మాత్రమే కేవలము యీ మాటలు చెబుతున్నాను. నిజంగా పంచాయతీ రాజ్ యొక్క leadership ఏ కార్యక్రమ మయినా organisedగా చేసుకొని ప్రజలయొక్క నైతిక విలువలను పెంచడానికి ప్రయత్నించిందేగాని కేవలం ప్రభుత్వంపైననే ఆధారపడి ఏమీ చేయలేని దద్దమ్మలాంటి పంచాయతీలువుంటే లాభంలేదని మనవిచేస్తున్నాను. నా ఉద్దేశ్యం పంచాయతీలకు ప్రభుత్వం డబ్బు యివ్వకూడదని కాదు. నిజానికి మీరెంత డబ్బు కావాలంటే అంతయిప్పిస్తాను. వారి శక్తిని మీరు వినియోగించుకోవాలి. లేకపోతే పొన్నాల గ్రామంలో 17 వేల రూపాయలు ఎక్కడినుంచి వస్తుంది? ఎంత శక్తి సామర్థ్యాలువుంటే ఆ విధంగా చేయగలుగుతారు. దానిని బలవంతం అనిగాని నిర్బంధం అనిగాని అంటారా? అక్కడవున్న

నాయకత్వము అక్కడి ప్రజలలోవున్న చైతన్యాన్ని ఉపయోగించుకొని కార్యక్రమాలు చేయాలి Primary health centre లేక 10 రూపాయలు ఖర్చు చేసే టటువంటి పంచాయతీలు వున్నాయి ప్రజలలో ఒక విధమైనని గూఢమైనశక్తి వుండడం చేతనే యిటువంటివి అప్పుడప్పుడు ఎలా ముందుకు వస్తూ వుంటాయో మనం చూస్తు న్నాము. అయితే ప్రజలవద్ద బాగా డబ్బువుంది కాబట్టి వారిపై దెబ్బకొట్టండి అని నేను చెప్పలేదు. ఈ అభివృద్ధి కార్యక్రమాలపై వారికితగిన interest కలుగ జేయాలి. వారి interestకు సంబంధించిన కార్యక్రమాలు వారిముందు పెట్టాలి. అప్పుడే ప్రజలు ముందుకు వస్తారనేది స్పష్టంగా మనకు కనబడుతుంది అందుకే యీ fisheries development కోసం ఒక delta areas లోనే కాకుండా upland areasలో కూడా కొన్ని projects వేశాము. వాటికి కావలసిన అదనపు సిబ్బంది వగాయిరాలు త్వరగా సమకూర్చడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. అలాగనే poultry development కార్యక్రమం ఒకటి వుంది. యీ poultry development పై 80 వేలు నష్టం ఎలా వచ్చిందా అని నేను చాలా ఆశ్చర్యపోయినాను. గాని వారు (శ్రీ) చలపతిరావుగారు దయచేసి యీ figuresను correct చేసినందుకు నాకు చాలా సంతోషం వేసింది. నిజానికి చెప్పాలంటే poultry department వారు చేస్తుండే schemes రోజురోజుకు study అయి stabilise అయి క్రొత్త క్రొత్త అనుభవాలు కలుగుతున్నాయి. గాని నష్టం మాత్రం వుండదని నా అభిప్రాయం. ఆ విధంగా specific reports వస్తాయని నా విశ్వాసము. అంతేకాకుండా యీ గ్రుడ్ల అమ్మకంవల్ల లాభం వస్తోందా లేదా అని కాదు. మంచి breed ను ఉత్పత్తిచేసి దానివల్ల రైతులు ప్రయోజనం పొందేటట్లు చేయడమే మన కర్తవ్యము. ఇక N. D. F. collectionsను గురించి నేను ఒకమాట మనవిచేయ దలంచుకున్నాను. కొంతమంది సభ్యులు నిన్నటి చర్చలలో మాట్లాడుతూ బలవంతంగా వసూలు చేస్తున్నట్లు చెప్పారు. ముఖ్యమంత్రిగారు యీ విషయంపై చాలా సార్లు చెప్పారు. పంచాయతీ బోర్డు అధ్యక్షులు యింకా సమితి అధ్యక్షులు ప్రజలలో ఒక విధమైన నవచైతన్యాన్ని కలిగించగలిగినందులకు నేను వారిని హృదయ పూర్వకముగా అభినందిస్తున్నాను. మేము గ్రామాలవెంబడి పోయినప్పుడు అక్కడి పంచాయతీ నాయకులతో నిష్కర్షగా ఖచ్చితంగా చెప్పాము. ఒక విధమైన ఆత్మీయతతోను, అభిమానంతోని చెప్పాము. నిజానికి చైనావారు మనపై దాడిచేత వచ్చిన దుష్పరిణామాలను ప్రజలలో ప్రబోధించి వారిలో ఒక విధమైన చైతన్యాన్ని కలిగించలేకుండా నీవు రాజీనామాచేసిపో అని ఖచ్చితంగా చెప్పాము. ప్రజలలో ఉత్సాహము కలుగజేస్తే తప్పకుండా మేల్కొని ముందుకు ఉరుకుతారు. నీవు ప్రజలలో ఉత్సాహం కలుగజేయలేకపోతే నీవు కాకుండా మేమంతా రాజీనామా చేయడానికి సిద్ధముగా వున్నాము అని యీ విధంగా వారితో చెప్పినందు వల్ల అవి నిర్బంధం బలవంతము అయినట్లయితే I am prepared to plead guilty about it.

పంచాయితీ సమితులు ఆ విధంగా చాలా అవసరం. మూడు మాసాలు అన్నిచోట్ల చూచాను. ఈ పార్టీవారు, ఆ పార్టీవారు అని కాకుండా అనధికారులు చాలా పట్టుదలతో ఉత్సాహంగా ఋష్టపూర్వకంగా పనిచేస్తున్నారు, ఇది ఒక అవకాశం. ప్రజలలో ఒకమారు చైతన్యం కల్పించడానికి ఇది ఒక చక్కని సందర్భం. ఇందుకుగాను విలేజి వాలంటిర్ ఫోర్సు ఉందని మనవి చేస్తున్నాను. కొన్ని cut motions కూడా ఈ సందర్భంలో వచ్చాయి. ఆ పేరు, ఈ పేరు, ఆ తీరులు, ఈ తీరులని ఎన్నో రకాలు ఉందని కొంత మందికి కోపంకూడా ఉంది. అది నాకు చాలా బాధ కల్గిస్తోంది. ఈ మధ్య నేను నల్లగొండ జిల్లా, కృష్ణా జిల్లాలో పర్యటించాను. నల్లగొండ జిల్లాలోని సూర్యాపేట తాలూకాలో ఒక area వెళ్ళాను. అక్కడ non-block representative communist Party కి చెందిన పెద్దమనిషి. ఆయన రైటింగులో ఒక Memorandum యిచ్చారు. మీరు "విలేజి వాలంటీర్ ఫోర్సు" కు elect అయినటువంటి కమ్యూనిష్టు పార్టీ సభ్యులను ఎందుకు కావాలని తీసివేశారు. గ్రామాలలో విలేజి వాలంటీర్సు ఫోర్సు emergency లో చాలా అవసరం. మన రాష్ట్రంలో District, State Defence Committeesను ఏర్పాటుచేశాం. కమ్యూనిష్టులు ఏమైనా కమ్యూనిష్టులు, వాళ్ళు ద్రోహులు, దొంగలు అని మన రాజకీయ పక్షాలలో అభిప్రాయం ఉండవచ్చు. రాష్ట్ర ప్రభుత్వానికి కమ్యూనిష్టులు దేశద్రోహులు, దొంగలు అనే ఆలోచన లేదు ఏమైనా వారిలో కొంతమంది చైనావారిమీద అభిమానం ఉన్నవారు ఉన్నారు కదా! State Defence Committeeలో, Block Defence Committee లో చేర్చడం మంచిది కాదు. సూర్యాపేటలో Non-Block Committee representative ఒకరు నూరు రూపాయలు ఒక బంగారు ఉంగరాన్ని రక్షణనిధికి యిచ్చారు. ఈ విలేజి వాలంటిర్ ఫోర్సుకు మూడు పాలసీలు ఉన్నాయి. ఒకటి Production, Defence, and Mass Education అని, మూడు పోలసీలు ఉన్నాయి. ఈ మూడే కాకుండా మేము అదనంగా mass literacy ని కూడా చేర్చాము. అందుకు కొంతమందికి కోపంగా ఉంది. Central Government వారి green book ఉంది. green bookను తూ. చా. తప్పకుండా ఎందుకు చేయలేదు అనే వాదంతో నేను అంగీకరించడానికి సిద్ధంగా లేను. అవసరమైనప్పుడు కొన్ని మార్పులు చేసి అధికమైన కొన్ని కార్యక్రమాలను తగ్గించడం, కావలసిన చోట అధికం చేయడం జరుగుతుంది, దళాధిపతులను అదనంగా పెట్టి ఖర్చును చేస్తున్నామని శ్రీ విశ్వేశ్వరరావుగారు చాలా కోపంగా వ్రాశారు. దళాధిపతులకు ట్రైనింగు యిచ్చుటకు గాను ఖర్చుపెడుతున్నారని cut motionలో అన్నారు. Local Sub-Inspectorsకి 5 రోజులు training యిచ్చారు. కొన్నాళ్ళ అనుభవం తరువాత additional training యిచ్చే ఏర్పాటు చేస్తాము. Emergency Committee లో దళాధి

పతులుగా పనిచేయడానికి అంతా ముందుకు రావాలి. జిల్లా Defence Committees, Block Defence Committees ఏర్పాటు చేశాము. జిల్లా పరిషత్తు చైర్మన్‌ను 'నూక్లీస్' గా పెట్టుకున్నాము. పంచాయితీ సమితి అధ్యక్షులే కాక పంచాయితీ అధ్యక్షులు 'నూక్లీస్' గా పనిచేస్తారు. గ్రామాలలో యిది పెట్టబడినది. అందులో కమ్యూనిష్టుపార్టీకి చెందినవారికి సభ్యత్వం లేకుండా రాష్ట్రప్రభుత్వం చేసింది. సూర్యాపేటలోను బహిరంగ సభల్లోను అనేకచోట్ల కమ్యూనిష్టు పార్టీని ఈ సమయం అదనుగా తీసుకొని దెబ్బకొట్టాలని ప్రభుత్వానికి లేదు. Labour Bank లో మీరు అంతా చేరవచ్చు. మీ సహకారం ఉన్నట్లయితే చాలా తేలికగా రక్షణ కార్యక్రమాలు చేయవచ్చు. మీకు బలం ఉన్న గ్రామాలు ఉన్నాయి. నేను ఒప్పుకొంటాను. ప్రింటెడ్ ఫాంప్లెట్సుకూడా వచ్చాయి. ఆరు కమ్యూనిష్టు పంచాయితీ సమితులు ఉన్నాయని నేను చెప్పడానికి సిద్ధంగా లేను. యింకా ఎక్కువకూడా ఉండవచ్చు. వారు సహకారం చేస్తే శ్రీ వెంకటేశ్వర్లుగారు జైలులో ఉండివచ్చారు. అలాగే శ్రీ కృష్ణగారు జైలుకు వెళ్ళి వచ్చారు. మిగిలిన అందరిని విడుదల చేయాలనే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. మనస్ఫూర్తిగా వచ్చి సంపూర్ణంగా సహకారం చేస్తే రాష్ట్ర ప్రభుత్వానికి కమూనిష్టులపై ఏమీ కోపం లేదు. చైనా కమ్యూనిష్టు పార్టీ అని, ఇండియా కమ్యూనిష్టు పార్టీ అని అనేక విధములైన పార్టీ తత్వాలు. సిద్ధాంతాలు వాళ్ళలో వాళ్ళకు ఉన్నాయి. వాటిని తేల్చుకోవలసింది వాళ్ళే. విలేజి వాలంటీర్ ఫోర్సు కమ్యూనిష్టు పార్టీని దెబ్బకొట్టాలని చేసింది కాదు. వీరు సహకరిస్తే Labour Bank లో కూడా రాగలరు వారు. ఆ విధంగా సహకారం చేస్తూ మంచి వాతావరణాన్ని సృష్టించాలి. వారు elected representatives. ఏమైనా చులకనగా చేసే ఉద్దేశం లేదు. అట్లా చేయడం అంటే పంచాయితీరాజ్య వ్యవస్థనే అగౌరవ పరచినట్లు అవుతుంది. మొన్న నల్లగొండ జిల్లా పరిషత్తులో walk out లు చేశారని విన్న తరువాత నాకు చాలా బాధ కలిగింది. ఆ విధంగా కమ్యూనిష్టు పార్టీ నాయకులు అంతా పనిచేయడం మంచిది కాదని అంతా కలసి కట్టుగా పనిచేయాలని ప్రత్యేకంగా కోరుతున్నాను.

'రూరల్ వాటర్ సప్లై' ని గురించి మాకందరికి తెలుసు. మూడవ పంచవర్ష ప్రణాళిక పూర్తిగాకముందే ప్రతి గ్రామాంలోను ఒక మంచినీటి బావిని, వీలైనంత వరకు పంపులను ఏర్పరచాలని ప్రభుత్వం ఆలోచిస్తోంది. Protected water supply యివ్వాలి. Taps యివ్వడానికి వీలున్నంతవరకు యివ్వాలని అన్ని పంచాయితీలను కోరాము. లెక్కల ప్రకారం 9,10 కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. 6 కోట్ల రూపాయలకు అవకాశం ఉంది. వివిధమైన funds ఎన్నో rural water supply కి ఉన్నాయి. ఉన్నవాటిని mobilize చేస్తె ఆరుకోట్ల రూపాయలు అవుతాయి. మిగతా డబ్బు కావాలి. అయితే కేంద్ర ప్రభుత్వంవారికి చెప్పాము. Emergency వచ్చింది కనుక సాధ్యం కాదేమో! కేంద్ర ప్రభుత్వంవారు ముందు

'No' అంటారు. తరువాత 'Yes' అంటారు. ఢిల్లీకి పోవాలి పని చేసుకురావాలి. Agricultural Minister గారు సెలవిచ్చినట్లు ముందు Rural University కి "No" అన్నారు. Secretary గారు ఒకటి వ్రాస్తారు. Joint Secretary గారు మరొకటి వ్రాస్తారు. ఆ తరువాత Minister గారు యింకొకటి వ్రాస్తారు. యివన్ని అయిన తరువాత Planning Commission ఒకటి వ్రాస్తుంది. కాబట్టి మనం serious గా తీసుకోడానికి వీలులేదు. Rural University వస్తుందని నాకు ధీమా ఉంది. కొంతమంది ఆందోళన పడితే పడవచ్చు. నాకుమాత్రం అది వస్తుందని నమ్మకం ఉంది. Sri S. K. Patil గారు హామి యిచ్చారు మంత్రిగారి మాటలకు ప్లానింగ్ కమీషన్‌వారి మాటలకు కొంత confusion ఉంటే ఉండవచ్చు. ఎన్నిఉన్నా సమయము వచ్చినప్పుడు తప్పక వారు సహాయం చేస్తారని నాకు విశ్వాసం ఉంది. ఇప్పుడున్న ఆరుకోట్లు పోతే ఇంకా 3 కోట్ల రూపాయలు కావాలి. ప్రణాళిక పూర్తి అయ్యేలోగా ఈ ఆశయాన్ని నెరవేర్చగలమని నేను మీకు మనవి చేస్తున్నాను.

Primary Health Centres ను గురించి మీకు అంతా తెలుసు. అందులో చాలా సౌకర్యాలు ఏర్పాటు చేసుకున్నాము. Buildings లేక యిబ్బంది పడుతున్న మాట వాస్తవం. Buildings లేని centres ను తెలుపమని ఒక circular పంపాము. అందరికి quarters కట్టాలంటే సాధ్యం కాదు. ఇప్పుడు మొత్తం అన్ని బ్లాకులలో 250 Primary Health Centres పనిచేస్తున్నాయి. అందరికి quarters కట్టాలంటే ఒక building కు 93 వేల రూపాయలు యూనిట్‌కి ఖర్చు అవుతుంది. మనకున్న plan లో ఈ సంవత్సరం 3 లక్షల రూపాయలు మాత్రం 'రిలీజ్' చేయగలము.

ఈ విధంగా చేసినా కూడా మనం 100 units మాత్రం complete చేయగల్గుతాం. అటువంటప్పుడు ఈపని మనం Primary Health centres, డాక్టర్సు quarters కట్టాలంటే సాధ్యంకాదు. కాబట్టి ప్రజలు యిచ్చినటువంటి 10 వేల రూపాయలు, భూములు C. D. funds లో వుండేటటువంటి డబ్బు, తరువాత మనం Primary Health Centre కొరకు సంవత్సరం, సంవత్సరం యేర్పాటు చేసేటటువంటి funds ను mobilise చేసి ప్రతిచోట కనీసం ఒక Hospital ను కట్టించాలని ఒక ఆలోచన వున్నది. Department Circulars కూడా పంపాను. Doctors కు quarters లేనందువల్ల యిబ్బంది పడవలసి వస్తున్నది. చాలా కష్టంగా వుంది. Medical Member, Medical Secretary తో Department Director తో మనం చర్చించుకున్నప్పుడు ఒక పర్యాయం 48 Vacancies వుండేవి. Primary Health Centres లో Doctors కాకుండా మరొకసారి కొంత తగ్గింది, పోయిన December లో 63

Vacancies వున్నాయని తేలింది. ఈ Vaoancies తో ఈమధ్యనే 50 మంది Doctors postను చేసారు. Department అనుభవం ఏమిటంటే Doctor ను post చేయగానే వెంటనే వెళ్ళి charge తీసుకోరు. Primary Health Centre కు పోవాలంటే యిప్పుడు భయంగా వుంది. Tahsildar, B D. O. లగా పోవాలంటే యిష్టంలేదు. సౌకర్యాలువున్నా, non-officials అంటే భయమో, లేక group తగాదాలు వున్నాయని భయమో, లేక స్వతంత్రంగా పని చేసుకొనడానికి అలవాటుపడి వెళ్ళక పోవడమో అన్ని అనుమానమో చెప్పలేను గాని అన్ని కలసివున్న కారణాలవల్ల Primary Health Centre లో డాక్టర్లు లేనటు వంటి పరిస్థితి యేర్పడింది. Tahsildar గా 2 సంవత్సరాలుగా పనిచేసిన తరువాత తప్పనిసరిగా 2 సంవత్సరాలు B. D. O. గా పని చేయాలని ఒక formula తయారు చేసాం. ఒకసారి B. D. O. గా వస్తే అక్కడే వుండాలనే భయం వాడికి వుంటుంది. ఎప్పుడు పోవాలనే అవస్థతప్ప, మనస్సుపెట్టి ఏకాగ్రంగాపనిచేయాలని లేకుండా పోవడం అంత మంచిదికాదు. B.D.O. ను అచ్చంగా ఒక Cadre గా వుంటే ఈ చిక్కులు వుండవు. వారు Revenue Board ప్రక్కనో Revenue Department ప్రక్కనో చూచుకునే ఖర్మలేకుండా పోతుంది అని కొందరు అన్నారు. అది మంచిది కాదా అని చెప్పారు. అది నిజంకావచ్చు. కాని పంచాయితీరాజ్యం ఒక Department కాదు. అది co-ordinative influenceగా మాత్రంవుండాలి. పంచాయితీ సమితులు అన్నీ departmentకు సంబధించినటువంటివి. ఈ పంచాయితీ సమితులు జిల్లా పరిషత్తుల ద్వారా 31 కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నారు అందులో 6 కోట్లు మాత్రమే ఈ demand ద్వారా యిస్తున్నాం, మిగతాది అన్ని departments యిస్తున్నాయి. ఇది ఒక Coordinate unit తప్ప, executive unit తప్ప మరొకటికాదు అని మనం గుర్తుంచుకోవాలి. Doctor కు కూడా ఒక formula పెట్టాం. డాక్టరుగా రాగానే మొదటి 2 సంవత్సరములు తప్పనిసరిగా వీలైతే State Headquarters లోనో అది సాధ్యం కాకపోతే తాలూకా Headquarters లోనో పనిచేసి ఆవిధంగా అనుభవం సంపాదించిన తరువాత next 3 years లో అతనిని వీలునుబట్టి తప్పనిసరిగా 2 సంవత్సరములు అయినా Primary Health Centre కు post చేయాలి. Two years పూర్తి అయినతరువాత తప్పకుండా అతనిని పంపివేయాలి. ప్రజల మంచిచెడ్డలు, psychology అతనికి అర్థంఅవుతాయి. అట్లాగే Tahsildarగా first two years, తరువాత 2 సంవత్సరాలు B. D. O. తరువాత తప్పనిసరిగా తిర్చి Revenue Department కు పోవాలి అని పెడితే బాగుంటుంది. కనుక ఈ పంచాయితీ రాజ్యం ఒక department కు వుండదు. ఒక విధమైన training institute కు రావాలి. Non-official ను official ప్రజల

యొక్క ఈ University లో training పొందే విద్యార్థులుగా వుండాలి. ఇది ఒక University గా వుండాలనే ఆలోచన మంచిదనిచెప్పి మనవి చేస్తున్నాను. అయితే Hospitals లో 50 మందిని post చేశారు. ఈమధ్య చేసినటువంటి formulas ను Medical department వారు అంగీకరించి ఒక circular కూడా పంపారు. ఆ Circular వల్ల యిప్పుడు డాక్టర్లు లేరు అనేటటువంటిలోపం ఇంతలో పోతుంది అని నేను ఆశిస్తున్నాను.

Minor Irrigationకు సంబంధించిన వాటికి వీలయినంత అదనంగా డబ్బులు యివ్వడం జరుగుతున్నది. 1962-63లో 23 లక్షల రూపాయలు ఈజిల్లా పరిషత్తులు పంచాయితీ సమితులద్వారా యిస్తువుంటే దానికి అదనంగా మరో 12 లక్షల రూపాయల మొత్తం 40 లక్షలు యిచ్చాం. అట్లాగే 1963-64 Budget లో 33 లక్షల 35 వేలు యిస్తువుంటే దానికి మరో 15 లక్షలు ఎక్కువ యివ్వాలని అనుకుంటున్నాం. ఇవి normal maintenance కు సంబంధించినటువంటి 51 లక్షలు కాకుండా యివ్వబడతాయి. అట్లాగే restorative minor irrigation sources కొరకు 67 లక్షలు కేంద్ర ప్రభుత్వంవారు తగ్గించమంటున్నారు. కనుక 10, 15 లక్షలు తగ్గిస్తామేమోగాని మొత్తానికి 65 లక్షలు యేర్పాటు చేసుకొనేటటువంటిది వుంది. ఇటువంటి విషయాలలో నేను మిమ్ములను planning యొక్క బహ్మాండమైన సముద్రంలోకి తీసుకు పోదలుచుకోలేదు. మనం అనేక పర్యాయాలు question hour లో allocations, reallocations, గురించి చర్చించుకుంటున్నాం. ఈ సంవత్సరం కేంద్రప్రభుత్వం బడ్జెట్ను చూస్తే ఎంతో పెద్ద మొత్తాలుగా పన్నులు వేశారని తెలుస్తున్నది. పన్నుల భారం పెరుగుతున్నదని మీరు అనుకోవచ్చు. భారం పెరుగుతున్నా నాదేశం కొరకు నేను చర్చిస్తున్నాను. అనే ఉత్సాహం ప్రజల్లో కల్గేటట్లుగా, నివురుగట్టిన యధార్థ పరిస్థితిని అర్థం చేసుకునేటట్లుగా మన పలుకుబడి ఉపయోగవడాలి అని చెప్పి మీకు మనవి చేస్తున్నాను. జవహర్‌లాల్ నెహ్రూగారు చెప్పిన మాట చాలా చక్కగా వుంది.

మనబాధ్యత ఏమిటంటే దేశంలోవుండే ప్రతిమనిషి కూలివాడు కావచ్చు. నా దేశం గురించి నేను ఇది చేస్తున్నాను అనేభావం వారికి కలిగేట్లు మనం చేయాలి. Planning యొక్క ceiling ను యేవిధంగాను తగ్గించకుండావుండే హామీని రాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వం ప్రజలకు యిచ్చాయి. ఏమైనాసరే మన Planning ceiling తగ్గకుండా వీలైతే కొంత యిబ్బందిఅయినాచేసి అమలు జరుపుకోవలసింది. మన రాష్ట్రంలో Electricity కి ప్రాధాన్యం యివ్వాలి. Electric generation లేకుండాపోతే మన agricultural development, rural industries development major. Industrial development కావు.

industries యివ్వమంటే. Central Government వారు మీకు power లేదు అంటారు. అట్లా అంటూ అది మనకు చాలా బాధకరమైన విషయం. మనం మన బాధ్యతను కూడా అర్థం చేసుకోవలసిందని మనవి చేస్తున్నాను.

Figures లో కొన్ని తేడాలు వుండి వుండవచ్చును. బి. శ్రీరామమూర్తి గారి లాంటివారు, వావిలాల గోపాలకృష్ణయ్యగారిలాంటివారు బాగా కష్టపడి చదువుతూ వుంటారు. వారికి అక్కడక్కడ అంకెలలో తేడాలు వస్తూవుంటాయి. వారికి ఆ బాధ కలుగుతూవుండడం నేను సంపూర్ణంగా అంగీకరిస్తున్నాను. కొన్నిచోట్ల లక్షలు, కోట్లు తేడాలు వస్తూవుంటాయి. ఒకసారి ఒక report లో October end వరకు అయిన ఖర్చు యిస్తారు Statistics department వారు. December end వరకు అయినఖర్చు మరో report లో వస్తుంది. ఏమైనా లోటుపాట్లువుంటే స్థూలంగా, ప్రధానమైన విషయాలలో తేడావుంటుంది అవి నేను మనవి చేస్తాను. ఆ వివరాలు యిప్పుడు చర్చించుకునేదానికంటే ఏమన్నా తేడాలు వున్నాయని ఏ గౌరవసభ్యులు అనుకున్నప్పుడు వాటిని అందరు కూర్చుని files తీసుకొని వాటిని check-up చేసుకొనడానికి నేను ఎల్లప్పుడు సిద్ధంగా వుంటాను. అందువల్ల ఈ చర్చల వివరాలకు పోకుండావున్నాను. Cut motion గురించి అక్కడక్కడ కొన్ని విషయాలగురించి చెప్పాను. Payakaraopet లో ఎందుకండి primary health centre పెట్టలేదని కోపంగా ఒక గౌరవసభ్యుడు అన్నాడు. దానిలో చిన్న పొరపాటు జరిగింది. 1960 నుంచి ఈ proposal ఉన్నమాట నిజమేగాని panchayat board వారు 5 వేలు యిస్తామన్నారు. దానికి మేము ఒప్పుకోము. అది ప్రజలు యిచ్చుకోవాలిగాని, panchayat board యిచ్చుకోవడం మంచిది కాదు. అది జరిగినాక 6 వేలు వరకు శ్రీరామమూర్తి గారు యిచ్చారు. భూమికొరకు 6 వేలు యిచ్చారు. అదికూడా సరిపోలేదు. ఇంకా 10 వేలు కావాలంటే అక్కడి primary health centre committee వారు మరో 4 వేల రూపాయలు యిచ్చారు. కాని నిజంగా అది ఆలస్యం అయిపోయింది. కాని ఎందుకు జరిగిందో నాకు అర్థంకాలేదు. Cut motion వచ్చినతరువాతనే నేను ఆ వివరాలు చూడ గలిగినాను. అది December లో మాత్రమే రాష్ట్రప్రభుత్వ level లోకి వచ్చింది. దానిలో clarification కావాలంటే Collector దగ్గరనుంచి తెప్పించుకున్నాము. దానికి sanction కూడా యిచ్చామని నేను మనవిచేస్తున్నాను. కాబట్టి ఆ cut motion పైన అంత బాధగా వుండకూడదని చెప్పి నేను మనవిచేస్తున్నాను. ఆత్మకూరు పంచాయతీ అని సూర్యాపేటలో ఉన్నది. దానినిగురించి కొందరు గౌరవసభ్యులు, పెద్దలు ఫిర్యాదీ వివరిహారముతో అనుకుంటాను, వచ్చి అయ్యా చోట్లో అన్యాయాలు జరుగుతున్నాయి, అని నాతో చెప్పినప్పుడు, ఇంతటి పెద్దలు

వచ్చారుకదా అని, తప్పనిసరిగా నేను విచారణ చేయిస్తాను అని చెప్పాను. అక్కడ ఉండేటటువంటి B. D. O. సమర్థుడు. నాకు ఉండేటటువంటి record ను బట్టి, అతనిపైన నాకు మంచి impression ఉన్నది. అటువంటి అతనిమీదకూడ, మీకు బాధగా ఉంటే నేను తప్పకుండా విచారణ చేయిస్తాను, ఎవరిచేత విచారణచేయిస్తే మీకు తృప్తికరంగా ఉంటుందనికూడా నేను వారిని అడిగినాను. నేను జిల్లాపరిషత్తు Secretary ని పంపిస్తానంటే, లేదు కలెక్టరునే పంపించాలని అన్నారు. నేను ఆ విధంగానే కలెక్టరును విచారణ చేయవలసిందిగాను, ఈ demand నాడు నేను గౌరవసభ్యులకు సమాధానము చెప్పదలచుకొన్నాను కాబట్టి, demand నాటికి నాకు ఆ రిపోర్టు కావాలని చెప్పాను. ఈ లోగా 28 వ తేదీన నేను నల్గొండకు వెళ్ళడానికి అవకాశం కలిగింది. అప్పుడు కలెక్టరుగారికి ఆ రోజే రిపోర్టు అందింది. అప్పుడువారు అయ్యా, నాకు 3, 4 రోజులు వేరే వేరే పనులు ఉన్నాయి అని అన్నారు. ఏమైనాసరే, ఈ పని పూర్తి చేయాలి, మీరు స్వయంగా వెళ్ళాలి అన్నాను. వారు స్వయంగా విచారణచేసి నిన్న ఉదయము నాకు ఒక సమగ్రమైన రిపోర్టు అందజేశారు. ఈ రిపోర్టు చూస్తే, నిజానికి నా impression పొరబాటుకాదని రుజువు అయినందుకు నాకు సంతోషంగా ఉన్నది. గౌరవనీయ సభ్యులముందు ఆ రిపోర్టు వివరాలన్నీ ఎక్కువ చెప్పకుండా, క్లుప్తంగా మనవిచేస్తున్నాను. ఒకటి ఏమిటంటే, ఒక Block లో, ఒక ఊరిలో, ఒక hamlet లో, ఒక School Building కట్టాలనేది, ఇంకొక hamlet లో ఒక బావి త్రవ్వాలనేది, దానిని B. D. O. మార్చారని చెప్పారు. ఎందుకు మార్చారంటే, ఆ పంచాయితీబోర్డువారు 10 వ తేదీన విసలాపురము పంచాయితీ village లో మొట్టమొదట పెట్టుకొన్నారు. రామాపురంతాలూకా hamlet లో school building, water well కట్టాలనే తీర్మానంఉంటే, దానిని మార్చడానికి వారే అన్నారు. ఇక్కడ ఈ contribution మాకు రావడంలేదు కాబట్టి దీనిని మార్చండి అని వారే తీర్మానం చేశారు. అయితే, B. D. O. మళ్ళీ Standing Committee ముందు పెట్టకుండా చేసినారు. ఆయన time అంతా అయిపోతూఉంటే, ఈ పని చేశాడు. ఎందుకు అని అంటె ఊరి పంచాయితీలో ఒక hamlet ప్రక్కన బదులు ఇంకొక hamlet లో పెట్టమని చెప్పామని, అది చేశారు అనేది ఉంది. అనవసరంగా డబ్బు ఖర్చుపెట్టాడు అని అంటె, అది కలెక్టరు పరిశీలన చేశారు. నిజంగా వారికి 252 రూపాయలు మాత్రమే 868904 నంబరు చెక్కుద్వారా ఇవ్వబడినది. ఆ బావికి మొత్తము estimate రెండు వేలు. కనుక దానికి అదనంగా ఖర్చుపెట్టబడి, twenty feet వరకు deep గా త్రవ్వబడింది. Rough stones numbering about 2000 are found stocked at the well site. On enquiry the villagers told me that the work was done

about a year ago and it could not be completed till now due to the inactivity of the village representatives and they have also experienced great difficulty in taling out the water by blasting the well which is found in portion in the bottom of the well.

తరువాత school building కు 300 రూపాయలు మళ్లీ ఒక cheque ద్వారా 30 వ తేదీనాడు ఇచ్చినారు. దానివల్ల అక్కడ foundations వేసి basement కూడా పూర్తిగా కట్టారు. మూడువేలు estimate గల దానికి 300 రూపాయలు ఇవ్వగా, దానితో అక్కడ పని అంతా జరిగింది. అదనంగా పనిలేకుండా డబ్బు ఇచ్చారనేటటువంటిది సరిఅయినది కాదు. I am convinced that the work done in the case of these two works must have been carried out in the month of March 1962 itself. This fact is also supported by the records and the version given by the villagers is accepted.

నేను ఇది పెద్ద defence క్రింద చెప్పేది కాదు. గౌరవసభ్యులకు నేను ఒక హామీ ఇవ్వదలచుకొన్నాను. ఏదైనా నేను తప్పకుండా విచారణ చేయిస్తాను. Standing Committee ముందు పెట్టకుండా ఎందుకుచేశారనే ఆక్షేపణ ఉన్నదంటే, అది technical గా correct. అదికూడా నేను ఒప్పుకుంటున్నాను. కాని, ఆ circumstances బట్టి చూడవలసిఉంటుంది. ఫిబ్రవరి, మార్చి కూడా మళ్లీ Standing Committee ని పిలువకుండా ఆ ఊరిలోనే జరుగుతూఉన్నది. కాబట్టి, ఇంకొక hamlet కు మార్చడంకూడ అక్కడి పంచాయతీబోర్డువారి తీర్మానంప్రకారంగానే జరిగిందికాబట్టి అది ఆక్షేపణగా ఉండదేమోనని నేను సభ్యులకు మనవిచేస్తున్నాను. అందులో కొన్ని నియమాలు ఉన్నాయి. Internal roads to Kothagudem అనే దానికి పనిలేకుండానే ఖర్చుపెట్టారని చెప్పారు. పని జరిగినట్లు record ఉన్నది. It was represented by the Block Development Officer that the President and some members of the Standing Committee at the meeting held on 20—6—1962 wanted the Block Development Officer to explain the reasons for the use of the vehicle on each day of the month and read out all the entries in the log book.

Estimates ను. Standing Committee వారు sanction చేశారు. అధికారిక ఇంకా కొన్నివిషయాలు ఉన్నాయి. Consumption of

petrol అదనంగా ఖర్చు అయిందని, జూలై 1962 లో ఒక మాసములోనే 74 litres petrol consume చేయబడిందనేది Standing Committee కి వచ్చినప్పుడు, తగాదా పెట్టారు. అక్కడ party position చాలా tight గా ఉన్నట్లు ఉన్నది. వారు ఆ విధంగా ఆక్షేపించారు. నిజమే. కాని, ఆ account బాగా చక్కగా వివరంగాయివ్వాలనిచెప్పినారు. The opposition members are trying to create and put obstacles in the smooth working of the Panchayat Samithi and are not co-operating. It is also learnt that the communists are trying to come to a compromise with the president on the condition that the Block Development Officer should also be a party to the compromise and he should not raise any objection whether valid or not regarding the sanction of the financial assistance to the parties irrespective of the merits of the application of each individual. It may be right or it may not be completely right.

ప్రెసిడెంటు ఈ details లేకుండా ఇచ్చినాడు అనేటటువంటిది కన్పడింది. అట్లాగే కొన్ని జాపుల విషయం ఉన్నది. కాంగ్రెసువాళ్ళకు వచ్చినాయి, కమ్యూనిస్టులకు వచ్చినాయి అని అన్నారు. ఏమయినప్పటికి, time అయిపోతున్నది కాబట్టి చివరకు ఒకమాట చెప్పుతున్నాను. The Block Development Officer is disinterested. నేను అది కూడా మనవి చేస్తున్నాను. ఉదాహరణకు పది applications pending లో ఉంటే, తీసుకొమ్మని అన్నారు. Agricultural first standing Committee లో ఒక పార్టీకి majority ఉన్నది. Applications pending లో ఉన్నవి Secretary చేసేటపుడు, B. D. O. స్వయముగా తహశీల్దారు దగ్గరకు పోవాలని అన్నారు. దానికి అయ్యా నేను అధికంగా పోవడం కాదంటే, మీరు పోయి certificates తెచ్చుకోవాలి అనే మాట అన్నారు. దాని మీద వారికి కొంత కోపము వచ్చినట్లుగా ఉన్నది.

Solvency Certificates received from the Tahsildar .. 15 applications.

Sanctioned by the Panchayat Samithi .. 5.

Balance. .... .. 10 applications.

15 applications లో sanctioned by Panchayat Samithi 5 పోనూ, balance 10 pending లో ఉన్నటువంటివి, అవి deserving cases, ఈ పది ఉండగా క్రొత్త applications కావాలని అన్నారు. దాని మీద వారికి కోపము వచ్చింది.

It may be right or wrong that out of the 10 applications for whom the Committee could have sanctioned the loans straight away instead of calling for fresh applications, 9 belong to the Congress Party.

గౌరవనీయ సభ్యులు దీనితో అయిపోయిందని అనుకోవలసిన పని లేదు. ఇంకా ఏవైన విషయాలు ఉంటే చూస్తాను. కాని అక్కడ ఉన్నటువంటి B. D. O. సంతృప్తికరంగా పని చేసే వారని, అనుభవం గలిగినటువంటి వారని అందరికి తెలుసును. (The bell was rung)

ఒక గౌరవసభ్యుడు : అధ్యక్షా, దీనికి రెండు రోజులు కేటాయించారు. మంత్రిగారి ఉపన్యాసాన్నే వారు అరికట్టుతూ ఉంటే, ఇక మా బోటి వారు ఏ విధంగా మాట్లాడాలో తెలియడం లేదు. దీనికి రెండు రోజుల వ్యవధి ఉన్నది. కాబట్టి వారు సంపూర్ణంగా చెప్పనివ్వండి. ఇది ముఖ్యమైన విషయం కాబట్టి, సభ్యులకు కూడా సంపూర్ణంగా సహాయము ఇవ్వవలసి యుంటుంది. అవసరమైతే, ఇంకొక రోజు కూడా తీసుకొంటె బాగుంటుందని మనవి చేస్తున్నాను.

Mr. Deputy Speaker : That has been considered and two days have been alloted. I think he has taken 75 minutes. He will have sufficient time in replying also.

Dr. M. Chenna Reddy : I have got enough of material. I think this will sustain me for two more hours. ఏమైనప్పటికి cut motions కు సంబంధించిన విషయాలు చాలా ఉన్నాయి. అవన్నీ మనవి చేయడానికి time లేదు. నేను ఒక్క విషయం మాత్రం స్పష్టంగా చెప్తున్నాను. ఎక్కడ ఏ తప్పులు జరిగినా ఎవరు నా దృష్టికి తెచ్చినా సరే, నేను వాటిని తప్పక విచారణ చేయిస్తాను. నేను Department లో కూడా. చాలా unpopular Department లో ఏ ఆఫీసరు తప్పులు చేసిన. అతనిని నేను spare చేయడానికి సిద్ధంగా లేను. ఆ అప్రతిష్ట నాకు ఉన్నది. పంచాయతీ సమితిది తప్పు అయినా తప్పే, B. D. O. ది తప్పయినా తప్పే, Communist Party ది తప్పు

అయినా తప్పే, కాంగ్రెసు పార్టీది తప్పు అయినా తప్పే. నేను ఏ ధోరణిలో ఏ spirit లో మనవి చేశానో, దయచేసి consider చేయాలని చెప్పుతూ ఈ Demand ను ప్రతిపాదిస్తున్నాను.

Demand No. XXV – Community Development Projects, National Extension Service and Local Development works. Rs. 5,96,54,000.

Sri P. V. Ramana : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

విశాఖపట్నం జిల్లాలో అన్‌ట్రెయిన్డు టీచర్సును ఉద్యోగాలలో ఉంచి, ట్రెయిన్డు టీచర్సును ఊస్టింగు చేసినందుకు.

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

విశాఖపట్నం జిల్లా అచ్యుతాపురం పంచాయితీ సమితిలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రము రాంబిల్లిలో నెలకొల్పాలని ప్రభుత్వం ఆర్డరు చేసింది. ముఖ్యమంత్రి మారడంతో, రద్దుపరచి, ఆరోగ్య కేంద్రము అచ్యుతాపురంలో నెలకొల్పాలని ఆర్డరు వేయబడినది. మరల ముఖ్యమంత్రి మారడంలో ఆర్డరు రద్దుపరచి, రాంబిల్లిలో నెలకొల్పాలని ఆర్డరు వేయబడినది. దానిపై ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో రిట్ పిటిషను దాఖలు చేయబడెను. ఈ విషయంలో యింకను హైకోర్టు జడ్జిమెంటు యివ్వలేదు. కోర్టు 'స్టే' ఆర్డరు లేకపోవడం చేత తాత్కాలికంగా రాంబిల్లిలో పి. హెచ్. సి. నెలకొల్పారు. హైకోర్టులో కేసు తేలిన తరువాత స్థిర భవనాలు కట్టడము సరిఅయినది. ఒకవేళ స్థిరకట్టడాలు కట్టిన స్థలమును వ్యతిరేకముగా కోర్టు జడ్జిమెంటు వచ్చిన ప్రభుత్వ ప్రజల ధనము వృధా అవుతుంది. ఇలాంటి పరిస్థితులలో స్థిరభవనము కట్టుటకొరకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ అమాత్యులొకరు రాంబిల్లిలో పునాది రాయి వేసిన చర్య గర్హించుటకు.

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

సుగర్ కేన్ సెస్ స్కీమ్ నుండి రోడ్లకొరకు ఖర్చుపెట్టు డబ్బునుండి, విశాఖపట్నం జిల్లాలో, పంచదార ఫాక్టరిలకు చెరకు సరఫరాచేయు గ్రామాల రోడ్డు రిపేరు చేయకుండా మరియు నిర్మించకుండా ఫ్యాక్టరీ ఒక టన్నూ చెరకయినరాని గ్రామాల రోడ్లకయి ఆ డబ్బు వెచ్చించినందుకు.

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development porjects, National Extension Service and Local Development works by Rs. 100/-

విశాఖపట్నం జిల్లాలోని కొన్ని పంచాయితీ సమితులలో ముఖ్యంగా కశింకోట పంచాయితీ సమితిలో సమితి ప్రసిడెంటు తన యిష్టంవచ్చిన వారికి యిచ్చుటకు గ్రామాలకు సరఫరాచేసే రసాయనిక ఎరువులలో వందకు పైగా అమోనియం సల్ఫేటు బస్తాలు ప్రతి కోటాలోను మినహాయించి రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించే విషయం అసెంబ్లిలో ప్రభుత్వ దృష్టికి, విశాపపట్నం జిల్లా పరిషత్ సమావేశాలలో కలెక్టరుగారి దృష్టికి తీసుకొని వచ్చినను, తగు చర్య తీసికొననందుకు.

Mr. Deputy Speaker: Cut motions moved.

Sri K. Babu Rao: Sir, I beg to move :

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

తణుకు తాలూకా వడ్లూరు గ్రామ పంచాయితీ, పంచాయితీ భవన నిర్మాణం కొరకు తనవంతు 50 శాతము యిస్తూ మిగిలిన 50 శాతము గ్రాంటుకు జిల్లా పరిషత్‌ను కోరగా నిరాకరించబడినందులకు.

Mr. Deputy Speaker: Cut motion moved.

Sri P. Satyanarayana : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

For not taking action against the Gram Panchayat Sarpanch of Thippanapalli, Kothagudem Taluq, Kham-

mam District who misappropriated amounts payable to Harijans towards construction of houses.

Mr. Deputy Speaker: Cut motion moved.

Sri P. V. Ramana : Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

దేశాన్నంతటినీ ఐక్యపరచవలసిన యీ తరుణంలో ప్రస్తుతం దేశంలో అమలు నందున్న అత్యవసర పరిస్థితి చట్టాన్ని తమ పార్టీ ప్రయోజనాలకు వినియోగించు కుంటువున్న పద్ధతిని. యిది గ్రామాలలో రక్షణ కమిటీలు, గ్రామ రక్షణ కమిటీలు ఏర్పాటు చేయుట, వాటికి కమాండరులను ఏర్పాటు చేయుటలో తమ పార్టీ వ్యక్తులనే పరిపరి వేయుట ఆ ప్రాంతాలలో ప్రజలచే ఎన్నుకోబడినవారిని పట్టుదలగా బయట వుంచుట మొదలైన జాతీయైక్యతా విచ్ఛిన్న కార్యకలాపాలను మానుకొనమని చెప్పుచూ అందుకు విచారము తెలుపుటకు.

Mr. Deputy Speaker: Cut motion moved.

Sri Vanka Satyanarayana: Sir, I beg to move:

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/–

తణుకు తాలూకా ఉండ్రాజవరం గ్రామ హరిజనులు శ్రమదానం తదితర మెటీరియల్ కలిసి 50 శాతము సహాయం స్కూలు నిర్మాణం కొరకు యిస్తామని ముందు కొచ్చినా జిల్లా పరిషత్ తనవంతు గ్రాంటు నివ్వ నిరాకరించినందులకు.

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/–

రాష్ట్రం మొత్తంపై రాజకీయాలతోటి తదితర వ్యక్తిగత కక్షలను దృష్టినందుంచుకొని జిల్లా పరిషత్ బ్లాక్ సమితిలలో ఉపాధ్యాయులను విశిక్షణా రహితంగా బదిలీలు చేసినందులకుగాను.

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

తణుకు తాలూకా పాత గ్రామ పంచాయితీ. పంచాయితీ బోర్డు నిర్మాణం నిమిత్తం ప్రభుత్వపు అసలు మినహా స్థలము కొరకు పెట్టుకొన్న అర్జీ తీర్మానం నేటికి ప్రభుత్వం ఆమోదించక స్థలం కేటాయించనందులకు.

Mr. Deputy Speaker : Cut motions moved.

Sri B. Dharmabhiksham: Sir, I beg to move.

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, Notional Extension Service and Local Development works by Rs. 100/-

పంచాయితీ సమితి, జిల్లా పరిషత్తు ఎన్నికలలో ప్రత్యక్ష ఎన్నిక పద్ధతి ప్రవేశపెట్టనందుకుగాను చర్చించుటకు.

Mr. Deputy Speaker : Cut motions moved.

Sri K. Ramachandra Reddy : Sir, I beg to move ;

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

నల్లగొండ జిల్లాలోని జిల్లా పరిషత్తు అధ్వర్యమును తెలంగాణా ఫండ్ నుండి మంజూరి అయిన రోడ్డు సార్కెటుపల్లి నుండి మోతుక్కురు వరకు 1962 చివరిలో మట్టిరోడ్డు వేశారు. మధ్య మధ్య మట్టిపనికూడా పూర్తికాలేదు. కాని యీ రోడ్డు పూర్తి చేయకుండా యీ తెలంగాణా డబ్బుతో కొత్తరోడ్డు తీసుకొని పని ప్రారంభించినందుకు.

Mr. Deputy Speaker : Cut motion moved.

Sri Ramachandra Rao Deshpande : Sir, I beg to move.

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

To bring to the notice of the Government the failure of education Development to provide education to the children in mother tongue, particularly in Marathi to the Marathi speaking children in Narayankhed Taluq of Medak District especially when the Government policy is very clear in this regard.

To reduce the allotment of Rs. 5,96,54,000 for Community Development projects, National Extension Service and Local Development works by Rs. 100/-

To bring to the notice of the Government the failure to provide the minimum necessary furniture to the Voluntary and Primary Schools Particularly in Narayankhed Taluk of Medak district and to impress upon the Government that transfers of teachers on so called political grounds very often by the Panchayath Samithis be strictly stopped in the interest of the education of the children.

Mr. Deputy Speaker: Cut motions moved.

DEMAND No. XXVII — OTHER MISCELLANEOUS SOCIAL AND DEVELOPMENTAL ORGANISATIONS — Rs. 38,96,400

Sri Vavilala Gopalakrishnayya : Sir, I beg to move :

To reduce the allotment of Rs. 38,96,400 for other miscellaneous Social and Development organisation by Rs. 100/-

To critise the Government for not allowing the departmental Socio-Economical Surevey and allowing other agency to do so.

Mr. Deputy Speaker : Cut motion moved.

శ్రీ వి. సత్యనారాయణ : అధ్యక్షా, మంత్రిగారు డిమాండ్స్ ప్రతిపాదిస్తూ, డిమాండ్స్‌కు సంబంధించిన విషయాలే కాకుండా, కొన్ని ఇతర విషయాలు కూడ చెప్పటం జరిగింది. ముఖ్యంగా మా కమ్యూనిస్టుపార్టీ యొక్క రాజకీయ అవగాహన గురించి, చైనా రష్యా ఇత్యాది విషయాలను గురించి చెప్పటం జరిగింది. ఈ డిమాండ్స్ విషయంలో రాజకీయాలు ప్రస్తావించ కూడదని మా అభిప్రాయము. కాని మంత్రిగారి ఉపన్యాసంలో రాజకీయాల ప్రస్తావన వచ్చింది కాబట్టి నేను కూడ రాజకీయాల ప్రస్తావన చేయక తప్పటంలేదు....

Dr. M. Chenna Reddy : I do not want to interfere, but I take objection to the statement that the Hon. Member is making. I have no concern with anything which does not relate to the Demand. I made all that statement and it is quite relevant.

శ్రీ వి. సత్యనారాయణ : రాజకీయాలు దృష్టిలో పెట్టుకొని కమ్యూనిస్టు పార్టీకి చెందిన పంచాయితీ సమితి ప్రెసిడెంట్స్‌ను, గ్రామపంచాయితీ అధ్యక్షులను రక్షణ కమిటీలలో వేయకుండా మినహాయించటం జరిగింది. ఈ ఎమర్జెన్సీ వచ్చిన తర్వాత మనకు, భారతదేశానికి ఉన్న బలహీనత ఏమిటో, బలం ఏమిటో స్పష్టంగా బయటపడింది. ఇంతవరకు సామాన్యప్రజానీకం దేశరక్షణ కార్యక్రమాలలో, వ్యవసాయోత్పత్తి, విద్యాభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొనలేకపోయినారు. అందుచేత మన భారత దేశంలో—40 కోట్ల జనాభా ఉన్న మనదేశంలో—ఉన్న మానవసంపదనంతా దేశ రక్షణ కార్యక్రమాలకు, అభివృద్ధి కార్యక్రమాల నిర్వహణకు, విజ్ఞానం పెంపుదలకు, వినియోగించే కార్యక్రమాన్ని మన సెంట్రల్ గవర్నమెంట్ చేపట్టటం జరిగింది. మేము, మా కమ్యూనిస్టుపార్టీ ఆ విధానాలను పూర్తిగా బలపరుస్తున్నాము. సెంట్రల్ గవర్నమెంట్‌వారు చేసిన సూచనలను మన రాష్ట్రప్రభుత్వం తమ యొక్క రాజకీయ పక్షపాతంతో అమలుజరుపుతున్నారన్నదే మా బాధ. ఈ విషయంలో దేశమంతా ఒక పద్ధతిగా నడవటంలేదు. మన ఆర్థికమంత్రిగారు, ముఖ్యమంత్రిగారు చొరవ తీసుకోవటంలో, ఉత్సాహం చూపించటంలో ఇతరులెవరికీ తీసిపోరు. ఈ సందర్భంలో వారెందుకు పాక్షికంగా భావాలు వ్యక్తీకరిస్తున్నారో అర్థం కావటంలేదు. మన ప్రక్క రాష్ట్రమైన మద్రాసురాష్ట్రంలో కామరాజ్ నాడార్ గారు రక్షణకమిటీలో కమ్యూనిస్టులను తీసుకొన్నారు. దానిమీద అసెంబ్లీలో వచ్చిన విమర్శలను వారు బహిరంగంగా ఎదుర్కొని, తమ వైఖరిని సమర్థించారు. మద్రాసురాష్ట్రంలో, కమ్యూనిస్టులను సమితులు, పరిషత్‌ల లెవెల్‌లో, రక్షణ కమిటీలలో, యూ బ్యాంకులలో ఇతర కార్యక్రమాలలో మినహాయించటం జరగలేదు. యు. పి., బీహార్‌లో కూడ కమ్యూనిస్టులను

మినహాయించటం జరగలేదు. మాకు అధికార స్థానాలు ఇచ్చారా లేదా అన్న సమస్య కాదు. ఈ అత్యావసరపరిస్థితులలో మనలను ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించ టానికి, మానవసంపదను గ్రామాల అభివృద్ధికి, రక్షణశక్తి పెంపుదలకు ఉపయోగపర్చ టానికి కేంద్రప్రభుత్వం ఒక కొత్త దృక్పథాన్ని ప్రవేశపెట్టారు. అందుకు విరుద్ధమైన ఫలితాలు వచ్చేవిధంగా మన రాష్ట్రప్రభుత్వము అనుసరిస్తున్న విధానము ఉన్నదనేదే మా బాధ. పండిట్ నెహ్రూ ఒక విషయం ప్రకటించారు. "భారతదేశంలో 35 కోట్ల మంది ప్రజలు ఉన్నారు అందులో 20 కోట్ల మంది ప్రజలు శక్తివంతులు ఉన్నారు. అటువంటి శక్తివంతులలో ప్రతి ఒక దృఢకాయుడు నెలకు ఒకరోజు దేశరక్షణకోసం, అధికోత్పత్తికోసం, విజ్ఞానాభివృద్ధికోసం తన శక్తిని ఖర్చుపెడితే, సంవత్సరానికి 302 కోట్ల రు. విలువైన సంపద మనం చేకూర్చుకోగలము ; ఈ బృహత్తరమైన కార్య క్రమాన్ని ముందుకు తీసుకుపోవడానికి ప్రతి ఒకరు కృషిచేయాలి—" అని జవహర్లాల్ నెహ్రూగారు చెప్పటం జరిగింది. కాని ఆచరణలో అందుకు కృషి జరుగుతున్నదా అంటే లేదు. అసలు ఉన్న స్కీము ఇది. ప్రతిగ్రామంలో వాలంటరీకోర్, లేబర్ బ్యాంక్ ఉంటుంది. సెంట్రల్ గవర్నమెంట్ సూచించిన ప్రకారం ఆ గ్రామపంచాయితీ అధ్యక్షుడు దానికి ప్రెసిడెంట్‌గా ఉంటారు. ఆయన ఇతర పంచాయితీ సభ్యుల సూచ నతో సెక్రటరీని నామినేట్ చేస్తారు. ఆయన, వాలంటరీకోర్ యొక్క కెప్టెన్. వారిద్దరు కలిసి ఆ గ్రామములోని శక్తివంతులచేత నెలకు ఒకరోజు ఉత్పత్తి కార్యక్రమాలు జరిగే టట్లు చూస్తారు. ఆ గ్రామంలో పనిచేయలేని ముసలివారినుండి డబ్బు కూడ కంట్రి బ్యూషన్ తీసుకొనే అధికారం దానికి ఉంది. ఇది ముఖ్యమైన ఉత్తమమైన విధానము— కేంద్రప్రభుత్వము సూచించినది. పంచాయితీలలో జరిగే ప్రణాళిక కార్యక్రమాలు అమలుజరిపే విషయంలో రైతులు, భూస్వాములు, మధ్యతరగతివారు పాల్గొనటానికి అవకాశం ఉన్నదిగాని, ఎటువంటి ఆస్థిపాస్తులు లేకుండా నిరాధారంగా ఉంటూ కేవలం రెక్కలకష్టంమీద ఆధారపడిన వ్యవసాయకూలీలు, వృత్తులు లేనివారికి ఇందులో ప్రముఖపాత్ర లేకుండాపోయింది. ఇప్పుడు కేంద్రప్రభుత్వం సూచించిన యీ స్కీము ద్వారా అటువంటివారు కూడ తగిన ఉత్సాహం తీసుకొని, దేశరక్షణ కార్యక్రమాల్లో పాత్ర తీసుకోటానికి అవకాశంవచ్చింది. ఈవిషయం మేముబలపరచాము. తీరా జరిగింది ఏమిటి? ఆంధ్రదేశం తీసుకుందాము. ఆంధ్రదేశంలో దగ్గరదగ్గర రెండువేల పంచాయితీ లలో కమ్యూనిస్టు సభ్యులుగాని, కమ్యూనిస్టు సానుభూతిపరులుగాని అధికారంలో ఉన్నారు. ఈ circular ప్రకారం ఆ రెండువేలమందిని తొలగించవలసిన పరిస్థితి ఏర్పడుతూ ఉన్నది. ఖమ్మంజిల్లాలో సమితులకు కమ్యూనిస్టుపార్టీ అధ్యక్షులు ఉన్నారు. వాళ్ళను తొలగించడం జరిగింది. వాళ్ళను తొలగించి వాళ్ళ స్థానాలలో ఎవరినో వేస్తు

న్నారు ? ఎవరైతే ఈ సమితి అధ్యక్షుల చేతిలో ఓడిపోయారో వారిని అక్కడ ఆ కమిటీలకు అధ్యక్షులుగా వేస్తున్నారు. అటువంటప్పుడు ఆ బ్లాక్ ప్రజానీకంలో, ఆ గ్రామప్రజానీకంలో ఎటువంటి ఉత్సుకత ఎటువంటి పట్టుదల పెరుగుతుందో ఒకసారి ఆలోచించమని మిమ్మల్ని వినయపూర్వకంగా కోరుతున్నాను. ప్రజలందరిని ఏకంచేసి ఒకే కుటుంబంగా చేసి దేశరక్షణకోసం, ఉత్పత్తికోసం, విజ్ఞానంకోసం ఈ కార్యక్రమం తీసుకున్నాము అని philosophy చెపుతున్నాము. దానిని అందరు ఏకగ్రీవంగా ఆమోదిస్తున్నాము. ఇదే సందర్భములో దానిని అమలుజరపడంకోసం అనుసరించే పద్ధతులు మన యొక్క goal నే దెబ్బకొట్టే విధంగా ఆచరణలో చేస్తున్నాము. రాష్ట్రంలో మూడవవంతు ప్రజానీకం ఈనాడు కమ్యూనిస్టుపార్టీ నాయకత్వం క్రింద ఉన్న సంగతి ఒప్పుకుంటున్నారనుకుంటున్నాను. వాళ్ళ నాయకులందరిని ఈ కార్యక్రమంలో పాల్గొనండి అంటున్నారు, పాల్గొంటాము, మాకు అభ్యంతరంలేదు. కాని ప్రజలందరిచేత ద్వేషించబడిన వ్యక్తి leader గా ఉంటే ప్రజలను ఎట్లా ఉత్సాహపరచి కార్యక్రమం అమలుపెట్టాలో తెలివివ్వమని కోరుతున్నాను. మంత్రిగారి ఉపన్యాసంలో కమ్యూనిస్టులకు కూడ పాత్ర ఉంటే బాగుండును అనే భావం లోపల ఉన్నది. కాని పార్టీ discipline కోసం దానిని బైటికి చెప్పలేకపోయారు. ఈ కార్యక్రమం ఉత్తమోత్తమమైన కార్యక్రమం. ప్రజలందరిని కదలించి ముందుకు తీసుకుపోయే కార్యక్రమం. అటువంటప్పుడు మనదేశంలో ఏ ఒక్క పార్టీనిగాని, ఏ ఒక్క వ్యక్తినిగాని, ఏ ఒక్క వర్గాన్నిగాని మినహాయించడానికి వీలులేదు. అటువంటప్పుడు ప్రధానమైన శక్తిని, కమ్యూనిస్టుపార్టీని, దానియొక్క followers ను, దానియొక్క నాయకులను వేరుచేసి ఈ కార్యక్రమం practice లోకి తీసుకువచ్చాము, అది యివ్వాళ కాకపోయినా రేపు అయినా సరిచేసుకోవలసిన అవసరం ఏర్పడి ఉన్నది. కేవలం మన దేశానికి వచ్చిన విపత్తి దృష్ట్యానే కాదు. భవిష్యత్తులో కూడ ఈ కార్యక్రమాన్ని మనం continue చేయవలసి ఉంటుంది. ఆ సందర్భంలో అయినా ప్రభుత్వంవారు తమ యొక్క Policy ని ఆలోచిస్తారని వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. కమ్యూనిస్టులలో కొంతమంది చైనావర్గంవారు ఉన్నారు అని ఆలోచిస్తున్నారు. మాలో ఎవరూ చైనా కమ్యూనిస్టులు లేరు. రష్యా కమ్యూనిస్టులు లేరు. మేమంతా ఇండియన్ కమ్యూనిస్టులమేనని తెలియపరుస్తున్నాను. అంచనాలు వేయడంలోగాని ideological చర్చలలో, భావాలలో difference ఉండవచ్చు. కాని మేము మాత్రం రష్యా వాళ్ళం కాదు, చైనావాళ్ళము కాదు. కాంగ్రెసులో కూడ అనేకం ఉన్నాయి. ముఖ్యమంత్రిగారిని సాగనంపాము, అంటే ముఖ్యమంత్రి అవుదాము అనుకొన్నవాళ్ళు ప్రచారం పెట్టారు. కాని మంత్రిగారు మామీద పడిపోయారు మేము ఏదో రెచ్చగొట్టినామని. మాకేమి ఎరుక, కాంగ్రెసు రాజకీయాలతో మాకేమి సంబంధంలేదు. కాంగ్రెసులోని ముఠాలతో మాకేమీ సంబంధంలేదు. కాంగ్రెసులో ఎలాగ అభిప్రాయభేదాలు ఉన్నాయో, అలాగే రాజకీయంగా మాకు అభిప్రాయభేదాలు ఉన్నాయి. కాని

మంత్రివర్గం బలం తొలగించడంలో మాకు అభిప్రాయభేదం లేదు. గ్రూపులు మాత్రం మాలో లేవు. ఏ పద్ధతి ప్రకారం శాంతి ఉంటుంది, ఉండదు అనే సమస్యమీద అభిప్రాయ భేదాలు ఉండవచ్చు. అంతమాత్రంచేత చైనావర్గం కాదు. మేము. Indian Communist Party తీర్మానం చేశాము. ఆ తీర్మానానికి ఎవరైన సరే కట్టుబడాల్సిందే. ఏ నాయకుడు అయినా కట్టుబడకుండా దేశరక్షణకృషికి అడ్డుతగిలితే అతనిమీద కమ్యూనిస్టుపార్టీ చర్య తీసుకుంటుంది. కనుక మమ్మల్ని ఆ రూపంలో చూడవద్దు. మా నాయకత్వంలో ఉన్నటువంటి కార్మికులుగాని, వ్యవసాయకార్మికులు గాని, తదితరులు గాని దేశరక్షణ కృషిలో నిస్వార్థంగా పనిచేస్తున్నారా లేదా అని చూడమంటున్నాను. ఉదాహరణకు మన అసెంబ్లీ సభ్యులలోనే చూడండి. ప్రతి కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు తనయొక్క నెలజీతం ఇవ్వమని కమ్యూనిస్టుపార్టీ తీర్మానం చేసినది. మేము అందరము surrender చేశాము. కాంగ్రెసు సభ్యులు ఎంతఇచ్చారో యితరులు ఎంత యిచ్చారో నాకు వివరాలు లేవు. ఈ ప్రమాదపరిస్థితులు ఎంతకాలం ఉంటాయోగాని నెలకు 10, 15 రూపాయలు యివ్వవచ్చు. కాని మొత్తంగా యివ్వ గలిగింది కమ్యూనిస్టుపార్టీ సభ్యులు అనే సంగతి కాదని ప్రభుత్వంవారు అంటారని నేను అనుకోవడంలేదు. ఒకటి చెప్పాము అంటే చేయడం తప్పితే దానికి భిన్నంగా ప్రవర్తించే సమస్య లేదు. Volunteer Corps విషయంలో లేక labour bank వాటిల్లో గాని మేము పూర్తి సహకారం యిస్తామని ప్రకటన చేస్తున్నాము. అటువంటప్పుడు దానికి తగిన స్థానంలో ప్రభుత్వం ప్రతిపక్షాలను గుర్తించడం, అమలు జరపడం అవసర మని అనుకుంటున్నాను. Central Government యొక్క direction తో అంటే నేను అర్థం చేసుకోలేకపోతున్నారు. మద్రాసురాష్ట్రంలో కామరాజనాడార్ గారు ఎందుకు స్థానం యిచ్చారు ? మద్రాసులో పంచాయితీలలో, సమితులలో ఎందుకు కమ్యూనిస్టులను eliminate చేయడంలేదు ? బీహార్, U. P. లలో ఎందుకు eliminate చేయడంలేదు ? మన రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలని planning విషయంలోగాని, దేశరక్షణవిషయంలోగాని, విదేశాంగవిధానం రక్షించడం విషయంలోగాని మేము పూర్తిగా ప్రభుత్వాన్ని బలపరుస్తున్నాము. ఎవరైతే planning ను దెబ్బకొట్టాలని, ఎవరైతే విదేశాంగవిధానాన్ని మార్చి పూర్తిగా అమెరికావైపు లాక్కుపోవాలని ప్రయత్నం చేస్తున్నారో, ఎవరైతే ఈ అత్యవసరపరిస్థితులను వినియోగించుకొని ప్రభుత్వంయొక్క మూలవిధానం మార్చివేయాలని ప్రయత్నం చేస్తున్నారో వాళ్ళందరికి కమిటీలలో స్థానం యిస్తున్నారు. మూలవిధానాన్ని వ్యతిరేకించేవారికి స్థానం యిస్తున్నారు. మూలవిధానం బలపరిచేవారిని ఏదో పేరుతో దెబ్బ కొడుతున్నారంటే కేవలం కాంగ్రెసువారు తమ రాజకీయ ప్రాబల్యాన్ని పెంచుకోవడం కోసం ఈ అత్యవసర పరిస్థితిని వినియోగించుకుంటున్నారు తప్పితే వాస్తవంగా మీరు అనుకున్నటువంటి ధేయాన్ని, సిద్ధాంతాన్ని అమలుజరపాలని కాదని మనవిచేస్తున్నాను. ఇక తతిమా విషయాలలోకి వస్తాను. మొత్తం ఇండియాలో democratic de-

centralization చాల ధైర్యంగా అమలు జరిపింది మనం. అందుకు మనం చాల గర్వపడవలసిందే. దానిలో అనేక చిక్కులు వస్తాయి అనుకున్నాము. కొన్నిచోట్ల వచ్చినవి. కొన్నిచోట్ల రాలేదు. మొత్తంమీద సర్దుకుంటూ పోతున్నాము. ఈ రకంగా ప్రజలు పాల్గొనేటటువంటి విధానం సరైనదనే నా ఉద్దేశ్యం. ఇది ప్రణాళికను ముందుకు తీసుకు పోవడానికి వీలు పడుతుందని ప్రజలందరికి దీనిలో సక్రమమైన పాత్ర ఉన్నప్పుడే యిది ఉపయోగపడుతుందనే philosophy లో ఎటువంటి అభిప్రాయభేదము లేదు. ఈ సమితులు అనేవి direct ఎన్నికలద్వారా ఎన్నిక అయినప్పుడే సక్రమంగా జరుగుతాయి గాని మన ప్రభుత్వంవారు ఎందుచేతనైతేనేమి దానిని నిరాకరించారు. కాని అదే కాంగ్రెసు ప్రభుత్వం మహారాష్ట్రలో- ఆంధ్రదేశం వచ్చి, చూచి పరిశీలన చేసి అర్థం చేసుకొని ఆ రాష్ట్రం వెళ్ళి-జిల్లాపరిషత్ లన్నిటికి direct ఎన్నికలు జరుపుతూ వచ్చారు, వారుకూడ ప్రకటన చేశారు- యావద్భారతదేశంలో జిల్లాపరిషత్‌లకు direct ఎన్నికలు జరుపుతున్నది మాది ఒక్కటే ఒక్క రాష్ట్రం అని. మనం ఎలాగైతే democratic decentralization ప్రథమంగా అమలు జరిపినామని చెపుతున్నామో అలాగే వారుకూడ ప్రథమంగా secret ballot ద్వారా సమితి ఎన్నికలు జరుపుకున్నామని చెపుతున్నారు. ఆ విధానాన్ని మనంకూడ చేపట్టడం చాల న్యాయంగా ఉంటుందని అనుకుంటున్నాను.

Decentralization అమలు పరచడంకోసం ముందు మనం ఎలా ప్రయత్నం చేశామో అలాగే democracy ని యింకా విస్తృత పరచడంకోసం ప్రయత్నం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. 40 మొదలు 60 వరకు constituencies divide చేశారు. వాళ్ళందరిని Councillors అంటారు. అలాగే పంచాయితీ సమితిలో ex-officio members గా ఉంటారు. Elect అయిన members నుంచి Vice-president ను ఎన్నుకుంటారు, అది ఒక పద్ధతి అక్కడ experiment జరుగుతోంది, మంచి ఫలితాలు వస్తున్నాయని ప్రభుత్వం చెపుతున్నది. అలాగే ఈమధ్య ప్రకటించిన Reserve Bank of India review లో కూడ ఆ విషయంగురించి ఒక వ్యాసంకూడ చక్కగా వ్రాయడం జరిగింది. మనం అభివృద్ధి చేసుకొనేటప్పుడు ప్రజలయొక్క దృక్పథాన్ని దృష్టిలో పెట్టుకొని మార్పు చేయడంకోసం ప్రయత్నం చేయాలని, ఇది ఒక handicap గా ఉన్నది. ఇది ఉన్నప్పుడే న్యాయం జరుగుతుందని మనవి చేస్తున్నాను. ఇప్పుడు ఏమి అన్యాయం జరుగుతోంది అని ప్రశ్నించవచ్చు. ఉదాహరణకు- పశ్చిమగోదావరి జిల్లాలో తణుకు బ్లాకులోని తణుకు 20 వేల జనసంఖ్య ఉన్న గ్రామం. ఒక్కడే సభ్యుడు సమితిలో ఉన్నాడు. తణుకు ప్రక్కనే పైడపఱ్ఱు గ్రామంలో 800 జనసంఖ్య ఉన్నది. దానికి కూడ ఒకే President ఉన్నాడు. 800 మందికి ఒకే వ్యక్తి. 20 వేలమందికి ఒకే వ్యక్తి సమితిలో represent చేస్తున్నాడు. 20 వేలు ఎక్కడ? 800 ఎక్కడ? న్యాయాన్ని చూడాలి.

వాస్తవాన్ని పరిశీలించినపుడు direct election లేకపోవడంవల్ల ఈ ప్రాతినిధ్యంలో చాల తేడా వస్తున్నది. గతంలో చట్టం pass చేసుకున్నప్పటికి జిల్లాపరిషత్‌లకు, సమితులకు direct election జరపడంద్వారా యిందులో ఉన్న అనేక లోపాలను పోగొట్టడమే కాకుండా direct గా ప్రజలయొక్క check ఉండడానికి వీలుపడుతుంది. నిత్యం ప్రజలకు సంబంధం ఉంటుంది. అందుచేత ఆ విధానాన్ని చేపట్టాలని నేను విజ్ఞప్తి చేస్తున్నాను. 1963 వ సంవత్సరం September ప్రాంతంలో ఖాళీ అయేటటువంటి బ్లాకులలో ఎలక్షను జరపవలెనా లేదా అని report లో అనుమానం వ్యక్తీకరించారు. ఎన్నికలు జరపవలసిన అవసరం ఉన్నది. ఈ సందర్భంలో ఒక విషయం మీ దృష్టికి తీసుకురావలసి ఉన్నది. పరిషత్ చట్టం pass అయినప్పుడు M. L. A. లు గాని, M. L. C. లు గాని ఎవరూ జిల్లాపరిషత్ Chairman గా ఉండకూడదని ఒక చక్కని clause ఆమోదించాము. కాని అది 1964 లో గాని అమలులోకి రాదని చెప్పారు. 62 మంది సమితిలో, జిల్లాపరిషత్‌లో full membership యిచ్చాము. M. L. A. లు ఆనాడు సమితి అధ్యక్షులుగా, పరిషత్ అధ్యక్షులుగా ఉన్నప్పటికి వారిచేత రాజీనామా పెట్టించి ఆ మంచి సిద్ధాంతాన్ని అమలుజరిపి ఉండాల్సింది. కాని అట్లా చేసిఉంటే కాంగ్రెసుపార్టీ వారిలో గ్రూపులు ఎక్కువై పోతాయనో లేకపోతే పదవులు తక్కువై పోతాయనే భయంతోనో M. L. A. లకు సమితులలో పరిషత్‌లలో full membership యిచ్చారు. M. L. A.s ఎవరూ అధ్యక్షులుగా ఉండకూడదని clause pass చేసుకున్నాము గాని అది 1964 లో అమలులోకి వస్తుందని పెట్టుకున్నాము. అంటే, ఇది కేవలం పార్టీకోసం నిలబెట్టుకున్నది తప్పితే దానిలో ఉండే democratic character ను గుర్తించికాదని నేను అనుకుంటున్నాను. అప్పుడే ఆ రకంగా చేసిఉండాల్సింది, ఇప్పటికైనా మునిగిపోయింది లేదు. తక్షణమే రాజీనామా పెట్టిస్తే బాగా ఉంటుందని అనుకుంటున్నాను.

మన బడ్జెటు చూస్తే కొన్ని లోపాలు కనబడతాయి. గతసంవత్సరం విద్యాశాఖలో 29 లక్షల 60 వేలు ఖర్చుపెట్టారు. ఈ సంవత్సరం 15 లక్షలు మాత్రమే ఖర్చుపెడుతున్నారు. ఎందుకింత తగ్గించేశారో అర్థం కావడంలేదు. నిర్బంధ ప్రాథమిక విద్యా విధానానికి సంబంధించి వున్న 1600 మంది ఉపాధ్యాయులను రిట్రెంచ్ చేసే విషయం దృష్టిలో వుంచుకుని ఆమేరకు దీనిని తగ్గించేశారేమో తెలియదు. ఇది ప్రణాళికలోని వుద్దేశాలకు భిన్నమని మనవిచేస్తున్నాను; ఈనాడు మనం అమలు జరుపడానికి తీసుకుంటున్న కార్యక్రమాలను మరొకసారి గమనించండి. దేశంలో యీనాడు విద్య, విజ్ఞానం పెంపొందించటానికి తీసుకొనవలసిన విధానాలు అనేకం వున్నాయి. ఇటువంటి సమయంలో ప్రాథమికవిద్యకు సంబంధించి యింత తగ్గించేయడం ఎంతమాత్రం న్యాయం కాదని మరొకసారి మనవిచేస్తున్నాను. ఇందులో తగ్గించదగిన ఐటమ్సుకూడ వున్నాయి. వాటినిమాత్రం అలాగే వుంచి, అత్యవసర మనుకునేవాటికి మాత్రం తగ్గించివేశారు.

సోషల్ ఎడ్యుకేషన్ అనే ఐటమ్ వుంది, అందులో కొంత తగ్గించవచ్చు. Arts and crafts అని మరొక ఐటమ్ వుంది. దానికి కేటాయించినదానిలోనుండి కూడా కొంత వరకు తగ్గించవచ్చు. తద్వారా ప్రాథమికవిద్యకు సంబంధించిన ఉపాధ్యాయులను అవసరమైనంతమందిని నియమించి కొంతవరకు నిరుద్యోగసమస్యనుకూడ పరిష్కారం చేయవచ్చును. అంతేగాక, మన ధ్యేయాన్ని సాధించవలయునన్నకూడా యీ stands పెట్టడానికి తీవ్రమైన కృషి చేయవలసి వున్నది. ఈ విషయాలన్నింటిగూర్చి. సీరియస్‌గా ఆలోచించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను. మరొక ముఖ్యవిషయం ప్రభుత్వ దృష్టికి తీసుకరావలసి వున్నది. బడ్జెటులో 'other charges' క్రింద లక్షలకొలది రూపాయలు వేస్తున్నారు. సూపర్‌విజన్ అనేదానిక్రింద 'other charges' లో 12 లక్షల రూపాయలు చూపించారు. ఈ ఖర్చుకు సంబంధించిన వివరణ ఏదీ మాకు యివ్వలేదు. ఈ అత్యవసరపరిస్థితిలో సాధ్యమైనంతవరకు అన్నిచోట్ల దుబారా తగ్గించవలయునని ఒకప్రక్కన చెబుతున్నాం. మరొకప్రక్కన other charges అంటూ ముద్ద అంకెలు వేస్తున్నారు. వాటి ఖర్చులగూర్చి ఏవిధమైన వివరణకూడా యివ్వకంలేదు. ఇవి ఎందుకో చెబితే వీటిలో ఎంతవరకు తగ్గించవచ్చునో చెప్పడానికి మాకు అవకాశముంటుంది. ఈ విధానం మారాలని నేను చెబుతున్నాను.

అధ్యక్షా, విద్యలో కొంతమొత్తం తగ్గించారు; అగ్రికల్చర్ వచ్చేప్పటికి కొంత పెంచారు; తిరిగి ఇర్రిగేషన్ వచ్చేప్పటికి, మైనరు యిర్రిగేషన్‌లో కొంత తగ్గించివేశారు. అధికోత్పత్తి సాధించుకునే యీ సమయంలో మైనర్ యిర్రిగేషన్‌కు తగ్గించివేయడం వలన మన ధ్యేయమే దెబ్బతింటుందని మనవి జేస్తున్నాను. దీనిని సక్రమం చేయవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, మరొక రెండుమూడు విషయములు మీ ద్వారా ప్రభుత్వదృష్టికి తీసుకరావలయు ననుకుంటున్నాను. సమితులు, పరిషత్తుల పాలనలో చాలా అక్రమాలు జరుగుతున్నాయి. ఉద్దేశాలు సక్రమంగా వున్నప్పటికి అమలు జరగడంలో మాత్రం సమస్యలు ఉద్భవిస్తున్నాయి. చెప్పే సిద్ధాంతాలకు, నీతులకు, గంభీరోపన్యాసాలకు, ఆచరణకు ఏమీ సంబంధం వుండడంలేదు. వాటికి సంబంధించిన facts and figures మీ ముందు వుంచగలను. నేను ఒక సంవత్సరం మా జిల్లాపరిషత్తులో సభ్యుడుగా వున్నాను. నాలుగు మాసాలకు ఒకసారైనా సమావేశం కావాలని ఆక్టులో వుంది. జరిగే ప్రతి సమావేశానికి 200 పేజీలకు తక్కువగాకుండా ఎజెండా యిచ్చేవారు. మొత్తం నాలుగు సమావేశాలలోను మేము కూర్చున్న సమయం 8 గంటలు మాత్రమే. ఈ కాస్త సమయంలోను మేము ఏమిచేయగలం. Standing Committees pass చేసిన రిజల్యూషన్సుకూడ చూడడానికి అవకాశం వుండేదికాదు. రెండురోజులు పెట్టుకుందాము, ఆ ఐటమ్ తరువాత ఐటమ్ చర్చించుకుందాము. అప్పు డందరికీ జిల్లాపై గ్రిప్‌కూడా ఏర్పడుతుంది. అని అంటే ఆ పద్ధతి రూల్సులో లేదు. 'read and record' అనే

వుంది కాబట్టి యింటివద్ద చదువుకోండి అన్నారు. ఆనాడు సమావేశాలలో మేము కూర్చున్న మొత్తం టైము 8 గంటలు మాత్రమేనని యింతకుముందే మనవిచేశాను. జిల్లాను అభివృద్ధి చేయటానికి ఇంక మేము ఏమిచేయగలం ! ఈ విధానంలో మార్పు రావాలి. మంత్రిగారు యీ విషయాలన్నింటిని జాగ్రత్తగా గమనించి యీ సమావేశాలు జరిగే విధానములోనే మార్పు తీసుకువస్తారని ఆశిస్తున్నాను. మరొక ముఖ్య విషయం. జిల్లా పరిషత్తులలో చాలా ఎక్కువగా ఆశ్రిత పక్షపాతం, రాజకీయ పక్షపాతం. జరుగుతున్నవి. ఇవి చాలా పెద్ద ఎత్తులో పరిపాలనలో అల్లుకుని వున్నవి. దానికి ఉదాహరణలు కూడ నేను యివ్వగలను. పశ్చిమ గోదావరిజిల్లాలో చెరకుసెస్సు క్రింద మొత్తం 2 లక్షల 30వేల రూపాయలు ఖర్చు పెట్టవలసి వచ్చింది. షుగర్ ఫ్యాక్టరీ పాలకొల్లులో వుంది. అక్కడ ఒక బ్లాకు, నర్సాపూరులో ఒక బ్లాకు వున్నాయి. ఈ రెండు బ్లాకు ప్రాంతాలలోను చెరకు పండిస్తున్నారు. ఆ 2 లక్షల 30వేల రూపాయలు బ్లాకుకు కేటాయించారు. షుగర్ ఫ్యాక్టరీకి తీసుకువచ్చేందుకుగాను రోడ్ల కొరకు ఆడబ్బు ఖర్చుపెట్టారా అంటే అదేమిలేదు. వచ్చే సంవత్సరం అయినా మరొక బ్లాకుకు డబ్బు కేటాయిస్తారేమోననుకుంటే జిల్లా పరిషత్తులలో రాబోయేమూడేళ్లకు సుమారు 7 లక్షల రూపాయలు చిల్లర grant ఆ బ్లాకుకు కేటాయించేందుకు ఆమోదించడం జరిగింది. ఇది ఏవిధంగా న్యాయమో నాకు అర్థంకావడం లేదు. రాబోయేమూడేళ్లలో వాచ్చే మొత్తమంతా వారికే యిచ్చేయాలని ముందే నిర్ణయంచేసుకొనడం గ్రూపును క క్ష ల వ ల న, ఆశ్రిత పక్షపాతం వలన కాకపోతే మరేమిటని అడుగుతున్నాను. మరొక చిన్న ఉదాహరణ కూడా చెబుతాను. పశ్చిమగోదావరి జిల్లాలో సంవత్సరం అమోనియా సల్ఫేటు యివ్వవలసివచ్చింది. సింధ్రీ ఎరువులను వారికి యిష్టం వచ్చిన బ్లాకుల వారికి supply చేస్తున్నారు. మొన్న జరిగిన మీటింగులో 30 వేల బస్తాలకు పైగా వీరవాసరం (నాన్-బ్లాక్) ఏరియాకు కేటాయించేశారు. అక్కడి కాంగ్రెసు అధ్యక్షులవారు ఆ నాన్-బ్లాక్ ఏరియా యొక్క రిప్రజెన్ టిటివ్. మళ్లీ కాంగ్రెసు వారిలోనే తగాదాలు వచ్చాయి. దేశంలో అధికార పార్టీ కాంగ్రెసు పార్టీ. అందులో మళ్లీ ముఠాలు. ఈమాట అంటే ముఖ్యమంత్రిగారికి ఒకసారి కోపం వచ్చింది. ఇది ముఠాల మధ్య తగాదాలు కాక ఏమిటని అడుగుతున్నాను. షుగర్ కేన్ పంపకంలో కూడా కాంగ్రెసు వారిలో తగాదా వచ్చింది. న్యాయంగా పరిస్థితులను దృష్టిలో పెట్టుకుని చేయవలయునని సిద్ధాంతాలు వల్లెవేస్తారు. ఆచరణలో మాత్రం ఆ విధంగా జరగడంలేదు. దీనికి సంబంధించి మంత్రిగారికి మెమోరాండం కూడ యివ్వడం జరిగింది. పశ్చిమ గోదావరిజిల్లాలో చింతలపూడి బ్లాకువుంది. అక్కడ ఏ రాజకీయాలు వచ్చినా అవి బ్రతకలేక చివరకు బడిపంతుళ్లపై పడుతున్నవి. నేషనల్ సేవింగ్స్‌కు సంబంధించి అయిదు రూపాయలు వసూలు చేయమన్నారు. కాని వారినుండి 8రూపాయలు వసూలు చేశారు. దీనిని కశె

క్టరు గారి దృష్టికి తీసుకువస్తే ఎంక్వయిరీ చేశారు. అదనంగా వసూలు చేసినట్లు తేలింది. యిదె ఎందుకు ట్రెజరీలో కట్టలేదు, అయితే అయింది తిరిగి ఆ మొత్తాన్ని రిటర్న్ చేయమన్నారు. తిరిగియిచ్చేస్తున్నట్లుగా నోటీసులు పంపించడంకూడాజరిగింది. కాని, ఆవిధంగా రిటర్న్ చేయకుండా ఆ తరువాత నెలలో మరొక రెండు రూపాయలు వసూలుచేసి మొత్తం పదిరూపాయలు నేషనల్ సేవింగ్స్ కొరకు పంపించేశారు. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తే ఆటీచర్స్ యూనియన్ ప్రెసిడెంటును అబ్లాకును మరొక సముద్రపుటొడ్డు బ్లాకుకు, దూరంగా ట్రాన్స్‌ఫర్ చేశారు. ఏ ఉపాధ్యాయులు అయితే ఆవిషయాన్ని కలెక్టరు గారి దృష్టికి తీసుకువచ్చారో వారిని అడవి ప్రాంతాంలోకి పంపించి వేయడం జరిగింది. ఈవిధంగా జిల్లా పరిపాలన జరుగుతున్నది. న్యాయం కొరకు ఎవరు వెళ్లాడానికి వీల్లేదు. ఈ యిబ్బందులను గూర్చి శీరియస్‌గా ఆలోచించవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నారు. స్కూళ్లు తెరిసిన తరువాత, వాటిని మూసివేసేవరకు (విద్యా సంవత్సరం లోపల) ట్రాన్స్‌ఫర్ ఏమీ జరగకూడదని ప్రభుత్వం జి. ఓ. పంపించింది కాని జి. ఓ. ను పాటించకుండా వందలకొలది ట్రాన్స్‌ఫర్ జరుగుతున్నాయి. ఉపాధ్యాయుణి పంచాయతీ ప్రెసిడెంటుకు పడకపోతే ట్రాన్స్‌ఫర్ జరిగిపోతుంది ప్రభుత్వం యీ జి. ఓ. పంపించిన తరువాత ఎన్ని ట్రాన్స్‌ఫర్ జరిగాయో ఎంక్వైరీ జరపవలసిందిగా కోరుతున్నాను.

అమోనియం సల్ఫేటు డిస్ట్రిబ్యూషన్ సక్రమంగా జరగడంలేదు. మా జిల్లాలో పేకేజి స్కీము వుంది. దానినిగురించి మంత్రిగారు తమ ఉపన్యాసంలో చెపారు. ఆస్కీములో ఎరువులు సప్లయి చేస్తున్నారు. గ్రామాలలో సొసైటీలకు యిచ్చేటప్పుడు అమోనియం సల్ఫేటు అని మాత్రమే మార్కెటు ఫెడరేషనువారు రశీదు యిస్తారు. అమోనియం సల్ఫేటులో చాల రకాలున్నాయి. అందులో నవరంగ్ వుంది. డెన్మార్క్‌వుంది. జపాన్ వుంది. కాని అరైతులందరూ వాడేది సింద్రి. అది లేకుండా మిగిలినది డిస్ట్రిబ్యూట్ చేస్తున్నారు. సింద్రి యిచ్చినా సింద్రీ అని వ్రాయడం లేదు. ఎ. ఎస్. అని మాత్రం రశీదులిస్తున్నారు. జిల్లా పరిషత్తు స్టాండిగు కమిటీవారుగాని, సమితి స్టాండింగు కమిటీవారుగాని నవరంగ్ యింత, ఫలానిధి యింత వివరాలతో కూడిన సరకును పంపించేటట్లుచేస్తే బాగుంటుంది. ఆ సొసైటీలమీద ఎ. ఎల్. డబ్ల్యుగాని **B.D.O.** గాని సూపర్విజన్ చేస్తే కొంతవరకు అన్యాయం జరుగకుండా కట్టుదిట్టాలు చేయడానికి వీలుపడుతుంది. ఫెడరేషనువారే ఆమోనియం సల్ఫేటు నైట్రేటు 44: 64 రేషియోలో కలిపి మిశ్రమంఅమ్ముతున్నారు. అందులో ఒక్కొక్క బస్తాకుఅదనంగా 6 రూపాయలలాభం తీస్తున్నారు. ప్రభుత్వంవారు అప్పులిచ్చి ఎరువులు కొనుక్కోమంటున్నారు. అప్పులు యిస్తున్నారు, ఎరువులు సప్లాయి చేస్తున్నారు. సప్లయి చేసిన ఎరువులుఇచ్చినఅప్పులు సక్రమంగా వినియోగపడుతున్నాయా లేదా అనేదికూడా పకడ్ బందీగా

చూడాలని మనవి చేస్తున్నాను. మైనరు ఇరిగేషనుకు సంబంధించిన యింజనులు సప్లయి చేస్తున్నారు, నూతనలకు డబ్బుయిస్తున్నారు. చాలచోట్లనుంచి వచ్చే రిపోర్టుల ప్రకారం డబ్బు పట్టుకుపెడుతున్నారు కాని నూతులు తీయడం లేదు. అప్పుడప్పుడు చెప్పినా, ఏమి చర్య తీసుకుంటాం, వడ్డీ వసూలు చేస్తున్నాము కదా అంటుంటారు. తక్కువ వడ్డీతో అప్పులిస్తారు కాబట్టి వారు తీసుకోనడానికి అభ్యంతరం లేదు. ఇంజను యిచ్చి నప్పుడు సక్రమంగా జరుగుతోందా లేదా అనే చెకింగ్ నిరంతరం వుండాలని విజ్ఞప్తి చేస్తున్నాను. ఉంగ్రాజవరం గ్రామంలో హరిజనులంతా కలిసి ఒకస్కూలు కట్టుకోవాలనుకున్నారు. 50 పర్సంట్ గ్రాంటు కోసం జిల్లా పరిషత్తుకు అప్లికేషను పెట్టుకున్నారు. అయితే అక్కడ మెజారిటీ రాలేదు, గ్రాంటు యివ్వము అన్నారు. వారు వసూలు చేసుకొన్న డబ్బుతో యిటుక తీసుకొని గోడలవరకు లేపి కూర్చున్నారు మనకు ప్లానింగు. డిసెంట్రలైజేషను, వెనుకబడిన వర్గాలకు ప్రయారిటీ యివన్నీ వున్నాయి. కాని ఉంగ్రాజవరం గ్రామంలో హరిజనులు ముందుకువచ్చి 50 పర్సంట్ కంట్రిబ్యూషన్ యిచ్చినా కూడా ప్రభుత్వం యివ్వలేదు, తణుకు తాలూకా ఒడ్లూరు గ్రామంలో గ్రామరైతులందరు పంచాయతీ ఆఫీసు కట్టుకోడానికి 50 పర్సంట్ కంట్రిబ్యూషను యిస్తాము, మిగిలినది మీరుయిప్పించండి అంటే వారికి గ్రాంటుయివ్వలేదు. కారణం— కమ్యూనిస్ట్ సపోర్ట్‌తో వచ్చినా ఒక ఇండిపెండెంట్ ఎం.ఎల్. సి. దానికి శంఖుస్థాపన చేశారు. అది మహాపాపం అయిపోయింది. గ్రామరైతులు ఎకరానికి 5 రూపాయలు వేసకొని ఒక బిల్డింగు కట్టారు. చూడండి, మీ అక్రమానికి వ్యతిరేకంగా మేం యునైటెట్ అయ్యాం అన్నట్లు అద్భుతమైన బిల్డింగు కట్టి చూపించారు. స్కూల్స్‌కు, రోడ్స్‌కు, పంచాయతీ ఆఫీసులకు గ్రాంట్స్ యివ్వడంలో రాజకీయపక్షం వివనాడితేనే సమితులను, పరిషత్తులను ముందుకు తీసుకుపోగలుగుతాము. ఈఉదాహరణ ప్రభుత్వంముందు పెట్టాను. అవునో, కాదో ఎంక్వయిరీ చేయించవలెనని కోరుతున్నాను. వాస్తవమని తెలిస్తే మార్పు చేయించండి, వాస్తవం కాకపోతే నన్ను నిలబెట్టి అడుగవచ్చు, దేనికైనాసరే నేను నిలబడతానని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ ఎం. రామదేవ్‌రెడ్డి (పర్గి) : అధ్యక్ష మహాశయా, ఈనాడు సమాజాభివృద్ధి పనులకు, స్థానికాభివృద్ధి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రణాళిక పంచాయతీ రాజ్ శాఖామాత్యులు ప్రవేశ పెట్టినారు. నేను దీనిని సంపూర్ణంగా బలపరుస్తున్నాను. మంత్రిగారు అందరికీ తెలిసేటట్లుగా పాలసీ స్టేటుమెంటు యిచ్చినందుకు వారిని అభినందిస్తున్నాను. మన నాయకులైన సంజీవరెడ్డిగారి అధ్వర్యంలో మన ప్రణాళికా శాఖామాత్యులు రాత్రి పగలు కూడ ప్రజాభ్యుదయం కొరకు, గ్రామాల అభివృద్ధికొరకు సమాజాభివృద్ధికొరకు సమర్థవంతంగా పని చేస్తున్నారు వారు అవసరాలు విజయవంతంగా సాధించగలరని ఆంధ్ర ప్రజానీకం పూర్తిగా విశ్వసిస్తున్నదని మనవి చేస్తున్నాను. ఏ బడ్జటు ప్రతిపాదన వచ్చినా, ఆల్ ఇండియా బడ్జటు ప్రవేశపెట్టినా—

మనకు ముఖ్యంగా కావలసినది ప్రొడక్షను ఎక్కువ కావడం, రైతులకు అప్పులు, మంచి విత్తనాలు, సబ్సిడీ బావులు, తక్కావీ అప్పులు యివ్వడం జరుగుతోంది. ఇవన్నీ యిచ్చినంత మాత్రానే ప్రొడక్షను సమస్య తీరుతుందా అనే ముఖ్యవిషయం గమనించాలని మనవి చేస్తున్నాను. రైతు పండించే పంటకు ధరతగ్గడం జరుగుతోంది. 959 లో వున్న ధరలు వుంచడానికి ప్రయత్నం చేస్తామని ప్రభుత్వం చెప్పడంవల్ల యీ సమస్య తీరుతుందా ? రైతు ఆర్థికంగా బాగుండకపోతే ప్రణాళిక, గ్రామాభివృద్ధి సాగదనే విషయం అందరికీ తెలిసినదే. రైతు ఆర్థికంగా దెబ్బ తినకుండా చూడకపోతే అభివృద్ధి కార్యక్రమాలు, ప్రొడక్షను అభివృద్ధి—ఏదీకూడ సాగదని తెలుసు. అందువల్ల రైతుల ఆర్థికాభివృద్ధికోసం ప్రయత్నించాలని మనవి చేస్తున్నాను. వ్యవసాయం లాభదాయకంగా వుండకపోతే భూమిమీద ఇంత ప్రెషర్ వుండదు. గత పది, ఇరవై సంవత్సరాల చరిత్ర చూస్తే వ్యవసాయం లాభదాయకంగా వున్నందువల్లనే భూమి పైన యింత ప్రషర్ వచ్చింది. రైతుల అవసరాలు తీరకపోవడంవల్ల వ్యవసాయం లాభదాయకంగా వుండకపోతే ఆవృత్తి మానుకొనే అభిప్రాయానికి యింక పది సంవత్సరాలలో రాక తప్పదని మనవి చేస్తున్నాను.

రైతు అవసరాలను తీర్చేటటువంటి సరియైన పాలసీ ఉండాలి. వ్యవసాయం రైతునకు లాభదాయకంగా లేనపుడు అభివృద్ధి కార్యక్రమాల కుంటుపడి పోతాయని మనవి చేస్తున్నాను. రైతులకు కావలసిన వస్తువులను సులభంగా న్యాయమైన ధరలకు దొరికేటట్లు చూడవలసి ఉంటుంది. ఫర్టిలైజర్ల విషయంలో చాలామంది మాట్లాడారు. జిల్లా పరిషత్తులద్వారా పంచాయతీ సమితులకు కోటాలను ఇస్తున్నారు. జిల్లా, తాలూకా మార్కెటింగ్ సొసైటీలకు కూడా ఇస్తున్నారు. అయితే అవి రైతుకు సరిగ్గా అందుతున్నాయా లేదా అనేది ఆలోచించాలి. వ్యవసాయ మంత్రిగారు మాట్లాడుతూ ఆర్థికంగా బలంగా లేవు కాబట్టి సహకారసంఘాలకు అందించేందుకు వీలుండదని మనవి చేశారు. ఇదివరలో ఫర్టిలైజరు విషయంలో బ్లాకుమార్కెటు ఉండేది. ఇపుడు అవసరమైనంత దొరుకుతోంది, కాని సమయానికి దొరక్క పోవడంవల్ల ఎన్నో ఇబ్బందులు కలుగుతున్నాయి. జిల్లా, తాలూకా మార్కెటింగు సొసైటీలకు కలిగించిన సౌకర్యాలనే గ్రామాలలో వుండే Co-operative credit societiesకు కూడా కలిగిస్తే అవి ఇచ్చే ఋణాలలో 50% fertilizers విత్తనాలు, pesticides తప్పక కొనాలని కేటాయించినట్లయితే బాగుంటుంది. Plan for each village సిద్ధం చేస్తున్నారు. మంచి విత్తనాలు, ఎరువులు, pesticides గ్రామ పంచాయతీకి జూన్ నెలలో వర్షాలు రాకమునుపే పంపిస్తే ఎంతో సౌందర్యంగా ఉంటుంది. ప్రజలకు అందుబాటులో ఉంటాయని మనవి చేస్తున్నాను. సబ్సిడీ బావులగురించి మనవి చేస్తాను. రు. 750 లు నుంచి రు. 2,000 లకు సబ్సిడీ పెంచడం అభినందించతగ్గ విషయం. అప్పు తీసుకోవాలంటే తహసీల్ నుంచి సర్టిఫికేటు, ఎన్‌కంబ్రెన్సు సర్టిఫికేటు తీసుకోవా

అని ఏర్పాటు చేశారు. ఎన్కంబ్రెన్సు సర్టిఫికేటుకు రిజిస్ట్రేషన్ఫీజు కూడా చెల్లించుకోవాలి. దానిని మాఫీచేయడానికి వీలుండదని రివెన్యూ మంత్రిగారు సెలవిచ్చారు. రిజిస్ట్రేషన్ఫీజు చెల్లించడానికి ప్రజలకు అభ్యంతరం లేదు. కాని రైతులు ఈ సర్టిఫికేటు తీసుకోవడానికి మూడు నాలుగు రోజులు రిజిస్ట్రారు ఆఫీసువద్ద పడి ఉండడమే కాక అనేక illegal ఖర్చులు కూడా చేయవలసి ఉంటుంది. ఈఫీజును రైతు నేరుగా పంచాయతి సమితికి remit చేస్తే బి. డి వో, ఆ సర్టిఫికేటును తెప్పించుకొని సబ్సిడిని శాన్క్షన్ చేస్తే బాగుంటుందని సూచిస్తున్నాను. Fire accidents, bulls distribution పంచాయతీ సమితులకు ఇవ్వకుండా తహసీలుకు ఏ కారణంవల్ల అప్పగించారో అర్థంకాకుండా ఉన్నది. వాటిని పంచాయతీ సమితులకు transfer చేయాలని మనవి చేస్తున్నాను.

Sri V. Ramaswamy Reddy (Punganur) : Mr. Speaker, Sir. While agreeing completely with the demands for grants moved by the Minister for Planning, I am only sorry to bring to the notice of the House the mention he has made about mid-night inspection of a Panchayat Samithi President. I do not see any wrong about it. I think he is a very enthusiastic nice President who to inspect the Samithi office. A lady was chastising an youngster for drinking because she saw his wheel-barrow before a drinking house all night. The next night, this fellow left his wheel-barrow in front of her house. From that, have we got to jump at conclusions? I feel he is perfectly right, he has got to inspect the Samithi office. Probably. he went there to see if a few of them are awake; if there are anybody to receive any emergency case or not. We shall not mistake our Ministers who go out for inspection. ..

Dr. M. Chenna Reddy : No, Sir. I am sorry. I did not like to elaborate it that time. The matter was full of implications. A full enquiry was made : the logical conclusion of that kind of inspection was there. Action was

taken not merely because of this. I only made a very casual reference to it....

Sri V. Ramaswamy Reddy: I am very sorry. I give my apologies. Still it is not a thing to be mentioned in this House like this. It would have been better for the President if he were told that he should improve; and if it was necessary that any action should be taken, it should have been taken privately and the President chastised in private, instead of the matter being brought openly to the notice of every one of us here.

With all the help done by the Samithis and the Government, the small farmers in a village have not had much up now. Small farmers who have got an acre or two are trying to run away as Sevaks or peons; and people who have studied upto III Form rather choose to run away as constables than come back to land for ploughing. That means, there is something wrong about it. These people must be given little more facility. A small farmer who has got half-an-acre or one acre must be given the facility of a bulldozer or a tractor. I wish Zilla Parishads are given some more tractors and bulldozers so that these little farmers whenever they went to till their half acre or one acre are given the facility of that tractor; when once it goes to the village, it should stay there for sometime till it works up all the fields in that particular village.

Regarding the Samithis and collection work, I wish the collections work is never given to the Samithis, because, usually, when the President or the B. D. O. or the Officers, go down to villages, they expect the whole

village to flock around them to ask something, by way of subsidy for wells, and the like. Now, what is happening is this: because we are getting all these collections-not that we should not do it; we have got to do it; collections like N. D. F., we have got to do and we have got to give much more for it; but the Revenue people may do it better—once the B. D. Os. or the Presidents start collection work and go into villages, I find people running away trying to avoid us. I went myself to two or three villages; I found most of the people hiding; even on a shandy day, most of the vaisya gentlemen went into the house and kept the ladies in the shops, to avoid us. So it is better this collection work is handed over to Revenue people and we go into the villages only to give something by way of help to the small farmers in the villages. Because of these collections, I know what our staff also is doing. When they give some moneys for subsidy wells, they go and force those people to part with little money. Probably, under subsidy wells, they get some little money. Part of the money is taken away by the B. D. O.; part of the money is taken away by the local karnam because he has got some accounts to make. Does the farmer dig the well at all? Once Government money is taken, after one year or so, most of these people are forced to pay back the money with all interest, because they have not dug the well in a pucca condition to the specifications of the Samithi.

Most of them are not able to do it. So, I would rather request the hon. Minister to hand over this collection work to the revenue people than asking us to do this collection work.

It is a sorry state of affairs that S. E. Os. are said to be retrenched. Ofcourse, retrenchment has got to be

done. But the S. E. Os. and Mukhysevikas do a special service in any samithi. Panchayati raj cannot be a panchayati raj without them because they have special functions to perform.

Another point is this. Once the S. E. Os. and V. L. Ws. join service, they get stagnated. A V. L. W. has got to be a V. L. W. for ever. He does not have any chance to get promotion. So, these people, in most of the samithis are getting very disappointed that they have got to stick on as V. L. Ws. So, there is no enthusiasm about the work they do. Well, Sir, if they are promised promotion after 10 years atleast or if their work is good they may do better. But now they are not very enthusiastic and are not doing their work properly also.

Mostly, when we have important work in the Samithies themselves, it is at that time the Revenue People come in asking for jeep for 15 days and 20 days for their own work. That means disturbing the work of those samithis and staff. That means all the staff are kept idle without any work when the jeep is taken away for 15 days for the R. D. O. or the Collector.

Another thing is: when we ourselves do the work of distribution of monies, I do not see any reason why cement should not be handed over to the Samithies too. It is now distributed by the Collector or by the Tahsildar concerned. I am askink this just because when we do the distribution of cement from Samithis, we can have the good will of the people.

Thank you very much, Sir, for the opportunity given to me.

శ్రీ ఎం. రామగోపాలరెడ్డి (మైదారం) : అధ్యక్షా, మంత్రిగారు 75 నిముషాలు మాట్లాడి ఆర్గనైజేషను విషయం అడ్మినిస్ట్రేషను విషయం చాలా విస్తారంగా చెప్పినారు. కాని ఉత్పత్తికి సంబంధించిన విషయాలు చాల తక్కువ చెప్పినారని భావిస్తున్నాను. అడ్మినిస్ట్రేషనులో ఎవరిని ఉంచాలి ఎవరిని తీసివేయాలనే సమస్యలు చాల స్వల్పమైనవి. ఎవరైనా ఉద్యోగి తప్పుచేస్తే దండిస్తున్నాము అని చెప్పినారు. తప్పుచేసిన ఉద్యోగిని దండించడం ఒక కర్తవ్యం. దాన్నిగురించి ఇంత సమయం తీసుకోవలసిన అవసరం లేకుండె. ఉత్పత్తి విషయం వారు చెప్పినవిషయాలు అతి స్వల్పం. సాధారణంగా ప్రణాళిక అంటే ఉత్పత్తికి సంబంధించినదని గమనించాలి. ప్రణాళిక అంటే మనకు ఏ వస్తువులు ఎప్పుడెప్పుడు ఎంత అవసరమున్నాయో ఆ మొత్తాన్ని మనకున్న అవకాశాలకు అనుగుణంగా అవసరాలను తీర్చుకొనడానికి ఏర్పాటుచేసుకున్న కార్యక్రమం. మన దేశంలో మనకు కావలసినది తిండి, బట్ట, గృహావసతి, విద్య, వైద్యం, రక్షణ. కాని ఇప్పుడు రక్షణ అతిప్రాముఖ్యత వహించినది. అందు విషయమై ఉత్పత్తిలోపలనే రక్షణ గర్భితమైఉన్నది. మన ప్రభుత్వం సిద్ధపరచిన ఉత్పత్తి కార్యక్రమ లక్ష్యాలు శాంతికాలపు పాతలక్ష్యాలు. అయితే మనం ఎన్నోవిషయాలలోపల పాత కాలపు లక్ష్యాలను సాధించలేకపోతున్నాం. యుద్ధకాలపు లక్ష్యమును ఏ రీతిగా సాధించగలం ? food grains లోపల 60%, పరిశ్రమల లోపల 80% పెంచుతున్నామని చెబుతాము, కాని దేశంలో జనాభా పెరుగుదల 21% to 20% వరకు ఉంది. ఆంధ్రలో 15% మాత్రమే పెరిగింది. ఏగ్రామం లోనైనా మునుపు 100 పుట్లు ధాన్యం పండితే ఇప్పుడు 106 పుట్లు పండినవని నిర్ధారణ. జనాభా పెరుగుదల నూటికి ఇద్దరు. లెక్కలప్రకారం 4% extra available for consumption ఏ గ్రామంలోకి పోయినప్పటికీ "నాయనా ఈ 5 సంవత్సరాలక్రితం మీ గ్రామంలో 100 పుట్లు పండితే యిప్పుడు 130 పుట్లు పండినవా, మునుపు 100 కోడిగ్రుడ్లు తింటే యిప్పుడు 130 కోడిగ్రుడ్లు తింటున్నారా, మునుపు 100 శేర్ల పాలుత్రాగితే యిప్పుడు 130 శేర్ల పాలు త్రాగుతున్నారా, ముందు 100 గజాలు బట్ట వాడితే ఇప్పుడు 130 గజాల బట్ట వాడుతున్నారా,— అంటే సంశయిస్తున్నారు. పెరిగినమాట నిజమైనా upper strata వద్ద వాడకం ఎక్కువఅయింది. ఉద్యోగావకాశాలు కూడా అంతే. ఉద్యోగాలు ఎక్కువయినమాట నిజమే. కాని చదువుకున్నవారికి, పలుకుబడిగలవారికి అందుతున్నాయి గాని గ్రామాలలో ఉన్నవారికి అందడంలేదు. ఇది పెద్ద లోటు. అందుకోసం మంత్రిగారు ప్రతి వర్గానికి అందేటట్టు చూడాలి. "నేను గట్టిగా పనిచేస్తాను కనుక కొంతమంది అసంతృప్తిపడుతున్నారు" అన్నారు. గట్టిగా పనిచేస్తే అసంతృప్తి పడవలసిన అవసరం ఉద్యోగులకు లేదు, కార్యకర్తలకు లేదు. జిల్లా పరిషత్తుల చైర్మనులకు ఉండకూడదు. గట్టిగా పనిచేసేవారిని appreciate చేయవలసి ఉంటుంది. గట్టితనంలో లోపం

వుంటే అప్పుడుమాత్రం అటువంటి పరిణామాలకు దారితీస్తోందని మనవిచేస్తున్నాను. అందరికంటె గట్టిమనిషి, ఉక్కు మనిషి సర్దార్ పటేల్. విషత్కర పరిస్థితులు వచ్చినపుడు సర్దార్ పటేల్ లేకపోయె; అనుకుంటాం. నీతికి, నియమానికి, నిజాయతికి నిలయమైన నీలం సంజీవరెడ్డిగారి గవర్నమెంటు గట్టిది. వారితో ఎవరు అసంతృప్తి పడరు. గట్టితనంతో ఎవరికి అసంతృప్తి పడవలసిన అవసరంలేదు. ఎక్కడయినా అసంతృప్తి ఉందని మంత్రిగారు భావిస్తే కొంచెం introspection చేస్తే లోలోపల చూసుకుంటే బాగుంటుందని మనవిచేస్తున్నాను. ఇప్పుడు అమ్మోనియా సల్ఫేటుగాని, సూపరు సల్ఫేటుగాని లేక ఏ కెమికల్ ఫెర్టిలైజర్సుగాని ఒకటే. అజ్ఞానం గ్రామంలో ఉండబట్టి వేరనుకొంటారు. నిజామాబాదుకి పోతే అమ్మోనియా సల్ఫేటుగాని, యూరియాగాని, కాల్షియం నైట్రేటుగాని ఏది సప్లయిచేసినా సరేనని అంటారు. ప్రత్యేకమైన కెమికల్ ఫెర్టిలైజరు కావాలని కూర్చుంటే దాని విలువ హెచ్చిపోతుంది. ఖాదీబట్ట కట్టుకుంటాం. ప్రత్యేకమైన బట్ట ప్రతి మనిషికి కావాలంటే చాలా కష్టమౌతుంది. కమ్యూనిస్టుపార్టీ చెబుతున్నది చాల విచారకరమైన విషయం. అమ్మోనియం సల్ఫేటులో 21% నైట్రోజన్ వుంటుంది. యూరియాలో 44% నైట్రోజన్ వుంటుంది. కేల్షియం నైట్రేట్‌లో 26% వుంటుంది. అమ్మోనియా సల్ఫేటుకంటె యూరియా ఎక్కువ లాభమని రైతుకు నచ్చచెప్పాలి. ప్రజా ప్రతినిధులమీద జిల్లా పరిషత్తు చైర్మనుమీద ఈ బాధ్యత వుంది. లేని వస్తువుకోసం వెంటబడి ప్రభుత్వం తెచ్చిపెట్టాలనడం సమంజసంకాదు. దేశంలో exports అధికంకావలసి ఉన్నవి. మనదగ్గర oil seeds, పొగాకు, sugar ఈ వస్తువులలో ఏ విధముగా ఉత్పత్తి సాధిస్తున్నామో చూద్దాం. Oil seeds లక్ష్యం 15 లక్షల టన్నులు సాధ్యంకాదని ప్రాథేయపడితే భారతప్రభుత్వం లక్ష్యాన్ని 14 లక్షల టన్నులకు దించినది. సాధించిన 7 లక్షల టన్నులు ఎప్పుడు సాధించాలి ? III ప్లాను చివరవరకు 14 లక్షలు సాధించి తీరాలి. Oil seeds export, vegetable oil export వల్ల 31 కోట్ల రూపాయలు foreign exchange రాబడి వుంది. దానినిగురించి ప్రత్యేకమైన శ్రద్ధ వహించవలసి వుంది. మంత్రిగారు దానివిషయమై ఏమి చెప్పలేదు. నిజాం చక్కెరఫ్యాక్టరీని గురించి పదేపదే చెప్పాను. వచ్చే సంవత్సరం ఒక లక్ష టన్నుల చెరుకు ఉత్పత్తితగ్గే సూచనలు వున్నాయి. 5 వేల ఎకరాల చెరుకు సేద్యం తక్కువయి పోయింది. 2 లక్షల టన్నుల చెరుకు ఉత్పత్తి తగ్గుతుంది. దిగుబడి కొంత ఎక్కువ వున్నది, కనుక ఈ లోటు ఒక లక్ష టన్నులు మాత్రమే ఉండగలదు. ప్రణాళికాశాఖ మంత్రిగారితో ఈ విషయాలు మూడుసార్లు చెప్పాను. ఒక లక్ష టన్నులు చెరకు తక్కువయితే ఒక లక్షసంచుల చక్కెర తక్కువ ఉత్పత్తి అవుతుంది. ప్రభుత్వానికి 40 లక్షల రూపాయల రెవిన్యూ తక్కువవుతుంది. ఇది చాల ముఖ్యమైన విషయం. ఏ ఫ్యాక్టరీ ఎంత ఉత్పత్తి చేయాలో ఖచ్చితముగా కోటా యివ్వకపోతే ఫ్యాక్టరీయజమానులు యిష్టంవచ్చినట్లు ఉత్పత్తి చేస్తారు. ధరలు పెంచి లాభాలు

రాబట్టుతారు. 5 లక్షలు సంచులు ఉత్పత్తి చేసి 20 రూపాయలు సంచిఒక్కంటికి లాభం తీసుకొని కోటిరూపాయల లాభం ఆర్జించవచ్చును. కాని అది వాంఛనీయము కాదు. దానికి బదులు ఆరులక్షలు 7 లక్షలు సంచులు ఉత్పత్తి చేసి సంచికి 10 రూపాయలు లాభంతీసుకొని 70 లక్షల లాభం సంపాదించుట మంచిదని మనవి చేసుకుంటున్నాను.

ధరలు పెరగడానికి ముఖ్యకారణం ఉత్పత్తి లోపించుట, పంటలకు ధరలను పెంచడములేదని అంటున్నారు. పంటలకు ధర ఎక్కువగా పెంచాలని నేను అనను. ఉత్పత్తిని ఎక్కువచేయాలి, ఒక ఎకరములో ఒక టన్ను ఉత్పత్తి చేసి రు 400 లకు అమ్మి రు 100 లు లాభము సంపాదించాలా లేక సగముటన్ను పంటపండించి టన్నుకు రు 800 లు చొప్పున విక్రయించి రు 100 సంపాదించాలా ? అందుచేత ఎక్కువ ఉత్పత్తి చేయాలి అని మనవిచేస్తున్నాను. Labour Banks విషయము, village volunteer corps విషయము మంత్రిగారు శలవిచ్చారు. ఇది చాల ముఖ్యమైన విషయము. ఆంధ్రదేశములోవున్న ప్రతివారు ఒక్కదినము శ్రమదానము చేస్తే 2, 3 కోట్ల రూపాయల విలువగల పని ప్రతిదినము చేయగలుగుతాము. కేంద్రప్రభుత్వము ఇచ్చే సహాయము తగ్గినందువల్ల ఈ సంవత్సరము 62 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టే బదులు 55 కోట్లుమాత్రమే ఖర్చుపెడుతున్నాము అని చెప్పారు. That can be supplemented by labour. శ్రమదానం చేయడానికి ప్రజలను ఉత్తేజపరచాలి. పలుకుబడి ఉన్నవారిని మంత్రులు వెంబడి తీసుకొని పోవాలి. అటువంటివారిని నిరుత్సాహ పరచవద్దని కోరుతూ శలవుతీసుకొంటున్నాను.

శ్రీ కె. రంగదాసు (కొల్లాపూర్) : అధ్యక్షా, ప్లానింగు మినిష్టరుగారు ప్రవేశ పెట్టిన డిమాండ్లను బలపరుస్తున్నారు. పంచాయితీ సమితులకు, జిల్లా పరిషత్తుకు మైనరు ఇరిగేషను ఇచ్చారు. డబ్బు సకాలానికి ముట్టడములేదనే కారణముచేత మైనరు ఇరిగేషను పనులు సరిగా జరగడములేదు. కాబట్టి సమితులకు, పరిషత్తులకు డబ్బు సకాలానికి అందేలాగ చూడాలని కోరుతున్నాను. జమీందారీ, జాగీరుదారీ ప్రాంతాలలోవున్న కుంటలు, చెరువులు registerలో చేరనందువల్ల వాటిని మరమ్మతు చేయడములేదు ఎప్పుడో తెగిపోయిన కుంటలు, చెరువులు మరమ్మతు చేయించి అభివృద్ధిలోకి తీసుకొని రావాలని కోరుతున్నాను. సూపర్ వైజర్సు, ఓవర్ సీర్సు తక్కువగా వున్నందువల్ల సకాలానికి techincal సహాయము అందడములేదని ఫిర్యాదులున్నవి. కొంత staffను అదనముగా ఇచ్చి అయినా ఈమరమ్మతులు జరిపించడానికి ప్రయత్నముచేయాలి. Approach roads కి లక్షల రూపాయలు ఖర్చు పెడుతున్నాము. కొన్ని కొన్ని ప్రాంతాలలో ఏ ఒక్క రైతు ఆక్షేపించినా ఆ రోడ్డుపని ఆగిపోతుంది. 20,30 వేల రూపాయలు మంజూరయి పని ప్రారంభించబడుతుంది కాని మధ్యలో మునసబు కోర్టులో దరఖాస్తుపెడితే stay ఇస్తున్నారు. చేసిన 10,15 వేల రూపాయల ఖర్చు వృధా అయిపోతున్నది. కాబట్టి Land Acquisition

Actప్రకారము ఈ భూములను acquire చేసేదానికి కఠినమయిన రూల్సువున్నవి. వాటిని ఒక శాసనము ద్వారా సడలింపుచేసి తహశీలుదారుగాని, R. D. O. గాని, కలెక్టరుగాని సులభముగా acquire చేసే ఏర్పాటు చేయాలని మంత్రిగారికి మనవి చేస్తున్నాను. మంచినీటి కొరతను తీర్చడానికి సమితులనుంచి, పరిషత్తులనుంచి fundsను ఇస్తున్నారు. మా తెలంగాణా ప్రాంతాములో బావిత్రవ్వేటప్పుడు రాళ్ళు వుంటున్నవి. వాటిని పగులగొట్టడానికి dynamitesని supply చేయవలసిన అవసరము వున్నది. జిల్లా పరిషత్తులు ప్రభుత్వ దృష్టికి తెచ్చినప్పటికి సక్రమముగా dynamites supply కానందువల్ల 2,3 సంవత్సరాల వరకు బావులు పూర్తి కావడము లేదు. బావులు పూర్తి కానందువల్ల V. Rs. ఇచ్చిన డబ్బును వసూలు పరచవలసినదిగా అధికారులు వత్తిడి చేస్తున్నారు. కనుక ఈ dynamites supply చేయవలసినదిగా చూడాలని కోరుతున్నాను. వ్యవసాయాభివృద్ధి ద్వారా మన దేశాన్ని ముందుకు తీసుకొని పోవాలని మన ఉద్దేశము. తెలంగాణాలోని రైతులకు నూటికి 80,90 మందికి తెలుగు భాషతప్ప వేరే భాషరాదు. ఉర్దూ, ఇంగ్లీషు తెలిసిన Agricultural Assistants వచ్చి రైతులకు బోధించడానికి వీలులేక పోతున్నది. ఈ భాష ఇబ్బందివుంది కనుక తెలుగు వచ్చిన Assistantsని పంపినట్లయితే రైతులకు సహాయము చేసిన వారు అవుతారు. ఇక ధాన్యముధర చాల తగ్గిపోయినది. కొనేహారు ధర హెచ్చుగా వున్నదని గోలపెట్టడము సహజము. రైతు కొనవలసిన వస్తువుల ధరలు విపరీతముగా వున్నవి. పెద్ద పెద్ద బిల్డింగ్సు కట్టాలంటే పట్టణాలలో ఇనుము, సిమెంటు దొరుకుతున్నది. కాని రైతుకు కావలసిన ఇనుము లభ్యము కావడము లేదు. Black marketలో కొనవలసిన పరిస్థితి ఏర్పడుతున్నది కాబట్టి ఈ కనీస సౌకర్యాలకయినా Blocks ద్వారా supply చేయించాలని కోరుతున్నాను. పంచాయితీ సమితి అధ్యక్షుడు ఎవరయితే సర్‌పంచ్‌లు ఆయనను support చేస్తారో వారి గ్రామాలకే సౌకర్యాలు కలుగ చేస్తున్నారు. మిగిలిన గ్రామాలలో ఏ పని జరగడము లేదు. సమితిలో ఏ గ్రామమయినా సరే జనాభానుబట్టి కేటాయింపు జరగాలని, ఒక circular ద్వారా సమితులకు చేస్తే న్యాయము జరుగుతుందని మనవిచేస్తున్నాను. ఏ పార్టీ వారయినా, ఏ గ్రూపుకు చెందిన వారయినా మన రాష్ట్రానికి చెందినవారే అందరూ సమానమైన లాభము పొందడము అవసరము. Well subsidy schemes క్రింద రు. 2000/-ల వరకు ఇవ్వడానికి ప్రభుత్వము పూనుకొనడము హర్షించదగిన విషయము బీదవారికి సహాయము చేయాలనే దృక్పథము వుండడము మంచిదే రు. 2000/-కు double విలువ గల భూమి చూపించాలంటే చాల కష్టము. రు. 2000/-లు ఖర్చుపెట్టి బావి త్రవ్వుతాడు. భూమి విలువ రు. 2000/-లు బావి విలువ రు. 2000/- మొత్తము రు. 4000/-లు తాకట్టుపెట్టినట్లు అవుతుంది కాబట్టి రు. 2000/-లు విలువగలిగిన భూమివున్న వారికి subsidy ఇవ్వవలసినదిగా మనవిచేస్తున్నాను,

1.30 P. M. The House then adjourned till Halt-past Eight of the clock on Friday, the 8th March, 1963.

అనుబంధము

1963-64 కు సమాజాభివృద్ధి పనులకు స్థానికాభివృద్ధి పనులకు సంబంధించిన పద్దు వివరణ

సమాజాభివృద్ధి, స్థానికాభివృద్ధి కార్యక్రమాలక్రింద రూ. 5,96,54,000 ల మొత్తానికి 25 వ నంబరు డిమాండును ప్రతిపాదిస్తున్నాను.

1952 సంవత్సరం అక్టోబరు రెండోతేది బాపూజీ జన్మదినంనాడు ఈ సమాజాభివృద్ధి కార్యక్రమం ప్రారంభమైనది. ఈ పదేళ్ళనుంచీ అమలు జరుగుతున్నది. ఆ యా రాష్ట్రాలలో సమ్పార్జించిన అనుభవం దృష్ట్యాను కార్యక్రమ ప్రగతి నిర్ణాయక సంఘం వారు, వేర్వేరు సంఘాలు జరిపిన పరిశీలన దృష్ట్యాను ఈ దశాబ్దకాలంలో ఈ కార్యక్రమాన్ని పెక్కుసార్లు సమీక్షించడం జరిగింది. ఈ పరిశీలన ఫలితంగా సమాజాభివృద్ధి కార్యక్రమంలో ప్రధానమైన మూడు మార్పులు వచ్చాయి. మొదటిమార్పు సమాజాభివృద్ధికి ఒకే పథకాన్ని రూపొందించడం ఈపథకం రెండు దశలలో సాగుతుంది, ఒక్కొక్కదశ అయిదేశిరేళ్ళు, పంచాయతీ రాజ్య విధానాన్ని ప్రవేశపెట్టడం రెండవ మార్పు. ఇక మూడవది చాల ప్రధానమైనది. ఇది సమాజాభివృద్ధి కార్యక్రమానికి బ్లాకును ప్రాతిపదికగా పరిగణించటం.

గడచిన ఈ పదేళ్ళ కాలంలోను రమారమి 5,57,000 గ్రామాలు సమాజాభివృద్ధి కార్యక్రమం పరిధిలోకి వచ్చాయి. 5,200 బ్లాకులలో సాగుతున్నదీ కార్యక్రమం. గ్రామం మొదలు బ్లాకు స్థాయివరకు విస్తరణ సిబ్బంది దీనిలో పనిచేస్తున్నారు. వాస్తవానికి గ్రామీణ భారతావని అంతటా ఈ కార్యక్రమం విస్తరిల్లింది.

మనరాష్ట్రం 448 బ్లాకులుగా విభజితమైన సంగతి గౌరవసభ్యులకు విదితమే. ప్రస్తుతం ఈ కార్యక్రమం 446 బ్లాకులందు అమలులో ఉన్నది. ఇందులో 243 మొదటిదశ బ్లాకులు; 119 రెండవదశ బ్లాకులు; 15 రెండవదశ దాటిన బ్లాకులు; 2 బహుళార్థక ప్రాజెక్టులు; 67 పూర్వ విస్తరణ బ్లాకులు, మరి పెద్దవిగా ఉన్న రెండు బ్లాకులను విభజించాల్సి ఉంది. దీనిపై నిర్ణయం త్వరలో తీసుకోబడుతుంది. పూర్వ విస్తరణ బ్లాకుల్లో కొన్ని 1963 ఏప్రిల్ లోను మరికొన్ని అక్టోబరులోను మొదటిదశకు వస్తాయి.

పంచాయతీ రాజ్

పంచాయితీ రాజ్య విధానం మూడు సంవత్సరాలక్రితం ప్రారంభమయింది. కొందరనుకున్నారు—ఇదొక ప్రయోగమని, మరికొందరు ఇదొక తమాషా అనుకొన్నారు. కాగా ఈ విధానము గ్రామం, బ్లాకు, జిల్లా స్థాయిల పరిపాలనలో వచ్చిన విప్లవాత్మకమైన మార్పును దూరదృష్టి గలవారు గమనించారు. జాతీయాభివృద్ధి మండలి, రాష్ట్ర శాసన మండలియొక్క ఆశీర్వాదబలం పొందిందీ పథకం, ఒకవైపున

ప్రజలూ, మరొకవైపున ప్రజా ప్రతినిధులూ, ప్రజా సేవకులూ ఈ పంచాయతీ రాజ్య వ్యవస్థలో నిరవధికంగా కృషి సాగిస్తుంటారు. అయితే కార్య విధానంపట్ల, సంబంధాలపట్ల ప్రగతిశీలమైన సర్దుబాట్లకు అవకాశ మున్నది. ఇట్టికృషి జరిగినప్పుడే యీ వుద్యమం వర్ధిల్ల గలుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వంవారు ఈ పరిపాలనా విధానం ఏవిధంగా పనిచేస్తున్నదో నిరంతరం శ్రద్ధగా పరిశీలిస్తూనే వున్నారు. కార్యక్రమాలను అమలు పరుస్తున్నప్పుడు దృష్టికి తేబడిన చిక్కులను తొలగించడానికి తగు ఆదేశాలను జారీచేస్తున్నారు. ఆంధ్రప్రదేశ పంచాయితీ సమితుల, జిల్లా పరిషత్తుల 1959. చట్టానికి ఇటీవలనే ప్రభుత్వంవారు గౌరవసభ్యుల సహకారంతో కొన్ని సవరణలు చేశారు. ఆ సవరణ చట్టంలోని కొన్ని ముఖ్యమైన నిబంధనలను గురించి ప్రస్తావిస్తాను.

(i) శాసనసభ్యుడు, తన నియోజకవర్గంలో గల ఒక్క పంచాయితీ సమితిలో పూర్తి సభ్యుడుగా వుండటానికి ఇప్పుడు హక్కు వున్నది. ప్రతి శాసన పరిషత్తు సభ్యుడూ ఏ జిల్లాపరిషత్తులో తాను సభ్యుడుగా వుంటున్నాడో ఆ జిల్లాలోని ఒక పంచాయితీ సమితిలో పూర్తి సభ్యుడుగా వుంటాడు.

(ii) ఎన్నుకోబడే సభ్యుల, స్థాయీ సంఘాల కార్యవర్గసభ్యుల పదవి 3 సంవత్సరాలనుండి 5 సంవత్సరాలవరకు పొడిగించబడింది. అయినా ప్రస్తుతమున్న పంచాయితీ సమితులలో లేక 15–1–63 తర్వాత ఏర్పాటు చేసిన పంచాయితీ సమితులు అన్నింటిలోను వారి పదవీ కాలపరిమితి 30–6–64 నాటికి ముగిసిపోతుంది. అందువల్ల అన్ని పంచాయతీ సమితులను, జిల్లా పరిషత్తులను 1–7–64 నుంచి పునర్నిర్మించడానికి వీలుంటుంది.

(iii) పట్టణ సమితుల అధ్యక్షులు, పంచాయితీల అధ్యక్షులు లేదా సర్పంచులు, పంచాయితీసమితి అధ్యక్షులుగా లేదా జిల్లాపరిషత్తు చైర్‌మన్‌లుగా ఎన్నుకోబడినట్లయితే అట్టి అధ్యక్షులుగా లేదా సర్పంచులుగా వారు పదవులను కోల్పోతారు.

(iv) కనీసం నాలుగు నెలలకు ఒకసారైనా పంచాయితీ సమితుల జిల్లా పరిషత్తుల సమావేశాలను ఏర్పాటుచేయని పంచాయితీ సమితుల జిల్లా పరిషత్తుల అధ్యక్షత వహించే సభ్యులు ఆ సభ్యత్వాన్ని కోల్పోతారు.

(v) పంచాయితీ సమితి జిల్లా పరిషత్తు సభ్యుడు 6 మాసాలకు తక్కువ కాని గడువులో ఏర్పాటుచేసిన 3 లేదా అంతకు ఎక్కువ సమావేశాలకు వరుసగా హాజరు కాని పక్షంలో ఆయన సభ్యత్వాన్ని కోల్పోతాడు.

(vi) ఏదైన ఎన్నికలు జరిపించడానికి సంబంధించిన ప్రొసీడింగులను నిలిపివేస్తూ సివిలు కోర్టులు శాశ్వత లేదా తాత్కాలిక ఇంజక్షను ఇవ్వడంగాని తాత్కాలిక ఉత్తరువులను జారీ చేయడంగాని చేయడానికి ఇప్పుడు వీలులేదు.

(vii) పంచాయతీ సమితి జిల్లాపరిషత్తు బడ్జెట్లను మంజూరు చేయడానికి నిరాకరించే సందర్భంలో వాటిని మంజూరు చేయడానికి ప్రత్యామ్నాయపు ఏర్పాటు చేయడం జరిగింది.

(viii) 1–7–1964 లగాయతు ఈక్రింది సవరణలు అమలులోకి వస్తాయి.

(ఎ) శాసనమండలి సభ్యుడు ఎవరూ, పంచాయతీ సమితి లేదా జిల్లా పరిషత్తు కార్యవర్గ సభ్యుడుగా ఉండడానికి హక్కు లేదు.

(బి) 36 (3) (viii) విభాగం క్రింద గ్రామీణ అభివృద్ధిలో ఆసక్తి ఉన్న మరో ఇద్దరి వ్యక్తులు జిల్లా పరిషత్తుకు కో–ఆప్ట్ చేసుకోబడతారు.

(సి) స్థాయీ సమితులకు ఎన్నికలు, సింగిల్ నాన్ ట్రాన్స్‌ఫరబుల్ వోటు ద్వారా ప్రోపోర్షనల్ రిప్రజంటేషను పద్ధతి ప్రకారం జరుగుతాయి.

(డి) మొత్తం ప్రాంతం హైదరాబాద్ మున్సిపలు కార్పొరేషనులో చేరివున్న నియోజకవర్గంలో ఎన్నికైన శాసనమండలి సభ్యులు హైదరాబాద్ జిల్లాపరిషత్తు సభ్యులు కావడానికి హక్కు కలిగివుండరు.

మనకు ఇప్పుడు 378 పంచాయితీ సమితులు వున్నాయి. మరో 33 ఈ ఏడు ఏప్రిలు మాసములో ఏర్పాటు చేయబడుతాయి. మిగిలిన బ్లాకులు 1963 అక్టోబరు నాటికి మొదటి దశలోకి వస్తాయి. వాటికి అప్పుడే సమితులను ఏర్పాటు చేయడమా లేక సమితులన్నింటిని ఏర్పాటుచేసే 1–7–1964 తేదీవరకు వాయిదా వేయడమా అనే విషయం ప్రభుత్వ పరిశీలనలో వున్నది. ప్రజా సంస్థలలోనూ, ప్రజా ప్రతినిధుల లోను ప్రభుత్వంవారు ఉంచిన విశ్వాసాన్ని పంచాయితీ రాజ్యసంస్థలు వమ్ము చేయలేదనే చెప్పవచ్చును. మొత్తం గ్రామీణప్రజల జీవన విధానాలనే మార్చగల మహోద్యమం ఈ పంచాయితీరాజ్యం. ప్రజలు స్వశక్తిపై ఆధారపడేటట్లు కష్టపడి పనిచేసేటట్లు, పరస్పరం సహకరించుకునేటట్టు తమకోసం, సమాజ శ్రేయస్సుకోసం కృషిచేసే ఒక బృందంగా ఏకమయ్యేటట్లు చేయడం స్థూలంగా పంచాయితీ రాజ్య లక్ష్యాలు. అయితే ప్రతికుటుంబం ఇందులో పాల్గొని తద్వారా తాను, సమాజం ప్రయోజనాన్ని పొందితేనేతప్ప వీటిని సాధించలేము. ప్రజలకు ఇందులో తాము వహించవలసిన పాత్రను

గురించి సక్రమంగా తెలియజెప్పి వారికి సరియైన మార్గాన్ని చూపాలి. వివిధ శిక్షణ కార్యక్రమాలు, ప్రదర్శనలు ప్రజలకు తెలియ చెప్పడానికి ఉద్దేశింపబడ్డాయి.

కార్యక్రమాలలో నూతన దృక్పథం

జాతీయాభివృద్ధి మండలి 1962 నవంబరు మాసములో జరిపిన సమావేశములో ప్రస్తుత అత్యవసర పరిస్థితి దృష్ట్యా మూడవ పంచవర్ష ప్రణాళికను తగు విధంగా సర్దుబాటు చేసేటప్పుడు వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు సమాజాభివృద్ధి కార్యక్రమానికి సంబంధించినంతవరకు ఇదివరకే ఏర్పాటుచేసిన సాంఘిక సేవల నిర్వహణ, గ్రామాలకు నీటి సరఫరా యేర్పాటు, కాకుండా సమాజాభివృద్ధికి కేటాయించిన నిధులను వ్యవసాయాభి వృద్ధికిగాను సాధ్యమైనంత మేరకు మళ్ళించాలని కూడా నిర్ణయించడం జరిగింది. జాతీయాభివృద్ధి మండలి ఆదేశాలకు అనుగుణంగా సమాజాభివృద్ధి మంత్రిత్వ శాఖవారు ప్రణాళికా సంఘంతో సంప్రతించి వ్యవసాయాభివృద్ధి కోసం కేటాయించిన మొత్తాన్ని 1962 అక్టోబరులో క్రొత్తగా మొదటిదశ బ్లాకులుగా మారిన వాటికి లేదా మొదటిదశ బ్లాకులుగా ఇంకను మార్చవలసి ఉన్న వాటికిగాను లక్ష రూపాయలు పెంచాలని ప్రతిపాదించారు. సౌకర్యాలు బ్లాకు హెడ్ క్వార్టర్సు కేటాయింపు క్రింద కట్టుదిట్టంగా పొదుపు చేయడంద్వారా ఈ అదనపు మొత్తం సేకరింప బడుతూవుంది. మిగిలిన మొదటిదశ, రెండవదశ బ్లాకులలో ఇదివరకే ఏర్పాటుచేసిన సౌకర్యాలకు భంగంలేకుండా స్థాపింప బడివున్న సంస్థలు లేదా ప్రారంభించిన కార్యక్రమాలు సరిగా నిర్వహింపబడుతూ ఉండేలా చూస్తూ ఒక దామాషాలో మొత్తాలను వ్యవసాయాభివృద్ధికి బదిలీ చేయాలని ఈ మంత్రిత్వశాఖ వారు సూచించారు. వ్యవసాయోత్పత్తి కోసం మళ్ళించడానికి వీలున్న కొన్ని ఖర్చులనుకూడ ఈ మంత్రిత్వ శాఖ వారు సూచించారు. స్టేషనరీ, పోస్టేజీ, కాంటిన్ జెన్సీ, ఆఫీసు ఎక్విప్ మెంటు, ఫర్నిఛరు, ఆఫీసు భవనాలు, సిబ్బంది గృహాలు తదితర నిర్మాణాలలో పొదుపు చేయవలెనని సూచించడం జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం వారు పంచాయితీ సమితులన్నింటికి తగు ఆదేశాలు జారీచేశారు.

గ్రామీణ స్వచ్ఛంద సేవాదళం. రక్షణ కార్మిక బ్యాంకు

గ్రామసీమలలో ప్రజాబలాన్ని, వస్తుసంపదను సమీకరించేటందుకు భారత ప్రభుత్వం వారు గ్రామీణ స్వచ్ఛంద సేవా దళాన్ని, రక్షణ కార్మిక బ్యాంకులను రూపొందించారు. ఇది రిపబ్లికు దినంనాడు ప్రారంభమయింది. ఈ పథకం సాంఘిక వనరులను ఉత్పత్తి చేయటానికి ఉన్నవాటిని అభివృద్ధి పరిచేటందుకు పరస్పర సహకార, శ్రమదానాలను ప్రోత్సహిస్తుంది. ఆ విధంగా ఇది సమాజాభివృద్ధి సిద్ధాంతాలకు, కార్యక్రమాలకు చేయూత నిస్తుంది. ఈ పథకం వ్యవసాయోత్పత్తిని పెంపుచేయడం ద్వారా

రాష్ట్ర రక్షణ కృషిని దృఢతరం చేస్తుంది. వ్యవసాయోత్పత్తి, సామూహిక విద్య, గ్రామరక్షణ ఇవి మూడూ ఈ పథకం ప్రధానాశయాలు. గౌరవ సభ్యులు ఈ పథకం గురించి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను. దీనికి సంబంధించిన రెండు ముఖ్యాంశాలను గురించి చెప్పదలచాను. అవేమంటే (i) ప్రజల ఉత్సాహాన్ని, సమాజ సంపదను అభివృద్ధి పరచేటందుకు వారికున్న కాలంలో కొంత వినియోగించడానికి గల ఉద్దేశాన్ని గ్రహించి కార్యరూపం ధరించేటట్లు చేయడానికి ప్రతి గ్రామంలోను ఒక వ్యవస్థను మొదటిసారిగా మనం నెలకొల్పుతున్నాం. దీని అవధి ఎంత విస్తృతమైంది అంటే దినసరి వేతనం సంపాదించుకొనే వ్యక్తిగాని మధ్యతరగతి స్త్రీగాని అందులోచేరి గ్రామ శ్రేయస్సుకు శ్రమ రూపంలోగాని, ద్రవ్యరూపంలోగాని శక్తిమేరకు విరాళమివ్వడానికి వీలుంటుంది. (ii) ప్రభుత్వం గ్రాంటు ఏదీ పొందనటువంటి పథకమిది. ఇది కేవలం స్వయం పోషకమైనది.

పంచాయితీ సమితి అధ్యక్షులు, జిల్లా పరిషత్తు చైర్మనులు ఈ పథకంపట్ల ఎక్కువ ఆసక్తి చూపుతున్నట్లు నేను నా పర్యటన సందర్భంలో గమనించాను. వారు దళపతులకు తగు ప్రోత్సాహాన్నిచ్చి అన్ని సదుపాయాలను కలుగజేసినట్లయితే ఈ పథకం జయప్రదమై తీరుతుంది.

స్థానిక సంస్థల ఆర్థిక వనరులు

ఈ పంచాయతీ రాజ్య వ్యవస్థలు తమ తమ కర్తవ్యాలను నిర్వర్తించుకొనడానికి గాను వాటికిగల ఆర్థిక వనర్లను వాటికి లభించే ద్రవ్య సహాయాన్ని గురించి తెలుసుకునే నిమిత్తం స్థానిక సంస్థల ఆర్థిక వనరులను గూర్చి వివరిస్తాను.

1962, ఆంధ్రప్రదేశ్ భూమి శిస్తు (అదనపు శిస్తు విధింపు), సెస్సు సవరణ చట్టం 1–7–1962వ తేదీన అమలులోనికి రావడంతో ఆంధ్ర ప్రాంతంలో భూమి సెస్సుల రేటు 31 న.పై. నుంచి 18 న.పై.లకు తగ్గించడం జరిగింది. తెలంగాణాలో స్థానిక సెస్సు రేటు భూమి శిస్తులోని ప్రతి రూపాయికి 31 న.పై. నుంచి 25 న.పై.లకు తగ్గించడం జరిగింది. భూమి స్థానిక సెస్సు పంచాయతీలు, పంచాయతీ సమితులు, జిల్లా పరిషత్తుల మధ్య ఆంధ్ర ప్రాంతంలో 7: 6: 5 నిష్పత్తిలోను, తెలంగాణా ప్రాంతంలో 12:8:5 నిష్పత్తిలోను పంచబడుతున్నది. పంచాయతీ రాజ్య సంస్థలకు యీ సెస్సుల సర్దుబాటు సక్రమంగా జరిగేటందుకుగాను స్థానిక సంస్థలకు అడ్వాన్సు గ్రాంట్లనిచ్చే పాత పద్ధతి తీసివేసి, సులభమైన విధానాన్ని నిర్ణయించడం జరిగింది. దీని ప్రకారం పంచాయతీల విస్తరణాధికారి, పంచాయతీ రాజ్య సంస్థలు మూడింటికి చెల్లించదగివుండే మొత్తాలకు సంబంధించిన స్టేట్‌మెంట్లు తయారీలోను సెస్సులను పంచడంలోను తాలూకా ఆఫీసుకు తోడ్పడడానికి న నిర్ణయించి తేదీలలో ప్రతి నెల తాలూకా ఆఫీసుకు వెళ్ళుతుంటారు. ఈ పని గ్రామోద్యోగులు అందజేసినట్టి భూమి శిస్తు వసూలు రికార్డుల నాధారంగా చేసుకొని జరుగుతుంది. తాసీల్దారు తాలూకా

స్థాయిలోనే మొత్తాన్ని మంజూరు చేస్తారు. ఆయన సబ్ ట్రెజరీలో సర్దుబాటు బిల్లును దాఖలు చేస్తారు.

స్టాంపు డ్యూటీపై సర్చార్జి రాబడులనుండి ఆంధ్ర ప్రాంతంలోని యీ సంస్థలకు రావలసిన మొత్తాల సర్దుబాటుకు సంబంధించిన విధానాన్ని కూడా రాష్ట్ర ప్రభుత్వం వారు సవరించారు. పంచాయతీలకు, పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు రావలసిన మొత్తాలకు సంబంధించిన వేర్వేరు అకౌంట్లను వ్రాసి యుంచడానికి అకౌంటెంటు జనరలు చెల్లింపుకు అధికారం ఇవ్వాల్సిన అవసరం లేకుండానే నేరుగా వీటిలో ఒక్కొక్కదానికి పైకాన్ని మంజూరుచేయడానికి అనువుగా రిజిస్ట్రేషను ఇనస్పెక్టరు జనరల్ కు అదనపు సిబ్బంది ఇవ్వబడింది. పంచాయతీ రాజ్య సంస్థల వారికి చెల్లింపులు చేయడానికి ట్రెజరీలకు, సబ్ ట్రెజరీలకు అధికారాన్ని జిల్లా రిజిస్ట్రార్లకు అధికారాలిచ్చారు.

పంచాయతీల, పంచాయతీ సమితుల, జిల్లా పరిషత్తుల ఆదాయ మార్గాలను పెంపుచేసే ఉద్దేశంతో ఆయా మేజరు హెడ్ల క్రింద 1963-64 బడ్జెటులో ఈ క్రింది కేటాయింపులు చేశారు :—

		రూ. లక్షలలో
1)	పంచాయతీలకు 25 న.పై. ల గ్రాంటు	78.96
2)	పంచాయతీ సమితులకు 25 న.పై. ల గ్రాంటు	76.13
3)	ఈక్వలైజేషను గ్రాంటు క్రింద 25 న.పై. ల గ్రాంటు	78.96
4)	పంచాయతీ సమితులకు 30 న.పై. ల గ్రాంటు	91.35
5)	జిల్లా పరిషత్తులకు 30 న.పై. ల గ్రాంటు	3.39
6)	అధ్యక్షుల గౌరవ వేతనం క్రింద, అనధికార సభ్యుల ప్రయాణ భత్యంక్రింద అయ్యే ఖర్చును భరించడంకోసం పంచాయతీ సమితులకు సహాయక గ్రాంట్లు	11.85
7)	చైర్మనులకు గౌరవ వేతనం, అనధికార సభ్యులకు ప్రయాణ భత్యం చెల్లించేందుకై జిల్లా పరిషత్తులకు సహాయక గ్రాంట్లు	4.00
8)	ప్రణాళికా సిబ్బందికోసం జిల్లా పరిషత్తులకు గ్రాంట్లు	5.98
9)	పంచాయతీలకు మ్యాచింగ్ గ్రాంట్లు	8.00
10)	అభివృద్ధి కార్యకలాపాల కోసం పంచాతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు గ్రాంట్లు	21.98

11) అభివృద్ధి కార్యక్రమాల కోసం పంచాయతీ సమితులకు, జిల్లా పరిషత్తులకు అప్పులు	13.13
12) సమాజ ఆస్తుల అభివృద్ధికోసం పంచాయతీలకు అప్పులు	3.70
	397.43

సిబ్బంది

సమాజాభివృద్ధి బ్లాకులలో సిబ్బంది ఎక్కువగా వున్నదన్న అభిప్రాయం ఏర్పడి వుండటం నా పర్యటనల సందర్భంలో గమనించాను. పంచాయతీ సమితులు అమలు పరచాల్సిన కార్యక్రమాల దృష్ట్యాను, అవి చేయవలసిన విస్తరణ కృషి దృష్ట్యాను ఈ సిబ్బంది అవసరమే అయినప్పటికి రాష్ట్ర ప్రభుత్వం సిబ్బంది కొంచెం అధికంగా వున్నదన్న అభిప్రాయాన్ని, పొదుపు చేయవలసిన అవసరాన్ని గుర్తించి సిబ్బంది నియామక విధానాన్ని యావత్తూ పునః పరిశీలించి కొన్ని నిర్ణయాలు తీసుకొన్నది. ప్రతి బ్లాకులో పరిశ్రమల విస్తరణాధికారి ఉండవలసిన అవసరంలేదని నిశ్చయించింది. అంతేకాకుండా (ఏ) గ్రామ పారిశ్రామికీకరణ పథకాలు అమలు జరుగుతున్న బ్లాకులలో ప్రతి బ్లాకుకు ఒక విస్తరణాధికారి వుండాలనీ, (బి) తాలూకా అంతటికీ ఒకే ఒకటి చొప్పున ఉన్న మరీ పెద్ద బ్లాకులలో ప్రతి బ్లాకుకు ఒక విస్తరణాధికారి వుండాలనీ, (సి) ప్రతి అధివాసుల అభివృద్ధి బ్లాకుకు, ప్రతి బహుళార్థక ప్రాజెక్టుకు ఒక విస్తరణాధికారి వుండాలనీ, (డి) మిగిలిన బ్లాకు లన్నిటిలోను రెండేసి బ్లాకులకు ఒక విస్తరణాధికారి చొప్పున వుండాలని ప్రభుత్వం నిర్ణయించింది. సహకార విస్తరణాధికారి చేసే పనిని, సహకారశాఖా సిబ్బంది చేసే పనిని సమన్వయం చేయాలనికూడా ప్రభుత్వం నిశ్చయించింది. ఆ నిర్ణయానుసారం ప్రతి సహకార విస్తరణాధికారికి ఒక సీనియరు కో-ఆపరేటివ్ ఇనస్పెక్టరుగాని, జూనియర్ కో-ఆపరేటివ్ ఇనస్పెక్టరుగాని సహాయకుడుగా వుండాలని, వారిరువురు కలిసి విస్తరణ పని యావత్తూ శాఖ పనికూడా చేయాలని ప్రభుత్వం ఉత్తరువు లిచ్చింది. 1—4—1963 నుంచి ప్రతి పంచాయతీ సమితిలోను మేనేజరు పదవిని ఖాళీగా ఉంచాలని, 1—3—1963 నుంచి జిల్లా పరిషత్తు ఉపకార్యదర్శి (సాధారణ) పదవిని రద్దుచేయాలనికూడా నిశ్చయించింది.

ప్రభుత్వం బ్లాకుల సిబ్బంది అవసరాలను శ్రద్ధగా గమనిస్తూ ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వుండగలదని సభవారికి హామీయిస్తున్నాను. ఆహారోత్పత్తిని అధికం చేయడానికి కావలసిన సిబ్బందిని ఈయడానికి ఎప్పుడూ సిద్ధమే. కాని తగినంత పనిలేని ఉద్యోగాలను మాత్రం అనుమతించం.

శిక్షణ

సమాజాభివృద్ధి అనేది, ప్రజలకోసం ప్రజలే నిర్వహించాల్సిన కార్యక్రమమే అయినప్పటికీ పథకాలను అమలు జరపటంలో ప్రజలకూ, వారి ప్రతినిధులకూ తోడ్పడ

టానికి అన్నిరంగాలలోను సుశిక్షితులైన ఉద్యోగులు అవసరం. ఈ ఉద్యోగులకు గతంలోవలె భారతప్రభుత్వమూ, రాష్ట్రప్రభుత్వమూ నడుపుతున్న సంస్థలలో శిక్షణ ఈయబడుతుంది. కార్యక్రమ ప్రాథమిక నిర్వాహకులైన గ్రామసేవకులకు రాష్ట్రంలో స్థాపించిన ఎనిమిది కేంద్రాలలో శిక్షణ ఒసగబడుచున్నది. నేనింతకుముందే చెప్పినట్లు 1963 అక్టోబరునాటికి రాష్ట్రంఅంతటా మొదటిదశ బ్లాకులు ఏర్పాటుచేయబడతాయి. కాబట్టి యీ కేంద్రాలు మున్ముందు ఏ విధంగా ఉపకరించగలవో రాష్ట్రప్రభుత్వం పరిశీలిస్తున్నది. సెలవు, రిటైరుమెంటు, రాజీనామాలు, ప్రమోషనులు మొదలైన వాటి మూలంగా ఏర్పడే మామూలు ఖాళీలను భర్తీచేయడంకోసం అవసరమయ్యే శిక్షణ ఇవ్వడంకోసం యీ కేంద్రాలలో కొన్నిటిని వుంచటం అవసరమౌతుంది. నాలుగు సంవత్సరాలనుంచి పనిచేస్తున్న విలేజ్ లెవెల్ వర్కర్లకు రిఫ్రెషర్ కోర్సు ఏర్పాటుచేయవలసి వుంటుంది. కనుక ఇందుకోసం మరికొన్ని అవసరమౌతాయి.

1963 అక్టోబరు తరువాత గ్రామసేవికల శిక్షణకేంద్రాలు ఉంచడమా లేదా అన్న విషయాన్ని కూడ ప్రభుత్వం పరిశీలిస్తున్నది. గ్రామసేవికలకు రిఫ్రెషరుశిక్షణ యివ్వడానికీ, ముందు ముందు ఏర్పడే ఖాళీలను భర్తీచేయడానికి అభ్యర్థులకు శిక్షణ యివ్వడానికిగాను యీ కేంద్రాలలోకూడ కొన్నిటిని ఉంచవలసి ఉంటుంది.

అనధికార్ల శిక్షణ

పంచాయతీరాజ్య వ్యవస్థలతో సంబంధమున్న అనధికార్లకు శిక్షణ ఇవ్వడంకోసం రెండు జిల్లాసంస్థలు ఏర్పాటుచేయబడ్డాయి. రాష్ట్రప్రభుత్వం మూడోప్రణాళికా కాలంలో ప్రతి జిల్లాకు ఒక సంస్థను ఏర్పాటు చేయాలని ఆశిస్తున్నది. ఇదివరకే ఏర్పాటుచేసిన రెండుసంస్థలను నడపడంతో కలిగిన అనుభవందృష్ట్యా అవి ప్రజల ఆదరాన్ని ఆమోదాన్ని పొందేట్లు చేయడంలో కొన్ని చిక్కులు ఎదురవుతాయని తెలియవచ్చింది. కాబట్టి ఈ సంస్థల యాజమాన్యాన్ని జిల్లాపరిషత్తులకుగాని జిల్లా పంచాయతీ సంఘాలకుగాని అప్పగించే సమస్యను ప్రభుత్వం పరిశీలిస్తుంది.

సాధించిన లక్ష్యాలు

నేనింతకుముందే పేర్కొన్నట్లు ప్రస్తుత అవాంతర పరిస్థితిలో పంచాయతీరాజ్య కార్యక్రమంలో వ్యవసాయోత్పత్తికి అత్యధిక ప్రాధాన్య మివ్వవలసినది. ఏ విధానా అయినా వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలను తీవ్రతరంచేయాలన్న విషయాన్నిగురించి రాష్ట్రప్రభుత్వం జిల్లాపరిషత్తులు, పంచాయతీసమితు లన్నిటికీ ఆదేశాలిచ్చింది. వ్యవసాయ విస్తరణకార్యక్రమాన్ని నిర్వహించడం, గ్రామపంచాయతీ, సహకారసంఘం కలసి గ్రామోత్పత్తి ప్రణాళికలను రూపొందించి అమలుజరిపేటట్లు చేయడం—విలేజ్ లెవెల్ వర్కర్లు నిర్వహించవలసిన విధులు. చిన్నతరహా నీటిపారుదల భూసార

సంరక్షణ కార్యక్రమాలవిషయంలో లక్ష్యాలను అధికంచేయవలసి ఉంది. మెట్టసాగు లక్ష్యాలనుకూడ అధికంచేయవలసి ఉంటుంది. వ్యవసాయోత్పత్తిని అధికంచేసి ప్రజల శక్తిసామర్థ్యాలను సమీకరించేందుకు జరిపే కృషిని తీవ్రతరంచేయడంలో, ప్రజలు తమంతటతామే నిర్వహించదగు కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాముఖ్యం యివ్వవలసి ఉంటుంది. ఈ రకం కార్యక్రమాలల్లో చిన్నతరహా నీటిపారుదల, భూసార సంరక్షణ, గ్రామచెరువుల త్రవ్వకం, నిర్వహణ, ఎరువువనర్ల అభివృద్ధి, వినియోగం, నీటిని సరిగాను, పొదుపుగాను వాడుకోవటం మొదలైనవి ఉంటాయి. పంటకాల్వల విషయంలో తమ విధులను నిర్వర్తించడంకోసం ప్రయోజనం పొందేవారికి బ్లాకునిధుల నుంచి ఋణసహాయం అందచేయవలసి ఉంటుంది. గోతి ఎరువు, పచ్చిఎరువుల ఉత్పత్తి కోసం ప్రత్యేక కార్యక్రమాలను ప్రారంభించవలసి ఉంటుంది. సస్య సంరక్షణ ఉద్యమాన్నికూడ నిర్వహించడం అవసరం. వ్యవసాయ శాఖవారి సహాయంతో కృష్ణా, గుంటూరు, కర్నూలు జిల్లాలలోని కొన్ని సమితులు విమానాలద్వారా మందు జల్లడం ప్రారంభించి సత్ఫలితాలను సాధించగలగడం ముదావహం. గ్రామీణ స్వచ్ఛంద సేవాదళానికి, పంచాయతీ వ్యవసాయోత్పత్తి సంఘానికి మధ్య సన్నిహిత సంబంధం ఉండటం అవసరం.

పశ్చిమగోదావరి జిల్లాలో, సాంద్ర వ్యవసాయాభివృద్ధి కార్యక్రమం కొనసాగించబడుతున్నది. దక్షిణమండలం ముఖ్యమంత్రుల సమావేశంలో, సవరించిన సాంద్ర వ్యవసాయ పథకాన్ని రాష్ట్రమందలి మరో పదిజిల్లాలలో అమలుపరచాలని ప్రతిపాదించడం జరిగింది. వివరాలు పరిశీలించబడుతున్నాయి.

చిన్నతరహా నీటిపారుదల

చిన్నతరహా నీటిపారుదల వనర్ల నిర్వహణకు సంబంధించిన విధు లన్నిటినీ ఇంత కాలమునుంచి పంచాయతీ సమితులు నిర్వర్తిస్తున్నాయి. సంపూర్ణ సమన్వయం సాధించేనిమిత్తం రెవిన్యూ బోర్డు అజమాయిషీ క్రింద ఉంటూవచ్చిన చిన్నతరహా నీటి పారుదల సిబ్బంది ప్రణాళిక స్థానిక పరిపాలన చీఫ్ ఇంజనీరు క్రిందకు బదిలీచేయబడింది. ఈ శాఖపేరు ఇప్పుడు ప్రణాళిక పంచాయతీరాజ్య శాఖగా మారింది. రెవిన్యూ శాఖలో చిన్నతరహా నీటిపారుదల పనిని నిర్వహిస్తున్న విభాగంకూడ ప్రణాళిక స్థానిక పరిపాలన శాఖకు బదిలీచేయబడింది. చిన్నతరహా నీటిపారుదల పథకాలపై వెచ్చించడానికి లభించే నిధులను స్థానికపరిపాలన చీఫ్ ఇంజనీరు జిల్లాపరిషత్తు లన్నిటికీ కేటాయిస్తారు. జిల్లాపరిషత్తుల స్థాయి సమితులు ఆ నిధులను జిల్లాలోగల బ్లాకులన్నిటికీ కేటాయిస్తాయి. పంచాయతీసమితి తన ప్రాంతంలోని పథకాలను అమలుజరిపేందుకు కావలసిన నిధులను తీసుకొంటుంది. పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తులు, వాటిస్థాయి సమితులు ఎంత పరిమితి మేరకు అంచనాలను మంజూరు చేయదగునో

నిర్దేశిస్తూ స్పష్టమైన ఆదేశాలుకూడ ఇవ్వబడ్డాయి. సవరించిన ఈ ఏర్పాటుమూలంగా నిధులు శీఘ్రగతిని వినియోగం కాగలవని ఆశించబడుతున్నది.

విద్య, సాంఘికవిద్య

మానవుని వ్యక్తిత్వ సర్వతోముఖ వికాసంలో విద్యావ్యాప్తి కూడ ఒక అవశ్యక భాగమే. సమాజాభివృద్ధి కార్యక్రమంలో ఇదొక ప్రముఖాంశం. పంచాయతీ సమితులు, జిల్లాపరిషత్తులు ప్రాథమికవిద్యపట్ల ప్రత్యేకశ్రద్ధ వహిస్తున్నాయి. పాఠశాలల్లో పిల్లలను చేర్చుకోవడంతోపాటు వారు సక్రమంగా హాజరయ్యేటట్లు చూడటం కూడ ముఖ్యము, అవసరమును. అర్హులైన బడిపిల్లలకు ఉచిత మధ్యాహ్నభోజన వసతి కల్పించడం, పాలు, పుస్తకాలు, పలకలు మొదలైనవాటిని ఉచితంగా సరఫరా చేయడంవంటి కార్యక్రమాలను పంచాయతీ సమితులు చేపట్టాయి. సాంఘికవిద్య కార్యక్రమంక్రింద బ్లాకులలో సుమారు 13,500 వయోజన విద్యాకేంద్రాలు, 11,600 మహిళామండలులు ప్రారంభించబడ్డాయి.

గ్రామాలలో మంచినీటి సరఫరా

జాతీయ ప్రణాళికలలో గ్రామీణ నీటిసరఫరా కార్యక్రమానికి అత్యధిక ప్రాముఖ్యం ఇవ్వబడింది. సమాజాభివృద్ధి బ్లాకుల పథకాలకుచెందిన బడ్జెటులో స్థానిక అభివృద్ధి గ్రాంటులోను, జాతీయ గ్రామీణ నీటిసరఫరా కార్యక్రమాలలోను లభించేనిధులతో ఈ కార్యక్రమం అమలుజరపబడుతుండేది. వీటికితోడు ఈక్వలైజేషను గ్రాంటుక్రిందా, షెడ్యూల్డుకులాలు, షెడ్యూల్డుతెగలు మొదలైనవాటి సంక్షేమం కోసం కేటాయించిన మొత్తాలనుంచీ రాష్ట్రప్రభుత్వం ఇందుకోసం నిధులు కేటాయించింది. మొదటి రెండు ప్రణాళికలు పూర్తిఅయినప్పటికీ, రాష్ట్రంలో సగానికిపైగా గ్రామాలలో పరిశుభ్రమైన మంచినీటివసతిని తగినంతగా కల్పించడం సాధ్యం కాలేదు. అయితే మూడవ పంచవర్ష ప్రణాళికాకాలంలోగా రాష్ట్రంలోని గ్రామాలన్నిటికీ మంచినీటివసతి కల్పించాలని ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ సమస్య ఎంత విస్తృతమైనదో తెలుసుకొనే నిమిత్తం గ్రామాలన్నిటినీ వివరంగా సర్వేచేయడం జరిగింది. ప్రస్తుతమున్న వసతులనుబట్టి గ్రామాలు ఈ క్రింద తెల్పినప్రకారం నాలుగు తరగతులక్రింద వర్గీకరించబడ్డాయి.

1 వ తరగతి : అసలు మంచినీటివసతులే లేకుండా తక్షణం వాటి ఏర్పాటు అవసరమై ఉన్న గ్రామాలు.

2 వ తరగతి : మంచినీటి వసతులు కొద్దిగా ఉన్నప్పటికీ ఎంతమాత్రం సరిపోక అదనపు ఏర్పాట్లు చేయవలసి ఉన్న గ్రామాలు.

3 వ తరగతి : మొత్తంమీద తగిన వసతులుండి, హరిజనవాడలు మొదలైన ప్రత్యేక ప్రాంతాలలో అదనపు వసతులు కల్పించవలసివున్న గ్రామాలు.

4 వ తరగతి : అదనపు వసతులేవీ అవసరంలేక శుభ్రపరచిన నీటి సరఫరా అవసరమై ఉన్న గ్రామాలు.

పై సర్వే ఫలితంగా, అన్ని గ్రామాలకు మంచినీటి వసతులు కల్పించడానికిగాను మూడవ ప్రణాళికా కాలంలో మిగిలిన నాలుగు సంవత్సరాలకు అంటే 1962–66 కాలములో దాదాపు ఆరుకోట్ల రూపాయలు అవసరమౌతాయని అంచనా వేయ బడింది.

స్థానిక అభివృద్ధి కార్యక్రమం క్రింద లభించె నిధులకు, ఈక్వలైజేషన్ గ్రాంట్లను సాంఘిక సంక్షేమ నిధులను, సమాజాభివృద్ధి నిధులను సమీకరించడం ద్వారాను ఈ మొత్తాన్ని సమకూర్చాలని ప్రభుత్వం నిశ్చయించింది. వీటన్నిటితో 1962–63 లో సుమారు 130 లక్షల రూపాయల మొత్తం కేటాయించబడినది.

ఎక్కువఖర్చుతో కూడుకొన్న శుభ్రపరచిన నీటిసరఫరా పథకాలను మంజూరు చేయడంకోసం తొమ్మిదికోట్ల రూపాయలను సమకూర్చవలసిందని రాష్ట్రప్రభుత్వం భారత ప్రభుత్వాన్ని అర్థించింది. ఈ విషయాన్ని గూర్చి పరిశీలిస్తున్నట్లు భారత ప్రభుత్వం తెలిపింది. 1963–64 లో పెద్ద పంచాయితీలకు శుభ్రపరచిన నీటిసరఫరా పథకాలను మంజూరు చేయడంకోసం పదిలక్షల రూపాయలను గ్రాంట్లుగాను, పదిలక్షల రూపాయలను రుణాలుగాను ప్రత్యేకించడానికి రాష్ట్రప్రభుత్వం నిశ్చయించింది.

